

'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00





భవిష్యత్ అంతా.. వెబ్3.0



రస్ట్, సాలిడిటీ, మూవ్ లాంగ్వేజెస్‌లో మంచి అవకాశాలు

ప్రపంచవ్యాప్తంగా వెబ్ 3 విద్యార్థులకు డిమాండ్

అత్యధిక వేతనాలు కూడా వీరికే..

ఏడాదికి కనీసం 80 వేల డాలర్ల వరకు సంపాదించొచ్చు

విద్యార్థుల భవిష్యత్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి మంచి విజన్ ఉంది

రాష్ట్రంలో 20 వేల మందికి నైపుణ్య శిక్షణ అందిస్తాం

'సాక్షి'తో ఇంటర్నేషనల్ బ్లాక్‌చెయిన్ కాంగ్రెస్ ఫౌండర్ అభిషేక్ పిట్టి

సాక్షి, విశాఖపట్నం

ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో అత్యాధునిక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని ఇంటర్నేషనల్ బ్లాక్‌చెయిన్ కాంగ్రెస్ (ఐబీసీ) ఫౌండర్ అభిషేక్ పిట్టి తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటర్‌నెట్ మూడో తరంగా పిలుచుకునే వెబ్ 3.0లో అపార అవకాశాలున్నాయన్నారు. మెషిన్ లెర్నింగ్, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్)కు మంచి డిమాండ్ రాబోతోందన్నారు. వాణిజ్య, వ్యాపార అవసరాలకు వెబ్ 3.0 ఉపయుక్తమవుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా 90 వేల సంస్థలకు వెబ్ 3 ఉద్యోగులు అవసరమని వెల్లడించారు. అంతర్జాతీయ సంస్థలైన పోల్కాడాట్, అవలాంచ్, ఆప్టాస్ మొదలైన సంస్థలు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయని వివరించారు. ఏడాదికి వెబ్ 3 ఇంజనీర్లు కనీసం 80 వేల డాలర్ల వరకు సంపాదించవచ్చన్నారు. ప్రస్తుతం ఐటీ సంస్థల్లో వీరికే అత్యధిక వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. వెబ్ 3.0 ఇంజనీర్ల కొరత ఎక్కువగా ఉండటంతో విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వానికి మంచి విజన్ ఉందని చెప్పారు. అందుకే రాష్ట్రంలో 20 వేల మంది విద్యార్థులకు వెబ్ 3.0లో నైపుణ్య శిక్షణతోపాటు హ్యాకథాన్ ద్వారా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విశాఖపట్నం గాయత్రి ఇంజనీరింగ్ కాలేజీలో ఐబీసీ హ్యాక్‌ఫెస్ట్ చాలెంజ్ సదస్సు ప్రారంభం సందర్భంగా 'సాక్షి'తో అభిషేక్ పిట్టి పలు విషయాలను పంచుకున్నారు. వివరాలు ఆయన మాటల్లోనే..

భవిష్యత్తుని శాసించేవి ఇవే..

వెబ్, వెబ్ 1.0 నుంచి వెబ్ 2.0కి మారడానికి 10 ఏళ్లకు పైగా పట్టింది. ఇప్పుడు వెబ్ 3.0 అమలు చేసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వెబ్ 3.0 అనేది ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) పరికరాలు, మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్.. ఇలా రెండింటినీ మేళవిస్తూ అభివృద్ధి చెందిన సాంకేతికత. దీనిద్వారా క్రిప్టోకరెన్సీ, టోకనైజేషన్‌తో కూడిన బ్లాక్‌చెయిన్ ఆధారిత ఇంటర్‌నెట్ ప్రోగ్రామ్‌లను వేగవంతం చేయొచ్చు. దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు మరికొంత సమయం పడుతుంది. అయినప్పటికీ వెబ్ 3.0కి ప్రపంచవ్యాప్తంగా మంచి అవకాశాలున్నాయి. ఇప్పటి నుంచే విద్యార్థులు దీనిపై పట్టు సాధిస్తే అంతర్జాతీయ కంపెనీలు రెడ్‌కార్పెట్ పరుస్తాయి. వెబ్ 3లో రస్ట్, సాలిడిటీ, మూవ్, సబ్‌స్ట్రేట్ వంటి లాంగ్వేజ్ కోర్సులు వచ్చాయి. భవిష్యత్తుని శాసించేవి ఇవే. కేవలం ఇంజనీరింగ్ విద్యార్థులే కాకుండా గ్రాడ్యుయేట్స్ సైతం వెబ్ 3 డెవలపర్స్‌గా శిక్షణ తీసుకోవచ్చు. తద్వారా మంచి ఉద్యోగాలు సాధించడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

యువతకు అంతర్జాతీయ నైపుణ్యాలు

క్రిప్టో కరెన్సీ, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, బ్యాంకింగ్ రంగాల్లో డిజిటల్ సమాచారాన్ని భద్రపరిచేందుకు వినియోగించే బ్లాక్‌చెయిన్ టెక్నాలజీకి మంచి డిమాండ్ ఉంది. దీనిపై యువత దృష్టి సారించేందుకు ఇంటర్నేషనల్ బ్లాక్‌చెయిన్ కాంగ్రెస్ (ఐబీసీ) హ్యాకథాన్లని నిర్వహిస్తోంది. సంప్రదాయ డెవలపర్స్‌తో పోలిస్తే ఈ టెక్నాలజీ ద్వారా యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అలవడతాయి. కొన్ని పెద్ద టెక్ కంపెనీలు తమ డేటా భద్రత, ప్రైవసీని మెరుగుపరిచేందుకు వెబ్ 3ని ఎంపిక చేసుకుంటున్నాయి.

నైపుణ్యాల పెంపునకు ప్రభుత్వం అడుగులు..

విద్యార్థుల్లో నైపుణ్యాల్ని పెంపొందించేందుకు ఏయే అవకాశాలున్నాయనే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అధ్యయనం చేస్తోంది. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. మా సంస్థ నిర్వహిస్తున్న హ్యాకథాన్‌కు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించింది. ఇక్కడ 8 రోజుల పాటు వెబ్ 3.0లో బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ గురించి శిక్షణ ఇస్తాం. వారికి ఫౌండేషన్ కోర్సును కూడా ఉచితంగా అందిస్తున్నాం. తెలంగాణలో 20 వేల మందికి శిక్షణ ఇచ్చాం. ఏపీలోనూ 20 వేల మందికి శిక్షణ అందించాలని నిర్ణయించాం. కొత్త టెక్నాలజీలో అత్యధిక శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందాలన్నదే ఐబీసీ ప్రధాన లక్ష్యం.





విజయవాడలోని సెయింట్‌పాల్స్ కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బాలయేసుకు పవిత్ర ధూపం బిషప్ తెలుగతోటి జోసఫ్ రాజారావు వేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మందిరం ఆవరణలో కొవ్వొత్తులు వెలిగించారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

క్యాంపస్ ఇంటర్వ్యూలకు ఏపీఎస్ఎస్‌డీసీ శిక్షణ


- రాష్ట్రవ్యాప్తంగా 400 కాలేజీల నుంచి 25,000 మంది విద్యార్థుల హాజరు
- జూమ్ ద్వారా అర్థమెటిక్, రీజనింగ్‌లలో విద్యార్థులకు శిక్షణ
- భావవ్యక్తీకరణలో నాంది ఫౌండేషన్ మెళకువలు
- వచ్చే ఏడాది సీఆర్‌టీ ప్రోగ్రామ్‌కు మొబైల్ యాప్ రూపకల్పన
- కనీసం లక్ష మందికి శిక్షణ నివ్వాలని ఏపీఎస్ఎస్‌డీసీ లక్ష్యం

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ప్రారంభమయ్యే క్యాంపస్ ఇంటర్వ్యూలను విద్యార్థులు సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) వారిని తీర్చిదిద్దుతోంది. ఇందుకోసం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రెయినింగ్ (సీఆర్‌టీ) పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. ఏపీఎస్ఎస్‌డీసీ ప్రవేశపెట్టిన ఈ సీఆర్‌టీ కార్యక్రమానికి కాలేజీల నుంచి మంచి స్పందన లభించింది. రాష్ట్రంలోని సుమారు 400కు పైగా కాలేజీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ, సీఈఓ ఎస్. సత్యనారాయణ 'సాక్షి'కి వివరించారు. జూమ్ టెక్నాలజీని వినియోగించుకుని ఆన్‌లైన్ ద్వారా అర్థమెటిక్, రీజనింగ్‌లలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా వాట్సప్ గ్రూపు ఏర్పాటుచేసి ఆసక్తిగల కాలేజీలను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు విపరీతమైన స్పందన వచ్చిందని, సుమారు 25,000 మందికి పైగా విద్యార్థులు ఈ సీఆర్‌టీ శిక్షణలో పాల్గొంటున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

లక్ష మంది లక్ష్యం


ఇక డిసెంబర్ 5 నుంచి మొదలైన ఈ శిక్షణా తరగతులు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపు పూర్తిచేయాలని నిర్ణయించుకున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ కోడూరు అజయ్‌రెడ్డి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లక్ష మందికి పైగా విద్యార్థులను క్యాంపస్ ఇంటర్వ్యూలకు సిద్ధంచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. క్యాంపస్ ఇంటర్వ్యూలను సమర్థవంతంగా ఎదుర్కొని ఉన్నతోద్యోగాలు పొందాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కొన్ని కాలేజీలు వారం రోజులపాటు రోజువారి తరగతులను రద్దుచేసి మరీ సీఆర్‌టీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమంపై కాలేజీలు చూపుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. ఇదే సమయంలో నాంది ఫౌండేషన్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌లో కూడా శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00
సంపుటి: 15 సంచిక: 274
ఆదివారం 25-12-2022
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'


పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి క్రిస్మస్ శుభాకాంక్షలు


రాహుల్ యాత్రలో కమల్‌హాసన్
ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ప్రముఖ నటుడు కమల్ హాసన్ కలిసి నడిచారు.
వివరాలు 6లో ▸


మసీదు కాంప్లెక్స్‌లో సర్వే..!
కృష్ణ జన్మభూమి–షాహీ ఈద్గా వివాదానికి సంబంధించి మసీదు కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలని మథుర జిల్లా కోర్టు ఉత్తర్వులిచ్చింది.
వివరాలు 6లో ▸


భావి విద్యకు బాటలు
దేశ భావి అవసరాలను సంపూర్ణంగా తీర్చేలా సమగ్ర విద్యా విధానం అమలుకు చిత్తశుద్ధితో కృషి జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు.
వివరాలు 6లో ▸


భారతీయ అమెరికన్‌కు పదవి
భారత్‌లో యూఎస్ రాయబారిగా పనిచేసిన రిచర్డ్ వర్మను కీలక పదవిలో నియమించనున్నట్లు యూఎస్ అధ్యక్షుడు బైడెన్ తెలిపారు.
వివరాలు 6లో ▸

మరో అడుగు ముందుకు
మీ కష్టాలు తెలిసే మరోసారి పింఛన్ పెంపు
అవ్వాతాతలు సహా పింఛనుదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ

- నూతన సంవత్సరాదిన మీ కళ్లలో ఆనందం చూడాలని ఈ నిర్ణయం
- చంద్రబాబు ప్రభుత్వంలో మీరు పడ్డ కష్టాలు స్వయంగా చూశా
- అప్పట్లో జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారు
- మన ప్రభుత్వం రాగానే వలంటీర్ వ్యవస్థ ద్వారా మీ గడప వద్దే పంపిణీ
- పింఛన్లు ఎలా తగ్గించాలన్నది గత ప్రభుత్వ విధానం
- అర్హులు ఏ ఒక్కరూ దూరం కాకూడదన్నది మన ప్రభుత్వ తాపత్రయం
- సచివాలయాల్లో అర్హుల జాబితాలతో పారదర్శకంగా మంజూరు
- మీకు మంచి చేసే అవకాశం మళ్లీ మళ్లీ రావాలని కోరుకుంటున్నా..
- జనవరి 1 నుంచి పింఛన్ పెంపు వారోత్సవాలు..
- లబ్ధిదారులకు లేఖలు అందజేయనున్న ఎమ్మెల్యేలు



సాక్షి, అమరావతి: 'పెన్షన్‌ను క్రమంగా మూడు వేల వరకు పెంచుకుంటూపోతాం' అని చెప్పిన మాటను, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు అడుగులు ముందుకు వేశారు. 'నూతన సంవత్సర శుభదినాన, పెన్షన్‌ను మరో రూ.250 పెంచుతూ నెలకు రూ.2,750 చేస్తున్నాను. కరోనా కష్టాలు వెంటాడినప్పటికీ అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ముఖాల్లో ఆనందం చూడాలన్న తపనతో ఏటా రూ.19,000 కోట్ల పెన్షన్ ఖర్చును చిరునవ్వుతో మనందరి ప్రభుత్వం భరించింది' అని వివరిస్తూ రాష్ట్రంలోని పింఛను లబ్ధిదారులకు స్వయంగా లేఖ రాశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క పింఛన్లపై మాత్రమే చేసిన ఖర్చు రూ.62,500 కోట్లకు చేరుతుందని లేఖలో పేర్కొన్నారు. పింఛన్ పెంపు నేపథ్యంలో జనవరి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ పెంపు వారోత్సవాలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారం రోజుల పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండల, మున్సిపాలిటీల వారీగా సమావేశాలు నిర్వహించి.. ముఖ్యమంత్రి లబ్ధిదారులకు రాసిన లేఖలను వారికి స్వయంగా అందజేయనున్నారు. సీఎం లేఖలోని వివరాలు ఇలా ఉన్నాయి.

గత ప్రభుత్వంలో మీరు పడ్డ కష్టాలన్నీ తెలుసు

'గత అసెంబ్లీ ఎన్నికల ముందు నా సుదీర్ఘ పాదయాత్రలో మీ కష్టాలు దగ్గర నుంచి చూశాను. మీ కన్నీటి గాథలు స్వయంగా విన్నాను. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో అరకొరగా ఇచ్చే పెన్షన్ అందుకోవడానికి పెద్ద వయస్సులో ఆత్మాభిమానాన్ని సైతం చంపుకొని జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేయడం, చెప్పులు అరిగేలా తిరగడం గమనించాను. గత ప్రభుత్వంలో

మిగతా 3వ పేజీలో ▶

ప్రతి దళితవాడకు శ్మశాన వాటిక

- దళితుల ఆత్మగౌరవం కాపాడేలా సీఎం వైఎస్ జగన్ కీలక నిర్ణయం
- శ్మశాన వాటికలు లేని దళిత కాలనీలను గుర్తిస్తున్న అధికారులు
- అర ఎకరం నుంచి ఎకరం భూమి కేటాయించేందుకు సన్నాహాలు
- ప్రభుత్వ భూములు లేనిచోట ప్రత్యామ్నాయాల పరిశీలన
- జిల్లా కలెక్టర్లకు 45 రోజుల యాక్షన్ ప్లాన్ నిర్దేశించిన ప్రభుత్వం




సాక్షి, అమరావతి: రాష్ట్రంలో దళితుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అనేక చర్యలు తీసుకుంటున్న వైఎస్ జగన్ ప్రభుత్వం తాజాగా వారికి లబ్ధి చేకూరేలా మరో కీలక నిర్ణయం తీసుకుంది. దళితులు ఎన్నో దశాబ్దాల నుంచి కోరుకుంటున్న శ్మశాన వాటికల సమస్యను పరిష్కరించేందుకు నడుం బిగించింది. శ్మశాన వాటికలు లేని ప్రాంతాల్లోని ఎస్సీలు.. వాటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులను చాలా ఏళ్లుగా కోరుతున్నా, ఏ ప్రభుత్వం ఇంత వరకు సీరియస్‌గా దృష్టి సారించలేదు. అయితే

మిగతా 8వ పేజీలో ▶

అంధకారంలో అగ్రరాజ్యం
మంచు తుఫాను విశ్వరూపం

- అల్లాడుతున్న 20 కోట్ల జనం
- 20 లక్షలకు పైగా ఇళ్లకు కరెంటు కట్.. పలుచోట్ల మైనస్ 50 డిగ్రీలకు ఉష్ణోగ్రత
- 6,000కు పైగా విమానాలు రద్దు
- కెనడాలోనూ ఇవే పరిస్థితులు

6 లో




న్యూస్‌రీల్

ఎన్టీఆర్ అందుకే వెన్నుపోటుకు గురయ్యాడు

సినిమా, రాజకీయ రంగాల్లో తనకు సాటి లేదనిపించుకున్న ఎన్టీ రామారావు రాజకీయాల్లో కుళ్లు, కుట్రలు, కుతంత్రాలు గమనించలేక వెన్నుపోటుకు గురయ్యాడని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.
- వివరాలు 5లో ▸

వారికి ఆర్‌టీ–పీసీఆర్ కచ్చితం

చైనా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, థాయిలాండ్‌ల నుంచి వచ్చే ప్రయాణికులకు ఎయిర్‌పోర్టుల్లోనే ఆర్‌టీ–పీసీఆర్ పరీక్షను తప్పనిసరి చేస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ చెప్పారు.
- వివరాలు 6లో ▸

ప్రపంచ ఐటీ చూపు.. విశాఖవైపు చూసేలా..

రాష్ట్ర విభజన తర్వాత విశాఖపట్నంలో పుంజుకుంటున్న ఐటీ రంగానికి మరింత ఊతమిచ్చేలా 'ఇన్ఫినిటీ వైజాగ్–2023' పేరుతో నగరంలో జనవరి 20, 21 తేదీల్లో అంతర్జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ (ఐటాప్) అధ్యక్షుడు శ్రీధర్ కొసరాజు తెలిపారు.
- వివరాలు 7లో ▸

నేరానికి శిక్ష తప్పదు

నేరాల కట్టడితోపాటు నేరస్తులకు శిక్షలు పడేలా దర్యాప్తు చేయడానికి రాష్ట్ర పోలీసులు చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. కేసుల నమోదుతో సరిపెట్టకుండా నేరాన్ని రుజువు చేసి నేరస్తులకు శిక్షపడే విధంగా రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 'కన్విక్షన్ బేస్ పోలీసింగ్' విధానం మంచి ఫలితాలనిస్తోంది.
- వివరాలు 8లో ▸

NECC Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గుడ్డ రిటైల్ ధర ₹ 78 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	119	బ్రాయిలర్ స్కిన్‌తో	204
	రిటైల్ లైవ్ బర్డ్	141	స్కిన్‌లెస్	233





పులివెందులలో ఆరోగ్య పథంను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అదే రాష్ట్రం.. అదే బడ్జెట్
గత సర్కారులో ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేదు?
పులివెందుల బస్టాండ్ ప్రారంభోత్సవ సభలో సీఎం వైఎస్ జగన్

- చంద్రబాబుతోనే కాదు.. చెడిపోయిన వ్యవస్థతోనూ యుద్ధం చేస్తున్నాం
- మీ బిడ్డకు మీరిచ్చిన భరోసా రాష్ట్రం వైపు చూసేలా చేసింది
- వచ్చే ఎన్నికల్లో 'వై నాట్ 175?' అని పిలుపునిచ్చే స్థితికి వచ్చాం
- ఈరోజు వ్యవస్థలో ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు
- పులివెందులను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నాం

7 లో

కవులు, కళాకారులకు పుట్టినిల్లు తెలుగు నేల


- సాహిత్య యోధులు ఉన్నంత వరకు అమ్మభాషకు ఆపద వాటిల్లదు
- పర్లాకిమిడి నుంచి కావేరి తీరం వరకు తెలుగు పునాదులు పటిష్టం
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి
- ముగిసిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

8 లో



అశ్రునయనాల మధ్య కైకాలకు వీడ్కోలు
సినీనటుడు కైకాల సత్యనారాయణకు కుటుంబసభ్యులు, బంధువులు, అభిమానులు తుదివీడ్కోలు పలికారు. అశ్రునయనాల మధ్య ఆయన పార్థివదేహానికి హైదరాబాద్‌లోని వైకుంఠ మహాప్రస్థానంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశం మేరకు కైకాల అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగాయి.
- వివరాలు 8లో

బజారులో నిలబెట్టి బట్టలూడదీస్తా
- విజయనగరం సభలో వైఎస్సార్‌సీపీ నాయకులపై చంద్రబాబు వీరంగం
- జగన్ రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేస్తున్నారంటూ ధ్వజం

8 లో




A quality product from
PAN BAHAR
ఈ క్రిస్మస్ పర్వదినం
జీవితంలో తేవాలి అపార ఆనందం,
శాంతాక్లాజ్ మీ ఇంటి ముంగిట నిలిచారు.
బాహుబలి నుంచి అందుకోండి శుభాకాంక్షలు మీరు.
Bahubali
PAN MASALA
NO TOBACCO NICOTINE
CHEWING OF PAN MASALA IS INJURIOUS TO HEALTH. NOT FOR MINORS

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



సాక్షి, అమరావతి : క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు రాజ్‌భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. క్రిస్మస్ అంటే క్రీస్తును స్మరించుకునే సంతోషకరమైన సమయమన్నారు. ప్రపంచంలోని ప్రజలందరి మధ్య ప్రేమ, సహనం, కరుణను పాదుకొల్పే క్రీస్తు బోధనలను గౌరవించడానికి ఇది ఒక మంచి సందర్భమని పేర్కొన్నారు. సద్గుణం, విశ్వాసంతో కూడిన జీవితాన్ని గడిపేందుకు క్రీస్తు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా తాను క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి ప్రపంచ శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తున్నానని గవర్నర్ పేర్కొన్నారు.

సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు

దేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకోవడం అనుసరణీయమని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు 'సుపరిపాలన దినోత్సవ' శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు సుపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. సమాజంలో అవినీతికి చోటు లేదని, ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం, సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందన్న విషయాన్ని ఈ రోజు మనకు గుర్తుచేస్తుందని తెలిపారు.

సీఎం జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. తద్వారా మానవాళిని సత్య పథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని తెలిపారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి.. దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ఉండాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

రేపు శ్రీశైలానికి రాష్ట్రపతి రాక



శ్రీశైలం టెంపుల్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం శ్రీశైలం రానున్నారు. రాష్ట్రపతి సుమారు 2.10గంటలు శ్రీశైలంలో ఉంటారు. ఆమె సోమవారం మధ్యాహ్నం 12గంటలకు హైదరాబాద్ నుంచి ఆర్మీ హెలికాప్టర్‌లో సున్నిపెంట చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో 12.10గంటలకు సాక్షిగణపతి వద్దకు చేరుకుని పూజలు నిర్వహిస్తారు. అనంతరం 12.25గంటలకు శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథిగృహానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 12.47 గంటలకు ఆలయానికి వెళ్లి మల్లికార్జున స్వామివారికి రుద్రాభిషేకం, భ్రమరాంబాదేవికి కుంకుమార్చన చేస్తారు. 1.30గంటలకు ఆలయంలోని అలంకార మండపంలో భోజనం చేస్తారు. ఆ తర్వాత ప్రసాద్ పథకం ద్వారా నిర్మించిన సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. దేవస్థానంలో భక్తుల కోసం కల్పించిన వసతులు, నిర్మించిన భవనాలకు సంబంధించిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ తిలకిస్తారు. అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత భ్రమరాంబ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 2.10గంటలకు రోడ్డుమార్గాన బయలుదేరి సున్నిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకుని ఆర్మీ హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్ వెళ్తారు. రాష్ట్రపతి పర్యటనకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



మరో అడుగు ముందుకు

▶ మొదటి పేజీ తరువాయి

పింఛను మంజూరుకు అర్హులను గుర్తించే పద్ధతి అంటూ ఏదీ లేదు. దిక్కుమాలిన జన్మభూమి కమిటీల సభ్యులు అప్పట్లో లంచాలు ఇస్తేనే.. అదీ తమ వర్గం, పార్టీ వారైతేనే పింఛను మంజూరు చేసే పరిస్థితి. ఇచ్చే పింఛను డబ్బులు అందుకోవడానికి కూడా వృద్ధులు, దివ్యాంగులు రోజుల తరబడి చేంతాడంత క్యూలో పడ్డ కష్టాలు చూశాను. గత అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు పింఛన్ల కోసం అప్పటి ప్రభుత్వం ముష్టి వేసినట్టు నెలకు రూ.400 కోట్ల ఖర్చుతో మాత్రమే ఒక్కొక్కరికి రూ.1,000 పింఛన్ ఇచ్చి చేతులు దులుపుకుంది.

అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే..

అవ్వాతాతల కన్నీళ్లు తుడవాలని, వారి ముఖంలో చిరునవ్వులు చిందించాలని ఎన్నికల మేనిఫెస్టోలోనే పెన్షన్‌ను దశల వారీగా పెంచుకుంటూ మూడు వేల వరకు చేస్తానని మాట ఇచ్చాను. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, పింఛన్ రూ.2,250కి పెంచుతూ తొలి సంతకం చేశాను. ప్రతి నెలా మొదటి రోజే మీ గడప వద్దకే వచ్చి.. మీ తలుపు తట్టి.. పింఛను డబ్బులు మీకు అందించేలా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశాను. కరోనా కారణంగా కష్టాలు ఉన్నా, ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకున్నా.. మీ కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రతి నెలా ఒకటవ తేదీనే ఠంఛన్‌గా పింఛను అందించగలుగుతున్నా.

లంచాలు, వివక్షకు తావులేకుండా..

గత ప్రభుత్వం పింఛన్లు ఎలా తగ్గించాలా అనే కోణంలో ఆలోచిస్తే, మన ప్రభుత్వం అర్హులు ఏ ఒక్కరూ పెన్షన్‌కు దూరం కాకూడదన్న దిశగా ఆలోచన చేస్తోంది. అందుకే అత్యంత పారదర్శకంగా.. కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అనే తారతమ్యం లేకుండా లంచాలు, వివక్షకు తావులేకుండా అర్హులైతే చాలు ప్రతి ఒక్కరికీ నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పింఛన్లు అందిస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నా. గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాలను ప్రదర్శించి, సామాజిక తనిఖీల ద్వారా అర్హులను గుర్తించి పింఛన్లు అందిస్తున్నాం. ఏ కారణం చేతనైనా అర్హులెవరైనా మిగిలిపోయినా, వారికి మరోసారి అవకాశం ఇస్తూ మళ్లీ దరఖాస్తు చేసుకుంటే సంబంధిత పత్రాలు ధ్రువీకరించుకొని వారికి కూడా ప్రతి ఏటా జూలై, డిసెంబర్ నెలల్లో పింఛన్లు అందజేస్తున్నాం. గత పాలకులు దిగిపోయే ముందు ఆరు నెలల వరకు ఇచ్చిన పింఛన్ల సంఖ్య 39 లక్షలు అయితే, నేడు మన ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు దాదాపు 62 లక్షలకు పైమాటే. గత ప్రభుత్వం పింఛన్ల మీద ఖర్చు పెట్టింది నెలకు రూ.400 కోట్లు అయితే, నేడు మన ప్రభుత్వం నెలకు ఖర్చు చేస్తోంది రూ.1,786.41 కోట్లు. అంటే నాలుగున్నర రెట్లు ఎక్కువ. ఈ మాటను సగర్వంగా చెబుతున్నా. మీకు మంచి చేసే అవకాశం మళ్లీ మళ్లీ రావాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.'





అవ్వాతాతలు సహా పింఛన్‌దారులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖ

టీపీపీ, ఐక్లౌడ్‌తో శాప్‌నెట్ ఒప్పందం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని కళాశాల విద్యార్థులకు ఉచితంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, జీఆర్‌ఈ వంటి వాటిపై శిక్షణ ఇచ్చే విధంగా టీపీపీ అకాడమీ, ఐక్లౌడ్ టెక్నాలజీస్‌తో సొసైటీ ఫర్ ఏపీ నెట్‌వర్క్ (శాప్‌నెట్) శనివారం ఒప్పందం చేసుకుంది. విశాఖపట్నంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమక్షంలో శాప్‌నెట్ సీఈవో వెన్న ప్రజ్ఞాధర్ రెడ్డి, ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం టీపీపీ అకాడమీ నుంచి ప్రోగ్రాం ఆటిట్యూడ్, జావా ఫౌండేషన్, హెచ్‌టీఎంఎల్, సాఫ్ట్ స్కిల్స్ రెజ్యూమ్ బిల్డింగ్ వంటివాటిపై 'మన టీవీ' ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు, ప్రతి రెండవ శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ తరగతులు ప్రసారం కానున్నాయి. ఏటా కనీసం లక్షమంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు శాప్‌నెట్ తెలిపింది. ఐ క్లౌడ్ టెక్నాలజీస్ ద్వారా బేసిక్ ఇంగ్లిష్, ఐఈఎల్‌టీఎస్, జీఆర్‌ఈలకు సంబంధించిన కోర్సులను మన టీవీలో ప్రసారం చేయనుంది. ప్రతి సోమవారం, శుక్రవారం రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు, ప్రతి రెండవ శనివారం, ఆదివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ కార్యక్రమాలు ప్రసారమవుతాయి.

భారీ వరదకూ చెక్కుచెదరకుండా పింఛా ప్రాజెక్టు పునరుద్ధరణ

- రూ.68.32 కోట్లతో పనులు
- 26న టెండర్లు ఖరారు

సాక్షి, అమరావతి: భారీ వరద వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పింఛా ప్రాజెక్టును ప్రభుత్వం పునరుద్ధరించనుంది. గతేడాది నవంబర్‌లో వచ్చిన ఆకస్మిక వరదలకు దెబ్బతిన్న ఈ ప్రాజెక్టును రూ.68.32 కోట్లతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పునరుద్ధరించనుంది. ఇందుకోసం లంప్సమ్ – ఓపెన్ విధానంలో రెండేళ్లలో పూర్తి చేయాలనే షరతుతో ఈ నెల 5న జలవనరుల శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26న ఆర్థిక బిడ్‌ను తెరిచి, రివర్స్ టెండరింగ్ ద్వారా తక్కువ ధరకు కోట్ చేసిన కాంట్రాక్టు సంస్థకు పనులు అప్పగించనున్నారు. అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం ముడుంపాడు వద్ద పింఛా నదిపై 1954లో ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మించింది. కుడి కాలువ కింద 2211.31 ఎకరాలు, ఎడమ కాలువ కింద 1562.10 ఎకరాలు మొత్తం 3,773.41 ఎకరాలకు నీళ్లందించేలా డిస్ట్రిబ్యూటరీ (పిల్ల కాలువలు)లను అభివృద్ధి చేసింది. అప్పట్లో పింఛాకు గరిష్టంగా 58 వేల క్యూసెక్కుల వరద వస్తుందనే అంచనాతో ప్రాజెక్టు నిర్మించారు. గతేడాది నవంబర్ 14 నుంచి నల్లమల అడవుల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో పింఛా నది ఉప్పొంగింది. దాంతో గతేడాది నవంబర్ 18న లక్ష క్యూసెక్కులకుపైగా వరద వచ్చింది. వరద ధాటికి పింఛా ప్రాజెక్టు రింగ్ బండ్, కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్ ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో పింఛాకు ఎంత వరద వచ్చినా చెక్కుచెదరకుండా ఉండేలా పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. పింఛాకు గరిష్టంగా వచ్చే వరదపై మళ్లీ అధ్యయనం చేసిన అధికారులు.. రూ.84.33 కోట్లతో పనులు చేపట్టడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వాటిని ప్రభుత్వం ఆమోదించింది. దాంతో పునరుద్ధరణ పనులకు 68.32 కోట్ల అంచనా వ్యయంతో అధికారులు టెండర్లు పిలిచారు.



రూ. 244 కోట్ల విలువైన గంజాయి ధ్వంసం

- విశాఖ రేంజ్‌లోని 1.93 లక్షల కిలోల గంజాయి, 131 కిలోల హాష్ ఆయిల్‌కు నిప్పు
- గుంటూరు రేంజ్ పరిధిలో మరో రూ.4 కోట్ల విలువైన 10,340 కిలోల గంజాయి ధ్వంసం



గంజాయిని దహనం చేస్తున్న విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ తదితరులు

సాక్షి, అనకాపల్లి/సాక్షి ప్రతినిధి, గుంటూరు: విశాఖ రేంజ్ పరిధిలోని ఐదు(శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, మన్యం, అనకాపల్లి) జిల్లాల్లో స్వాధీనం చేసుకున్న లక్షా 93 వేల కిలోల గంజాయి, 131 కిలోల హాష్ ఆయిల్‌ను పోలీసులు ధ్వంసం చేశారు. అనకాపల్లి జిల్లా కోడూరు గ్రామ శివారులో శనివారం గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ డీఐజీ హరికృష్ణ, అనకాపల్లి ఎస్పీ గౌతమి సాలి, అల్లూరి ఎస్పీ సతీష్‌కుమార్‌లు నిప్పుపెట్టి ధ్వంసం చేశారు. దీని విలువ రూ.240 కోట్లకు పైగా ఉంటుందని పోలీసుల అంచనా. ఈ కేసుల్లో 3,500 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.300 కోట్ల విలువైన గంజాయిని, ఇప్పుడు రూ.240 కోట్ల విలువైన గంజాయిని ధ్వంసం చేశారు. విశాఖ రేంజ్ పరిధిలో ఇప్పటి వరకు ఏడు సార్లు ఇలా గంజాయి ధ్వంసం జరిగింది. ఆంధ్ర ఒడిశా బోర్డర్(ఏఓబీ) కేంద్రంగా గంజాయి వివిధ రాష్ట్రాల ప్రధాన నగరాలకు తరలివెళుతోంది. ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతమైన ఏజెన్సీకి సందర్శన పేరుతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి.. అక్కడ నుంచి డ్రైగంజాయి, లిక్విడ్ గంజాయి ప్యాకెట్లను వివిధ మార్గాల ద్వారా తరలిస్తున్నారు. దీనిని అరికట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఆదేశాల మేరకు 'ఆపరేషన్ పరివర్తన్' పేరుతో గతంలో 7,552 ఎకరాల్లో, ఈ ఏడాది 650 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేశారు.

పేరేచర్ల ప్రాంతంలో ధ్వంసం: సుమారు నాలుగు కోట్ల రూపాయల విలువైన గంజాయిని గుంటూరు రేంజ్ పోలీసులు శనివారం దహనం చేశారు. గంజాయి సాగు, అక్రమ రవాణాను అరికట్టే దిశగా ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇటీవల రేంజ్ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో స్వాధీనం చేసుకుని కోర్టుకు సమర్పించిన 10,340 కిలోల గంజాయిని పేరేచర్లలోని కైలాసగిరి వద్ద ఉన్న పోలీస్ ఫైర్ రేంజ్ వద్ద దహనం చేశారు. కార్యక్రమంలో గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమవర్మ, గుంటూరు ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్, ప్రకాశం ఎస్పీ మలికాగార్గ్, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





యేసు పుట్టిన పిమ్మట తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి - యూదుల రాజుగా పుట్టినవాడెక్కడున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి!

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్యమాసం, **తిథి:** శు.విదియ ఉ.11.54 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** ఉత్తరాషాఢ రా.11.44 వరకు, తదుపరి శ్రవణం, తదుపరి చిత్త, **వర్జ్యం:** ఉ.8.50 నుండి 10.14 వరకు తిరిగి రా.3.25 నుండి 4.54 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.01 నుండి 4.44 వరకు, **అమృతఘడియలు:** సా.5.46 నుండి 7.12 వరకు.

సూర్యోదయం : 6.31
సూర్యాస్తమయం : 5.28
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

వ్లాదిమిర్ పుతిన్ (రష్యా అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు


క్రిస్మస్ వచ్చిందా? రాబోతోందా? వచ్చి వెళ్లిపోయిందా? ఏమీ తెలియడం లేదు!!

ఉరల్ పర్వతాలకు తూర్పు దిక్కున ఉన్న ఈ ఒక్క బంకర్‌ను మాత్రం వదిలి.. మిగతా లోకానికంతటికీ క్రిస్మస్ కాంతుల్ని పంచి పెడుతూ కాల ప్రవాహం ముందుకు సాగిపోతోందా?! కాకపోవచ్చు.

బంకర్ లోపల పుతిన్ అనే ఒక శాంతి కాముకుడు ఉన్నాడని తెలిస్తే, కాలం.. క్షణకాలమైనా ఆగి, 'ఆర్యూ దేర్ పుతిన్..' అని శాంటాలా తలుపు తట్టి వచ్చి నన్ను పలకరించకుండా ఉంటుందా! అప్పుడు నేను.. ప్రపంచ శాంతిని నాకు కానుకగా ఇమ్మని శాంటాను కోరకుండా ఉంటానా?

శాంటా ఆశ్చర్యపోయి.. "ప్రియ పుతిన్, ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నది నువ్వా.. లేక, ఉక్రెయినే పది నెలలుగా తనపై తను యుద్ధం చేసుకుంటోందా?!" అని అడగొచ్చు. నా దగ్గర సమాధానం లేకపోతే కదా!

"శాంతి స్థాపన కోసం ఐక్యరాజ్య సమితి సమావేశాలు నిర్వహిస్తుంది. శాంతి స్థాపన కోసం పోప్ ఫ్రాన్సిస్.. వాటికన్‌లో ప్రార్థనలు



జరుపుతారు. శాంతి స్థాపన కోసం నోబెల్ ఫౌండేషన్.. 'పీస్ ప్రైజ్' ప్రదానం చేస్తుంది. అలాగే శాంతి స్థాపన కోసం నేను ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నాను.." అని చెబుతాను.

"వషే విసోచెస్త్వో.. వషే విసోచెస్త్వో.."

ఎవరో తలుపు తడుతున్నారు! కాల ప్రవాహం అయి ఉంటుందా?! కాలప్రవాహమే అయితే నన్ను 'వషే విసోచెస్త్వో' అని ఎందుకు సంబోధిస్తుంది? 'యువర్ హైనెస్' అని మానవులు కదా, తమ పైనుండే మహోన్నత మానవాధికుల్ని గౌరవిస్తారు!

తలుపు తెరుచుకుని ఓ ఆకారం మెల్లిగా బంకరు లోపలికి వచ్చింది. లాంతరు వత్తిని పెద్దది చేసి చూశాను.

యెవ్‌గెని ప్రిగాజిన్! బంకర్‌లో నాకు వంట చేసి పెట్టే నా ప్రియ మిత్రుడు.

"వషే విసోచెస్త్వో.. మీకెంతో ఇష్టమైన డక్ లివర్ పాటే, బ్లాక్ కేవియర్, మష్రూమ్ స్టేక్.. మీ ఆరగింపు కోసం సిద్ధంగా ఉన్నాయి. వడ్డించమంటారా?" అని అడిగారు యెవ్‌గెని.

అతడి వైపు చూశాను.

"యేవ్.. నా మనసిప్పుడు కోరుకుంటున్నది మృదువైన బాతు కాలేయాన్నో, ఫలదీకరణ చెందని నల్ల చేప గుడ్లనో, మాంసంతో కలిపి వండిన బేబీ బెల్లాస్‌నో కాదు.." అన్నాను.

"మరింకేమైనా వండి తెమ్మంటారా వషే విసోచెస్త్వో, క్షణాల్లో పని.." అన్నారు యెవ్‌గెని.

"అది వండేదీ, రహస్యంగా తెప్పించుకునేది కాదు యేవ్. నాకు శాంతి కావాలి. శాంతి కోసం ఉక్రెయిన్‌లో నేనొక మహాయుద్ధాన్నే నడిపిస్తుంటే.. తండ్రిపై పితూరీలు చెప్పడానికి క్రిస్మస్ సెలవులకు తాతగారింటికి వెళ్లిన మొండి పిల్లవాడిలా జెలెన్‌స్కీ అమెరికా వెళ్లి పేట్రియాట్ మిస్సైల్స్ తెచ్చుకుంటున్నాడు.." అన్నాను.

యెవ్‌గెని నావైపు సాలోచనగా చూశారు.

"వషే విసోచెస్త్వో.. యుద్ధం అనే ఒక మంచి పనిని మనంతట మనం మధ్యలోనే ఆపలేం. యుద్ధం అనే ఒక చెడ్డ పనిని జెలెన్‌స్కీ కూడా తనంతట తను ఆపేలా లేరు. ఇక జో బైడెన్ ఎటూ మంచి చెడ్డలు చూసుకోరు. మన ముగ్గురం కాకుండా వేరెవరైనా ప్రపంచ శాంతిని నెలకొల్పగలరేమో ఆలోచించండి.." అన్నారు యేవ్.

"లేకేం, ముగ్గురున్నారు.. " అన్నాను.

"ఎవరు వషే విసోచెస్త్వో?" అన్నారు యేవ్.

"ఒకరు వాటికన్‌లో ఉన్నారు. కానీ వారు మోకాలి నొప్పితో బాధపడుతున్నారు. ఇంకొకరు ఢిల్లీలో ఉన్నారు. కానీ వారు ముఖానికి మాస్క్‌తో ఉన్నారు.." అన్నాను.

"మరి మూడో వ్యక్తి ఎవరు వషే విసోచెస్త్వో!" అని అడిగారు యేవ్.

వారు రష్యాలోనే ఉన్నారు. కానీ ఒక బంకర్‌లో ఉన్నారు.. అని నేను యేవ్‌తో అనలేదు. ఆ సంగతిని పక్కన పెట్టి –

"యేవ్.. క్రిస్మస్ ఎప్పుడు?" అని అడిగాను.. లాంతరు వత్తిని మరికాస్త పెద్దది చేస్తూ.

అనగనగా ఒక చైనా కథ



జనతంత్రం

వర్ధెల్లి మురళి

చైనావాళ్లు ఒక పాత కథను కొత్త పద్ధతిలో ఈ ప్రపంచానికి చెప్పాలనుకుంటున్నారు. నవరసాల మేళవింపుతో జనరంజకంగా ఆ కథను చెప్పాలనుకుంటున్నారు. ఈ కథకు లోకం ఊకొడితే సరిహద్దుల్లో తమ సైనికుల గోడదూకుళ్లకు క్లీన్‌చిట్ దొరికినట్టే. ఈ కథ చెప్పాలన్న ఆలోచన ఈనాటిది కాదు. ఇంచుమించు 'చైనా డ్రీమ్'కు ఉన్నంత వయసు ఈ ఆలోచనకు కూడా ఉన్నది.

ఐరోపావాళ్లు నల్లమందు యుద్ధాలతో చింగ్ వంశ సామ్రాట్టు మెడలు వంచినప్పుడు చైనా ప్రజల ఆత్మగౌరవం దెబ్బతిన్నది. ఆ అవమానంలోంచి పుట్టిందే 'చైనా డ్రీమ్స్'. అప్పటివరకూ ప్రపంచంలో తామే అందరికన్నా గొప్పవాళ్లమనే అభిప్రాయంతో చైనా ప్రజలుండేవారు. వారికి అందుబాటులో ఉన్న చరిత్ర, పుస్తకాలు ఈ అభిప్రాయాన్ని కలిగించాయి. ఐరోపావాళ్లు ఈ అభిప్రాయాన్ని అవహేళన చేశారు. మళ్లీ పూర్వపు ఔన్నత్యాన్ని సాధించాలనే సంకల్పం చైనీయుల మెదళ్లలో మొగ్గతొడిగిందప్పుడే. ఆధునిక చైనా నిర్మాత చైర్మన్ మావో జెడాంగ్ 'చైనా డ్రీమ్'ను పట్టాలెక్కించారు. ఆ తర్వాత ఈ అంశాన్ని బలంగా ముందుకు తెచ్చింది మాత్రం ప్రస్తుత దేశాధ్యక్షుడు షీ జిన్‌పింగ్.

జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిందే తడవుగా 'చైనా డ్రీమ్' గురించి భజించడం మొదలుపెట్టాడు. నిజానికి అప్పటికే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చైనా ఆవిర్భవించింది. ప్రపంచపు వస్తూత్పత్తి కార్ఖానాగా అది మారింది. 'చైనా డ్రీమ్'లో మిగిలిన భాగం అగ్రరాజ్యంగా అవతరించడం. నాలుగువేల సంవత్సరాలకు పైగా అందుబాటులో ఉన్న చరిత్రలో పూర్వపు రాజులు జయించిన, పాలించిన భూభాగాలన్నింటినీ మళ్లీ చైనాలో కలిపేసుకోవడం. ఈ రెండు అంశాల మీదా జిన్‌పింగ్ దృష్టి నిలిపారు.

జిన్‌పింగ్ తలకెత్తుకున్న బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ) కార్యక్రమం పూర్తిగా సాకారమైతే ప్రపంచంలోని కీలక భూభాగాల మీద, వనరుల మీద, మార్కెట్‌ల మీదా చైనాకు ఆధిపత్యం లభిస్తుంది. ఈ ఆధిపత్యమే అగ్రరాజ్య హోదాకు గుర్తు. బీఆర్ఐ పథకంలో అత్యంత వ్యూహాత్మకమైన భూభాగం పూర్వపు ఉమ్మడి జమ్ము–కశ్మీర్ ప్రాంతం. ఇందులో ఐదు ప్రధాన భౌగోళిక ఉపవిభాగాలున్నాయి. జమ్మూ ప్రాంతం, కశ్మీర్ లోయ, లదాఖ్, గిల్గిట్–బాల్టిస్తాన్, ఆక్సాయిచిన్‌లు ఆ విభాగాలు. కశ్మీర్ లోయలో పడమటి భాగం, గిల్గిట్ బాల్టిస్తాన్ పూర్తిగా పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్నాయి. ఆక్సాయిచిన్ చైనా ఆక్రమణలో ఉన్నది. జమ్ము ప్రాంతం, మిగిలిన కశ్మీర్ లోయ, లదాఖ్‌లు భారత్‌లో ఉన్నాయి. ఇటీవలే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము–కశ్మీర్ రాష్ట్రాన్ని మన ప్రభుత్వం విభజించింది.

లదాఖ్‌ను, పాక్ ఆక్రమణలో ఉన్న గిల్గిట్ బాల్టిస్తాన్‌ను కలిపి ఒక కేంద్ర పాలిత ప్రాంతంగా, జమ్ము–కశ్మీర్‌లను కలిపి ఒక కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించారు. ఆక్సాయిచిన్‌ను లదాఖ్‌లో అంతర్భాగంగా భారత్ పరిగణిస్తుంది. ఆక్సాయిచిన్ నుంచి దక్షిణంగా కొద్ది మైళ్ల దూరంలోనే ప్యాంగ్యాంగ్ సో సరస్సు ఉంటుంది. ఆ కొద్ది భూభాగాన్ని అదుపులోకి తీసుకుంటే సరస్సుకు ఉత్తర, తూర్పు భాగాలు పూర్తిగా చైనా వశమవుతాయి. ఈ వ్యూహం ప్రకారం జరిగిందే గల్వాన్ ఘర్షణ. తాజా అనుమానాల ప్రకారం ఇప్పుడు మొత్తం లదాఖ్‌పైనా, పాక్ ఆక్రమణలో ఉన్న గిల్గిట్–బాల్టిస్తాన్ పైనా కూడా చైనా కన్నేసింది. ఇప్పుడు మనం రెడీమేడ్‌గా విడగొట్టిన రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకదాని మీద చైనా గురిపెట్టినట్టు కనిపిస్తున్నది. చైనా కొత్తగా చెప్పబోయే కథలో ఈ అంశం ఉండబోతున్నది.

టిబెట్‌ను చైనా పశ్చిమ ప్రావిన్స్ షింజియాంగ్ రాజధాని కష్కర్‌కు అనుసంధానిస్తూ ఆక్సాయిచిన్ మీదుగా ఇప్పటికే భారీ రహదారిని చైనా అభివృద్ధి చేసింది. అక్కడి నుంచి లదాఖ్ మీదుగా కారాకోరం హైవేను కలుపుతూ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోగలిగితే చైనా బీఆర్ఐ కార్యక్రమానికి పెద్ద ఊతం లభిస్తుంది. లదాఖ్, గిల్గిట్–బాల్టిస్తాన్‌ల మధ్య 750 చదరపు కిలోమీటర్ల వైశాల్యం గల షాక్స్‌గమ్ ప్రాంతాన్ని పాకిస్తాన్ గతంలోనే ధారాదత్తం చేసింది. ఐనా కూడా ఈ ప్రాంతాన్ని మొత్తంగా కబళించడానికే చైనా ప్రయత్నాలు మొదలుపెట్టింది. గిల్గిట్ – బాల్టిస్తాన్ నుంచి దక్షిణ ముఖంగా పాకిస్తాన్ గుండా అరేబియా సముద్రాన్ని చేరుకోవచ్చు. అక్కడ పాక్ తీరంలో గ్వాదర్ నౌకా స్థావరాన్ని కూడా ఇప్పటికే చైనా ఏర్పాటు చేసుకున్నది. హిందూ మహా సముద్రంలోకి వెళ్లడానికి చైనాకు రెండోమార్గం లభ్యమవుతుంది.

గిల్గిట్ నుంచి పశ్చిమంగా అఫ్గానిస్తాన్ మీదుగా పశ్చిమాసియా చేరువవుతుంది. ఇరాన్‌తో చైనా సంబంధాలు ఇటీవల గణనీయంగా మెరుగైన నేపథ్యంలో ఈ వెసులుబాటు చైనాకు లాభిస్తుంది. ఉత్తర దిశలో సెంట్రల్ ఏసియన్ రిపబ్లిక్‌లపై కర్ర పెత్తనానికి కూడా ఉపయోగపడుతుంది. షింజియాంగ్ రాష్ట్రంలోని వీగర్ ముస్లింల అసంతృప్తికి సెంట్రల్ ఏసియా ఆజ్యం పోయకుండా చూసుకోవచ్చు. పైగా గిల్గిట్ – బాల్టిస్తాన్ అపారమైన ఖనిజ సంపదకు ఆలవాలమని భావిస్తున్నారు. హిమనీ నదాలకు నిలయం ఈ ప్రాంతం. ఈ నదాల్లో అపారమైన జలరాశి నిక్షిప్తమై ఉందట! ఈ ప్రాంతంలో సింధు నది, దాని ఉపనదుల మీద జలవిద్యుత్కేంద్రాలను నిర్మిస్తే 40 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చుట. ఇంత కీలకమైన ప్రాంతం కనుకనే చైనా కన్నేసింది. మరి కబళించేదెట్లా?

షీ జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పురావస్తు పరిశోధన (ఆర్కియాలజికల్ సర్వే) మీద చైనా ప్రభుత్వానికి ఆపేక్ష పెరిగింది. టిబెట్ ప్రాంతపు ఉజ్వల గతాన్ని వెలికి తీయడానికి పలుచోట్ల తవ్వకాలు మొదలుపెట్టారు. క్రీస్తు పూర్వం ఐదారు శతాబ్దాల నుంచి సుమారు వెయ్యేళ్లపాటు టిబెట్ భూభాగంలో షాంగ్‌షుంగ్ రాజ్యం ఓ వెలుగు వెలిగిందనీ, ఆనాటి నిర్మాణ కౌశలం, నాగరికతలపై సర్వే నిపుణులు ఇస్తున్న ప్రకటనలు అంతర్జాతీయ మీడియాలో అడపాదడపా అచ్చవుతూనే ఉన్నాయి. మూతి ముడుచుకుని బిగదీసుకున్నట్టుగా ఒక బ్యూరోక్రాట్ మాదిరిగా కనిపించే జిన్‌పింగ్‌కు ఆర్కియాలజీ పట్ల గల మక్కువపై జనం ఆశ్చర్యపోతూనే ఉన్నారు. కాకపోతే తవ్వకాల కేంద్రీకరణ ఎక్కువగా లదాఖ్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లోనూ, టిబెట్ – ఇండియా సరిహద్దుల్లోనూ కేంద్రీకృతం కావడమే మరింత ఆశ్చర్యం కలిగిస్తున్నది.

పశ్చిమ టిబెట్ ప్రాంతంలోనూ, ప్రస్తుత లదాఖ్, గిల్గిట్–బాల్టిస్తాన్ ప్రాంతంలోనూ షాంగ్‌షుంగ్ (ఝూంగ్ ఝుంగ్) రాజ్యం విస్తరించి ఉండేదనీ, క్రమంగా టిబెట్ ప్రాంతమంతటికీ విస్తరించిందనీ చెబుతున్నారు. టిబెట్‌తోబాటు అరుణాచల ప్రదేశ్, భూటాన్, నేపాల్ ప్రాంతాలు (లదాఖ్ సహా) కూడా ఒక దశలో షాంగ్‌షుంగ్ రాజ్యంలో భాగంగా ఉండేవట! వాటికి శాస్త్రీయ ఆధారాలను 'సమకూర్చే' పనిలో ఇప్పుడు చైనా బిజీగా ఉన్నదట! ఆర్కియాలజీ నిపుణులు రేయింబవళ్లు ఈ అంశంపై కృషి చేస్తున్నారు. టిబెట్‌కు బౌద్ధమత సంక్రమణ కూడా షాంగ్‌షుంగ్ ద్వారానే జరిగింది. ఏడో శతాబ్దంలో అప్పటికే ప్రాభవం తగ్గిన షాంగ్‌షుంగ్‌ను టిబెట్ ఆక్రమించింది.


1950వ దశకంలో టిబెట్‌ను దురాక్రమణ గావించక ముందు భారత్‌కు చైనాతో గట్టు పంచాయతీ లేదు. అది మన సరిహద్దు దేశం కాదు. టిబెట్‌తోనే ఉత్తరాన లదాఖ్ నుంచి తూర్పున అరుణాచల్ వరకు సరిహద్దు ఉన్నది. భారత్–టిబెట్‌ల మధ్యన బ్రిటిష్ వాళ్లు గీసిన మెక్‌మహాన్ సరిహద్దు రేఖ చెల్లుబాటయింది. చైనా దురాక్రమణ తర్వాత ఆ సరిహద్దు రేఖను గుర్తించడానికి అది నిరాకరిస్తున్నది. సరిహద్దు రేఖలు సామ్రాజ్యవాదుల కుట్రగా చైనా అభివర్ణిస్తున్నది. భారత్‌తో పాటు చాలా దేశాల్లో నేటికీ టిబెటన్ల స్వాతంత్ర్య కాంక్ష పట్ల ఇంకా సానుభూతి వ్యక్తమవుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలో షాంగ్‌షుంగ్ నాగరికతను తవ్వి తీయడానికి చైనా ప్రయత్నాలు మొదలుపెట్టింది.

షాంగ్‌షుంగ్ నాగరికతకు చైనా ప్రాచీన సామ్రాజ్యాలకు ఉన్న సారూప్యతనూ, సామీప్యతనూ నిర్ధారించడం కోసం చైనా ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నాలు ఫలిస్తే షాంగ్‌షుంగ్ రాజ్యం చైనాదవుతుంది. ఈ రాజ్యంలోంచి ఉద్భవించినది గనుక టిబెట్ కూడా తమదే అవుతుంది. టిబెటన్ల స్వాతంత్ర్య కాంక్ష చెల్లదు. టిబెట్‌కు ఆధారం షాంగ్‌షుంగ్ రాజ్యం కనుక ఆ రాజ్యంలో ఉన్న భాగాలన్నీ టిబెట్‌కే చెందుతాయి. ఆ లెక్కన గిల్గిట్–బాల్టిస్తాన్ దగ్గర్నుంచి లదాఖ్, నేపాల్, సిక్కిం, భూటాన్, అరుణాచల్‌ప్రదేశ్‌లు కూడా టిబెట్‌లో అంతర్భాగమవుతాయి. టిబెట్ చైనాలో అంతర్భాగం కనుక సహజంగానే ఇవన్నీ తమ ప్రాంతాలేనని చైనా వాదించబోతున్నది.

షాంగ్‌షుంగ్ కథ ద్వారా తన విస్తరణ కాంక్షను హేతుబద్ధం చేసుకోవడానికి చైనా అడుగులు వేస్తున్నది. రానున్న కాలంలో ఈ ప్రాంతాల్లో మరిన్ని ఘర్షణలు, సరిహద్దులు దాటడం వంటి ఘటనలు జరగవచ్చు. పూర్తిస్థాయి యుద్ధానికి మాత్రం చైనా ఒడిగట్టకపోవచ్చు. రెండూ అతిపెద్ద దేశాలైనందువల్ల, మిలిటరీ పరంగా బలమైన దేశాలైనందువల్ల, అణ్వస్త్ర రాజ్యాలైన కారణంగా అటువంటి దుస్సాహసం చేయకపోవచ్చు. వాటికంటే ఆర్థిక కారణాలు మరీ ముఖ్యమైనవి. చైనా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్‌ది ఎనిమిదో స్థానం. చైనా మొత్తం ఎగుమతుల్లో కేవలం మూడు శాతం మాత్రమే. కానీ చైనా – భారత్ వాణిజ్యంలో చైనాకు భారీ మిగులు ఉంటున్నది. చైనావాళ్లు 94 బిలియన్ డాలర్ల కిమ్మత్తయిన సరుకులను ఎగుమతి చేస్తే భారత్ నుంచి 21 బిలియన్ డాలర్లకు సరిపడా దిగుమతులను మాత్రమే చేసుకుంటున్నారు. ఈ ద్వైపాక్షిక వ్యాపారంలో భారత్‌కు 73 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు. ఆ మేరకు చైనాకు లాభం. వాణిజ్యంలో చైనాకు లాభాలు పండించే దేశాల్లో భారత్‌ది నాలుగో స్థానం.

భారత పారిశ్రామిక రంగం, వినియోగదారుల మార్కెట్ చైనా మీద చాలా ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. చైనాతో వాణిజ్య సంబంధాలు తెగదెంపులు చేసుకోవాలన్న డిమాండ్‌పై స్పందిస్తూ అది భారత్‌కే తీవ్ర నష్టాన్ని కలుగజేస్తుందని నీతిఆయోగ్ మాజీ వైస్‌చైర్మన్ పనగారియా హెచ్చరించడం గమనార్హం. కనుక రెండు దేశాలు యుద్ధానికి సిద్ధపడకపోవచ్చు. కానీ చైనా తన విస్తరణ కాంక్షను సమర్థించుకోవడానికి క్రమంగా చొచ్చుకొని రావడాన్ని హేతుబద్ధం చేసుకోవడానికీ పురావస్తు పరిశోధనలతో ముందుకొస్తున్నది. ఇప్పుడది ఆర్కియాలజికల్ వార్‌ను ప్రారంభించింది. షాంగ్‌షుంగ్ నాగరికతపై అందుబాటులో ఉన్న సమాచారాన్ని చదువుతున్నప్పుడు, చైనా కంటే భారత సంస్కృతితోనే దానికి ఎక్కువ సంబంధం ఉన్నట్టు సాధారణ పాఠకుడికి కూడా అర్థమవుతుంది. కానీ, మన ఆర్కియాలజీని మనం దేశ సమగ్రత కోసం, జాతి గౌరవం కోసం వాడటాన్ని మానేశాం. ఇప్పుడు మన పురావస్తు పరిశోధనంతా మసీదులకు మాత్రమే పరిమితమైంది. మసీదులను తవ్విపోసి, ఆలయాల ఉనికిని వెలికితీసే పనిలో మునిగి తేలుతున్నది. చైనావాళ్లు వారి జాతీయతను ఇనుమడింపజేసుకోవడానికి మనం మన జాతిని చీల్చడానికి ఆర్కియాలజీని ఉపయోగించుకుంటున్నాము. ఇద్దరి మధ్యన ఇదీ తేడా!

vardhelli1959@gmail.com




ఈ పటంలోని ఆక్సాయిచిన్ ప్రాంతం ఇప్పటికే చైనా ఆక్రమణలో ఉన్నది. లదాఖ్, గిల్గిట్ – బాల్టిస్తాన్‌లను కలిపి భారత ప్రభుత్వం ఒక కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించింది. కానీ, గిల్గిట్ – బాల్టిస్తాన్ పాక్ ఆక్రమణలో ఉన్నది. మనం కేంద్ర పాలితంగా ప్రకటించుకొన్న ఈ రెండు ప్రాంతాలు చైనాకే చెందుతాయనే తర్కాన్ని ప్రతిపాదించేందుకు చైనా సిద్ధపడుతున్నది. చైనా ప్రారంభించిన బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ కార్యక్రమానికి ఈ ప్రాంతం కీలకంగా ఉపయోగపడే అవకాశం ఉన్న నేపథ్యంలో చైనా ఓ కొత్త కథానికను రచిస్తున్నది.

> షీ జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పురావస్తు పరిశోధన (ఆర్కియాలజికల్ సర్వే) మీద చైనా ప్రభుత్వానికి ఆపేక్ష పెరిగింది. టిబెట్ ప్రాంతపు ఉజ్వల గతాన్ని వెలికి తీయడానికి పలుచోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. క్రీస్తు పూర్వం ఐదారు శతాబ్దాల నుంచి సుమారు వెయ్యేళ్లపాటు టిబెట్ భూభాగంలో షాంగ్‌షుంగ్ రాజ్యం ఓ వెలుగు వెలిగిందనీ, ఆనాటి నిర్మాణ కౌశలం, నాగరికతలపై సర్వే నిపుణులు ఇస్తున్న ప్రకటనలు అంతర్జాతీయ మీడియాలో అడపాదడపా అచ్చవుతూనే ఉన్నాయి. మూతి ముడుచుకుని బిగదీసుకున్నట్టుగా ఒక బ్యూరోక్రాట్ మాదిరిగా కనిపించే జిన్‌పింగ్‌కు ఆర్కియాలజీ పట్ల గల మక్కువపై జనం ఆశ్చర్యపోతూనే ఉన్నారు.
>
> షాంగ్‌షుంగ్ నాగరికతకు చైనా ప్రాచీన సామ్రాజ్యాలకు ఉన్న సారూప్యతనూ, సామీప్యతనూ నిర్ధారించడం కోసం చైనా ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నాలు ఫలిస్తే షాంగ్‌షుంగ్ రాజ్యం చైనాదవుతుంది. ఈ రాజ్యంలోంచి ఉద్భవించినది గనుక టిబెట్ కూడా తమదే అవుతుంది. టిబెటన్ల స్వాతంత్ర్య కాంక్ష చెల్లదు. టిబెట్‌కు ఆధారం షాంగ్‌షుంగ్ రాజ్యం కనుక ఆ రాజ్యంలో ఉన్న భాగాలన్నీ టిబెట్‌కే చెందుతాయి. ఆ లెక్కన గిల్గిట్ – బాల్టిస్తాన్ దగ్గర్నుంచి లదాఖ్, నేపాల్, సిక్కిం, భూటాన్, అరుణాచల్‌ప్రదేశ్‌లు కూడా టిబెట్‌లో అంతర్భాగమవుతాయి. టిబెట్ చైనాలో అంతర్భాగం కనుక సహజం గానే ఇవన్నీ తమ ప్రాంతాలేనని చైనా వాదించబోతున్నది.

కలుపుకొని పోవడమే సుపరిపాలన

సందర్భం




బండారు దత్తాత్రేయ

ఈ రోజు క్రిస్మస్ – యేసు క్రీస్తు పుట్టిన రోజు. ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వం అనే ఆయన బోధనలు మానవాళికి జీవనాడి లాంటివి. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ... ముఖ్యంగా క్రైస్తవ సోదరులకు నా క్రిస్మస్ శుభాకాంక్షలు. మన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా 1924లో మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఇదే రోజున జన్మించడం యాదృచ్ఛికం! ఆయన శాంతి, సహజీవనం, కరుణ, అందరికీ గౌరవం, సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి ఆదర్శాలకు జీవితాంతం కట్టుబడి ఉన్నారు. కవి, రచయిత, పాత్రికేయుడు, రాజనీతిజ్ఞుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనికుడుగా ప్రసిద్ధులు.

వాజ్‌పేయి 1932లో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. 1947లో ప్రచారక్ అయ్యారు. 1951లో భారతీయ జనసంఘ్‌లో సభ్యత్వం పొందడం ద్వారా అధికారికంగా రాజకీయాల్లో చేరారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనల ద్వారా ఆయన ఎంతో స్ఫూర్తి పొందారు. 1957లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఉత్తరప్రదేశ్‌లోని బల్‌రాంపూర్ నుంచి ఎన్నికై ... ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడా పార్లమెంట్‌లో ఆయన చేసిన చర్చోపచర్చలకు ముగ్ధులై వాజ్‌పేయి తన స్థానాన్ని 'ఒక రోజు' ఆక్రమిస్తారని అంచనా వేశారు. 1980లో ఆయన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడయ్యారు.

1977లో జనతా పార్టీ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా, వివిధ ముఖ్యమైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల అధిపతిగా, ప్రతిపక్ష నాయకుడిగా దేశానికి తన అత్యుత్తమ సేవలను అందించారు. ఆయన 'నేషన్ ఫస్ట్' అనే విశ్వాసానికి ముగ్ధుడై, అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రతిపక్ష నేతగా ఉన్న వాజ్‌పేయిని ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించవలసిందిగా కోరారు. దౌత్య విషయాలపై ఆయన సాధికారత అద్భుతమైనది.

1996లో ఆయన బీజేపీ మొదటి ప్రధానమంత్రి అయ్యారు. అతి కొద్దిరోజులే ఆయన ప్రభుత్వం ఉంది. తరువాత 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన నాయకత్వంలో పోఖ్రాన్ వద్ద భారత్ రెండో దఫా అణుపరీక్షలను నిర్వహించింది. ఒకవైపు దేశ భద్రతకు కావలసిన ఏర్పాట్లు చేస్తూనే మరోవైపు పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవాలనే ఆయన చూశారు. లాహోర్ బస్సు యాత్ర చేపట్టడం, ఆగ్రా శిఖరాగ్ర సమావేశానికి పర్వేజ్ ముషారఫ్‌ను భారత్‌కు ఆహ్వానించడం వంటివి ఆయన సాహసోపేత



అటల్ బిహారీ వాజ్‌పేయి

విధానంలో కొన్ని మెరుపులు. తర్వాత కార్గిల్ యుద్ధంలో ఆయన నాయకత్వంలో పాక్‌పై విజయం సాధించడం ముదావహం.

ప్రధానమంత్రిగా వాజ్‌పేయి మౌలిక వసతులను ఉన్నతీకరించడానికి కృషి చేశారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన సరళీకరణ స్ఫూర్తిని ముందుకు తీసుకుపోయి, మరిన్ని భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ప్రభుత్వ పెట్టుబడులను ఉపసంహరించడానికి ఏకంగా ప్రత్యేక 'పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖ'ను సృష్టించారు. 6–14 ఏళ్లలోపు పిల్లలకు ప్రాథమిక విద్యను ఉచితంగా అందించడానికి 'సర్వశిక్షా అభియాన్'ను ప్రారంభించడం చారిత్రక నిర్ణయం. దేశంలో నదులను అనుసంధానించాలనేది ఆయన చిరకాల వాంఛ. 'స్వర్ణ చతుర్భుజి' ప్రాజెక్ట్, 'ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన' ద్వారా రహదారుల నిర్మాణానికి గొప్ప ఊపునిచ్చారు.

అనేక దశాబ్దాలుగా పార్టీలో, పార్లమెంట్‌లో, అలాగే కేంద్ర మంత్రివర్గంలో ఆయన సహాధ్యాయిగా ఉన్న నాకు... ఆయన ఒక నిష్ణాతుడైన రాజకీయ నాయకుడిగా, నిస్వార్థ, అంకితభావం ఉన్న నాయకుడిగా తెలుసు. పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించే ప్రయత్నానికి ఎప్పుడూ ఆయన మద్దతు ఇవ్వలేదు. లాల్ కృష్ణ అద్వాణీ రథయాత్ర చేస్తూ బిహార్‌లో అరెస్టు అయినప్పుడు నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నాను. ఆ సందర్భంగా వారం రోజులకు పైగా పార్లమెంట్ కార్య కలాపాలకు అంతరాయం ఏర్పడింది. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో వాజ్‌పేయి మాట్లాడుతూ... 'పార్లమెంటు చర్చోప చర్చలకు వేదిక. మనం చర్చకు అనుమతించాలి. మన రాజకీయ పోరాటం పార్లమెంటు వెలుపల జరగాలి...' అన్నారు.

వాజ్‌పేయి దార్శనికతను అందిపుచ్చుకుని నేడు ప్రధాని నరేంద్ర మోదీ ఎవరూ వెనుకబడి ఉండకూడదు అన్న 'ఆత్మ నిర్భర్ భారత్' కల త్వరగా సాకారం అవ్వడానికి సుపరిపాలన అందిస్తున్నారు. జన్‌ధన్–ఆధార్–మొబైల్ అనేవి ప్రజల జీవితాల్లో సానుకూల మార్పును తెచ్చాయి.

వాజ్‌పేయి జయంతిని 'జాతీయ సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకుంటున్న సందర్భంగా, ప్రజలు, నాయకులు, అధికారులు... దేశం పట్ల భక్తినీ, సమాజం పట్ల గౌరవాన్నీ కలిగి ఉండాలి. బలమైన, ఆరోగ్యకరమైన, అందరినీ కలుపుకొని పోయే దేశ నిర్మాణమే వాజ్‌పేయికి నిజమైన నివాళి. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన పరిపాలనతో మాత్రమే భారత్‌ను విశ్వ గురువుగా తీర్చిదిద్ద గలుగుతాం!

వ్యాసకర్త హరియాణా గవర్నర్

(నేడు జాతీయ సుపరిపాలనా దినోత్సవం)

నిత్యసాహితీ ప్రవాహి


సందర్భం



కుప్పిలి పద్మ

ఒకసారి నలభయ్యేళ్లు వెనక్కి వెడితే... విశాఖ సాహితిలో పనిచేసిన ప్రముఖ కథారచయిత మల్లాప్రగడ రామారావు ఉద్యోగరీత్యా రాజమహేంద్రవరం వచ్చారు. అంతలో కొడవటిగంటి కుటుంబరావు (కొ.కు.) కన్ను మూసినట్టు వార్త వచ్చింది. ఒకనాటి తెలుగువారి సాహిత్య రాజధాని అయిన రాజమహేంద్రవరంలో కొ.కు. సంతాప సభ జరగక పోవడం ఆయనకు తలవంపుగా అనిపించింది. ఒక సాహితీ సంస్థను ఏర్పరచాలన్న వారి ఆలోచనకి మరికొందరు ఔత్సాహికులు కలిశారు. 1980 డిసెంబర్ 25న 'సాహితీ వేదిక' అవతరించింది. ఆ తర్వాత నాతో సహా మరెందరో చేరికతో అది మరింత వైశాల్యాన్ని తెచ్చుకుని యేడెనిమిదేళ్లు ఉనికిని చాటుకుంది. సభ్యుల్లో అనేకమంది తలోవైపుకీ చెదిరిపోవడంతో వేదిక క్రమంగా కనుమరుగై ఒక తీపి జ్ఞాపకంగా మిగిలింది. ఇప్పుడు మళ్ళీ ఈ నెల 25, 26 తేదీల్లో వేదిక సభ్యులం వేదిక ప్రస్థానాన్ని పునశ్చరణ చేసుకునేందుకు కలుసుకోబోతున్నాం.

అనేక ప్రత్యేకతలున్న సంస్థ 'సాహితీవేదిక'. అందరూ వక్తలు, శ్రోతలుగా ఉండే ఒక ప్రజాస్వామిక వేదికగా ఉండేది. భిన్న భావాలు, సిద్ధాంతాలు, ఆచరణలు, ఆకాంక్షలు ఉన్న... రచయితలూ, చదువరులతో, 'నూరు ఆలోచనలు సంఘర్షించనీ వెయ్యి పువ్వులు వికసించనీ' అన్నట్టుగా భావప్రకటనా స్వేచ్ఛతో ప్రభాత గౌతమిలా తళతళలాడుతుండేది. ఉత్తమ సాహిత్య ప్రమాణాలను పాటించడంలో వేదిక ఎన్నడూ రాజీపడలేదు. వామపక్షవాదులు మొదలు కొని సాంప్రదాయవాదుల వరకూ సభ్యులుగా ఉండేవారు. ఒకరినొకరం సహనంగా చెవొగ్గి వినటం, గౌరవించాల్సిన విషయాల్ని గౌరవించటం, విమర్శించాల్సిన వాటిని విమర్శించే పద్ధతిని పాటించాం.



వేదిక కార్యక్రమాలు ఎంతో ఆసక్తిగొలిపేవి. వాటి కోసం ఉత్సాహంగా ఎదురు చూసేవాళ్ళం. 'నిరుడు కురిసిన హిమ సమూహములు' అనే విభాగం కింద వెనుకటి తరం రచయితల కథో, కవితో చదవడంతో సమావేశాన్ని ప్రారంభించేవారం. ప్రతినెలా రెండవ ఆదివారం జరిపే 'సమాలోచన' కార్యక్రమంలో ఆయా విశిష్ట రచనలపై ప్రసంగ వ్యాసాలు చదివేవారం. ఉగాది రోజున సాయంత్రం 'ఇష్ట కవితా పఠనం'లో తనకి ఇష్టమైన కవి నుండి తాము ఎన్నుకున్న కవితని గోదావరి నదీతీరంలో మెట్ల మీద కూర్చుని పఠించేవాళ్ళం.

వేదిక తొలి కథాసంకలనం 'కథావేదిక'ను ఆర్ఎస్ సుదర్శనం, రెండవ కథాసంకలనం 'కథాగౌతమి'ని కె. వాసమూర్తి, మొదటి 'కవితావేదిక'ను గుంటూరు శేషేంద్ర శర్మ, 'ఆర్కెష్ట్రా'ను వేగుంట మోహనప్రసాద్ ఆవిష్కరించడం వేదిక సభ్యులకి విలువైన జ్ఞాపకం. రెండవ వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా కాళీపట్నం రామారావు పాల్గొనటం ఓ మధురస్మృతి. నేటి పునస్సమాగమాన్ని పురస్కరించుకుని వేదిక గురించిన ఒక విశేష సంచికను, కొంతమంది సభ్యుల పుస్తకాలను ఆవిష్కరించుకోబోతున్నాం. 'సాహితీ వేదిక' అందమంతా తన విశాలత్వమే. అది మా తలపుల్లో గోదావరిలా నిత్యప్రవాహి.

వ్యాసకర్త కవయిత్రి, కథకురాలు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899

● తిరుమలలో క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 62,055 మంది స్వామిని దర్శించుకోగా, 23,044 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి దర్శన టోకెన్లు లేని భక్తులకు 24 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం. Dy.CE/GS/SC/05/2022/OT. తేది: 22-12-2022

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 20-01-2023న 14-00 గం. వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం: 01 ఇ-టెండరు నం: 05_GS_SC_22_OT పని పేరు: SW-I: SC-KZJ మౌలాలీ మరియు చర్లపల్లి స్టేషన్ల మధ్య రైల్వే కి.మీ. 202/12-14 వద్ద IDA-NFC రోడ్ పైన 1x20.0m కాంపోజిట్ స్టీల్ గర్డర్ యొక్క ప్రస్తుతం గల ROB సమాంతరంగా 1x36.00+ 1x24.00 (C/C ఆఫ్ బేరింగ్స్) కాంపోజిట్ స్టీల్-I గర్డర్స్ తో 2 లేన్ రోడు ఓవర్ బ్రిడ్జి యొక్క ప్రతిపాదిత నిర్మాణం (డిపాజిట్‌వర్క్)
SW-II: SC-WD సెక్షన్ - బేగంపేట మరియు సనత్‌నగర్ స్టేషన్ మధ్య అమీర్‌పేట నుండి ఫతేనగర్ జంక్షన్ వరకు డైరెక్షన్‌లో కుడివైపున ప్రస్తుతం గల ROB నం 231 "A" కి సమాంతరంగా రైల్వే కి.మీ. 176/48-50 వద్ద 1x44.50m (SK)/ 1x41.816m (SQ స్పాన్ (c/c బేరింగ్స్) కాంపోజిట్ గర్డర్ గా అదనపు రెండు లేన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయుట
SW-III: పని పేరు: కరీంనగర్ - కరీంనగర్ స్టేషన్ వద్ద కొత్త FOB ఏర్పాటు చేయుట
సుమారు టెండరు విలువ: రూ. 160524076.54, బయానా: 952600.00, పూర్తి చేయవలసిన కాలం: 18 నెలలు, నిర్వహణ కాలం : 36 నెలలు.
1. టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదార్లు బయానా మొత్తమును ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
3. ఎట్టికారణం తెలియచేయుగుండా టెండరులు రద్దు చేయుటకు రైల్వేకి హక్కు కలదు.
4. కాగోరు టెండరుదార్లు GSTIN ఐడెంటిఫికేషన్ నంబర్లు పొంది, తమ ఆఫర్‌తో పాటు దాఖలు చేయవలసిందిగా కోరబడుచున్నారు.
డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, గతి శక్తి, సికింద్రాబాద్

ఇ-టెండరు నోటీసు నం. 400/ DRM/W/GNT తేది: 23-12-2022

దిగువ తెలిపిన పనుల కోసం దిగువ సంతకందారుచే 17-01-2023న 15-30 గం. వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
క్ర.సం: 01 టెండరు ఐడి: 2552 SrDEN/DEN: W. పని వివరణ: గుంటూరు డివిజన్‌లోని చీకటీగలపాలెం బల్లాస్ట్ డిపో వద్ద 50mm గేజ్‌లోని గట్టిది మరియు నాణ్యమైన మిషన్ క్రష్ స్టోన్ బల్లాస్ట్ సరఫరా మరియు పేర్చుకం మరియు మెకానికల్ పద్ధతుల ద్వారా ED/ హోపర్లు/ ట్రాఫిక్ బల్లాస్ట్ వ్యాగన్లలోకి దానిని లోడింగ్ చేయుట (1,75,000CUM) (రెండు ప్యాకెట్ విధానం)
సుమారు విలువ: రూ. 179179000/- బయానా: రూ. 1045900/-.
1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలు కొరకు అఖరి తేది 17-01-2023న 15.30 గం.వరకు. వివరమైన సమాచారం కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగాన్ కావలెను.
2. ఏదైనా తదుపరి సమాచారం / సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియచేయబడును.
డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్) గుంటూరు
A1512

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్
www.ireps.gov.in
http://www.scr.indianrailways.gov.in

ప్రేమోన్మాది దాడిలో ముగ్గురికి గాయాలు

- కొన్నాళ్లుగా యువతికి ప్రేమ పేరుతో వేధింపులు
- యువతి, ఆమె అక్క, వారి తల్లిపై సుత్తితో దాడి
- నిందితుడు జనసేన కార్యకర్త
- తూర్పుగోదావరి జిల్లాలో ఘటన



జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్‌తో నిందితుడు దాసరి వెంకటేష్

కడియం: తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంకలో ప్రేమోన్మాది దాడికి తెగబడ్డాడు. యువతితో పాటు ఆమె అక్క, తల్లిపై దాడి చేసి గాయపర్చాడు. పొట్టిలంక గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్ కడియపులంకకు చెందిన యువతిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ నెల 20న యువతి తండ్రికి ఫోన్ చేసి.. నీ చిన్న కుమార్తె నన్ను ప్రేమించకుంటే చంపేస్తా.. అంటూ బెదిరించాడు. అనంతరం శుక్రవారం రాత్రి యువతి ఇంటికి వెళ్లాడు. యువతితో పాటు, ఆమె అక్క, తల్లిపై సుత్తితో దాడి చేసి గాయపర్చాడు. వెంట తెచ్చుకున్న బ్లేడుతో తన మెడ, చేతిపై గాయపర్చుకున్నాడు. తల్లి, ఇద్దరు కుమార్తెలను బంధువులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా, వెంకటేష్‌ను అతడి స్నేహితులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కడియం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వాస్పత్రిలో ఉన్న బాధితులను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందననాగేశ్వర్, రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి పరామర్శించారు. ఇదిలా ఉండగా నిందితుడు దాసరి వెంకటేష్ జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడని, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ అనుచరుడని గ్రామస్తులు చెబుతున్నారు. తనపై యువతి కుటుంబ సభ్యులే దాడి చేశారని వెంకటేష్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఎన్టీఆర్ భోళా మనిషి.. అందుకే వెన్నుపోటుకు గురయ్యాడు

- రాజకీయాల్లో కుళ్లు, కుట్రలు, కుతంత్రాలు గమనించలేకపోయాడు
- ప్రభుత్వాలు అన్నం మినహా ఏదీ ఉచితంగా ఇవ్వరాదు
- మధ్యాహ్నం కొరమీను పెడితే సాయంత్రానికి బొచ్చె అడుగుతారు
- ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో వెంకయ్యనాయుడు



మురళీమోహన్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరిస్తున్న ఎం.వెంకయ్యనాయుడు

తెనాలి: సినిమా, రాజకీయ రంగాల్లో తనకు సాటి లేదనిపించుకున్న ఎన్టీ రామారావు రాజకీయాల్లో కుళ్లు, కుట్రలు, కుతంత్రాలు గమనించలేకపోయాడని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. 'ఒకరకంగా చెప్పాలంటే రాజకీయాల్లో ఆయన భోళామనిషి.. అందుకే వెన్నుపోటుకు గురయ్యాడని మనందరికి తెలుసు'నని వ్యాఖ్యానించారు. స్థానిక నాజరుపేటలోని ఎన్వీఆర్ కన్వెన్షన్ సెంటరులో శనివారం ఎన్టీ రామారావు శతాబ్ది చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవ సభకు మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి వెంకయ్యనాయుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. రాజకీయంగా ఎన్టీఆర్‌తో విభేదించే వారు కూడా ఆయన్ను అభిమానించే వారన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ఆలోచించారని చెప్పారు. ఆడపడుచులను ఆదరించి రాజకీయాల్లోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా చెబుతూ.. సనాతన, ఆధ్యాత్మిక విశ్వాసాలతో హైందవ ధర్మానికి ప్రతీకగా కనిపించిన ఎన్టీఆర్, దృఢమైన జాతీయవాది అన్నారు. దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మలుపు తిప్పి విలువలతో కూడిన రాజకీయాలను మనకందించిన ఎన్టీఆర్‌ను స్మరించుకోవాలని సూచించారు.

రాజకీయ నాయకులు ప్రజల్లోకి వెళ్లాలి

ప్రతి రాజకీయ నాయకుడు ప్రజల్లోకి వెళ్లాలనీ, వారితో కలిసి తిరగాలనీ, వారి కష్టాలు, నష్టాలు, బాధలు పంచుకోవాలని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. అట్టడుగు వర్గాలకు అన్నం పెట్టాలని చెబుతూ.. కేంద్ర ప్రభుత్వం 81 కోట్ల మందికి అందిస్తున్న ఉచిత బియ్యం పథకాన్ని ప్రస్తావించారు. అన్నీ ఉచితంగా ఇవ్వటం మొదలుపెడితే మధ్యాహ్నం కొరమీను పెడితే, సాయంత్రానికి బొచ్చె అడుగుతారని వ్యాఖ్యానించారు. చేపలు పట్టడం నేర్పాలిగానీ, చేపలు ఉచితంగా ఇవ్వరాదనే చైనా సామెతను ఉదహరించారు. భోజనం విషయం తప్పించి, మిగతా వాటిల్లో ప్రభుత్వాలు రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం వంటి వాటిపైనే దృష్టిపెట్టాలన్నారు. ఎన్టీఆర్ కేవలం వాటిపైనే ఫోకస్ పెట్టినందునే అంతగా ప్రజల్లోకి వెళ్లారని చెప్పారు.

తెలంగాణ హైకోర్టు జడ్జి జీఎస్ రాధారాణి మాట్లాడుతూ.. ఎన్టీఆర్, వెంకయ్యనాయుడును తెలుగుదనానికి ప్రతీకగా పోల్చారు. సభలో ఎన్టీఆర్ కుమార్తె డాక్టర్ గారపాటి లోకేశ్వరి చేతుల మీదుగా సినీనటులు మురళీమోహన్, జయచిత్రకు ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో గాంధీ జీవిత చరిత్రపై పుస్తకాన్ని ఎం.వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఎన్టీఆర్‌తో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. డాక్టర్ కొడాలి రాధిక జ్యోతి ప్రజ్వలన చేశారు. మాజీ మంత్రులు నన్నపనేని రాజకుమారి, నక్కా ఆనందబాబు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితోపాటు నందమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత చెన్నైకు చెందిన శివ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ నృత్య కళాకారుడు మాధవపెద్ది మూర్తి, ఆయన బృందం కూచిపూడి నృత్యాంశాలను ప్రదర్శించింది.

ఫ్లోరోసిస్ బాధితులకు వీల్‌చైర్ల పంపిణీ



బాధితులకు వీల్ చైర్స్ అందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు

పాతగుంటూరు: రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు అన్నారు. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల ఫ్లోరోసిస్ బాధితులకు వీల్ చైర్లు పంపిణీచేశారు. ముఖ్య అతిథి కృష్ణబాబు మాట్లాడుతూ ఫ్లోరోసిస్ బాధితులకు 235 వీల్ చైర్లు అందించడం అభినందనీయమని కొనియాడారు. వైద్యారోగ్య శాఖలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని, తద్వారా రోగులకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. కరోనా వైరస్ మరలా విస్తరించకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. కరోనాపై ఆందోళన అవసరం లేదని, వ్యక్తిగత జాగ్రత్తలతోనే దానిని ఎదుర్కో వచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని సూచించారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని, వైస్ చైర్మన్ పి.రామచంద్రరాజు, రోటరీ క్లబ్ 3,150 జిల్లా గవర్నర్ తేళ్ల రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఏసీ జ్యువెలరీస్ ప్రారంభం



విష్ణుకు జ్ఞాపికను అందజేస్తున్న సంస్థ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఎంజీ రోడ్డులోని లబ్బీపేటలో ప్రముఖ జ్యువెలరీస్ సంస్థ అయిన ఎన్‌ఏసీ తమ ఆధునీకరించిన షోరూంను శనివారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ హాజరయ్యారు. - విజయవాడ

ఢిల్లీ యాత్ర తర్వాత అమరావతి ఉద్యమం క్లోజ్

- 818వ రోజు రిలే దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నేతలు



రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నేతలు

తాడికొండ: ఢిల్లీ యాత్ర అనంతరం అమరావతి ఉద్యమం పూర్తిగా మూతపడి ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్‌గా దాక్కున్నారని బహుజన పరిరక్షణ సమితి నేతలు ఎద్దేవా చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన రిలే దీక్షలు శనివారం 818వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ.. చంద్రబాబు చేసిన గారడీలో పడిన కులవాదులంతా ఈ ప్రాంతంలో వ్యాపారం చేసేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి పెట్టుబడులు పెట్టి ప్రయోజనం పొందేందుకు వేసిన ఎత్తుగడలు దుర్మార్గమన్నారు. అధికారం కోసం చంద్రబాబు అడ్డదారులు తొక్కుతూ ప్రజలను తప్పుదారి పట్టించాలని చూడటం సిగ్గుచేటని, ఐదు కోట్ల మంది ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోకుంటే.. తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. పేదల సంక్షేమం వదిలి పెద్దల కోసం పైరవీలు చేస్తున్న ఎల్లో మీడియా, ప్యాకేజీ పార్టీలు 2024 తర్వాత రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోవడం ఖాయమన్నారు.

ఏసీబీ కస్టడీలో ఆర్డీవో రోజ్‌మాండ్

నెల్లూరు (వీఆర్సీసెంటర్): నెల్లూరు జిల్లా పౌరసరఫరాల సంస్థ కుంభకోణం కేసులో అరెస్టయి జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న సూళ్లూరుపేట ఆర్డీవో రోజ్‌మాండ్‌ను శనివారం ఏసీబీ అధికారులు విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్నారు. ఏసీబీ కార్యాలయంలో డీఎస్పీ మోహన్ ఆధ్వర్యంలో ఆమెను విచారిస్తున్నారు. జిల్లా పౌరసరఫరాల సంస్థలో జరిగిన కుంభకోణంలో ఆమె పాత్ర, నిధుల దుర్వినియోగం, ఇతరుల ప్రమేయం లాంటి విషయాలపై కూపీ లాగుతున్నారు. ఈ కుంభకోణంలో పక్కదోవ పట్టిన నిధులతో ఆమె అక్రమంగా ఏయే ప్రాంతాల్లో, ఏ మేరకు ఆస్తులు కొనుగోలు చేశారో కూడా ఆరాతీస్తున్నారు. విచారణ పూర్తిస్థాయిలో జరిపిన అనంతరం ఆమెకు సంబంధించిన స్థిర, చర ఆస్తులపై సోదాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

వైఎస్సార్ చలువతోనే నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు

- ప్రముఖ సినీనటుడు త్రిపురనేని సాయిచంద్
- చెన్నై నుంచి పొట్టి శ్రీరాములు స్వగ్రామం పడమటిపల్లికి త్రిపురనేని పాదయాత్ర



సాయిచంద్‌కు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

పీసీ పల్లి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చలువతోనే నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టారని ప్రముఖ సినీనటుడు త్రిపురనేని సాయిచంద్ అన్నారు. సాయిచంద్ ఈ నెల 15వ తేదీ చెన్నైలోని అమరజీవి స్మారక స్తూపం వద్ద నుంచి ప్రారంభించిన పాదయాత్ర శనివారం పొట్టి శ్రీరాములు స్వగ్రామం ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం పడమటిపల్లికి చేరింది. పాలేటిగంగ మీదుగా పీసీ పల్లి వచ్చిన సాయిచంద్‌కు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పొట్టి శ్రీరాములు ఇంటి వద్ద ఆయన విగ్రహానికి సాయిచంద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడైన తన తండ్రి త్రిపురనేని రామస్వామి గతంలో పొట్టి శ్రీరాములుతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. తన తండ్రి ఆశయాల సాధనే లక్ష్యంగా పొట్టి శ్రీరాములుపై అభిమానంతో పాదయాత్ర చేయడం ఆనందంగా ఉందన్నారు. ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ సీహెచ్ కృష్ణ, వాసవీ సంఘాల అధ్యక్షుడు దేవతి వెంకటేశ్వర్లు, చలువాది బద్రీ నారాయణ, అవోపా అధ్యక్షుడు రాంబాబు, యేల్చూరి బాలకొండలరావు, శిద్దా సూర్యకుమారి పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ సీఎంను కలిసిన స్వాత్మానందేంద్ర



సాక్షి, న్యూఢిల్లీ/సింహాచలం: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను విశాఖ శ్రీశారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ శనివారం భోపాల్‌లోని ఆయన నివాసంలో కలిశారు. జనవరి 27 నుంచి విశాఖపట్నంలో ప్రారంభం కానున్న శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక, రాజశ్యామల అమ్మవారి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్రకు శంకరుల చిత్రపటాన్ని సీఎం చౌహాన్ బహూకరించారు. బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మురళీధరరావు పాల్గొన్నారు.

హైదరాబాద్ గొప్పలు కాదు..ఏపీకి ఏం చేశారో చెప్పండి!

- తెలంగాణలోనే మీరు రాజకీయాలు చేసుకోండి
- చంద్రబాబు తీరును తప్పుపట్టిన బీజేపీ ఎంపీ జీవీఎల్
- అధికారం పోగానే హైదరాబాద్ ఎందుకు వెళ్లిపోయావు



సాక్షి, అమరావతి: 'హైదరాబాద్‌కు అది తెచ్చాం, ఇది తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. మీరు ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రకు ఏం తెచ్చారో చెప్పండి.. కేంద్రం ఇచ్చిన సంస్థలు కాకుండా మీరేమి తెచ్చారో చెప్పండి' అంటూ టీడీపీ అధినేత చంద్రబాబును బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు సూటిగా ప్రశ్నించారు. పార్టీ సహచరులతో కలిసి శనివారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశానని చెప్పుకునే చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి ఆయన ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. 'అధికారం పోగానే చంద్రబాబు హైదరాబాద్ ఎందుకు వెళ్లిపోయారు. ఏపీ అభివృద్ధిపట్ల శ్రద్ధలేదా.. అధికారం కావాలంటే ఆంధ్రా జనాన్ని వాడుకోవాలి.. అది అయిపోయాక హైదరాబాద్‌లో మీ ఆస్తులను పెంపొందించుకోవాలి. ఇదేనా మీ ఆలోచన. మీకు మీ ప్రాంతంపట్ల చిత్తశుద్ధిలేదు. హైదరాబాద్‌లో సొంత ఆస్తులు ఉన్నాయనే, సొంత వ్యాపారాలు ఉన్నాయనే, బలగం ఉందనో మీరు అక్కడే తిష్ట వేసుకుని కూర్చుంటున్నారు. మీకు హైదరాబాద్‌కు ఏం సంబంధం.. మీరు తెలంగాణలో రాజకీయాలు చేసుకోండి..' అంటూ జీవీఎల్ ఘాటుగా వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా 2024 అధికారం చేజారబోతోందని, ఆ తర్వాత ఆయనా లోటస్‌పాండ్ వెళ్లి కూర్చుంటారని విమర్శించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏం చర్యలు చేపడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

కాణిపాకం ఆర్జిత సేవా టికెట్లు 30శాతం ఆన్‌లైన్‌లో

యాదమరి(చిత్తూరు జిల్లా): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆర్జిత సేవల్లో 30 శాతం టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేష్ తెలిపారు. కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో శనివారం ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. 45 అంశాలపై చర్చించారు. ఈ వివరాలను ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేష్ మీడియాకు వెల్లడించారు. వారి మాటల్లోనే.. ఆర్జిత సేవల్లో 70 శాతం భక్తులు నేరుగా వచ్చి తీసుకోవచ్చు, రాని వారు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించారు. సేవలు, గదులు తదితరాలు కూడా ఆన్‌లైన్ చేయనున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. గత పాలక మండలి సమావేశంలో చర్చించిన పలు అంశాలకు ఆమోదం తెలిపారు. జనవరి ఒకటి నూతన ఆంగ్ల సంవత్సరం రోజు స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాగా, స్వామి సన్నిధిలో శనివారం భక్తులు పోటెత్తారు.

క్లాట్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు

సాక్షి, హైదరాబాద్: నేషనల్ లా యూనివర్సిటీలలో ఐదేళ్ల లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ లా ఎంట్రన్స్ టెస్ట్ (క్లాట్) 2023 ఫలితాల్లో శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీల్లో ఆర్.జోషిత (28వ ర్యాంకు), పి.జ్యోతి (132వ ర్యాంకు), భూక్యా కార్తీక్ (155వ ర్యాంకు), బి.చంద్రశేఖర్ (199వ ర్యాంకు), కె.రాహుల్ (252వ ర్యాంకు) వి.వెన్నెల (363వ ర్యాంకు), భూక్యా దీపక్ (484వ ర్యాంక్), పీ.ఆర్.ఠాగూర్‌రెడ్డి (710వ ర్యాంకు), పి.దిలీపశ్రీ (722వ ర్యాంకు), కె.శ్రీహారిక (1,903వ ర్యాంకు), ఆర్.మోహర్ కుల్సుమ్ (2,401వ ర్యాంకు), ఎం.విజయ శంకర్ (2,847వ ర్యాంకు), ఆర్.డి.సత్య రేష్మా (3,100వ ర్యాంకు) సాధించారు. ఈ మేరకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్ కో-ఫౌండర్ శ్రీమతి సుష్మ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాగా క్లాట్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపక సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డా.బీ.ఎస్.రావు అభినందించారు.

ప్రాథమిక ప్రకటన
సవరణ
ఎ.శ.నెం : 4354/2021-G1 తేది : 20-12-2022
తేది.24-12-2022న సాక్షి దినపత్రికలో మెయిన్ ఎడిషన్‌లో 10వ పేజీలో ప్రచురితమైన గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామమునకు సంబంధించిన గుంటూరు చానల్ పొడిగింపు భూసేకరణ ప్రకటనలో క్రమ సంఖ్య 8లో సర్వే నెం 287-డి3 గాను, క్రమ సంఖ్య 11లో సర్వే నెం. 288-సి గాను, క్రమ సంఖ్య 27లో సర్వే నెం. 318-ఎ గాను, క్రమ సంఖ్య 68-74 లో సర్వే నెం. 482గాను, క్రమ సంఖ్య 111లో భూసేకరణ చేయు విస్తీర్ణం 0.42 గాను, క్రమ సంఖ్య 114లో సర్వే నెం. 335-బిగాను మరియు క్రమ సంఖ్యలు 1,2,3,7,8,9,10లలో సంబంధిత ఆసామి పేరు కుందూరి దుర్గా ప్రసాద్ రెడ్డి ను కుందూరి దుర్గా ప్రసాద్ రెడ్డి గాను చదువుకోగలరు.
ప్రదేశం : గుంటూరు తేది : 20-12-2022
సం/- యం. వేణుగోపాల్‌రెడ్డి IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా

27న తిరుమలలో బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా ఈ నెల 27న బ్రేక్ దర్శనాలు టీటీడీ రద్దు చేసింది. 27న ఉదయం 6 నుంచి 12 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ కారణంగా 26న సిఫార్సు లేఖలు స్వీకరించరు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (NIOS)
(విద్యా మంత్రిత్వశాఖ (MOE) భారత ప్రభుత్వ పరిధిలోని స్వయం ప్రతిపత్తి గల సంస్థ)
రీజనల్ సెంటర్ - విశాఖపట్నం
5వ అంతస్తు, B-బ్లాక్, VMRDA కాంప్లెక్స్, సిరిపురం, విశాఖపట్నం - 530 003. A.P.
ఫోన్: 0891-2554584, వెబ్‌సైట్: www.nios.ac.in ఇమెయిల్: rcvisakhapatnam@nios.ac.in
ప్రవేశ ప్రకటన
సెకండరీ (10th) & సీనియర్ సెకండరీ (12th) వారికి ఆన్‌లైన్ ప్రవేశాలకు NIOS అవకాశం కల్పిస్తున్నది
ఆలస్య రుసుము లేకుండా చివరి తేది : 31-01-2023
మొదటి పరీక్ష 'అక్టోబర్ -2023' లో
10th మరియు 12th తరగతి పూర్తిచేయాలనుకునే వారికి NIOS బోర్డు అందిస్తున్న బంగారు అవకాశం
NIOS సర్టిఫికెట్స్ ప్రభుత్వ ఉద్యోగములతో పాటు భారతదేశమంతటా చెల్లుబాటగును. మరియు ఎంతో ప్రతిష్టాత్మకమైన NEET & JEE పరీక్షలు వ్రాయుటకు కూడా అర్హులు.
సెకండరీ (10th) మరియు సీనియర్ సెకండరీ (12th) లో ప్రవేశం పొందే అర్హత గల లెర్నర్స్ నేరుగా ఆన్‌లైన్ ద్వారా https://sdmis.nios.ac.inలో చివరి తేదీకు ముందే లాగిన్ అవ్వండి.
ఆన్‌లైన్ అడ్మిషన్ల కొరకు సంప్రదించండి : 07901497483

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

No.GNT/C.EAUCTION CATALOGUE/2022-23 తేది: 23-12-2022
'ఇ' వేలం లీజింగ్ ద్వారా ఇచ్చే కమర్షియల్ ఎర్నింగ్ మరియు నాన్ ఫేర్ రెవెన్యూ కాంట్రాక్ట్స్ కోసం గుంటూరు డివిజన్‌లో కంబైన్డ్ మంత్లీ కేటలాగ్

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు ireps వెబ్ పోర్టల్‌లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ-బిడ్లు కోరుతున్నారు. ప్రచురించబడిన కేటలాగ్స్ వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.
కమర్షియల్ పబ్లిసిటీ:-

క్ర. సం.	కాంట్రాక్ట్ రకం	స్టేషన్/ లొకేషన్/ రేక్ లింక్	TVల సంఖ్య	కాంట్రాక్ట్ కాలవ్యవధి	బయానా విలువ	వేలం ప్రారంభ తేది, సమయం
1	ప్లాట్ ఫారాలు, బుకింగ్ ఆఫీస్ కాంకోర్స్ పై కనీసం 43" కలర్ TVల ద్వారా అడ్వర్టైజ్‌మెంట్స్	ఒక క్లస్టర్‌లో సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, నడికుడి, మాచర్ల, మిర్యాలగూడ మరియు నల్గొండ రైల్వే స్టేషన్లు	సాధ్యాసాధ్యాలు మరియు స్టేషన్ మాస్టర్ మరియు కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ యొక్క ఆమోదానికి లోబడి	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
2		ఒక క్లస్టర్‌లో నర్సరావుపేట, వినుకొండ మరియు దొనకొండ రైల్వే స్టేషన్లు		5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
3		మార్కాపూర్ రోడ్, కంభం, గిద్దలూరు మరియు నంద్యాల రైల్వే స్టేషన్లు		5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
4		ఒక క్లస్టర్‌లో మంగళగిరి మరియు రేపల్లె రైల్వే స్టేషన్లు		5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
5		గుంటూరు రైల్వే స్టేషన్		5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
6	వినైల్ ర్యాపింగ్ ద్వారా ట్రైన్ల ఎక్స్‌టీరియర్‌పై ప్రకటన హక్కులు	Tr.Nos.12747/12748/ 17239/17240 (రేక్‌ల సంఖ్య 3)	27210.73	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
7	ట్రైన్ల ఎక్స్‌టీరియర్ పై వినైల్ ర్యాపింగ్ ద్వారా మరియు ఇంటీరియర్‌పై ల్యామినేటెడ్ బోర్డ్‌ల ద్వారా ప్రకటన హక్కులు	Tr.Nos.17201/17233/ 17234/17202 (రేక్‌ల సంఖ్య 2)	23160.38	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
8		Tr.Nos. 17251/ 07577/07578/17252/ 17243/17244 (రేక్‌ల సంఖ్య 4)	30447.66	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
9	OOH లొకేషన్స్‌లో హోర్డింగ్స్ ద్వారా ప్రకటనలు	బండారుపల్లి - బొమ్మాయిపల్లి సెక్షన్‌లో (ప్యాకేజ్ నం.2)	5600 Sqft	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
10	RDN లొకేషన్స్‌లో బోర్డ్‌ల ద్వారా ప్రకటనలు	గుంటూరు రైల్వే స్టేషన్ (ప్యాకేజ్ నం.4)	2055 Sqft	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
11	ప్లాట్ ఫారాలపైన మరియు బుకింగ్ ఆఫీస్ కాంకోర్స్‌లో బోర్డుల ద్వారా ప్రకటనలు	నరసరావుపేట, వినుకొండ మరియు దొనకొండ రైల్వే స్టేషన్లు	810 Sqft	3 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
12	PA సిస్టమ్స్‌లో జింగిల్స్ ప్రదర్శన ద్వారా ప్రకటనలు	గుంటూరు రైల్వే స్టేషన్	-	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
13		సత్తెనపల్లి, పిడుగుర్రా, నడికుడి, మిర్యాలగూడ మరియు నల్గొండ రైల్వే స్టేషన్లు	-	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
14		నరసరావుపేట, మర్కాపూర్ రోడ్, గిద్దలూరు మరియు నంద్యాల రైల్వే స్టేషన్లు	-	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు
15	రిజర్వేషన్ మరియు బుకింగ్ ఆఫీస్ కౌంటర్స్ వద్ద అమర్చిన LCD/ ప్లాస్మా/ LED TV ప్యానల్స్ ద్వారా ప్రకటనలు మరియు రైల్వే సంబంధిత సమాచారం (DDIS) ప్రదర్శన	గుంటూరు, రేపల్లె, నంద్యాల, నల్గొండ, కొత్త గుంటూరు, మంగళగిరి, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మర్కాపూర్ రోడ్, కంభం, గిద్దలూర్, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, నడికుడి, మాచర్ల మరియు మిర్యాలగూడ రైల్వే స్టేషన్లు	-	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 5%	20-01-2023న 11:00 గం.లు

ఇ-టెండర్లలో పాల్గొనేందుకు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందుటకు మరియు ireps 'ఇ' వేలం లీజింగ్‌లో తమంతటతాము నమోదు చేసుకునే బాధ్యత టెండరుదారుది. నమోదు మరియు ireps పోర్టల్ ద్వారా 'ఇ' వేలం లీజింగ్‌లో పాలొనేందుకు ముందస్తు అవశ్యకతలు www.ireps.gov.in పోర్టల్‌లోని మాన్యువల్ మరియు గైడ్‌లైన్స్ క్రింద లభించును. టెండరుదారు కోరినప్పుడు క్రింది సంతకందారు కార్యాలయానికి అవసరమైన డాక్యుమెంట్లను దాఖలు చేయవలెను. టెండరుకు సంబంధించి అవసరమైన చెల్లింపు లేదా డాక్యుమెంట్ల అప్‌లోడింగ్ సమయంలో IREPS పోర్టల్‌లో తలెత్తే ఏవేని ఆటంకాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండరు ఫారంలో నిర్దిష్టపరిచిన అన్ని నిబంధనలను నెరవేర్చకుండా అందిన టెండర్లు ఖచ్చితంగా తిరస్కరించబడును. పైన తెలిపిన టెండరు యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్‌లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యుల్‌లో లభించును.
A1518 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఇ-వేలం నోటీసు నం.BZA-11-2022-23, తేది: 23.12.2022

విజయవాడ డివిజన్‌లో కేటరింగ్, అడ్వర్టైజింగ్, మిస్సేలనియస్ స్టాటిక్ సర్వీసులు, పే అండ్ యూజ్ కాంట్రాక్టులు & SLR లీజింగ్ కాంట్రాక్టుల కోసం ఇ-వేలం కొరకు భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు పైబడిన భారత జాతీయులు మరియు కంపెనీలు/ సంస్థల నుండి IREPS: www.ireps.gov.in 'ఇ-ఆక్షన్ లీజింగ్' మాడ్యూల్ ద్వారా కోరుతున్నారు.
ఇ-వేలం షెడ్యూల్ దిగువ తెలిపిన విధంగా వివరించబడింది. వేలంలో ఆఫర్ చేయబడిన ఆస్తుల వివరాలు IREPS వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

కాంట్రాక్టు రకం	వేలంలో ఆఫర్ చేసిన లాట్ల సంఖ్య	వేలం షెడ్యూలు తేది మరియు తెరుచు తేది
కేటరింగ్	విజయవాడ డివిజన్‌లోని 09 స్టేషన్ల వద్ద స్పెషల్ మైనర్ యూనిట్లను ప్రదానం చేయడానికి ఇ-అవార్డ్	05-01-2023 11.00 గం.
అడ్వర్టైజింగ్	విజయవాడ, సామర్లకోట, కాకినాడ టౌన్, రాజమండ్రి, ఏలూరు, తెనాలి, ఒంగోలు, గూడూరు, భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ల వద్ద వెయిటింగ్ హాల్స్ లోపల డిజిటల్ స్క్రీన్స్ స్థాపన, ఆపరేషన్ మరియు నిర్వహణ	05-01-2023 14.00 గం.
మిస్సేలనియస్ స్టాటిక్ సర్వీసులు	విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ కోచ్‌లో కోచ్ రెస్టారెంట్ నెలకొల్పుట	05-01-2023 15.00 గం.
	రాజమండ్రి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ కోచ్‌లో కోచ్ రెస్టారెంట్ నెలకొల్పుట	05-01-2023 15.10 గం.
	పార్సిల్ ఆఫీస్, విజయవాడ వద్ద ప్యాకింగ్ & అన్‌ప్యాకింగ్ మరియు హౌస్‌హోల్డ్ ఆర్టికల్స్	05-01-2023 15.20 గం.
పే & యూజ్ కాంట్రాక్టులు	విజయవాడ డివిజన్‌లోని గూడూరు & తెనాలి రైల్వే స్టేషన్ల వద్ద క్లోక్‌రూమ్ ఆపరేషన్ మరియు నిర్వహణ	06-01-2023 11.00 గం.
SLR లీజింగ్	Train No.12743 (FSLR1) Train No.12744 (FSLR1) Train No.12787 (FSLR1, RSLR1), Train No.17206 (FSLR1, RSLR1) Train No.22702 (FSLR1) Train No.17221 (FSLR1) Train No.17211 (FSLR1) Train No.17231 (FSLR1, RSLR1) Train No.12709(FSLR-1, FSLR-2,RSLR-2	06-01-2023 14.30 గం.
SLR లీజింగ్	Train No.12711 (FSLR2, RSLR1), Train No.12713 (FSLR1, FSLR2, RSLR1), Train No.12718 (FSLR1, FSLR2) Train No.12749 (FSLR1, RSLR1), Train No.17225 (FSLR1, FSLR2, RSLR1), Train No.17219 (FSLR1, RSLR1),	07-01-2023 10.30 గం.
SLR లీజింగ్	Train No.12755 (FSLR1, FSLR2, RSLR1), Train No.17247 (FSLR1, FSLR2, RSLR1), Train No.17330 (FSLR1, FSLR2, RSLR1), Train No.17210 (FSLR1, FSLR2, RSLR1), Train No.17644 (FSLR1, FSLR2, RSLR1)	09-01-2023 11.00 గం.
SLR లీజింగ్	Train No.17250 (FSLR1, FSLR2, RSLR1), Train No.12795 (FSLR1), Train No.12078 (FSLR1) Train No.17282 (FSLR1, FSLR2, RSLR1) Train No.17215 (FSLR1) Train No.17255 (FSLR1, FSLR2, RSLR1) Train No.17208 (FSLR1, RSLR1),	10-01-2023 11.00 గం.
పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు	నిడుబ్రోలు, కొవ్వూరు, తరిగొప్పుల, గోదావరి, అత్తిలి, రాజమండ్రి, కావలి, భీమవరం జంక్షన్ & కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ల వద్ద 09 పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు	09-01-2023 14.00 గం.

1. ఇ-వేలంలో పాల్గొనుటకు డిజిటల్ సిగ్నేచర్ పొందుట బిడ్డరుదే బాధ్యత.
2. బిడ్డరు SBI కరెంట్ అకౌంట్ కలిగి ఉండాలి మరియు అది IREPSలోని ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌తో లింక్ చేసి ఉండాలి.
3. ఇ-వేలంలో పాల్గొనుటకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, ఇండియన్ రైల్వేస్‌లోని ఏదేని డివిజన్‌లో ఏదేని వేలంలో పాల్గొనుటకు భౌగోళిక నిబంధనలు ఉండవు.
4. పైన తెలిపిన ఇ-వేలం తేదీలలో టైమ్ స్లాట్స్ IREPS అప్లికేషన్ (www.ireps.gov.in)లో ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయని గమనించగలరు మరియు వేలంలో తదనుగుణంగా పాల్గొనగలరు.
ఇ-వేలం సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఏదేని అవరోధం కోసం రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. ఇ-వేలం విధానాన్ని అర్థం చేసుకొనుటకు మరియు పాల్గొనుటకు IREPS దరఖాస్తు (www.ireps.gov.in) హోమ్‌పేజీలోని లెఫ్ట్ నావిగేషన్ బార్‌లో లభించే లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మాన్యువల్‌ను చదువుకోవాలని బిడ్డర్లకు సూచించడమైనది.
A1522 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

ప్రజలకు రాష్ట్రపతి క్రిస్మస్ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ: ప్రతి ఒక్కరూ ప్రేమ, దయతో మెలగాలని క్రిస్మస్ మనకు ప్రేరణనిస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. దేశ ప్రజలకు శనివారం ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం మానవాళి శాంతి, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని రాష్ట్రపతి ఆ సందేశంలో తెలిపారు. 'యేసుక్రీస్తు అందించిన కరుణ, త్యాగం అనే సందేశాన్ని ఈ రోజున మనం స్మరించుకుందాం. క్రిస్మస్ పండుగ ఒకరినొకరు ప్రేమ, దయతో మెలగడానికి స్ఫూర్తినిస్తుంది. క్రీస్తు యొక్క దైవిక బోధనలను మన జీవితంలో స్వీకరిద్దామంటూ ప్రతిజ్ఞ చేద్దాం' అని ఆమె పేర్కొన్నారు. 'దేశ ప్రజలకు, ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు' అని తెలిపారు.

క్లుప్తంగా...

భారతీయ అమెరికన్ రిచర్డ్ వర్మకు కీలక పదవి



వాషింగ్టన్: భారతీయ అమెరికన్ రిచర్డ్ వర్మ (54) అమెరికా విదేశాంగ శాఖలో మేనేజ్‌మెంట్, రీసోర్సెస్ విభాగం డిప్యూటీ సెక్రటరీగా నియమితులు కానున్నారు. అధ్యక్షుడు బైడెన్ ఈ మేరకు ప్రతిపాదించారు. ఇందుకు సెనేట్ ఆమోదం తెలిపితే విదేశాంగ శాఖలో అత్యున్నత పదవి చేపట్టనున్న భారతీయ అమెరికన్ వర్మ అవుతారు. ఆయన 2015–17 మధ్య భారత్‌లో అమెరికా రాయబారిగా కూడా పనిచేశారు. ఒబామా హయాంలో విదేశాంగ శాఖ అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్నారు. ప్రస్తుతం మాస్టర్ కార్డ్ సంస్థ చీఫ్ లీగల్ ఆఫీసర్‌గా, గ్లోబల్ పబ్లిక్ పాలసీ హెడ్‌గా పని చేస్తున్నారు.

రష్యాలో అగ్ని ప్రమాదం.. 22 మంది సజీవదహనం

మాస్కో: రష్యాలో సైబీరియా ప్రాంతంలో ఓ షెల్టర్ హోంలో శనివారం తెల్లవారుజామున చెలరేగిన మంటల్లో 22 మంది సజీవ దహనమయ్యారు. ప్రమాద తీవ్రతకు కలపతో నిర్మించిన రెండంతస్తుల భవనం పూర్తిగా కాలి కూలిపోయింది. మతాధికారి ఒకరు అందులో నిర్వాసితులకు ఆశ్రయమిస్తున్నారు.

దక్షిణాఫ్రికాలో గ్యాస్ ట్యాంకర్ పేలి.. 9 మంది సజీవ దహనం

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలో గ్యాస్ ట్యాంకర్ పేలి ఇద్దరు అగ్ని మాపక సిబ్బంది సహా 9 మంది సజీవ దహనమయ్యారు. గౌటెంగ్ ప్రావెన్షియల్ బోక్స్‌బర్గ్‌లోని రైల్వే వంతెన వద్ద శనివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వంతెన కింది నుంచి వెళ్తున్న ట్యాంకర్‌కు పైకప్పు తాకడంతో అక్కడే నిలిచిపోయింది. దానికి అంటుకున్న మంటలను అగ్ని మాపక సిబ్బంది అదుపులోకి తెచ్చే క్రమంలో పేలిపోయింది.

ఫిజీ ప్రధానిగా రబుకా



మెల్‌బోర్న్: ఫిజీ ప్రధానిగా మాజీ మిలటరీ కమాండర్ సిటివెని రబుకా (74) శనివారం ప్రమాణం చేశారు. పీపుల్స్ అలయెన్స్ పార్టీకి చెందిన ఆయన మరో రెండు పార్టీలతో కలిసి సంకీర్ణం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 14వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకీ మెజారిటీ రాలేదు. 16 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్న ఫ్రాంక్ బైనిమరామ వైదొలిగేందుకు నిరాకరించడంతో ఉత్కంఠ కొనసాగింది. పార్లమెంట్‌లో విశ్వాస తీర్మానంలో రబుకా ఒక్క ఓటుతో విజయం సాధించారు. ఫిజీలో గత 35 ఏళ్లలో నాలుగుసార్లు సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకుంది.

ఫ్రాన్సుకు శోభ్‌రాజ్

ప్యారిస్: నేపాల్‌లో జీవిత ఖైదు అనుభవిస్తూ విడుదలైన చార్లెస్ శోభ్‌రాజ్ (78) శనివారం ఫ్రాన్సు చేరుకున్నాడు. అతడు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నాడని లాయర్ పేర్కొన్నారు. అతడిపై ఉన్న కేసులపై స్పందించేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం నిరాకరించింది. ఫ్రాన్సుకు ఒకప్పటి వలస దేశం వియత్నాంలో జన్మించిన శోభరాజ్‌కు ఫ్రెంచి పౌరసత్వం ఉంది. శోభ్‌రాజ్ తల్లి, సోదరి ఫ్రాన్సులోనే ఉంటున్నారు.

అంధకారంలో అగ్రరాజ్యం

అమెరికాలో మంచు తుఫాను విశ్వరూపం ● అల్లాడుతున్న 20 కోట్ల మంది


కెనడాలోని టొరంటోలో భారీగా కురుస్తున్న మంచు


అమెరికాలోని లూయిస్‌విల్లే నగరంలో మంచు ధాటికి బోసిపోయిన రహదారులు

- 20 లక్షలకు పైగా ఇళ్లకు కరెంటు కట్
- పలుచోట్ల మైనస్ 50 డిగ్రీలకు ఉష్ణోగ్రత
- 6,000కు పైగా విమాన సర్వీసులు రద్దు
- ఇప్పటిదాకా 21 మరణాలు, హైవేలు బంద్
- తీర ప్రాంతాలను ముంచెత్తుతున్న వరదలు
- కెనడాలోనూ దారుణంగా పరిస్థితులు

వాషింగ్టన్: ఊహించినట్టే అమెరికాలో మంచు తుఫాను విశ్వరూపం చూపుతోంది. దేశంలో 3,500 కిలోమీటర్ల పొడవున బీభత్సం సృష్టిస్తోంది. వాతావరణ శాఖ అనుమానించినట్టుగానే ఆర్కిటిక్ బ్లాస్ట్ కాస్తా శక్తిమంతమైన బాంబ్ సైక్లోన్‌గా రూపాంతరం చెందుతోంది. దాని దెబ్బకు చాలా రాష్ట్రాల్లో శుక్రవారం ఉష్ణోగ్రతలు మైనస్ 45 డిగ్రీల కంటే కూడా దిగువకు పడిపోయాయి! గడ్డ కట్టించే చలికి 100 కిలోమీటర్ల పై చిలుకు వేగంతో వీసే అతి శీతల గాలులు తోడయ్యాయి. దాంతో జీవితంలో కనీవినీ ఎరుగనంతటి ఎముకలు కొరికే చలి ధాటికి జనం అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా తూర్పు అమెరికాలో పరిస్థితి భయానకంగా ఉంది. పెనుగాలుల ధాటికి చెట్లు, కరెంటు స్తంభాలు ఎక్కడికక్కడ నేలకొరుగుతున్నాయి. దాంతో దేశంలో అత్యధిక ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోవడంతో ప్రజల కష్టాలు రెట్టింపయ్యాయి. 20 లక్షలకు పైగా ఇళ్లు, కార్యాలయాల్లో అంధకారం అలముకుంది. జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. మంచు తుఫానుతో 20 కోట్ల మందికి పైగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. క్రిస్మస్ విరామ సమయంలో ఇంటి నుంచి బయట కాలు పెట్టే వీల్లేక, చలి నుంచి తప్పించుకునే మార్గం లేక వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. భరించలేని చలి కారణంగా న్యూయార్క్ తదితర రాష్ట్రాల్లో కూడా ఎమర్జెన్సీ ప్రకటించారు! 13 రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యవసర పరిస్థితి అమల్లోకి రావడం తెలిసిందే. దీన్ని దేశ చరిత్రలో కనీవినీ ఎరగని వాతావరణ విపత్తుగా భావిస్తున్నారు. పొరుగు దేశం కెనడాలో కూడా పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ ఒంటారియో, క్యుబెక్ తదితర ప్రాంతాలు కూడా భరించలేని చలి, కరెంటు అంతరాయాలతో అతలాకుతలమవుతున్నాయి. బ్రిటిష్ కొలంబియా నుంచి న్యూఫౌండ్‌లాండ్ దాకా కెనడాలోని మిగతా చోట్ల కూడా మంచు తుఫాను తీవ్ర ప్రభావం చూపుతోంది. దేశంలో విమాన సేవలు దాదాపుగా నిలిచిపోయాయి.



- పశ్చిమ అమెరికాలోని మోంటానాలో ఉష్ణోగ్రత మైనస్ 45 డిగ్రీలకు పడిపోయింది. పలు మధ్య రాష్ట్రాల్లో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. వ్యోమింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే అత్యల్పంగా మైనస్ 42 డిగ్రీలు నమోదైంది. అయోవా తదితర చోట్ల మైనస్ 38 డిగ్రీలకు తగ్గడం లేదు. డెన్వర్, కొలరాడో వంట రాష్ట్రాల్లో గత 40 ఏళ్లలో తొలిసారిగా మైనస్ 25 డిగ్రీలకు పడిపోయింది. టెన్నెసీ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో గత 30 ఏళ్లలో తొలిసారిగా సున్నా కంటే దిగువకు పడిపోయింది.
- ఇంతటి అతి శీతల వాతావరణంలో మంచు బారిన పడితే అవయవాలను శిథిలం చేసే ప్రాణాంతకమైన ఫ్రాస్ట్ బైట్ బారిన పడేందుకు ఐదు నిమిషాలు కూడా పట్టదని జాతీయ వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి రావద్దని సూచించింది.
- ఎటు చూసినా గ్రిడ్ వైఫల్యంతో అమెరికా కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతటి కరెంటు కోతలతో అల్లాడిపోతోంది. ఒక్క నార్త్ కాలిఫోర్నియాలోనే 2 లక్షలకు పైగా ఇళ్లకు కరెంటు సరఫరా ఆగిపోయింది! వర్జీనియా, టెన్నెసీ తదితర రాష్ట్రాల్లోనూ పరిస్థితి తీవ్రంగా ఉంది. స్టౌలు, డిష్‌వాషర్లు, లైట్ల వాడకం కూడా నిలిపేయాలని విద్యుత్ సరఫరా సంస్థలు విజ్ఞప్తి చేయాల్సిన పరిస్థితి తలెత్తింది!!
- మరోవైపు అత్యంత ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం 6,000కు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. పలు సర్వీసులు ఆలస్యమయ్యాయి. దాంతో క్రిస్మస్ సంబరాల కోసం సొంతూళ్లకు, ఇతర ప్రాంతాలకు బయల్దేరిన వాళ్లు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. గురువారం 3000కు పైగా విమానాలు రద్దవడం తెలిసిందే.
- మంచు తుఫాను వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటిదాకా 20 మందికి పైగా మరణించారు. హైవేలపై అడుగుల కొద్దీ మంచు పేరుకుపోవడంతో పాటు కన్ను పొడుచుకున్నా ఏమీ కన్పించని పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో న్యూయార్క్‌తో పాటు చాలా రాష్ట్రాల్లో రోడ్డు ప్రయాణాలపై నిషేధం, ఆంక్షలు విధించారు.
- ఇప్పటికే 20 కోట్ల మందికి పైగా ప్రజలకు హెచ్చరికలు, ఆంక్షల పరిధిలో ఉన్నట్టు జాతీయ వాతావరణ సంస్థ పేర్కొంది. అతి శీతల పరిస్థితులు, ప్రచండమైన గాలులు మరో రెండు రోజుల పాటు కొనసాగవచ్చని హెచ్చరించింది.
- చలి భరించరానంతగా పెరిగిపోవడంతో న్యూయార్క్ గవర్నర్ కేథీ హోచల్ ఎమర్జెన్సీ రాష్ట్రంలో ప్రకటించారు. ''ఎటు చూసినా మంచే. గడ్డ కట్టించే చలే. రాష్ట్రంలో చాలా చోట్ల హిమపాతం తీవ్రంగా ఉంది. మరికొన్ని చోట్ల వరద ముప్పు పొంచి ఉంది. ఇది నిజంగా ప్రాణాంతకమైన పరిస్థితే'' అంటూ వాపోయారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ రోడ్లపైకి వచ్చే సాహసం చేయొద్దని అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.
- న్యూయార్క్, న్యూజెర్సీ వంటి తీర ప్రాంతాల్లో వరదలు కూడా ముంచెత్తుతున్నాయి. సాధారణంగా చాలావరకు వెచ్చగానే ఉండే లూసియానా, అలబామా, ఫ్లోరిడా, జార్జియా వంటి దక్షిణాది రాష్ట్రాలు కూడా చలికి అల్లాడుతున్నాయి.

వారికి ఆర్టీపీసీఆర్ తప్పనిసరి

చైనా, జపాన్, ద.కొరియా, సింగపూర్, థాయ్‌లాండ్ నుంచి వస్తే తప్పనిసరి

గాంధీనగర్/న్యూఢిల్లీ: దేశంలో కోవిడ్ కట్టడి చర్యల్లో భాగంగా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు కేంద్రం నడుంబిగించింది. ముఖ్యంగా విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులు వైరస్‌ను వ్యాప్తి చేసే అవకాశం ఉండటంతో వారిపై ప్రత్యేకంగా దృష్టిసారించింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, థాయ్‌లాండ్ నుంచి వచ్చే ప్రయాణికులకు ఆర్‌టీ–పీసీఆర్ పరీక్షను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ శనివారం చెప్పారు. వారికి ఎయిర్‌పోర్టుల్లోనే థర్మల్ స్క్రీనింగ్ చేస్తారు. జ్వరంతో బాధపడుతూ పాజిటివ్‌గా తేలితే క్వారంటైన్‌కు తరలిస్తారు. వాళ్లు ముందుగానే ఎయిర్ సువిధ పోర్టల్‌లో దరఖాస్తును నింపాల్సి ఉంటుంది.

ర్యాండమ్‌గా 2% ప్రయాణికులకు టెస్ట్

ఎయిర్‌పోర్ట్‌లో భారత్‌కు చేరుకున్న ప్రయాణికుల్లో ఒక్కో అంతర్జాతీయ విమానంలో ర్యాండమ్‌గా రెండు శాతం చొప్పున ప్రయాణికులకు కరోనా టెస్ట్ చేయడం శనివారం నుంచి తప్పనిసరి చేశామని మాండవీయ వెల్లడించారు. ఈ నిబంధనలతో కొత్తరకం వేరియంట్ వ్యాప్తిని కనుగొనేందుకు, ముందుగా అప్రమత్తమయ్యేందుకు అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, గోవా, ఇండోర్, పుణె ఎయిర్‌పోర్టుల్లో అంతర్జాతీయ విమానాల్లో దిగిన ప్రయాణికుల్లో 2 శాతం మందికి టెస్టులు చేశారు. అంటే ఒక్కో విమానం నుంచి దిగిన ప్రయాణికుల సంఖ్యలో 2 శాతం మందిని ర్యాండమ్‌గా ఎంపికచేసిన వారికి కోవిడ్ టెస్ట్ చేస్తారు. పౌర విమానయాన శాఖ గణాంకాల ప్రకారం శుక్రవారం 29 అంతర్జాతీయ విమానాల్లో 87వేలకుపైగా ప్రయాణికులు భారత్‌లో అడుగుపెట్టారు. టెస్ట్‌కు అయ్యే ఖర్చును ప్రయాణికుడు భరించనక్కర్లేదు. శాంపిళ్లు ఇచ్చేసి ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లిపోవచ్చు. జ్వరంగా ఉండి పాజిటివ్‌గా తేలితే క్వారంటైన్ తప్పదు.


కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో కరోనా టెస్టులు

రాష్ట్రాలకు కేంద్రం లేఖ

ఆక్సిజన్ సిలిండర్లతోపాటు వెంటిలేటర్లు, బీఐపీఏపీ తదితరాలను సిద్ధం చేసుకోవాలంటూ కేంద్ర ఆరోగ్యశాఖ అదనపు కార్యదర్శి మనోహర్ రాష్ట్రాలకు లేఖ రాశారు. ''ద్రవ మెడికల్ ఆక్సిజన్, ఆక్సిజన్ సిలిండర్లు, లైఫ్ సపోర్ట్ పరికరాలు అవసరమైనన్ని అందుబాటులో ఉండేలా చూసుకోండి. ఈఎస్‌ఏ ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్లు సమర్థంగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోండి'' అని సూచించారు.

కొత్తగా 201 కేసులు

గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 201 పాజిటివ్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. యాక్టివ్ కేసుల సంఖ్య 3,397గా నమోదైంది. రోజువారీ పాజిటివిటీ రేటు 0.15 శాతంగా, వారపు పాజిటివిటీ రేటు 0.14 శాతంగా ఉన్నాయి. రికవరీ రేటు 98.80 శాతానికి పెరిగింది.

కోట్లలో బాధితులు!

చైనాలో కరోనా కల్లోలం

- 20 రోజుల్లోనే 25 కోట్ల మందికి కరోనా
- ఒక్కో నగరంలో ఐదేసి లక్షల కేసులు
- కిటకిటలాడుతున్న ఆస్పత్రులు, మార్చురీలు
- అందుబాటులోకి ఇంటర్నెట్ వైద్య సేవలు




బీజింగ్: చైనాలో కరోనా కల్లోలం నానాటికీ ఉగ్ర రూపు దాలుస్తోంది. దేశవ్యాప్తంగా లక్షలాదిగా కేసులు వెలుగు చూస్తున్నాయి. ప్రజాందోళనలకు తలొగ్గి జీరో కొవిడ్ పాలసీని ప్రభుత్వం ఉపసంహరించుకున్నప్పటి నుంచీ ఒమిక్రాన్ వేరియంట్లు దేశమంతటా కార్చిచ్చు కంటే వేగంగా వ్యాపిస్తున్నాయి. డిసెంబర్ 1–20 తేదీల మధ్య కనీసం 25 కోట్ల మంది కరోనా బారిన పడ్డట్టు జాతీయ ఆరోగ్య కమిషన్ నుంచి లీకైన డాక్యుమెంట్లను బట్టి తెలుస్తోంది! దాంతో రోగులతో ఆస్పత్రులు, శవాలతో మార్చురీలు నిండిపోతున్నాయి. వాటిపై భారం తగ్గించేందుకు ఇంటర్నెట్ ఆస్పత్రి సేవలను ప్రభుత్వం అనుమతించింది. వీలైనంత వరకూ ఆన్‌లైన్‌లో వైద్య సాయం పొందాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. అత్యవసర కరోనా మందులకు చాలాచోట్ల తీవ్ర కొరత నెలకొంది. దాంతో బ్లాక్ మార్కెట్లో కొనుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి!

సిబ్బందికీ కరోనా!

చైనాలో పలు నగరాల్లో సగటున రోజుకు లక్షకు పైచిలుకు చొప్పున కేసులు వెలుగు చూస్తున్నాయి! తూర్పున షాన్‌డాంగ్ ప్రావిన్సులో క్వింగ్‌డావో నగరంలోనైతే రోజుకు ఏకంగా 5 లక్షల మంది కరోనా బారిన పడుతున్నారని నగర హెల్త్ కమిషన్ చీఫ్ బో తావో చెప్పారు! ముందుందు పరిస్థితి మరింత విషమించేలా కన్పిస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. దక్షిణాదిన గువాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో డాంగువాన్ నగరంలోనూ రోజుకు 3 లక్షలకు తగ్గకుండా కేసులు నమోదవుతున్నాయి. రోగుల్లో చాలావరకు వృద్ధులేనని తెలుస్తోంది. మరోవైపు చాలాచోట్ల వైద్య సిబ్బంది కూడా ఇప్పటికే కరోనా బారిన పడ్డట్టు సమాచారం. అయినా ఒకవైపు చికిత్స తీసుకుంటూనే వారంతా విధులు నిర్వర్తించాల్సిన దుస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారు.

భావి విద్యకు బాటలు

- తెరపైకి సమగ్ర విద్యా విధానం: మోదీ
- గత పాలకులది బానిస మనస్తత్వం
- దేశాన్ని వెనక్కు తీసుకెళ్లారన్న ప్రధాని



రాజ్‌కోట్: స్వతంత్ర భారతంలో తొలిసారిగా దేశ భావి అవసరాలను సంపూర్ణంగా తీర్చేలా సమగ్ర విద్యా విధానం అమలుకు చిత్తశుద్ధితో కృషి జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ''బ్రిటిష్ పాలనలో కనుమరుగైన మన ఉజ్వల పురాతన గురుకుల విద్యా విధానం తదితరాల సుగుణాలను పునరుద్ధరించేందుకు స్వాతంత్రం రాగానే పాలకులు నడుం బిగించాల్సింది. కానీ బానిస మనస్తత్వంలో నిండా కూరుకుపోయిన గత ప్రభుత్వాలు ఈ దిశగా ఏ ప్రయత్నమూ చేయలేదు పైగా చాలా అంశాల్లో తిరోగమన ధోరణితో దేశాన్ని వెనక్కు తీసుకెళ్లాయి'' అంటూ కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. ''ఇలాంటి తరుణంలో మన బాలలకు మళ్లీ గురుకుల తరహా నాణ్యమైన విద్యను అందించేందుకు ఆధ్యాత్మిక గురువులు పూనుకున్నారు. శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ ఇందుకు ఉదాహరణ'' అన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఉన్న సంస్థ 75వ వార్షికోత్సవాన్ని ఉద్దేశించి ప్రధాని శనివారం వీడియో లింక్ ద్వారా మాట్లాడారు. సనాతన భారత దేశం అన్ని విషయాల్లోనూ విశ్వ గురువుగా భాసిల్లిందన్నారు. ''మిగతా ప్రపంచం అంధకారంలో మునిగి ఉన్న సమయంలో మన దేశం విద్యా దీపాలను సముజ్జ్వలంగా వెలిగించింది. నలంద, తక్షశిల వంటి మన విశ్వవిద్యాలయాలు ప్రపంచమంతటికీ నిస్వార్థంగా, వివక్షారహితంగా విద్యా దానం చేశాయి. ఆత్మ తత్వం నుంచి పరమాత్వ తత్వం దాకా, ఆయుర్వేదం నుంచి సామాజిక శాస్త్రం, గణిత, లోహ అంతరక్ష శాస్త్రాల దాకా, సున్నా నుంచి అనంతం దాకా అన్ని శాస్త్రాలూ మన దేశంలో ఉచ్ఛ స్థాయిలో విలసిల్లిన కాలమది. వాటన్నింటినీ ప్రస్తుత తరాలకు అందించేందుకు స్వామి నారాయణ్ వంటి విద్యా సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయి'' అని ప్రశంసించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఐఐటీలు, ఐఐఎంలు, వైద్య కళాశాలల వంటి అత్యున్నత నాణ్యతతో కూడిన విద్యా సంస్థల సంఖ్య 65 శాతానికి పైగా పెరిగిందని చెప్పారు. ''దేశ భవిష్యత్తు గొప్పగా ఉండాలంటే విద్యా విధానం, విద్యా సంస్థల పాత్ర చాలా కీలకం. కాబట్టే ఈ దిశగా అన్ని స్థాయిల్లోనూ శరవేగంగా మెరుగైన మార్పులు తెచ్చేందుకు మేం నడుం బిగించాం'' అన్నారు.

దృష్టి మరల్చే ఆయుధంగా 'విద్వేషం'

బీజేపీపై రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ: సమస్యలపై నుంచి దృష్టి మరల్చేందుకు మత విద్వేషాన్ని ఒక ఆయుధంగా బీజేపీ వాడుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆయన భారత్ జోడో యాత్ర శనివారం హరియాణా నుంచి ఢిల్లీలో అడుగు పెట్టింది. ఈ సందర్భంగా చారిత్రక ఎర్రకోట వద్ద భారీ సభలో రాహుల్ ప్రసంగించారు. ''కన్యాకుమారి నుంచి వేల కిలోమీటర్లు నడిచొచ్చా. హింసా, విద్వేషం మచ్చుకైనా కనిపించలేదు. కానీ మీడియాలో మాత్రం యాత్ర పొడవునా విద్వేషం వెదజల్లారు. ఇదంతా మీడియాను గుప్పిట్లో పెట్టుకున్న బీజేపీ పనే! నా ఇమేజ్‌ను నాశనం చేసేందుకు బీజేపీ వేల కోట్లు వెచ్చించింది'' అంటూ మండిపడ్డారు. ''ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు హిందూ–ముస్లిం పేరిట బీజేపీ నిరంతరం విద్వేషం చిమ్ముతోంది. చిన్నవ్యాపారులు, రైతులకు చిదిమేస్తూ బడా పారిశ్రామికవేత్తలకే లబ్ధి చేకూర్చింది. ఇది మోదీ ప్రభుత్వం కాదు. అంబానీ–అదానీ సర్కార్'' అని ఆరోపించారు. పాదయాత్రలో రాహుల్ తల్లి సోనియా గాంధీ, సోదరి ప్రియాంకా గాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి పిల్లలు పాల్గొన్నారు. సోనియా కుటుంబమంతా యాత్రలో పాల్గొనడం ఇదే తొలిసారి కావడం విశేషం.


ఢిల్లీలో జోడో యాత్రలో జనసందోహం (ఇన్‌సెట్‌లో) సోనియాతో రాహుల్

భారతీయుడిగా వచ్చా: కమల్

ఎర్రకోట వద్ద ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం చీఫ్ కమల్ హాసన్ యాత్రలో రాహుల్‌తో కలిసి నడిచారు. కాంగ్రెస్ కార్యక్రమంలో ఎందుకు పాల్గొన్నారని మీడియా ప్రశ్నించగా, ''మా నాన్న కాంగ్రెస్‌లో పనిచేశారు. నేను పార్టీ పెట్టుకున్నా దేశమనే భావన వచ్చినపుడు పార్టీల బేధాభిప్రాయాలు చెదిరిపోవాలి. అందుకే భారతీయ పౌరుడిగా యాత్రలో పాల్గొన్నా'' అని బదులిచ్చారు. ''మత విద్వేష మాయలో దేశ ప్రజలు విడిపోతారేమోనన్న భావన తలెత్తినపుడు ఐక్యత కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందనిపించింది. అందుకే యాత్రలో పాలుపంచుకున్నాను' అని వివరించారు.

మసీదు కాంప్లెక్స్‌లో సర్వే

కృష్ణజన్మభూమి–షాహీ ఈద్గా వివాదంలో మథుర కోర్టు ఆదేశం

మథుర: వివాదాస్పద కృష్ణ జన్మభూమి–షాహీ ఈద్గా వివాదంలో మథుర జిల్లా కోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. మసీదు కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలని జిల్లా సీనియర్ డివిజన్(3) సివిల్ జడ్జి సోనికా వర్మ ఉత్తర్వులిచ్చారు. జనవరి 20వ తేదీలోగా సర్వే నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఇక్కడి ఖాత్రా కేశవ్ దేవ్ ఆలయాన్ని ఔరంగజేబు నేలమట్టంచేసి ఈద్గాను నిర్మించారంటూ పిటిషనర్లు ఈ దావా వేశారు. శ్రీ కృష్ణ జన్మభూమి ట్రస్టు అధీనంలోని 13.37 ఎకరాల స్థలంలోనే ఈ ఈద్గాను నిర్మించారని దీనిని వేరే చోటుకు తరలించాలని కోర్టుకు విన్నవించుకున్నారు. అయితే, ఈ వివాదంపై శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంస్థాన్, షాహీ మసీద్ ఈద్గాల మధ్య 1968 ఏడాదిలో కుదిరిన రాజీ ఒప్పందాన్నీ వారు సవాల్‌చేస్తున్నట్లు వారి లాయర్ శైలేశ్ దూబే చెప్పారు.

అఫ్గాన్‌లో విద్యార్థినుల నిరసన గళం

వర్సిటీల్లో ప్రవేశాల నిషేధంపై ఆందోళన

కాబూల్: అఫ్గానిస్తాన్‌లో ఉన్నతవిద్యాసంస్థల్లో మహిళా విద్యార్థులపై నిషేధం విధించి, మహిళా విద్యను ఉక్కుపాదంతో అణిచివేస్తున్న తాలిబన్ ప్రభుత్వానికి విద్యార్థినుల నుంచి నిరసనలు మరింత పెరిగాయి. దయలేని తాలిబాన్లను ఎదిరించి వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగిన విశ్వవిద్యాలయాల విద్యార్థినులు తమ గొంతుకను గట్టిగా వినిపిస్తున్నారు. శనివారం హెరాత్ నగరంలోని రాష్ట్ర గవర్నర్ అధికారిక నివాసం ఎదుట ఆందోళన చేసేందుకు దాదాపు 150 మంది వర్సిటీ విద్యార్థినులు బయల్దేరారు. 'విద్య మా హక్కు' అంటూ ప్లకార్డులు, బ్యానర్లను చేతబూనిన వారిని తరిమికొట్టేందుకు తాలిబన్ భద్రతా బలగాలు వాటర్ కేనన్లు వినియోగించారు. రహదారి వెంట ఉన్న చెట్ల కొమ్మలతో విద్యార్థినులను కొట్టారు. అయినాసరే నిరసనర్యాలీని ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థినులు ప్రయత్నించారు. సంబంధించిన వీడియోను అసోసియేటెడ్ ప్రెస్ వార్తాసంస్థ విడుదలచేసింది. 'తారిఖీ పార్క్ నుంచి నిరసన ర్యాలీ మొదలుపెట్టాం. అయితే, నగరంలో ప్రతీ వీధిలో సాయుధ తాలిబన్లు మమ్మల్ని అడ్డుకున్నారు. కొట్టారు. మాపై దాడి దారుణం' అని మరియం అనే విద్యార్థిని ఆగ్రహంగా మాట్లాడారు. అయితే, ఈ నిరసన ర్యాలీపై రాష్ట్ర గవర్నర్ హమీదుల్లా ముతావకిల్ భిన్నంగా మాట్లాడారు. 'ఓ నలుగురైదుగురు అమ్మాయిలు వచ్చి ఏదో ఫిల్మ్ షూట్ చేసి వెళ్లిపోయారు. వారికి ఎలాంటి అజెండా లేదు' అని అన్నారు. వర్సిటీల్లో మహిళా విద్యపై నిషేధం విధించడంతో తాలిబాన్ పాలనపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. సౌదీ అరేబియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, జీ–7 కూటమి దేశాలు తాలిబన్ సర్కార్‌ను తీవ్రంగా తప్పుబట్టాయి. అఫ్గాన్ విద్యార్థినులకు మద్దతుగా పాక్‌లోని క్వెట్టా సిటీలో కొందరు అఫ్గాన్ శరణార్థి విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు.



ఉద్యోగినులను తీసేయండి

స్వచ్ఛంద సంస్థలకు తాలిబన్ల అల్టిమేటం

మహిళలను చదువులకు దూరం చేసేందుకు కంకణం కట్టుకున్న అఫ్గాన్ తాలిబన్ పాలకులు తాజాగా మహిళలకు శరాఘాతం వంటి మరో చర్యకు పూనుకున్నారు. అఫ్గానిస్తాన్‌లోని విదేశీ, దేశీయ ప్రభుత్వేతర సంస్థలు మహిళా ఉద్యోగాలను తొలగించాలంటూ ఆదేశాలిచ్చారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఇవి అమల్లో ఉంటాయని ఆర్థిక మంత్రి మహ్మద్ హనీఫ్ పేర్కొన్నారు. వీటిని పాటించని ఎన్జీవోల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. పార్కులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో మహిళలు ప్రవేశించరాదనే ఆంక్షలు ఇప్పటికే ఉన్నాయి.

ఆధార్‌తో లింకేజీ లేకుంటే పాన్‌కార్డు నిష్ఫలమే

ఆదాయ పన్ను శాఖ వెల్లడి

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది మార్చి 31వ తేదీనాటికి ఆధార్‌తో అనుసంధానంకాని పర్మినెంట్ అకౌంట్ నంబర్(పాన్) కార్డులు క్రియాశీలకంగా ఉండబోవని ఆదాయ పన్ను శాఖ ఒక బహిరంగ ప్రకటనలో పేర్కొంది. 'ఆదాయపన్ను చట్టం –1961 ప్రకారం ఎలాంటి మినహాయింపుల పరిధిలోకిరాని పాన్ కార్డు వినియోగదారులు తమ కార్డును ఆధార్‌తో వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా అనుసంధానం చేయడం తప్పనిసరి. ఆధార్‌తో అనుసంధానించని పాన్ కార్డులు ఏప్రిల్ ఒకటోతేదీ నుంచి మనుగడలో ఉండవు. వాటిని ఇన్‌ఆపరేటివ్‌గా భావించాలి' అని ఐటీ శాఖ ఆ బహిరంగ ప్రకటనలో స్పష్టం చేసింది. పాన్ కార్డు మనుగడలో లేకపోతే ఐటీ చట్టం ప్రకారం సంబంధిత కార్డు హోల్డర్ చట్టపరంగా పలు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదముందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) మార్చి 30న ఒక సర్క్యులర్‌లో పేర్కొనడం తెల్సిందే. క్రియాశీలకంగాలేని పాన్ కార్డుతో ఐటీ రిటర్న్‌లు దాఖలుచేయడం వీలుకాదు. పెండింగ్‌లో ఉన్న రీఫండ్‌లు తిరిగిరావు. కట్టాల్సిన పన్నులకు మించి అధికంగా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. నో యువర్ కస్టమర్(కేవైసీ) తప్పనిసరి అయిన బ్యాంక్‌లు, ఆర్థిక సంబంధ వెబ్‌సైట్లలో పాన్‌కార్డు ఖచ్చితం చేసిన నేపథ్యంలో ఇకపై వారు వాటి ద్వారా నగదు బదిలీ, ఆర్థిక లావాదేవీలు జరపడం దాదాపు అసాధ్యం. సాధారణంగా ఐటీ శాఖకు సంబంధించిన విధానపర నిర్ణయాలను సీబీడీటీనే నిర్ణయిస్తుంది. 2017 మే నెలలో కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఒక నోటిఫికేషన్‌లో ఆ 'మినహాయింపు కేటగిరీ'ని పేర్కొంది. అస్సాం, జమ్మూకశ్మీర్, మేఘాల యలో ఉండేవారికి ఈ మినహాయింపు వర్తిస్తుంది. ఐటీ చట్టం–1961 ప్రకారం స్థానికేతరులు, 80 ఏళ్లు దాటిన వారు, భారతపౌరులు కాని వారికి ఈ మినహాయింపు ఉంది.



క్లుప్తంగా...

చిన్నారి వైద్యానికి ఊతం

రూ.లక్ష సాయం అందజేత



చెక్కును అందజేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : ఓ చిన్నారి వైద్యానికి సంబంధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప పర్యటనలో మంజూరు చేసిన తక్షణ సాయం రూ.లక్షను ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబులు బాధితులకు అందజేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి కడపలో పర్యటించిన సందర్భంలో భూమాయపల్లెకు చెందిన ఓబులేసు దంపతులు తమ కుమారుడి అనారోగ్య సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడం, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడంతో పాటు తక్షణ సాయంగా రూ.లక్ష ఇవ్వాలని చెప్పడం తెలిసిందే. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును శనివారం డిప్యూటీ సీఎం తన కార్యాలయంలో జెడ్పీ చైర్మన్, మేయర్‌ల సమక్షంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఓబులేసు దంపతులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యానాదయ్య, శ్రీరంజన్‌రెడ్డి, షఫీ, యల్లారెడ్డి పాల్గొన్నారు.

26 నుంచి అకౌంట్ టెస్ట్ హాల్ టికెట్లు

సాక్షి, అమరావతి: స్థానిక సంస్థల ఉద్యోగులకు నిర్వహించాల్సిన అకౌంట్ టెస్ట్ పేపర్-1 (పుస్తకాలతో) ఈ నెల 31న జరుగుతుంది. దీనికి సంబంధించిన హాల్ టికెట్లు ఈ నెల 26 నుంచి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

మరింత వేగంగా రీ సర్వే

- కొత్తగా 10 విటాల్ కంపెనీ డ్రోన్లు కొన్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటికే 20 డ్రోన్లు వినియోగిస్తున్న సర్వే శాఖ



కొనుగోలు చేసిన డ్రోన్లను పరీక్షిస్తున్న సర్వేయర్లు, అధికారులు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను మరింత వేగవంతం చేయనుంది. ఇందు కోసం కొత్తగా మరో 10 డ్రోన్లు కొనుగోలు చేసింది. విటాల్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి టెండర్ల ద్వారా సర్వే సెటిల్మెంట్, భూ రికార్డుల శాఖ ఈ డ్రోన్లు కొనుగోలు చేసింది. ప్రభుత్వం సర్వే ఆఫ్ ఇండియా, కొన్ని ప్రైవేటు డ్రోన్ ఏజెన్సీలను నియమించుకుని సర్వే చేయిస్తోంది. సర్వేను వేగంగా జరిపేందుకు గతంలో సర్వే శాఖ సొంతంగా 20 డ్రోన్లు కొనుగోలు చేసింది. ఇప్పుడు మరో 10 డ్రోన్లు సమకూర్చుకుంది. వీటి కోసం 20 మంది సర్వేయర్లకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వ సర్వేయర్లనే సర్టిఫైడ్ డ్రోన్ పైలట్లుగా తయారు చేసింది. ఇలా ప్రభుత్వ డ్రోన్లను ప్రభుత్వ సర్వేయర్లే నిర్వహించడం దేశంలో ఇదే మొదటిసారి. సర్వే ఆఫ్ ఇండియా, ప్రైవేటు ఏజెన్సీల డ్రోన్లతో సమానంగా రాష్ట్ర సర్వే శాఖ డ్రోన్లు కూడా ఇప్పుడు కీలకంగా పని చేస్తున్నాయి. రోజుకు 100 నుంచి 150 చదరపు కిలోమీటర్లలో డ్రోన్ ఫ్లై చేస్తూ సర్వే చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. శీతాకాలం కావడంతో వాతావరణం అనుకూలంగా ఉంటుందని, సర్వే వేగంగా చేయవచ్చని సర్వే సెటిల్మెంట్ శాఖ అధికారులు చెబుతున్నారు.

తెలంగాణ

పెళ్లి సంబంధం చెడగొట్టడానికే..!

ఇబ్రహీంపట్నం రూరల్: రంగారెడ్డి జిల్లా మన్నెగూడకు చెందిన వైద్యవిద్యార్థిని వైశాలిరెడ్డి పెళ్లి సంబంధం చెడగొట్టేందుకు, ఆమెను భయపెట్టేందుకు ప్రయత్నిస్తే ఆ వ్యవహారం కాస్తా బెడిసికొట్టిందని, వైశాలి కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డి పోలీసులకు వెల్లడించారు. నవీన్‌రెడ్డిని శనివారం పోలీసులు ఆదిభట్లలో కస్టడీకి తీసుకున్నారు. చర్లపల్లి జైలు నుంచి నేరుగా ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. ఈ నెల 9న జరిగిన ఘటన, అంతకుముందు వైశాలితో ఉన్న పరిచయాల గురించి ఆరా తీశారు. కిడ్నాప్ వ్యవహారంపై తప్పు జరిగిందని నవీన్‌రెడ్డి విచారణలో పశ్చాత్తాప పడినట్లు తెలుస్తోంది. వైశాలితో స్నేహం శత్రుత్వంగా మారడంతో ఆమెతో మాట్లాడటం కోసమే ఇదంతా చేశానని, వ్యవహారం ఇంత పెద్దదవుతుందని ఊహించలేదని నవీన్‌రెడ్డి వెల్లడించినట్లు సమాచారం. కాగా, ఆదివారం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయడం కోసం ఆయనను బయటకు తీసుకెళ్లనున్నారు.

అదే రాష్ట్రం.. అదే బడ్జెట్

గత సర్కారులో ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేదు? **పులివెందుల బస్టాండ్ ప్రారంభోత్సవ సభలో సీఎం వైఎస్ జగన్**

> మన ఖర్మ కొద్దీ ఇవాళ మనం టీడీపీ, చంద్రబాబుతో మాత్రమే కాకుండా చెడిపోయిన వ్యవస్థతోనూ యుద్ధం చేస్తున్నాం. ఆ వ్యవస్థ ఏమిటంటే.. ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5.. వీళ్లతో పాటు ఒక దత్తపుత్రుడు. వీళ్లంతా ఎలా తయారయ్యారంటే.. మూడు వంతుల నీళ్లున్న ఒక గ్లాసును చూపిస్తే.. మిగతా పావలా వంతు నీళ్లు నిండని భాగాన్ని వారు చూపిస్తూ.. ఇంకా గ్లాస్ నిండలేదు.. నీళ్లే లేవు అని ప్రచారం చేస్తున్నారు. అంతే తప్ప మూడు వంతులు నిండిందని మాత్రం చెప్పరు.
>
> – సీఎం వైఎస్ జగన్



ఇడుపులపాయలో శనివారం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్.



వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి

సాక్షి ప్రతినిధి, కడప: 'అదే రాష్ట్రం, అదే బడ్జెట్.. అప్పుల పెరుగుదలలో మనకంటే గతంలోనే ఎక్కువ. గత పాలకులు మీ బిడ్డ ఇచ్చినన్ని స్కీమ్‌లు ఎందుకు ఇవ్వలేకపోయారు? కేవలం ముఖ్యమంత్రి మార్పుతో పేదలు, రైతులు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు, చదువుకుంటున్న పిల్లల తలరాతలు మారుతున్నాయి. కారణం ఏంటనేది పులివెందుల నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రతి ఒక్కరూ ఆలోచించండి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. పులివెందుల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) నిధులు రూ.22.40 కోట్లతో అధునాతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ బస్ టెర్మినల్ (ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్)ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దేవుడి దయ, మీ అందరి చల్లని దీవెనలతో మనం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలో పులివెందులను ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి బాటలో నడిపించేందుకు వేగంగా అడుగులు వేశామని చెప్పారు. పలు అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయన్నారు. ఇందులో భాగంగా అత్యాధునిక వసతులతో కూడిన వైఎస్సార్ బస్ టెర్మినల్‌ను ఇవాళ ప్రారంభించామని చెప్పారు. ఇది మిగిలిన బస్ టెర్మినల్స్ అన్నింటికీ రోల్ మోడల్‌గా ఉండేలా కట్టామన్నారు. ఒకవైపు ఇక్కడ వేగంగా పనులు జరుగుతున్నాయని తెలిసినా, ఈ బస్ టెర్మినల్‌కు సంబంధించి రకరకాల మాటలు విన్నామని తెలిపారు. పులివెందులలో బస్‌టెర్మినల్ కూడా కట్టుకోలేని పరిస్థితుల్లో మనం ఉన్నామని గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన (చంద్రబాబు) వ్యక్తి చెప్పాడని, వేగంగా సాగుతున్న పనులు కళ్లెదుటే కనిపించినా.. ఇలాంటి పెద్ద మనుషులు, వీరికి తోడు నెగిటివ్ మీడియా దారుణంగా దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ సభలో సీఎం ఇంకా ఏమన్నారంటే..

మీరిచ్చిన భరోసా వల్లే రాష్ట్రంపై చూపు

- గత ఎన్నికల్లో మనకు 151 సీట్లు వచ్చాయి. రేపు జరగబోయే ఎన్నికల్లో వై నాట్ 175 అని ఈ రోజు మీ బిడ్డ పిలుపునిచ్చే పరిస్థితిలో ఉన్నాడంటే కారణం.. 'రాష్ట్రం వైపు నువ్వు చూడు, ఈ ప్రాంతం మేం చూసుకుంటాం' అని మీరు మీ బిడ్డకు తోడుగా నిలిచి భరోసా ఇవ్వడమే. అందుకే ఈరోజు మీబిడ్డ ఈ రాష్ట్రం వైపు చూడగలుగుతున్నాడు.
- నేరుగా బటన్‌నొక్కి ఎంత సొమ్ము మనం ప్రతి ఇంటికి చేర్చగలిగామని నిన్న (శుక్రవారం) కమలాపురంలో చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నా. ఈ రోజు రూ.3 లక్షల కోట్లకు పైగా డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చాం. రూ.1.79 లక్షల కోట్లు (డీబీటీ) నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాం. ఈ రోజు వ్యవస్థలో ఎక్కడా వివక్ష, లంచాలు లేవు కాబట్టి ఇది సాధ్యమైంది. చివరకు మనకు ఓటు వేయని వారికి కూడా అర్హత ఉంటే మంచి చేసే పరిస్థితి ఈ ప్రభుత్వంలో కనిపిస్తోంది.

బెంగళూరు-పులివెందుల-విజయవాడ

- కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మంచి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. పులివెందుల–బెంగళూరు ప్రయాణం సులభతరం చేసేందుకు ఏకంగా రూ.1,080 కోట్లతో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి వరకు, రూ.840 కోట్లతో బి.కొత్తపల్లి నుంచి గోరంట్ల వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయి.
- ఆరు వరుసలతో బెంగళూరు నుంచి పులివెందుల మీదుగా విజయవాడకు జాతీయ రహదారి నిర్మాణం రూ.13 వేల కోట్లతో చేపట్టే పనులకు సంబంధించి భూ సేకరణ దాదాపు చివరి దశకు వచ్చింది. ఇందులో 14 ప్యాకేజీలకు గాను ఇప్పటికే 10 ప్యాకేజీలకు టెండర్లను పిలిచారు. వీటితో రాబోయే రెండేళ్లలో గణనీయమైన మార్పులు కనిపించబోతున్నాయి.
- పులివెందులను మంచి నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నాను. దేవుని దయ, మీ అందరి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ బిడ్డకు ఇదే మాదిరిగా ఉండాలని, మీకు ఇంకా ఎక్కువ మంచి చేసే అవకాశం దేవుడు ఇవ్వాలని కోరుకుంటున్నా.

శరవేగంగా అభివృద్ధి పనులు

- 2019, 2020, 2021లో శంకుస్థాపన చేసిన పనులన్నీ శరవేగంగా పూర్తవుతున్నాయి. ఇందులో ముఖ్యమైన వాటిలో వైఎస్సార్ మెడికల్ కాలేజీ ఒకటి. పక్కనే కనిపిస్తోంది. రూ.500 కోట్లతో పనులు వేగంగా జరుగుతున్నాయి. టీచింగ్ ఆస్పత్రిని మరో ఆరు నెలల్లో 2023 జూలై నాటికి.. 2023 డిసెంబర్ నాటికి ఏకంగా మెడికల్ కాలేజీని కూడా ప్రారంభిస్తాం.
- జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ నుంచి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటి ఎత్తిపోతల పథకానికి సంబంధించి 2023 డిసెంబర్ నాటికి కాలేటి వాగు రిజర్వాయర్‌లో నీటిని నింపి, చక్రాయపేట మండలంలోని 43 చెరువులకు నీళ్లిస్తాం. అటునుంచి రాయచోటి, తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాలకు కూడా నీళ్లందించే దిశగా శరవేగంగా పనులు జరుగుతున్నాయి.
- చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎర్రబల్లి చెరువుకు, అక్కడ నుంచి యూసీఐఎల్ పరిధిలోని గ్రామాలకు నీటి ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి 2023 జూన్ నాటికి ఎర్రబల్లి చెరువుకు, 2024 మార్చి నాటికి గిడ్డంగివారిపల్లె ట్యాంకుకు, యూసీఐఎల్ పరిధిలోని గ్రామాలకు నీటిని సరఫరా చేస్తాం. అలవలపాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించి 2023 నవంబర్ నాటికి పనులు పూర్తి చేసి.. వేముల, వేంపల్లె మండలాల్లోని పీబీసీ కెనాల్ టెయిల్ ఎండ్ గ్రామాలకు పూర్తిగా ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది.

సమగ్ర నీటి సరఫరా

- పులివెందుల నియోజకవర్గంలో సమగ్ర నీటి సరఫరా కోసం దాదాపు రూ.480 కోట్లతో చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులన్నీ వేగంగా జరుగుతున్నాయి. 2023 అక్టోబర్ నాటికి నియోజకవర్గ ప్రజలకు, పులివెందుల పట్టణానికి 2023 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఇంటికి కుళాయితో నీళ్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది.
- పులివెందుల యూజీడీ పనులు 2023 మార్చి నాటికి, వేంపల్లె యూజీడీ పనులు 2023 అక్టోబర్ నాటికి పూర్తయ్యేలా వేగంగా సాగుతున్నాయి. వేంపల్లెలో ప్రధాన రహదారుల విస్తరణకు సంబంధించి ఇప్పటికే భూసేకరణ పూర్తయింది. రోడ్ల విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలు 2023 డిసెంబర్‌కు పూర్తవుతాయి.

ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్

- పులివెందులలో క్రీడా సముదాయాలకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ 2023 మార్చి నాటికి క్రీడాకారులకు అందుబాటులోకి వస్తుంది. ఈ విద్యా సంవత్సరం నుంచే పులివెందులలో మహిళా డిగ్రీ కళాశాల ప్రారంభించాం. రూ.20 కోట్లతో వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు 2023 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం.
- 2023 మార్చి నాటికి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పూర్తవుతుంది. సిటీ సెంట్రల్.. పులివెందులలో ఒక మాల్. రూ.87 కోట్లతో నిర్మిస్తున్న ఈ మాల్ 2023 డిసెంబర్ నాటికి అందుబాటులోకి వస్తుంది. రాణితోపుకు సంబంధించి నగరవనం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2023 మార్చి నాటికి పూర్తవుతాయి.
- ఇడుపులపాయలో వైఎస్సార్ మెమోరియల్ అభివృద్ధి పనులు 2023 జూన్ నాటికి పూర్తవుతాయి. పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కలిగించేందుకు ఉలిమెల్ల సరస్సు అభివృద్ధి పనులు 2023 జూన్ నాటికి పూర్తవుతాయి. గండి ఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణం 2023 జూన్‌కు పూర్తవుతుంది. ఇక నుంచి ప్రతి 3 నెలలకొకసారి ప్రారంభోత్సవాలు కొనసాగుతాయి.
- ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్‌బాషా, ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, కలెక్టర్ విజయరామరాజు, పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.125 కోట్లతో అభివృద్ధి పనులు

- పులివెందులలో ఈరోజు దాదాపు రూ.125 కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశాను. పులివెందుల రింగ్ రోడ్డులో ఐదు జంక్షన్ల సుందరీకరణ, ఆరోగ్య పథం పేరుతో విజయ హోమ్స్ జంక్షన్, ప్రజా పథం పేరుతో పులివెందుల–కదిరి జంక్షన్, పల్లెపథం పేరుతో బొగ్గుడుపల్లె సర్కిల్‌ను ప్రారంభించాం. ఇలా ఐదు జంక్షన్ల ద్వారా పులివెందుల నాలుగు రోడ్ల కూడలికి వచ్చి చూస్తే సుందరంగా కనిపించేలా తీర్చిదిద్దాం. ఇదీ మన పులివెందుల అని రాష్ట్రం, దేశమంతా చూపించగలుగుతున్నాం.
- అన్ని హంగులతో విస్తరించిన 100 అడుగుల కదిరి రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు చాలా సంతోషం అనిపించింది. నిజంగా మనం పులివెందులలోనే ఉన్నామా? లేదా ఏదైనా పెద్ద నగరంలో ఉన్నామా? అన్నట్టు ఆ రోడ్డు చాలా బాగుంది. దీన్ని ఆదర్శంగా చేసుకుని పులివెందులలోని అన్ని పెద్ద రోడ్లు అదే మాదిరిగా తయారు కావాలని అధికారులకు చెప్పాను.
- పట్టణ ప్రజలకు అధునాతన కూరగాయల మార్కెట్, ప్రజలు మానసిక ఉల్లాసం పొందేందుకు డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ పార్క్‌ను ప్రారంభించాం. ప్రజల చిరకాల కోరిక అయిన రాయలాపురం బ్రిడ్జిని కూడా అధునాతన హంగులతో ప్రారంభించుకున్నాం. నాడు–నేడు ద్వారా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణంలోని అహోబిలపురంలో ఉన్న స్కూల్‌ను, చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను, యూజీడీ పనుల్లో భాగంగా 10 ఎంఎల్‌డి ఎస్టీపీని ప్రారంభించాం.

ప్రపంచ ఐటీ చూపు.. విశాఖవైపు చూసేలా..

- జనవరి 21, 22 తేదీల్లో 'ఇన్ఫినిటీ వైజాగ్–2023' సదస్సు
- హాజరుకానున్న అంతర్జాతీయ ఐటీ సంస్థల ప్రతినిధులు
- ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ వెల్లడి



మీడియా సమావేశంలో శ్రీధర్ కొసరాజు, నారాయణ, లక్ష్మి

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్ర విభజన తర్వాత విశాఖపట్నంలో పుంజుకుంటున్న ఐటీ రంగానికి మరింత ఊతమిచ్చేలా 'ఇన్ఫినిటీ వైజాగ్–2023' పేరుతో నగరంలో జనవరి 20, 21 తేదీల్లో అంతర్జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ (ఐటాప్) అధ్యక్షుడు శ్రీధర్ కొసరాజు తెలిపారు. విశాఖలోని ఓ హోటల్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ఉన్న వనరులు, అవకాశాలపై రోడ్ మ్యాప్‌ను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. ద్వితీయ శ్రేణి నగరాల వైపు ఐటీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి విశాఖలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని, అందువల్లే ఈ ప్రాంతాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. 'ఇన్ఫినిటీ వైజాగ్–2023' సదస్సులో పాల్గొనేందుకు ఇప్పటికే 20కి పైగా ఐటీ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు సుముఖత వ్యక్తంచేశారని చెప్పారు. సదస్సులో తొలిరోజు ఐటీ, ఐటీ ఆధారిత పరిశ్రమలపై, రెండో రోజు బీపీవో కంపెనీలపై చర్చలు ఉంటాయని వివరించారు. ఏపీలో ప్రస్తుతం ఐటీ ఎగుమతులు సుమారు రూ.5 వేల కోట్ల నుంచి రూ.6 వేల కోట్ల వరకు జరుగుతున్నాయని వెల్లడించారు. ఐటాప్ పూర్వ ప్రెసిడెంట్ ఆర్ఎల్ నారాయణ మాట్లాడుతూ సదస్సులో భాగంగా ఎస్టీపీఐ ఆధ్వర్యంలో ఐటీ ఇండస్ట్రీస్ అవార్డులు, స్టార్టప్ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఐటాప్ కాబోయే అధ్యక్షురాలు లక్ష్మి ముక్కవెల్లి మాట్లాడుతూ ఇన్ఫినిటీ వైజాగ్ సదస్సులో బాస్, టెక్ మహీంద్రా, మైక్రోసాఫ్ట్, సీమెన్స్, జాన్సన్ అండ్ జాన్సన్, సైబర్ సెక్యూరిటీ, ఐశాట్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని చెపారు. ఈ సదస్సుకు పర్యావరణ భాగస్వాములుగా నాస్‌కామ్, టై ఏపీ చాప్టర్, ఏపీ చాంబర్స్, ఏపీ స్టార్టప్స్, ఏ–హబ్ వ్యవహరించనున్నాయని వివరించారు.

26 నుంచి ఈఏపీ సెట్ బైపీసీ స్ట్రీమ్ తుది విడత కౌన్సెలింగ్

షెడ్యూల్ విడుదల చేసిన సాంకేతిక విద్యాశాఖ

సాక్షి, అమరావతి: ఈఏపీ సెట్ బైపీసీ స్ట్రీమ్ తుది విడత కౌన్సెలింగ్ ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈమేరకు కన్వీనర్ సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి శనివారం షెడ్యూల్ విడుదల చేశారు. బీఈ, బీటెక్ ప్రోగ్రాంలకు సంబంధించి బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనని అభ్యర్థులు ఈసారి తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకోవలసి ఉంటుందన్నారు. ప్రత్యేక కేటగిరీల్లోని అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలనకు అవకాశం లేదన్నారు. మొబైల్ నంబర్ మార్పు లేదా ఏవైనా ఇతర దిద్దుబాట్ల కోసం, అభ్యర్థులు తగిన ఆధారాలతో సమీపంలోని హెల్ప్ లైన్ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. 29వ తేదీ తర్వాత ఆప్షన్ల సవరణలకు అవకాశం లేదన్నారు. సీట్ల కేటాయింపు ఈనెల 31 సాయంత్రం 6 తరువాత ఉంటుందని పేర్కొన్నారు. వన్‌టైమ్ పాస్‌వర్డ్ సమస్యలు ఎదురైనప్పుడు, అభ్యర్థి సమీప హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించడం ద్వారా మొబైల్ నంబర్‌ను మార్చుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌ను మార్చిన తర్వాత, అభ్యర్థి షెడ్యూల్ ప్రకారం ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. వివరాలకు htt pr://rche.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని వివరించారు.

షెడ్యూల్ ఇలా..

ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు: డిసెంబర్ 26, 27
సర్టిఫికెట్ల పరిశీలన: డిసెంబర్ 26 నుంచి 28 వరకు
ఆప్షన్ల నమోదు: డిసెంబర్ 26 నుంచి 29 వరకు
ఆప్షన్ల సవరణ: డిసెంబర్ 29
సీట్ల కేటాయింపు: డిసెంబర్ 31
సెల్ఫ్ రిపోర్టింగ్, కాలేజీలో చేరిక: డిసెంబర్ 31 నుంచి జనవరి 2 వరకు

నేనున్నానని.. మీకేం కాదని..

- సీఎం వైఎస్ జగన్ వద్ద గోడు వెళ్లబోసుకున్న అభాగ్యులు
- వెంటనే సాయం అందేలా చూడాలని ఆదేశం



చిన్నారులు జశ్వంత్, మహేంద్రల సమస్యలు తెలుసుకుంటున్న సీఎం జగన్

సాక్షి ప్రతినిధి, కడప: వైఎస్సార్ జిల్లా పర్యటనలో భాగంగా రెండవ రోజు శనివారం పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలువురు ఆపన్నులకు అభయహస్తం అందించారు. నేనున్నానని, మీకేం కాదంటూ సత్వర చర్యలకు ఉపక్రమించారు. బాధితులను చూసి కాన్వాయ్ ఆపి, వాహనం దిగి నేరుగా వారి వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నరాల వ్యాధితో బాధ పడుతున్నానని అన్నమయ్య జిల్లా రాజంపేట కొలిమి వీధికి చెందిన అనంతగిరి (23), తమ కుమారుడు జశ్వంత్‌కు మాటలు రావడం లేదని కర్నూలు జిల్లా ఆస్పరి మండలం తంగరడోణ గ్రామానికి చెందిన దంపతులు రంగన్న, లక్ష్మి సీఎంకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కుమారుడు మహేంద్ర నడవలేక పోతున్నాడని పులివెందులలోనే ఉంటున్న కర్నూలు జిల్లా ఆస్పరి మండలం పెద్దహోతూరు గ్రామానికి చెందిన నాగరాజు, పుష్పావతి దంపతులు, తన భార్య అనారోగ్యంతో ఉన్నదని పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట మల్లేష్, ప్రమాదంలో కుడి కాలు కోల్పోయిన తనను ఆదుకోవాలని రాయచోటి ప్రాంతానికి చెందిన షేక్ ఖదీర్‌లు సీఎంకు తమ బాధలు చెప్పుకున్నారు. తన తొమ్మిది నెలల కొడుక్కు గుండెలో రంధ్రం ఉందని సింహాద్రిపురం మండలం బలపనూరుకు చెందిన అంకాలమ్మ, తన కుమార్తె లావణ్య (13) తీవ్ర అనారోగ్యంతో ఉందని పులివెందుల 7వ వార్డుకు చెందిన అంజనేయులు సీఎంకు సమస్యలు వివరించారు. అందరి సమస్యలు ఓపికగా విన్న ముఖ్యమంత్రి.. అనారోగ్యంతో, ఇతర సమస్యలతో బాధ పడుతున్న వారందరికీ మెరుగైన వైద్యం అందించేలా, ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజును ఆదేశించారు. సీఎం స్పందనపై బాధితులందరూ ఆనందం వ్యక్తం చేశారు.

ఈ-కేవైసీ చేస్తేనే పీఎం కిసాన్

- నెలాఖరులోపు ఈ–కేవైసీ పూర్తిచేయాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం
- లేకపోతే 13వ విడత 'పీఎం కిసాన్' సాయం నిలిపివేస్తామని హెచ్చరిక
- రాష్ట్రంలో క్రియాశీలక రైతుల సంఖ్య 49,13,283
- ఈ–కేవైసీ పూర్తయిన రైతుల సంఖ్య 35,16,597
- పెండింగ్‌లో ఉన్న రైతుల సంఖ్య 13,96,686
- నెలాఖరులోపు పూర్తిచేయాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

సాక్షి, అమరావతి: ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తిచేసిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ పథకం కింద నిధులు జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. రైతుల బ్యాంకు ఖాతాలకు ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించింది. ఈ నెలాఖరులోపు రైతుల బ్యాంకు ఖాతాలకు ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తిచేయాలని, లేకపోతే జనవరిలో విడుదల చేయనున్న 13వ విడత పీఎం కిసాన్ నిధులను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఈ–కేవైసీ ప్రక్రియ ఉద్దేశం రైతుల వాస్తవికతను ధ్రువీకరించుకోవడం కోసమేనని కేంద్రం వెల్లడించింది.



నెలాఖరులోపు పూర్తిచేయాలి : సీఎస్

అర్హులైన లబ్ధిదారుల ఈ–కేవైసీ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఆయన కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్రం ఆదేశాల మేరకు ఈ–కేవైసీ ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. రాష్ట్రంలో క్రియాశీలక రైతులు 49,13,283 మంది ఉండగా, వారిలో ఈ నెల 21వ తేదీ వరకు 35,16,597 రైతులకు ఈ–కేవైసీ ప్రక్రియ పూర్తయిందని, 13,96,686 మంది రైతుల ఈ–కేవైసీ పెండింగ్‌లో ఉందని సీఎస్ చెప్పారు. వారికి ఈ నెలాఖరులోపు పూర్తి చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులందరూ పీఎం కిసాన్ ప్రయోజనం పొందేలా వెంటనే ఈ–కేవైసీని పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. వచ్చే ఏడాది జనవరి 15వ తేదీలోపు 13వ విడత పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

తెలంగాణ

పర్వతారోహణలోనే మృత్యుఒడికి

ఎవరెస్ట్ అధిరోహించేందుకు వెళ్లి గుండెపోటుతో యువకుడి మృతి

చిట్యాల: ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలనే చిన్ననాటి కోరికను నెరవేర్చుకునే క్రమంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషాద ఘటన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి(32) ఇంజనీరింగ్ పూర్తిచేసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వహిస్తున్నాడు. ఇటీవల ఎవరెస్ట్ శిఖరం బేస్ క్యాంపు వరకు వెళ్లాలని నిర్ణయించుకున్న ఆయన ఆ మేరకు అసోంలో రెండు నెలల పాటు పర్వతారోహణపై శిక్షణ పొందాడు. ఈ నెల 3న పర్వతారోహకులతో కలిసి నేపాల్‌కు వెళ్లాడు. ఖాట్మండు నుంచి వాహనంలో సముద్ర మట్టానికి 2,600 మీటర్ల ఎత్తులోని సల్లేరుకు చేరుకున్నాడు. అక్కడి నుంచి పది రోజుల పాటు ప్రయాణించి 4,910 మీటర్ల ఎత్తులో ఉండే లోబూచే పర్వతాన్ని ఈ నెల 21న చేరుకున్నాడు. అక్కడ సీప్ర హోటల్‌లో బసచేశాడు. ఇక్కడి నుంచి మరో 600 మీటర్లు ట్రెక్కింగ్(పర్వతారోహణ) చేస్తే ఎవరెస్ట్ బేస్ క్యాంపు(5,500 మీటర్ల దూరం) చేరుకునేవాడు. అయితే, ఈ సమయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో రాజశేఖర్‌రెడ్డి హోటల్ గదిలోనే ఉండిపోయాడు. తీవ్ర అస్వస్థతకు గురై గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు నేపాల్‌కు వెళ్లారు. మృతదేహాన్ని అక్కడి అధికారులు నేపాల్‌లోని ఖాట్మండు వరకు తీసుకువచ్చారు. అక్కడ పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

క్లుప్తంగా...

పోలీసు ఉద్యోగార్థులకు వయో పరిమితి పెంపుపై గెజిట్ నోటిఫికేషన్

- ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రెండేళ్లు పెంపు
- 6,100 కానిస్టేబుల్, 411 ఎస్‌ఐ పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయో పరిమితిని రెండేళ్ల పాటు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉద్యోగార్థుల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఈ మేరకు అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు జనరల్ కేటగిరిలో 18 నుంచి 26 ఏళ్ల వరకు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల వారైతే 18 నుంచి 31 ఏళ్ల వయస్సు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్‌ఐ ఉద్యోగాలకు జనరల్ కేటగిరిలో 21 నుంచి 29 ఏళ్ల వరకు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల వారైతే 21 నుంచి 34 ఏళ్ల వయస్సు వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 6,100 కానిస్టేబుల్, 411 ఎస్‌ఐ పోస్టుల భర్తీ కోసం పోలీసు శాఖ అక్టోబర్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పోస్టులకు తాజాగా వయో పరిమితి రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల మరింత మందికి దరఖాస్తు చేసుకునే అవకాశం కలుగుతుంది.

హోమియోపతి, ఆయుర్వేద కోర్సులకు అడ్మిషన్లు

ఆల్ ఇండియా కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

సాక్షి, అమరావతి: 2022–23 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ అన్‌–ఎయిడెడ్, నాన్ మైనారిటీ కళాశాలల్లో యూజీ హోమియోపతి, ఆయుర్వేద కోర్సుల్లో ఆల్ ఇండియా కోటా సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం ఉదయం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఇచ్చింది. http://ugayushaiq.ntruhsadmissions.com వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ అప్లికేషన్‌ను అందుబాటులో ఉంచింది. నియమ, నిబంధనల్లో సందేహాల నివృత్తి కోసం విద్యార్థులు 8978780501, 7997710168, 9391805238, 9391805239 నంబర్లలో సంప్రదించవచ్చు.

చంద్రబాబు మానసిక పరిస్థితి బాగోలేదు

- మైఖేల్ జాక్సన్ వేషం వేసి 'సైకిల్ పోవాలి' అన్నారు
- చంద్రబాబు ఆత్మప్రబోధమే అలా చెబుతోంది
- వ్యవసాయం దండగని చెప్పి రైతుల్ని ముంచేసింది నీవు కాదా
- ఉత్తరాంధ్ర విలన్ నువ్వే
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: టీడీపీ అధినేత చంద్రబాబు మానసిక పరిస్థితి రోజురోజుకూ క్షీణించిపోతోందని అందుకే ఆయన పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నాడని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటనలో మైఖేల్ జాక్సన్ వేషంవేసి సైకిల్ పోవాలి అంటూ.. తన ఆత్మప్రబోధాన్ని బయటపెట్టుకున్నాడన్నారు. నెల్లూరులో శనివారం మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ... పట్టాదారు పాస్ పుస్తకాల్లో సీఎం ఫొటో ఎందుకు పెట్టారని అంటున్న చంద్రబాబుకు ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి ఫొటో వేయడం పరిపాటేనని తెలీదా.. అని ప్రశ్నించారు. మీ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన ఇన్నోవా వాహనాలపై చంద్రబాబు ఫొటో పెట్టుకున్న విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. 'రైతుల గురించి నీకేదో గొప్పగా తెలుసని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు తెలియదని చెబుతున్నావు.. అసలు రైతులకు నీవు ఏం మేలు చేశావో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. కాలికి వేసుకున్న బూటు విప్పకుండా నీరులేని భూమిలో నాట్లు వేయడమా... అని ఎద్దేవా చేశారు. ఆర్బీకేల పనితీరును దేశ, విదేశాలు ప్రశంసిస్తుంటే వాటిపై కనీస అవగాహన లేకుండా చంద్రబాబు విమర్శిస్తున్నారంటూ కాకాణి మండిపడ్డారు. ఇక కోవూరు షుగర్ ఫ్యాక్టరీని చంద్రబాబు హయాంలో మూసివేస్తే 2004 తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తిరిగి దానిని తెరిపించి ఎంతోమందికి ఉపాధి కల్పించారని.. అలాంటి ఫ్యాక్టరీని మళ్లీ మూయించిన వ్యక్తి చంద్రబాబు కాదా.. అని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల గురించే మాట్లాడే చంద్రబాబు... నెల్లూరు, సంగం బ్యారేజీలు పూర్తి చేయగలిగారా.. అంటూ మండిపడ్డారు.

ఉత్తరాంధ్ర విలన్ చంద్రబాబే...

విశాఖకు రాజధాని రాకుండా అడ్డుకోవడమే కాకుండా పరిశ్రమలను అడ్డుకుంటూ చంద్రబాబు విలన్‌గా మారాడని.. అసలు ఉత్తరాంధ్ర విలన్ ఆయనేనని కాకాణి అన్నారు. 'నీ సుపుత్రుడు ప్రయోజకుడు కానందునే దత్తపుత్రుడిని నమ్ముకున్నావు' అని కాకాణి ఎద్దేవా చేశారు. ఇక ధాన్యం కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకుంటే అది సహించలేకపోతున్నారని.. నిజానికి, చంద్రబాబు హయాంలో నెల్లూరు జిల్లాలో మంత్రులు మిల్లర్లతో కుమ్మక్కై కమీషన్లు దండుకుని రైతుల్ని ముంచేశారని గుర్తుచేశారు. ఆనాటి కుంభకోణాన్ని తాము వెలికితీసి బాధ్యులను అరెస్టులు చేయిస్తున్నామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు.

కవులు, కళాకారులకు పుట్టినిల్లు తెలుగు నేల

సాహిత్య యోధులు ఉన్నంత వరకు అమ్మభాషకు ఆపద వాటిల్లదు

- పర్లాకిమిడి నుంచి కావేరి తీరం వరకు తెలుగు పునాదులు పటిష్టం
- అమ్మలతో మాతృభాష పరిరక్షణ సంపూర్ణం
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి
- విజయవాడలో ముగిసిన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి

సాక్షి, అమరావతి: మహామహులైన కళాకారులు, కవులకు పుట్టినిల్లు తెలుగు నేల అని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి అన్నారు. ముఖ్యంగా జాతిని జాగృతం చేసి, ప్రకృతిలో ఓలలాడించిన సాహిత్యం కృష్ణాజిల్లా కవులకే చెల్లుతుందన్నారు. విజయవాడలో రెండ్రోజులుగా జరుగుతున్న 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం ముగిశాయి. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎవరికీ లేని ప్రత్యేకత తెలుగు వారికి మాత్రమే ఉందన్నారు. 'తెలుగును రక్షించుకుందాం.. తెలివితేటలను పెంచుకుందాం' అని సభికులకు పిలుపునిచ్చారు. తెలుగు గడ్డపై సాహిత్య యోధులు ఉన్నంత వరకు అమ్మభాషకు ఆపద వాటిల్లదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఎందరో కవులు, కళాకారులు, వాగ్గేయకారులు ఉత్తరాన పర్లాకిమిడి నుంచి దక్షిణాన కావేరి తీరం వరకు వేసిన పునాదులే తెలుగుకు రక్షా కవచాలుగా నిలుస్తున్నాయని కొనియాడారు. అయినప్పటికీ భాష విషయంలో అలసత్వం వహించకూడదన్నారు. మరోవైపు.. తమిళులు, కన్నడిగులతో పోలిస్తే తెలుగు వారికి భాషాభిమానం తక్కువని ఆవేదన వ్యక్తంచేశారు. అమ్మ పొత్తిళ్లలోనే జీవనం ప్రారంభమవుతుందని.. మాతృభాష పరిరక్షణలో అమ్మలే ముఖ్య భూమిక పోషించాలని కోరారు. భావితరాలకు భాషా సంస్కృతి దూరం కాకూడదన్నారు. ఉపాధ్యాయులు భాష పరిరక్షణపై విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని జస్టిస్ శేషసాయి సూచించారు. ప్రజలు భాషా సంస్కృతిని మర్చిపోతే.. ఆ భాష మనుగడ ప్రశ్నార్థకంలో పడుతుందన్నారు.

రచయితలు తెలుగుజాతిని ప్రభావితం చేయాలి..

సినీకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా తెలుగు పరిరక్షణపై ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయన్నారు. అప్పుడే తెలుగుకు సరైన ప్రాధాన్యం ఇచ్చి ఉంటే ఇప్పుడు బాధపడాల్సిన అవసరం వచ్చేదికాదన్నారు. రచయితలు, కవులు తమ సాహిత్యంతో తెలుగుజాతిని ప్రభావితం చేయాలన్నారు. భాషా ప్రవాహం నిరంతరం పారుతూ.. నిత్య కల్యాణంగా ఉండాలన్నారు. ప్రస్తుత ఏపీ సీఎం దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. తెలుగు పరిరక్షణలో కూడా వెనక్కి తగ్గకుండా పాలన సాగిస్తారన్న నమ్మకం ఉందన్నారు. అనంతరం పద్యాలు, పాటలతో ఆయన అలరించారు. మరో సహజ కవి అందెశ్రీ మాట్లాడుతూ.. పాశ్చాత్య ఎంగిలి భాషను కలపనంత వరకూ తెలుగు పరిమళం, గుబాళింపు ఎన్నటికీ తగ్గదన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను ఘనంగా సత్కరించారు. కేవీ సత్యనారాయణ బృందం ఆముక్తమాల్యద నృత్య రూపకం ఆకట్టుకుంది. సభాధ్యక్షుడిగా మండలి బుద్ధప్రసాద్ వ్యవహరించారు.

18 తీర్మానాలు ఆమోదం

ఇక రెండ్రోజుల పాటు సాగిన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఉత్సాహంగా సాగాయి. దేశ, విదేశాల నుంచి ప్రవాస తెలుగు రచయితలు, కవులు, సాహితీ ప్రముఖులు తరలివచ్చారు. శనివారం 'మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర, విదేశీ, మహిళా ప్రతినిధుల సదస్సు, రాష్ట్రేతర, భాషోద్యమ ప్రతినిధుల సదస్సు, సాంస్కృతిక రంగ, చరిత్ర, వైజ్ఞానిక, విమర్శ సదస్సులతో పాటు మారుతున్న సామాజిక పరిస్థితులపై తెలుగు కవితలు, సామాజిక మార్పులు.. సాహిత్య ప్రక్రియ సదస్సులు, మహిళా ప్రతినిధుల కవిసమ్మేళనంలో సాహితీ ప్రముఖులు భాగస్వాములయ్యారు. అలాగే, మహాసభల్లో 18 తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. వాటిల్లో ముఖ్యమైనవి..

- మాతృభాష పరిరక్షణకు జన బాహుళ్యాన్ని అభ్యర్థించాలి
- శతక పద్యాలు, సూక్తులను చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పించాలి
- మాతృభాష వస్తేనే ఇతర భాషల్లో రాణిస్తారన్న యునెస్కో సూచనలను విద్యారంగం పరిగణనలోకి తీసుకోవాలి
- సాంస్కృతిక కళలపై పిల్లలకు అభిరుచి కలిగించేలా తల్లిదండ్రులు కృషిచేయాలి
- పాఠశాలల్లో తెలుగు భాషా చరిత్రను కూడా పాఠ్యాంశాల్లో చేర్చడంతో పాటు, సంస్కృతిపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించేలా విద్యరంగం చర్యలు చేపట్టాలి
- జాతీయ నూతన విద్యా విధానం మేరకు ప్రాథమిక విద్యను మాతృభాషలోనే కొనసాగించాలి
- ఇంటర్, డిగ్రీలో ద్వితీయ భాషగా తెలుగును తప్పనిసరి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి రిజర్వేషన్లతో పాటు సర్వీస్ కమిషన్ పరీక్షల్లో తెలుగులో చదివితే ఐదు శాతం ప్రోత్సాహక మార్కులు ఇవ్వాలని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి
- రాష్ట్రేతర తెలుగు సంస్థలకు ప్రభుత్వాలు సహకారం అందించాలి
- ఉత్తరభారత ప్రజలు కూడా తెలుగు భాష నేర్చుకునేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి
- భాషోద్యమానికి ప్రతి ఒక్కరూ సైనికులుగా శ్రమించేందుకు ముందుకురావాలి
- ఆధునిక పరికరాల వాడకంలో తెలుగును ఎక్కువగా వినియోగించాలని యువతకు సూచన

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇప్పించలేకపోయారు

తమిళనాడులో జయలలిత అధికారంలోకి వచ్చాక ఎంజీఆర్‌కు భారతరత్న వచ్చేలా చేసింది. చంద్రబాబు సొంత మామ ఎన్టీఆర్‌కు ఎందుకు భారతరత్న ఇప్పించలేకపోయారు? కేంద్రంలో అత్యున్నత పదవులు చేపట్టిన పీవీ నరసింహారావు, వెంకయ్యనాయుడు తెలుగుకు చేయాల్సిన మేలు చేయలేదు. ఈ సభలోనైనా ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయాలి.

– ఎంఎస్ రామస్వామిరెడ్డి, హోసూరు, తమిళనాడు

మాతృభాషను ప్రేమిద్దాం.. పర భాషను గౌరవిద్దాం

మనం మాతృభాషతో పాటు ఇతర భాషలను కూడా నేర్చుకోవాలి. దేనిని నిర్లక్ష్యం చేయకూడదు. అబుదాబిలో తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సంఘాన్ని నిర్వహిస్తున్నాం.

– కాళ్లూరి యామిని, అబుదాబి

ఒడిశాలో తెలుగు స్కూలుకు ఏపీ సర్కారు కృషి

మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి విడిపోయిన తర్వాత ఒడిశాలో దాదాపు తెలుగు స్కూళ్లు మూతపడ్డాయి. ఇదే పరిస్థితి ఏపీ, తెలంగాణ సరిహద్దు రాష్ట్రాల్లోనూ ఉంది. ఇటీవల ఏపీ సర్కారు ఒడిశాలో స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపడుతోంది.

– ఎం.సత్యనారాయణమూర్తి, బరంపురం

తెలుగులో విదేశీయుల సందడి

మరోవైపు.. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో శనివారం విదేశీయులు తెలుగులో సందడి చేశారు. ఇటలీ, ఫ్రాన్స్, పోలండ్‌కు చెందిన వ్యక్తులు తెలుగులో మాట్లాడి అదరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా పోలండ్‌కు చెందిన బుజ్జి అనే చిన్నారి ఘంటశాల వెంకటేశ్వరరావు పాడిన పద్యాలు, పాటలను పాడి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే, ఓహో సుందరీ, 'బొమ్మను చేసి.. ప్రాణం పోసి' పాటలతో శ్రీకృష్ణదేవరాయలు పద్యాలను అచ్చతెలుగులో చక్కగా పాడి ఔరా అనిపించాడు. అలాగే, ఇటలీకి చెందిన యువతి మరియ కసదే మూడేళ్లుగా తెలుగు నేర్చుకుంటూ.. తెలుగులోనే పీహెచ్‌డీ చేస్తోంది. స్పష్టమైన ఆమె ఉచ్చారణ అందరినీ ఆకట్టుకుంది. ఎలాగైనా తెలుగు నేర్చుకోవాలన్న తపనతో ఫ్రాన్స్‌లోని ప్రాచ్యభాష నాగరికతల జాతీయ సంస్థలో చేరి తెలుగు నేర్చుకుంది. ఆమెకు ఉర్దూ, హిందీ భాషలు వచ్చు. శ్రీశైలం ప్రాంతంలో వీరశైవులపై పరిశోధనలు చేసింది. ఇప్పుడు దక్కనీ భాషపై హైదరాబాద్‌లో పరిశోధన చేస్తోంది. తనకు తెలుగు పత్రికలు తెలియనప్పటికీ పరిశోధనలో భాగంగా విదేశాల్లో ఉన్నప్పుడే 'సాక్షి' ఆర్టికల్స్ చదివేదాన్నని చెప్పింది. మరోవైపు.. ఫ్రాన్స్‌కు చెందిన దానియెల్ నేజర్స్ సైతం తెలుగులో అనర్గళంగా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

బజారులో నిలబెట్టి బట్టలూడదీస్తా

- విజయనగరం సభలోవైఎస్సార్‌సీపీ నాయకులపై చంద్రబాబు వీరంగం
- బొత్స ఆత్మ గౌరవాన్ని జగన్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారు
- నేను ఉద్యోగులకు భయపడ్డా..
- ఇప్పుడు ఉద్యోగులను భయపెడుతున్నారు



విజయనగరంలో మాట్లాడుతున్న చంద్రబాబు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: తాను తలచుకుంటే బజారులో నిలబెట్టి బట్టలూడదీస్తా ఖబడ్దార్ అంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వైఎస్సార్‌సీపీ నేతలపై వీరంగం వేశారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి విజయనగరంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాను అధికారంలో ఉన్నప్పుడు స్థానిక నాయకులకే మంత్రి పదవులిచ్చి సామాజిక న్యాయం చేశానని చెప్పారు. ఈ ప్రభుత్వంలో మాత్రం ఇప్పటివరకు విజయసాయిరెడ్డి, ఇప్పుడేమో వైవీ సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రపై పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. బొత్స సత్యనారాయణ ఆత్మ గౌరవాన్ని జగన్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని ఆరోపించారు. అశోక్ గజపతిరాజు తండ్రి సింహాచలం దేవస్థానానికి ఇచ్చిన భూముల గురించి అడిగితే ఆయనపై కేసులు పెట్టారన్నారు. రామతీర్థం వచ్చిన తనపైనా కేసులు పెట్టారని అన్నారు. అచ్చెన్నాయుడిని అర్ధరాత్రి అరెస్టు చేశారని, 72 ఏళ్ల అయ్యన్నపాత్రుడుపై రేప్ కేసు పెట్టారని, కూన రవికుమార్‌పై కేసు పెట్టారని అన్నారు. కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని ముఖ్యమంత్రి ప్రయత్నించినా పని చేయలేదని, ఇప్పుడు పేద, ధనిక వర్గం అంటూ విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాను సంక్షేమ పథకాలు తీసేయనని, ఇంకొన్ని ప్రవేశ పెడతానని అన్నారు. సంపద సృష్టించి పేదలకు ఇస్తానని చెప్పారు. విజయనగరం జిల్లా అంతా బొత్స కుటుంబం దోపిడీ చేస్తోందన్నారు. విజయనగరంలో ఓ ఎమ్మెల్యే సెంటు భూమి కూడా వదలడంలేదన్నారు. ఉద్యోగులకు 23వ తేదీ వరకు జీతాలు రాలేదని చెప్పారు. తాను ఉద్యోగులకు భయపడ్డానని, ఇప్పుడు ఉద్యోగులను భయపెడుతున్నారని అన్నారు. పోలీసులకు సరెండర్ లీవ్ డబ్బులు ఇవ్వట్లేదని, పిల్లల చదువులకు, శుభకార్యాలకు జీపీఈ డబ్బులు రావట్లేదన్నారు. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచేశారని, మహిళలను దెబ్బకొట్టారన్నారు. ఆటోడ్రైవర్లకు రూ.10 వేలు ఇస్తుంటే లక్ష రూపాయలు నష్టపోతున్నారని చెప్పారు. విజయనగరం సభకు ఏర్పాట్లు చేసిన అదితి గజపతిరాజుని చంద్రబాబే స్వయంగా వేదిక నుంచి దింపేశారు. బాబు ప్రసంగానికి ముందు 'అమ్మాయి కిందకు వెళ్లిపో' అని అనడంతో ఆమె అవమానభారంతో వేదిక దిగేశారు.

ఉత్తరాంధ్ర వాళ్లు దద్దమ్మలు

ఉత్తరాంధ్ర వాళ్లు దద్దమ్మలని చంద్రబాబు ఉత్తరాంధ్ర వారిని అవమానించారు. 'జగన్ ప్రభుత్వంలో 60 మంది సలహాదారులున్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఒక్కరైనా ఉన్నారా? ఉత్తరాంధ్ర వాళ్లు దద్దమ్మలు' అని అన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు రాజధాని అంటూ విశాఖ పైనా విష ప్రచారం చేశారు.

'సైకిల్ పోవాలి' అంటూ బాబు నిత్య నినాదం

మొన్న రాజాంలో.. నిన్న బొబ్బిలిలో.. శనివారం విజయనగరంలో.. వరుసగా మూడోరోజూ చంద్రబాబు 'సైకిల్ పోవాలి' అంటూ నినదించారు. సాక్షాత్తూ చంద్రబాబే స్వయంగా ఇలా నినాదాలు చేయించడంతో టీడీపీ కార్యకర్తలు 'ఇదేమి ఖర్మరా బాబూ' అంటూ తలలు పట్టుకున్నారు.

టీడీపీ పాలనలో బీసీలంటే బాబు క్లాస్

బలహీనవర్గాల అభ్యున్నతికి బాటలు వేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే

- చంద్రబాబు చేసిన ఒక్క మంచి పని చూపించండి
- మంత్రులపై ఎవరో పెత్తనం చేయడానికి మేము అమాయకులమా?
- మంత్రి బొత్స సత్యనారాయణ



సాక్షి ప్రతినిధి, విజయనగరం: బీసీలను ఉద్ధరించినట్టు చంద్రబాబు డబ్బా కొట్టుకుంటున్నారని, ఆయన పాలనలో బీసీలంటే బలహీనవర్గాలు కాదని, బాబు క్లాస్ వారు మాత్రమేనని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు. అప్పట్లో బాబు సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్ అని గుర్తు చేశారు. బలహీనవర్గాల అభ్యున్నతికి బాటలు వేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఏం చేస్తే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయో వాటినే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. విజయనగరంలో చంద్రబాబు పొల్లు, సొల్లు కబుర్లు మాత్రమే చెప్పారన్నారు. బొత్స శనివారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సైకోలంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతూ చంద్రబాబు రోజురోజుకూ దిగజారిపోతున్నారని అన్నారు. టీడీపీకి నూకలు చెల్లిపోయాయని, భవిష్యత్తు లేదని చెప్పారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, ఈటీవీ, ఏబీఎన్ చానళ్లు రోజంతా సినిమా చూపించినా చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఆయన పాలనలో చక్రం తిప్పింది చుట్టాలు, పట్టాలు మాత్రమేనన్నారు. అమరావతిలో 30 వేల ఎకరాలు దోచుకున్నారని చెప్పారు. చంద్రబాబు కళ్లకు అంతా పచ్చగా కనిపిస్తోందని, వారిలాగే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దోచుకుంటున్నారంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ పాలనలో కళా వెంకట్రావు, అచ్చెన్నాయుడు ఎలా మంత్రులుగా ఉన్నారో తాము అలాగే మంత్రులమని చెప్పారు. తమ మీద ఎవరో పెత్తనం చేయడానికి అమాయకులమా అని అన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో చేసిందేమీ లేక ఇప్పుడు వ్యక్తిగత దూషణలు, ఊకదంపుడు ప్రసంగాలనే నమ్ముకుంటున్నారన్నారు. కనీసం విజయనగరం జిల్లాకు ఏదైనా చేసుంటే అదైనా చెప్పుకోవచ్చు కదా అని అన్నారు. ఆయన చేసిన ఒక్క మంచి పని చూపించమనండి అంటూ సవాలు విసిరారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఏం చేసిందో క్షేత్రస్థాయిలోకి వస్తే చూపిస్తామన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య కూడా పాల్గొన్నారు.

ప్రతి దళితవాడకు శ్మశాన వాటిక

▶ మొదటి పేజీ తరువాయి

ఇటీవలి కాలంలో ఎవరూ అడగక పోయినా, తొలిసారిగా సీఎం వైఎస్ జగన్ ఈ విషయంపై దృష్టి సారించారు. రాష్ట్రంలో దళితులకు శ్మశాన వాటిక లేని గ్రామం ఉండకూడదనే లక్ష్యంతో అధికార యంత్రాంగానికి కార్యాచరణ నిర్దేశించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని దళితులకు శ్మశాన వాటిక అవసరం ఉన్న గ్రామాలను, అందుకు తగిన భూమిని గుర్తించి, వెంటనే సమాచారం ఇవ్వాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు.

ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఇలా..

- శ్మశాన వాటికల అవసరం ఉన్న గ్రామాలను, వాటి ఏర్పాటుకు జనాభానుబట్టి అర ఎకరం నుంచి ఎకరం స్థలాన్ని తొలుత గుర్తించాలి. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఆ స్థలాన్ని పంచాయతీలకు అప్పగించే ప్రక్రియను జిల్లా కలెక్టర్లు వెంటనే పూర్తి చేయాలి.
- అనంతరం ఆ భూమిని శ్మశాన వాటికగా అభివృద్ధి చేయడం, రెవెన్యూ రికార్డులను అప్‌గ్రేడ్ చేయడం వంటి పనులు పూర్తి చేయాలి. తర్వాత శ్మశాన వాటికలను లాంఛనంగా ప్రారంభించాలి.
- ఒకవేళ ఎక్కడైనా ప్రభుత్వ భూములు లేకపోతే ప్రత్యామ్నాయాలు చూడాలి. ఆ గ్రామ సమీపంలోని రైతుల నుంచి భూమిని సేకరించి, వేరే చోట వారికి భూమి ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. 45 రోజుల కార్యాచరణ ప్రణాళిక మేరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలి.
- ఈ అంశంపై రెవెన్యూ శాఖ ప్రతివారం జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తోంది. ఇప్పటికే ఒక సమావేశం నిర్వహించి, శ్మశాన వాటికల అవసరం ఉన్న గ్రామాలు, అందుబాటులో ఉన్న భూముల వివరాలు సేకరిస్తోంది. కొన్ని జిల్లాల నుంచి భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌కు నివేదికలు అందాయి. నాలుగైదు రోజుల్లో మిగిలిన జిల్లాల నుంచి కూడా సమాచారం అందనుంది.

నేరానికి శిక్ష తప్పదు

ఫలిస్తున్న 'కన్విక్షన్ బేస్ పోలీసింగ్'.. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో సమూల మార్పులు

- కేసుల దర్యాప్తులో ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- ఎస్‌ఐ నుంచి ఎస్పీ వరకు అయిదేసి కేసుల స్వీయ పర్యవేక్షణ
- బాలికలు, మహిళలపై నేరాలపై ప్రత్యేక దృష్టి
- ఆరు నెలల్లో 90 పోక్సో కేసుల్లో శిక్షలు.. వాటిలో 42 కేసుల్లో జీవిత ఖైదు
- మహిళలపై నేరాల్లో 44 కేసుల్లో శిక్షలు



సాక్షి, అమరావతి: నేరాల కట్టడితోపాటు నేరస్తులకు శిక్షలు పడేలా దర్యాప్తు చేయడానికి రాష్ట్ర పోలీసులు చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. కేసుల నమోదుతో సరిపెట్టకుండా నేరాన్ని రుజువు చేసి నేరస్తులకు శిక్షపడే విధంగా రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 'కన్విక్షన్ బేస్ పోలీసింగ్' విధానం మంచి ఫలితాలనిస్తోంది. ఈ విధానం కింద కేసుల నమోదుతో పాటు నేర నిరూపణ వరకు ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. ఇందుకోసం పోలీస్ స్టేషన్ స్థాయిలో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌ఐ) నుంచి జిల్లా ఎస్పీ, నగర పోలీస్ కమిషనర్ వరకు స్వీయ పర్యవేక్షణ (రివ్యూ) బాధ్యతలు అప్పగించారు. వీటిలో బాలికలు, మహిళలపై జరిగిన నేరాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ ఏడాది జూన్ నుంచి అమలులోకి తెచ్చిన ఈ విధానంతో కేవలం ఆరు నెలల్లోనే ఏకంగా 90 పోక్సో కేసుల్లో శిక్షలు పడేలా చేయగలిగారు. ఇందులో 42 కేసుల్లో జీవిత ఖైదు పడటం ఓ రికార్డు. మరొక నేరస్తుడికి చనిపోయే వరకు శిక్ష విధించగా, 11 మందికి 16 ఏళ్ల నుంచి 20 ఏళ్ల లోపు శిక్షలు, తొమ్మిది మందికి 10 నుంచి 15 ఏళ్లలోపు శిక్షలు పడ్డాయి.



పోలీసు శాఖలో సమూల మార్పులు

గతంలో కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా నేరాల విచారణ జరిగేది. దీనివల్ల కేసుల దర్యాప్తు, సాక్ష్యాల నమోదు తదితర విషయాల్లో తీవ్ర జాప్యం జరిగేది. అతి తక్కువ కేసుల్లోనే శిక్షలు పడేవి. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత నేర నిరూపణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పోలీసు శాఖలో సమూల మార్పులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం వైఎస్ జగన్ సూచనల మేరకు కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని తెచ్చారు. దీని కింద రోజువారీగా కేసుల నమోదుతోపాటు దర్యాప్తు, న్యాయస్థానాల్లో వాయిదాలు, సాక్ష్యాలను ప్రవేశపెట్టడం, నేర నిరూపణకు చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ పక్కా కార్యాచరణ చేపట్టింది. ఎస్‌ఐ స్థాయి నుంచి ఎస్పీ, నగర పోలీస్ కమిషనర్ వరకు ప్రతి ఒక్కరూ అయిదు ప్రధాన కేసులను రోజువారీగా స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రతి రోజు షెడ్యూల్ మేరకు కోర్టులో కేసు విచారణ పురోగతిని సమీక్షిస్తున్నారు. నేరస్తులు తప్పించుకోకుండా చేయడంతోపాటు బలమైన సాక్ష్యాలను పెట్టడం, సాక్షులకు రక్షణపై దృష్టి పెట్టారు. తద్వారా త్వరితగతిన నేర నిరూపణ జరిగి, నేరస్తులకు శిక్షలు పడుతున్నాయి.

నేర నిరూపణకు ప్రాధాన్యం



రాష్ట్రంలో కేసుల నమోదు నుంచి నేర నిరూపణ వరకు ప్రత్యేక దృష్టి సారించాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పక్కా కార్యాచరణ చేపట్టాం. ప్రధానంగా బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాల్లో శిక్షలు పడేలా దృష్టి పెట్టాం. గతంలో 'కోర్టు మానిటరింగ్ సిస్టం'తో కేసులకు సంబంధించి నోటీసులు ఇవ్వడానికే పరిమితమయ్యేవారు. దీని వల్ల శిక్షల శాతం పెరగలేదు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో ఈ సిస్టమ్‌ను ప్రక్షాళన చేసి కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానం అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా పోలీసింగ్‌లో సమూల మార్పులు తెస్తున్నాం. నేరం జరిగితే కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు వేసి బాధ్యత తీరిందని సరిపెట్టుకోకుండా నేర నిరూపణ వరకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించేలా చేశాం. దీనిపై రోజువారీగా జిల్లా ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించడంతో ఆరు నెలల్లోనే అద్భుతమైన ఫలితాలు సాధించాం.

– కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, డీజీపీ



అశ్రునయనాల మధ్య కైకాలకు తుది వీడ్కోలు

- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- పాల్గొన్న సినీ, రాజకీయ ప్రముఖులు



కైకాల సత్యనారాయణ భౌతికదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ బాలశౌరి

రాయదుర్గం(హైదరాబాద్): అశ్రునయనాల మధ్య సినీనటుడు కైకాల సత్యనారాయణకు కుటుంబసభ్యులు, బంధువులు, అభిమానులు తుది వీడ్కోలు పలికారు. ఆయన పార్థివదేహానికి రాయదుర్గంలోని వైకుంఠ మహాప్రస్థానంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో పోలీసు బందోబస్తు, లాంఛనాలతో ఆయన పార్థివదేహాన్ని మహాప్రస్థానానికి తీసుకొచ్చారు. సత్యనారాయణ చితికి ఆయన పెద్ద కుమారుడు రామారావు నిప్పు అంటించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశం మేరకు కైకాల అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగాయి. పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించి గాలిలోకి మూడుసార్లు తుపాకులతో కాల్పులు జరిపారు. కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, టీటీడీ సభ్యుడు దాసరి కిరణ్, ప్రజాగాయకుడు గద్దర్, సినీనిర్మాత అల్లు అరవింద్‌తోపాటు పలువురు రాజకీయనాయకులు, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.


శ్రీసత్యసాయి జిల్లా మధూడి గొల్లహట్టిలో మహిళకు సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


అన్నమయ్య జిల్లా బూర్లపల్లెలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

మన ప్రభుత్వం


పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో సంక్షేమ పాలనను వివరిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర


తిరుపతి అబ్బన్నకాలనీలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

వడివడిగా..
ఉద్యాన పంటల విస్తరణ



మూడేళ్లలో 4.29 లక్షల ఎకరాల్లో కొత్తగా ఉద్యాన పంటలు

- ఈ ఏడాది 1.34 లక్షల ఎకరాల్లో విస్తరణకు కార్యాచరణ
- లాభదాయకం కాని వ్యవసాయ, వాణిజ్య పంటల నుంచి మళ్లింపు.. జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళిక

సాక్షి, అమరావతి: లాభదాయకం కాని వ్యవసాయ పంటలు పండిస్తున్న రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి వ్యవసాయ రంగాన్ని పండుగల మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మూడేళ్లలో 4.29 లక్షల ఎకరాల్లో కొత్తగా ఉద్యాన పంటలను విస్తరించింది. ఈ ఏడాది 1.34 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల విస్తరణకు కార్యాచరణ రూపొందించి.. ఇప్పటికే లక్ష ఎకరాల్లో విస్తరణ పూర్తి చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం 44.88 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. సాగు విస్తీర్ణంలో 39 శాతం రాయలసీమ జిల్లాల్లోనే ఉండటం విశేషం. మన రాష్ట్రం కొబ్బరి, బొప్పాయి, టమోటా సాగులో మొదటి స్థానంలో ఉండగా.. బత్తాయి, అరటి, వంగ, మిర్చి, ఆయిల్‌పామ్ పంటల సాగులో రెండో స్థానంలో నిలిచింది. మామిడి, ఉల్లి, జీడిపప్పులో మూడో స్థానంలో కొనసాగుతోంది.



ఉద్యాన హబ్‌గా అవతరించే లక్ష్యంతో..

రాష్ట్రాన్ని ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బోరు బావుల కింద రాయలసీమ జిల్లాల్లో వేరుశనగ, వరి క్షేత్రాల్లో అరటి, బత్తాయి, బొప్పాయి, దానిమ్మ, మామిడి వంటి పంటలు పండుతున్నాయి. దక్షిణ కోస్తా జిల్లాల్లో పొగాకు, సుబాబుల్, యూకలిప్టస్ స్థానంలో నిమ్మ, బత్తాయి, అరటి, మామిడి, కృష్ణా–గోదావరి రీజియన్‌లో మొక్కజొన్న, చెరకుతోపాటు బోరు బావుల కింద వరి స్థానంలో ఆయిల్‌పామ్, కొబ్బరి, కోకో, జామ తోటలు విస్తరిస్తున్నాయి. ఉత్తర కోస్తా జిల్లాల్లో సరుగుడుతో పాటు బోరు బావుల కింద వరి స్థానంలో ఆయిల్‌పామ్, జీడి మామిడి, కొబ్బరి తోటలను విస్తరిస్తున్నారు.

మూడేళ్లలో విస్తరించిన ఉద్యాన పంటల విస్తీర్ణం

పంట	2019-20	2020-21	2021-22
మామిడి	24,940	25,477	26,114
ఆయిల్‌పామ్	26,397	27,110	27,923
జీడిమామిడి	16,978	18,012	19,246
బత్తాయి	15,688	15,982	16,346
అరటి	9,151	9,325	9,549
కోకో	7,453	7,900	8,447
బొప్పాయి	6,483	6,782	7,151
హైబ్రీడ్ కూరగాయలు	5,839	6,672	7,705
జామ	5,667	6,114	6,661
కొబ్బరి	3,885	4,657	5,529
నిమ్మ	4,261	4,356	4,501
పూలతోటలు	3,155	3,450	3,815
దానిమ్మ	1,457	2,236	3,115
నేరేడు	1,317	1,391	1,515
సపోటా	596	862	1,198
డ్రాగన్ ఫ్రూట్	573	857	1,211
చింత	537	698	909
సీతాఫలం	611	684	807
మొత్తం	1,34,988	1,42,565	1,51,742

ఇప్పటికే ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యం మేరకు లక్ష ఎకరాల్లో కొత్త తోటల విస్తరణకు అనువైన ప్రాంతాలను గుర్తించారు. వ్యవసాయ పంటలతో పోలిస్తే రెట్టింపు ఆదాయం పొందే అవకాశం ఉన్న ఉద్యాన పంటల వైపు రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు. పైగా ప్రధానమైన పంటలతో పాటు అంతర పంటలుగా సాగు చేసే అవకాశం ఉద్యాన పంటల్లోనే ఉంది. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం ఆర్జించొచ్చు. పైగా ఏ వాతావరణంలో అయినా మెజార్టీ ఉద్యాన పంటలు సాగు చేసే అవకాశం ఉంటుంది.



ఉద్యాన పంటల విస్తరణే లక్ష్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో లాభదాయకం కాని వ్యవసాయ, వాణిజ్య పంటల స్థానంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం. మూడేళ్లలో 4 లక్షల ఎకరాలకు పైగా కొత్తగా సాగులోకి తీసుకొచ్చాం. ఈ ఏడాది 1.34 లక్షల ఎకరాల్లో విస్తరించాలని లక్ష్యంగా నిర్దేశించాం. ఆ దిశగా వివిధ పథకాల ద్వారా పెద్దఎత్తున రాయితీలు అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నాం.

– కె.బాలాజీనాయక్, అదనపు డైరెక్టర్, ఉద్యాన శాఖ

క్లుప్తంగా...

చిత్రకారుడు 'బొండా'కు భారత్ భూషణ్ సమ్మాన్ అవార్డు


తనకు వచ్చిన అవార్డును చూపుతున్న జగన్‌మోహన్‌రావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): గిరిజనుల జీవనశైలి, పలు సామాజిక అంశాలపై అనేక చిత్రాలను కాన్వాస్‌పై మలిచిన గీత శిల్పి, ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన డాక్టర్ బొండా జగన్‌మోహన్‌రావుకు భారత్ భూషణ్ సమ్మాన్ అవార్డ్ లభించింది. మధ్యప్రదేశ్ భోపాల్‌లో మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, నీతి ఆయోగ్, డిజిటల్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఇటీవల నిర్వహించాయి. ఆ వేదికపై ఈ అవార్డును అందుకోవాల్సిన జగన్‌మోహన్‌రావు అనివార్య కారణాల వల్ల వెళ్లలేక పోవడంతో నిర్వాహకులు శనివారం పోస్టులో పంపించారు. ఈ సందర్భంగా పలువురు చిత్రకారులు జగన్‌మోహన్‌రావును అభినందించారు.

అమరావతి కార్మికులకు పూర్తి వేతనాల చెల్లింపు

- 25 గ్రామాల్లో 295 మంది సేవలు
- నవంబర్ వరకు రూ.86.38 లక్షలు జమ

సాక్షి, అమరావతి: శాసన రాజధాని అమరావతి ప్రాంతంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించినట్లు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్ తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా నవంబర్ మాసాంతం వరకు వారికి చెల్లించాల్సిన వేతనాల సొమ్ము రూ.86.38 లక్షలను కార్మికుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డిసెంబర్ నెల జీతాలను కూడా వెంటనే సిద్ధం చేయాల్సిందిగా ఏజెన్సీ సంస్థకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అమరావతి పరిధిలోని తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో 295 మంది పారిశుధ్య కార్మికులు సేవలందిస్తున్నారు. జూన్ నుంచి నవంబర్ వరకు మూడు విడతల్లో ఆయా నిర్వహణ ఏజెన్సీలకు వేతనాలు చెల్లించారు. జూన్, జూలైలో రూ.86.38 లక్షలు, ఆగస్టు, సెప్టెంబర్‌లో రూ.86.38 లక్షలు, అక్టోబర్, నవంబర్‌లో రూ.86.38 లక్షలు.. మొత్తం రూ.2.59 కోట్లు వేతనాలుగా చెల్లించారు.

కాపులకు రిజర్వేషన్‌తో ఉపయోగంలేదు

- రిజర్వేషన్ ఉద్యమంతో కాపులు బీసీలకు దూరమవుతున్నారు
- ఓర్పు, నేర్పు వల్లే మిగిలిన కులాలు ఎదుగుతున్నాయి
- తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రామ్మోహనరావు

సాక్షి, అమరావతి: కాపులకు బీసీ రిజర్వేషన్ వల్ల ఉపయోగంలేదని తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రామ్మోహనరావు చెప్పారు. కాపు రిజర్వేషన్ ఉద్యమం వల్ల వారు బీసీలకు దూరమవుతున్నారని అన్నారు. శనివారం మంగళగిరిలో జరిగిన కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 30 శాతం మంది కాపులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకే సామాజికవర్గానికి చెందిన ముగ్గురు సుప్రీం కోర్టు జడ్జిలయ్యారని, వారికేం రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. రాజకీయాల వల్ల కాపు సామాజికవర్గం డైవర్ట్ అయిందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కాపులకు బీసీ రిజర్వేషన్ సాధ్యం కాదన్నారు. రిజర్వేషన్లు కాపుల సంక్షేమానికి కంటి తుడుపు చర్యే తప్ప సామాజికంగా ప్రయోజనం లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేయొద్దని తాను చెప్పానన్నారు. తునిలో పెట్టిన బీసీ రిజర్వేషన్ సభతో కాపులను అల్లరి మూకలుగా ముద్ర వేశారని తెలిపారు. ఏపీలో కాపులు ఎందుకు వెనకబడుతున్నారు, అన్ని రంగాల్లో ఎందుకు ఎదగడం లేదనేది గుర్తించాలని చెప్పారు. ఓర్పు, నేర్పుతో ఉండటం వల్లే మిగతా కులాలు అన్ని రంగాల్లో స్థిరపడ్డాయని అన్నారు. కాపులు సంఘాలుగా విడిపోవడం వల్ల సంఘటితం కాలేకపోతున్నారని తెలిపారు. రాజ్యాధికారం లేదు అని ఎక్కడా చెప్పొద్దని, రాష్ట్రంలో 35 మంది వరకు కాపులు ఎమ్మెల్యేలుగా ఉన్నారని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. దక్షిణాదిన కాపులు రూలింగ్ చేశారని, కాపులకు ఏమైనా చేయగలిగిన సత్తా ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు.

స్కిల్ హబ్స్ రెండో దశ పనులు వేగవంతం

- జనవరి 15 నాటికి ప్రారంభమే లక్ష్యం
- 20 రంగాలకు చెందిన 52 కోర్సుల్లో శిక్షణ
- శిక్షణ పూర్తయ్యాక ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు

సాక్షి, అమరావతి: స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్కిల్ హబ్స్ ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయి. మొదటి దశలో 66 స్కిల్ హబ్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో.. రెండో దశలో మరో 111 హబ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే ఈ హబ్స్‌కు సంబంధించి 111 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాలేజీలు, కోర్సుల ఎంపిక పూర్తయ్యిందని, వచ్చే ఏడాది జనవరి 15 నాటికి వీటిని అందుబాటులోకి తేవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్‌ఎస్‌డీసీ) ఎండీ ఎస్.సత్యనారాయణ 'సాక్షి'కి తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని రెండు దశల్లో మొత్తం 20 రంగాలకు చెందిన 52 కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో అత్యధికంగా ఐటీ ఆధారిత సేవలకు సంబంధించిన 94 కోర్సులుండగా, నిర్మాణ రంగానికి సంబంధించి 29, బ్యాంకింగ్ వంటి ఆర్థిక సంస్థలకు సంబంధించినవి 21, ఎలక్ట్రానిక్స్‌లో 15 కోర్సులు ఉన్నాయి. ఈ హబ్స్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గ్యారంటీగా ఉపాధి కల్పించేలా 222కు పైగా పరిశ్రమలతో ఏపీఎస్‌ఎస్‌డీసీ ఒప్పందం చేసుకుంది.

ఇప్పటికే 26 కోర్సుల్లో శిక్షణ

ఇంటర్ అంతకంటే తక్కువ చదువు కలిగిన వారికి ఉపాధి కల్పించేలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. స్కిల్ హబ్స్‌లో శిక్షణ కోసం మొబైల్ అప్లికేషన్ ద్వారా ఇప్పటి వరకు 38,098 మంది నమోదు చేసుకున్నారు. తొలి దశలో మొదలైన 66 హబ్స్‌లో ప్రస్తుతం 2,351 మంది శిక్షణ పొందుతున్నారు. తొలి దశలో 10 రంగాలకు చెందిన 26 కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ తరగతులకు వచ్చే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్నీ అందిస్తోంది.

ఆ స్థలాల యజమానులెక్కడ?

ఆచూకీ లభించని ఖాళీ స్థలాల యజమానులు

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇచ్చిన చిరునామాల్లోను దొరకని వైనం
- ఖాళీ స్థలం పన్ను చెల్లించని యజమానులు
- 123 యూఎల్బీల్లో 2,08,440 అసెస్‌మెంట్లు
- గత మూడేళ్లలో చెల్లించాల్సిన పన్ను రూ.2156.93 కోట్లు
- వసూలైంది రూ.293.65 కోట్లు మాత్రమే
- యజమానుల గుర్తింపునకు స్థలాల్లో బోర్డుల ఏర్పాటు
- బోర్డు పెట్టిన తర్వాత అధికారుల వద్దకు వస్తున్న యజమానులు

సాక్షి, అమరావతి: చట్ట ప్రకారం పట్టణాల పరిధిలోని ఖాళీ స్థలాలకు వాటి యజమానులు పన్ను చెల్లించాలి. ప్రభుత్వ స్థలమైనా, ప్రైవేటుదైనా ఖాళీ స్థలం పన్ను (వీఎల్టీ) చెల్లించక తప్పదు. లేదంటే మున్సిపల్ అధికారులు నోటీసులిస్తారు. అయితే, పట్టణాల పరిధిలోని ఖాళీ స్థలాల యజమానుల ఆచూకి తెలియకపోవడంతో పన్ను వసూలు అధికారులకు ఇబ్బందిగా మారింది. ఈ స్థలాల నుంచి ఏటా రావాల్సిన వందల కోట్ల రూపాయల పన్ను బకాయిలు పేరుకుపోతున్నాయి. పట్టణాల పరిధిలో భవిష్యత్ అవసరాల కోసం కొన్ని స్థలాలు, వెంచర్లలో ప్లాట్లను మ్యుటేషన్ చేసుకోకుండా వదిలేశారు. వార్డు సచివాలయాల ద్వారా సేకరించిన వివరాల ప్రకారం 123 పట్టణాల్లో 2022–23 ఆర్థిక సంవత్సరంలో 2,08,440 అసెస్‌మెంట్లు (పన్ను పరిధిలోకి వచ్చినవి) ఉన్నట్టు గుర్తించారు. వీటి నుంచి రావాల్సిన ఖళీ స్థలాల పన్ను (వీఎల్టీ)లో 12.16 శాతం మించి వసూలు కావడంలేదు. ఈ పన్ను వసూలుకు నోటీసులివ్వడానికి యజమానుల చిరునామాలు లభించడంలేదు. వారు ఎక్కడున్నారో కూడా తెలియడంలేదు. అధికశాతం యజమానులు రిజిస్ట్రేషన్ శాఖకు ఇచ్చిన చిరునామాలో ఉండటంలేదు. దాంతో వీఎల్టీ నోటీసులివ్వడం మున్సిపల్ సిబ్బందికి సాధ్యం కావడంలేదు. చేసేది లేక ఆ స్థలాల్లో మున్సిపాలిటీ బోర్డులు ఏర్పాటు చేసి తమను సంప్రదించాలని సూచిస్తున్నారు.

మున్సిపల్ ఆదాయానికి గండి

పురపాలక సంఘాలకు ఆస్తి పన్ను ప్రధాన ఆదాయ వనరు. ఇందులో ఇళ్లు, భవనాలతో పాటు ఖాళీ స్థలాలకు కూడా పన్ను విధించే అధికారం స్థానిక పట్టణ సంస్థలకు ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో 38 నుంచి 40 లక్షల వరకు వివిధ రకాల ఆస్తులున్నాయి. వాటిలో 2,08,440 ఖాళీ స్థలాలను గుర్తించి పన్ను పరిధిలోకి తెచ్చారు. వీటికి రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా పన్ను చెల్లించాలి. మున్సిపాలిటీల్లో 0.20 శాతం, కార్పొరేషన్లలో 0.50 శాతం వీఎల్టీ విధిస్తున్నారు. ఈ స్థలాల నుంచి 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.851.88 కోట్లు పన్ను రావాల్సి ఉండగా, శనివారం నాటికి రూ.103.60 కోట్లు మాత్రమే వసూలైంది. 2020–21 నుంచి 2022–23 వరకు మొత్తం రూ.2,156.93 కోట్లు రావాల్సి ఉండగా, కేవలం రూ.293.65 కోట్లు వసూలైంది. ఇంకా రూ.1,863.28 కోట్లు రావాల్సి ఉంది. కొందరు యజమానులు ఏటా క్రమం తప్పకుండా పన్ను చెల్లిస్తున్నా, చాలామందికి అవగాహన లేకపోవడం, స్థానికంగా నివాసం ఉండకపోవడంతో పన్ను చెల్లించడంలేదు. దీంతో యజమానుల చిరునామాలు లభించని స్థలాల్లో మున్సిపల్ అధికారులు బోర్డులు పెడుతున్నారు. ఈ బోర్డులు పెట్టగానే యజమానులు మున్సిపల్ కార్యాలయాలకు వచ్చి అధికారులను సంప్రదించి పన్ను చెల్లిస్తున్నారు.

గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో గుర్తించిన స్థలాలు, రావాల్సిన పన్ను (రూ.కోట్లలో)

సంవత్సరం	ఖాళీ స్థలాలు	వసూలవాల్సింది	వసూలైంది	రావాల్సింది	వసూలైన పన్నుశాతం
2020-21	1,65,093	610.15	73.17	536.98	11.99
2021-22	1,83,766	694.90	116.88	578.03	16.81
2022-23	2,08,440	851.88	103.60	748.28	12.16

బోర్డు పెడతాం.. స్థలం స్వాధీనం చేసుకోం



చట్టప్రకారమే ఖాళీ స్థలానికి పన్ను (వీఎల్టీ) విధిస్తాం. ప్రైవేటు స్థలాలతో పాటు ప్రభుత్వ స్థలాలకు కూడా పన్ను చెల్లించాలి. స్థలాల యజమానులకు నోటీసులివ్వడం, పన్ను వసూలు చేయడం సర్వసాధారణం. అయితే, చిరునామాలు లభించనప్పుడు మాత్రం ఆ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తాం. అంతేగాని, వాటిని స్వాధీనం చేసుకోవడం జరగదు. యూఎల్బీల్లోని ఖాళీ స్థలానికి పన్ను చెల్లిండం యజమానులకే మంచిది. స్థలం రిజిస్ట్రేషన్ సమయంలో ఈ రశీదులు కూడా యజమానిని ధ్రువీకరించేందుకు ఉపయోగపడతాయి. ఆ స్థలంలో నిర్మాణం చేపట్టేటప్పుడైనా వీఎల్టీ మొత్తం చెల్లించాలి.

కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రవీణ్‌కుమార్

అద్దెకు.. టీడీపీ ఆఫీస్!

- ఆత్మకూరులోని పార్టీ ప్రధాన కార్యాలయం ముందు అక్రమ నిర్మాణాలు చేపట్టిన టీడీపీ అధినేత
- రాజకీయ కార్యకలాపాలకే వాడాలంటూ 2018లో భూ కేటాయింపు
- ఆ జీవోకు విరుద్ధంగా పార్టీ కార్యాలయం ముందు దుకాణాల నిర్మాణం
- ఈ క్రమంలో ఎన్‌హెచ్ఏఐ పరిధిలోని భూమి కూడా ఆక్రమణ
- ఇప్పటికే మూడు దుకాణాలను అద్దెకిచ్చిన టీడీపీ అధినేత

బయటపడిన చంద్రబాబు 'చిలక్కొట్టుడు.. కబ్జా' వ్యవహారం



టీడీపీ ప్రధాన కార్యాలయం వద్ద అక్రమ నిర్మాణాలు, జాతీయ రహదారి సర్వీసు రోడ్డు ను అక్రమించి నిర్మించిన దుకాణాలు

సాక్షి, అమరావతి: అధికారం ఉన్నా.. లేకున్నా.. టీడీపీ 'భూ' కబ్జాలు మాత్రం ఆగడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు వాగు పోరంబోకు భూమిని టీడీపీ ప్రధాన కార్యాలయం కోసం కేటాయించిన చంద్రబాబు.. ఇప్పుడు జీవో నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయం ముందే దుకాణాలు నిర్మించి వాణిజ్య కార్యకలాపాలకు అద్దెకిస్తున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారి భూమిని సైతం కబ్జా చేసేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం వద్ద జరుగుతున్న 'చంద్రబాబు చిలక్కొట్టుడు.. కబ్జా' వ్యవహారం ఇప్పుడు బయటపడింది.

కార్యాలయానికి.. వాగు పోరంబోకు భూమి

చంద్రబాబు ప్రభుత్వం 2018లో గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలోని సర్వే నంబరు 392లో ఉన్న 3.65 ఎకరాలను టీడీపీ రాష్ట్ర కార్యాలయం కోసం కేటాయించింది. ఎకరాకు ఏడాదికి కేవలం రూ.వెయ్యి చొప్పున 99 ఏళ్లకు లీజు కింద కేటాయిస్తూ జీవో 228 జారీ చేసింది. ఆ భూమి పూర్తిగా రాజకీయ కార్యకలాపాలకే వినియోగించాలని అందులో పేర్కొంది. ఇతరత్రా అవసరాలకు ఆ భూమిని వినియోగించకూడదని కూడా స్పష్టం చేసింది. ఈ భూ కేటాయింపులో చంద్రబాబు ప్రభుత్వం నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించి మరీ ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదం కూడా అయ్యింది. వాగు పోరంబోకు భూమిని చంద్రబాబు టీడీపీ కార్యాలయం కోసం కేటాయించుకున్నారు. వాగులు, చెరువులు, నదులు ఇతర జలవనరులకు సంబంధించిన భూముల్లో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. కానీ అందుకు విరుద్ధంగా వాగు పోరంబోకు భూమిని టీడీపీ కార్యాలయం కోసం కేటాయించుకున్నారు. దీనికి సంబంధించిన కేసు ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉంది.


సహకరిస్తున్న ఎన్‌హెచ్ఏఐ అధికారి!

ఈ ఆక్రమణలపై ఎన్‌హెచ్ఏఐ యంత్రాంగం ఉదాసీనంగా ఉండటంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. డిప్యుటేషన్ మీద ఎన్‌హెచ్ఏఐలో పనిచేస్తున్న ఓ అధికారి టీడీపీకి వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలువురు ఫిర్యాదులు చేసినా.. ఆయన పట్టించుకోవట్లేదని చెబుతున్నారు. ఇక టీడీపీ కార్యాలయంలో సమావేశాలు జరిగితే.. ఎన్‌హెచ్ఏఐకు చెందిన తూర్పు, పశ్చిమ సర్వీసు రోడ్లను పూర్తిగా 'బ్లాక్' చేస్తూ.. పార్కింగ్‌కు వాడేసుకుంటున్నారు. ఇష్టమొచ్చినట్లుగా సర్వీస్ రోడ్లపై కార్లు అడ్డంగా పెడుతుండటంతో ఈ ప్రాంతంలో తరచూ ట్రాఫిక్ జామ్ అయ్యి ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు వాపోయారు.

దర్జాగా ఆక్రమణలు.. దుకాణాల నిర్మాణం

వాగు పోరంబోకు భూమి కేటాయింపుతో టీడీపీ అధినేత చంద్రబాబు సంతృప్తి చెందలేదు. పార్టీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) పరిధిలోకి వచ్చే భూమిపైనా కన్నేశారు. నెమ్మదిగా దానిని ఆక్రమించడం మొదలుపెట్టారు. టీడీపీ ప్రధాన కార్యాలయానికి కేటాయించిన భూమికి, ఎన్‌హెచ్ఏఐ సర్వీసు రోడ్డుకు మధ్యలో ఉన్న స్థలాన్ని ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టారు. ఏడాది క్రితం టీడీపీ కార్యాలయం ప్రధాన గేటు పక్కన ఓ దుకాణాన్ని నిర్మించి.. మైత్రి ఎంటర్‌ప్రైజస్ అనే పేరుతో ఒకరికి అద్దెకు కూడా ఇచ్చారు. తాజాగా మరో రెండు దుకాణాలను నిర్మించి.. వాణిజ్య కార్యకలాపాల కోసం ఇతరులకు అద్దెకిచ్చారు. రాజకీయ కార్యకలాపాల కోసమే వినియోగించాలని టీడీపీ ఆఫీస్‌కు భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీవోలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. దానికి విరుద్ధంగా ప్రవర్తించడమే కాకుండా.. ఎన్‌హెచ్ఏఐ సర్వీసు రోడ్డు పరిధిలోకి చొరబడి మరీ వాణిజ్య నిర్మాణాలు చేపట్టారు. ఇది పూర్తిగా నిబంధనల ఉల్లంఘనే.

యువకుణ్ణి హతమార్చి.. ఆనక నిప్పంటించారు


ఆమోస్ (ఫైల్)

కర్నూలు: గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన గాడిబండ ఆమోస్(26) దారుణ హత్యకు గురయ్యాడు. కల్లూరు మండలం శరీన్ నగర్ శివారులోని హంద్రీ నది ఒడ్డున గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి.. ఆ తరువాత పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆమోస్ ఏడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకోగా.. పరువు హత్య కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. డిగ్రీ వరకు చదువుకున్న ఆమోస్ ఏడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్ కుమార్తె అరుణను కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. వారి వివాహం అమ్మాయి తల్లిదండ్రులకు ఇష్టం లేక మొదట్లో ఘర్షణలు జరిగాయి. దీంతో ఆమోస్ దంపతులు ఊరు వదిలి వచ్చేసి కొన్నాళ్లు ఆదోని, మరికొన్నాళ్లు ఎమ్మిగనూరులో కాపురం చేశారు. రెండేళ్ల క్రితం కర్నూలుకు వచ్చి కల్లూరు ఎస్టేట్‌లో నివాసముంటూ సిటీ స్క్వేర్ మాల్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

అదృశ్యమైన రెండు రోజులకే..

ఆమోస్ రెండు రోజుల క్రితం అదృశ్యం కాగా.. శనివారం ఉదయం శరీన్‌నగర్ శివారులోని హంద్రీనది ఒడ్డున శవమై కనిపించాడు. జనసంచారం లేని ముళ్లపొదల చాటున మృతదేహం పడివుండగా.. బహిర్భూమికి వెళ్లినవారు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ కేవీ మహేష్, సీఐ శంకరయ్య ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 25-12-2022

మెర్రీ క్రిస్మస్

‘నీ రాజ్యం వచ్చును గాక...’



ఆకురాలే కాలం తర్వాత చెట్లు చిగిర్చే వసంతం – ‘క్రిస్మస్ సీజన్’కు మనోహరమైన దృశ్య నేపథ్యం కావడంతో, విశ్వాసాలకు అతీతమైన భావన మన లోపలికి చేరి,‘ఫీల్ గుడ్’ మానసిక స్థితికి మనల్ని చేరుస్తుంది. ఒంటరిగా ఏ చలిరాత్రి లోనో రెండు చేతులు జేబుల్లో ముడుచుకుని నడుస్తూ వెళుతుంటామా, చీకటి తెరలు చీల్చుకుంటూ ఎవరిదో బాల్కనీలో వెలుగుతూ వేలాడుతున్న ‘క్రిస్మస్ స్టార్’ కనిపిస్తుంది. అటు చూస్తూ దాన్ని మనం దాటతాం. అయితే అదక్కడ ఆగదు, దాన్ని దాటాక కూడా అది మన వెంట వస్తూ మన లోపలికి చేరి, కొంతసేపు అది అక్కడ తిష్టవేస్తుంది. ఎందుకలా? అది ‘ఫీల్ గుడ్’ సీజన్ కావడం వల్లా? అంతే కావచ్చు...

ఐరోపాలో మొదలైన ఈ ‘సీజన్’ భావన ‘క్రిస్మస్’ను ప్రపంచ పండగ చేసింది. కానీ ఆసియాలోని బేత్లెహేములో అప్పట్లో జీసస్ పుట్టిన స్థలం ఏమంత పరిశుభ్రమైనదేమీ కాదు. అయినా ఆ జననం నేరుగా రాజమందిరంలో ప్రకంపనలు పుట్టించింది. చివరికి జనాభా నమోదు కోసం స్వగ్రామం నజరేతు నుంచి వచ్చిన దంపతులు తమతోపాటు ‘రాజ్యం’ జాబితాలో వారి మగ శిశువుకు కూడా ఒక ‘నంబర్’ వేయించుకుని, స్వగ్రామానికి తిరిగి వెళ్లారు. అలా చరిత్రలో క్రీస్తును రెండు శకాల మధ్య ప్రతిష్ఠించడం మొదలయింది. అందుకే ప్రపంచ చరిత్రలో జీసస్ ‘ఫిక్షన్’ కాలేదు.


యువకుడైన జీసస్‌ను ప్రార్థన చేయడం ఎలా? అని శిష్యులు అడుగుతారు. అయన చెబుతాడు– ‘పరలోకమందున్న మా తండ్రీ! నీ నామము పరిశుద్ధపరచబడును గాక. నీ రాజ్యం వచ్చును గాక...’ అంటూ సాగుతుంది ఆయన చెప్పింది. మరొక రాజ్యమేదో మున్ముందు రావలసి ఉన్నది అనేది అక్కడి సారాంశం. ఆయన దృక్పథం‘రాజ్యం’ ప్రాతిపదికగా ఉంది. మరొకసారి ‘బోధకుడా జార్ చక్రవర్తికి పన్ను చెల్లించాలా?’ అని కొందరు అడుగుతారు. జీసస్ వాళ్ళ చేతిలోని నాణెం తీసుకుని– ‘దీనిమీద వున్న ఈ బొమ్మ ఎవరిది?’ అని అడుగుతాడు. ‘అది జార్ చక్రవర్తిది’ అని వాళ్ళు బదులిస్తారు. ‘అయితే, రాజుది రాజుకు, దేవునిది దేవుడికి ఇవ్వండి’ అంటాడు. ఒకపక్క తండ్రి ‘రాజ్యం’ రావాలి అంటూ ప్రార్థన నేర్పుతూనే, మరోపక్క మనకు పౌరసత్వమున్న ‘రాజ్యాన్ని’ మనం అంగీకరించాలి అంటాడు. అయితే, చరిత్రలో ఈ భావధార ఎక్కడా ఆగినట్టుగా కనిపించదు. దీనికి కొనసాగింపు అన్నట్టుగా మరొక యూదు తత్వవేత్త కార్ల్ మార్క్స్ ‘రాజ్యం అంతరిస్తుంది...’ అంటాడు. ‘రాజ్యం’పై ఆధారపడుతున్న వారు క్రమంగా తగ్గడం, అందుకు సూచిక అయితే కావొచ్చు.

బాలుడైన జీసస్ పశువుల పాకలో చలి తగలకుండా గుడ్డలతో చుట్టి ఖాళీగా వున్న పశువులు నీళ్లు తాగే తొట్టిలో ఉన్నట్టుగా ‘క్రిస్మస్’ గ్రీటింగ్ కార్డ్స్ బొమ్మల్లో చూస్తాం. మేరీ, జోసఫ్‌లతో పాటుగా గొర్రెల కాపరులు, తూర్పుదేశం నుంచి వచ్చిన జ్ఞానులు విలువైన కానుకలు సమర్పిస్తారు. రెండు విభిన్న సామాజిక–ఆర్థిక సమూహాలు జీసస్ వద్దకు రావడం– ‘క్రిస్మస్’తోనే సాధ్యమయిందా? నాటి వారి కలయిక ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నదా అంటే, లేదని అనడానికి కారణాలు కనిపించవు.

ప్రపంచం ‘క్రిస్మస్’ జరుపుకోవడం రెండు భిన్న సమూహాలు మధ్య దూరాలు తగ్గడంగా కనిపిస్తున్నది. ఒకరికొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, ‘కేక్స్’ కట్ చేయడం, ఆనందోత్సాహాలను పంచుకోవడం వంటివి తరాలు మారుతూ ఉంటే అది మరింత ‘ట్రెండీ’గా మారుతున్నది. ‘క్రిస్మస్’ సీజన్లో అన్ని దేశాల్లో రిటైల్ మార్కెట్ ఊపందుకుంటుంది. దుస్తులు, ఫ్యాషన్ల ప్రకటనలు ఇప్పటికే పత్రికల్లో చూస్తున్నాం. ‘కరోనా’ కారణంగా రెండేళ్ల విరామం తర్వాత ఎయిర్ పోర్టుల్లో ‘క్రిస్మస్’ సందడి నెల ముందే మొదలయింది.

– జాన్ సన్ చోరగుడి

ముగ్గు - ముచ్చట


19 చుక్కలు
10 వరుసలు
మధ్యచుక్క


ఎ.శ్రీకార్తీక
బెంగళూరు


17 చుక్కలు
9 వరుసలు
మధ్య చుక్క


ప్రియాంక,
వైజాగ్

ముగ్గులు పంపవలసిన చిరునామా: ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

• సందర్భం

హక్కుల గొంతుక

దేశం కాని దేశం వెళ్లిన వారికి రకరకాల సమస్యలు ఎదురవుతుంటాయి. అలాంటి సమస్యల్లో ఉన్న వారికి తక్షణ సహాయం చేసే బలమైన వ్యక్తి అవసరం. అలాంటి వ్యక్తి... కుద్రత్ చౌదరి. ఇమిగ్రెంట్ రైట్స్ కమిషనర్‌గా శాన్‌ఫ్రాన్సిస్కోలో నివసించే వలసదారులకు అండగా ఉండనుంది...


కుద్రత్ చౌదరి


శాన్‌ఫ్రాన్సిస్కో (యూఎస్) ఇమిగ్రెంట్ రైట్స్ కమిషనర్(ఐఆర్‌సీ)గా బాధ్యతలు చేపట్టిన కుద్రత్ దత్తా చౌదరి వార్తల్లో వ్యక్తిగా నిలిచింది. ఈ పదవికి ఎంపికైన భారతసంతతి(ఇమిగ్రెంట్)కి చెందిన తొలివ్యక్తిగా గుర్తింపు పొందింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో నివసించే వలసదారుల సమస్యలు, విధానాలకు సంబంధించిన విషయాలపై మేయర్, బోర్డ్ ఆఫ్ సూపర్వైజర్స్‌కు ‘ఐఆర్‌సీ’ సలహాలు ఇస్తుంది.

‘కొత్త బాధ్యత నాలో ఉత్సాహాన్ని, ఉద్వేగాన్ని నింపింది. నా వాళ్ల గురించి పనిచేసే అవకాశం లభించింది’ అంటుంది కుద్రత్.

చండీగఢ్‌లో జన్మించిన కుద్రత్ ‘పంజాబ్ ఆర్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా’లో న్యాయశాస్త్రాన్ని అభ్యసించింది. లండన్ కింగ్స్ కాలేజీలో క్రిమినాలజీ, క్రిమినల్ జస్టిస్ చదువుకుంది. హార్వర్డ్ లా స్కూల్లో స్త్రీవాదం, పితృస్వామిక హింస, లైంగిక దోపిడికి సంబంధించిన అంశాలను లోతుగా అధ్యయనం చేసింది.

హక్కుల ఉద్యమాలపై మంచి అవగాహన ఉన్న కుద్రత్ సమస్యల పరిష్కారంలో ‘ట్రబుల్ షూటర్’గా పేరు తెచ్చుకుంది. ఎవరికి ఏ సమస్య వచ్చినా తనదైన శైలిలో పరిష్కరించేది.

కుద్రత్ మంచి రచయిత్రి కూడా. 2015 భూకంపం (నేపాల్) తరువాత మానవసంబంధాల్లో వచ్చిన మార్పులు, మనుషుల అక్రమరవాణా, లైంగిక దోపిడిపై ‘లైజా: సమ్ టైమ్స్ ది ఎండ్ ఈజ్ ఓన్లీ ఏ బిగినింగ్’ అనే పుస్తకం రాసింది.



అక్షరాలే అశ్రువులై...

కుద్రత్ రాసిన ‘లైజా’ పుస్తకం నేపాల్‌లో ఒక వేసవిలో వచ్చిన భూకంపం తాలూకు భయానక భౌతిక విలయ విధ్వంసాన్ని మాత్రమే కాదు మనిషిలోని విధ్వంసాన్ని కూడా కళ్లకు కడుతుంది. 19 సంవత్సరాల లైజా భూకంపంలో తల్లిదండ్రులను కోల్పోతుంది. ఏ దిక్కూ లేని పరిస్థితులలో తమ్ముడిని తీసుకొని కట్మాండూలోని మామయ్య ఇంటికి వెళుతుంది. నా అనుకున్నవారే మోసం చేయడంతో, ఇండియాలోని ఒక చీకటిప్రపంచంలోకి నెట్టబడుతుంది లైజా. ఇలాంటి విషాదాలెన్నో ఈ పుస్తకంలో కనిపిస్తాయి.

హెల్త్

పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్స్

కాళ్లూ చేతులు కోల్పోయే అవకాశం తక్కువ!!

క్యాన్సర్ ఎముకకు సోకితే... అన్ని అవయవాలలో లాగే.... శస్త్రచికిత్సతో దాన్నీ తొలగించవచ్చు.. అయితే?... గతంలో ఎముకను తొలగించాల్సివస్తే దాదాపుగా పూర్తి ‘యాంపుటేషన్’కే అంటే మొత్తం ఆ అవయవాన్నే తొలగించడానికే మొగ్గుచూపేవారు. ఇప్పుడు పేషెంట్‌కు అవసరమైన ఎముకను ‘3డీ’ ప్రింటింగ్ చేసి పంపిస్తే... అదే ఎముకను కృత్రిమంగా రూపొందించి, అమర్చడం జరుగుతోంది. సరిగ్గా బాధితుల కొలతల ప్రకారం ఎముక రూపొందుతుంది. దీన్నే ‘పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్’ అని చెబుతారు. ఫలితంగా చేతులు, కాళ్లు కోల్పోకుండా... దాదాపుగా మునుపటిలాగే తమ పనులు చేసుకునేందుకు దోహదపడే ఈ ‘పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్స్’పై కథనం.



ఏదైనా శరీర భాగానికి ‘క్యాన్సర్’ సోకితే, మరిన్ని అవయవాలకు వ్యాపించకుండా శస్త్రచికిత్సతో దాన్ని తొలగిస్తారు. ఎముక విషయంలోనూ అంతే. ఒకవేళ అది ఉరఃపంజరంలోని ఎముక కాకుండా చేయి లేదా కాళ్లలోని ఎముక అయితే పనులు చేసుకోలేని పరిస్థితి వస్తుంది. కాలిలోని ఎముక అయితే నడవడం, వాహనాలు నడపడం... ఇవన్నీ కుంటుబడతాయి. మొదట్లో చేయి లేదా కాలిని తొలగించాల్సి వచ్చేది. కానీ ఆ తర్వాత ఈ చికిత్స లోపాన్ని కృత్రిమ అవయవాలు కొంత వరకు భర్తీ చేశాయి. అయితే వాటి కదలికలు, పనితీరు పరిమితం. మిగతా అవయవాల్లాగే ఇతరుల నుంచి స్వీకరించిన ఎముకలు అమర్చాలంటే... ఒక్కొకరి చేయీ, కాలు పొడవూ, ఎముక సైజూ అన్నీ వేర్వేరుగా ఉంటాయి. ఆ ఇబ్బందిని అధిగమిస్తూ ఇప్పుడు తొలగించే ఎముక కొలతలేమిటో... అచ్చం అవే ప్రామాణికాలతో కృత్రిమ ఎముకలను అమర్చడం వీలవుతోంది. వీటినే ‘పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్స్’గా పేర్కొంటున్నారు.

ఓ కేస్ స్టడీ :

ఈమధ్యే తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ పేషెంట్ ముంజేతి ఎముకకు క్యాన్సర్ సోకింది. ముంజేతిలోని పెద్ద ఎముక అయిన రేడియస్‌లో క్యాన్సర్ ఉంది. ఇటీవల ‘3డి’ ఇమేజింగ్, ప్రింటింగ్ ప్రక్రియలతో ఆ ఎముక కొలతలు అన్ని వైపులా తెలిసేలా తీయించి, అచ్చుగుద్దినట్టు అచ్చం అదే ఎముకను మళ్లీ అమర్చి... ఆ చేతిని కోల్పోకుండా కాపాడగలిగారు.

ఏమిటీ 3డి ఇమేజింగ్, ప్రింటింగ్ : ప్రతి ఎముకా ఒక పైప్‌లా కాకుండా, తనదైన నిర్దిష్టమైన ఒంపుతో, ప్రత్యేక ఆకృతితో ఉంటుంది. అది ఏ వైపునకు ఎలా ఉందో సీటీ స్కాన్ వంటి ఇమేజింగ్ పరికరాల సహాయంతో సరిగ్గా అదేలాంటి ప్రతిబింబం వచ్చేలా చేస్తారు.

కృత్రిమ ఎముక రూపకల్పన ఇలా...

తొలగించాల్సిన ఎముక తాలూకు కొలతలను సర్జన్ వివరించాక దాన్ని బయోమెడికల్ ఇంజనీర్, సదరు కంపెనీలు... అచ్చం అలాంటిదే మొదట ప్లాస్టిక్‌తో ఓ నమూనాను రూపొందించి సర్జన్‌కు పంపుతారు. అది అన్నివిధాలా తొలగించాల్సిన ఎముకతో సరిపోలుతుందో లేదో చూశాక... ఎముక తయారీకి తోడ్పడే మెటీరియల్ సహాయంతో అచ్చం అలాంటి ఎముకనే (పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్‌నే) రూపొందించి పంపుతారు. అపుడా కృత్రిమ ఎముక (ఎండోప్రోస్థసిస్)ను చేతిలో/కాలిలో అమర్చుతారు. ఎండో ప్రోస్థసిస్ అంటే దేహం లోపల అమర్చే కృత్రిమ అవయవభాగం అని అర్థం. క్యాన్సర్ కేవలం ఎముకలోని కొద్ది భాగానికే పరిమితమైనప్పుడు... పూర్తిగా మొత్తం కృత్రిమ ఎముకను రూపొందించాల్సిన అవసరం లేకుండా... అల్లోగ్రాఫ్ట్ బోన్ రీప్లేస్ మెంట్ కూడా చేయవచ్చు.

భవిష్యత్తులో ఎంతగానో ఉపకరిస్తాయి

నిజానికి క్యాన్సర్‌కు గురైన ఎముక ప్రాంతంలోనే కాదు.. ఏదైనా రోడ్డు ప్రమాదాల వంటి కేసుల్లోనూ ఎముక విరగడంతో పాటు కొంత భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కావడం లేదా చాలా చిన్న చిన్న ముక్కలుగా ఎముక చూర్ణమైనప్పుడు కూడా ‘పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్స్’ దోహదపడతాయి. అచ్చం తొలగించాల్సినంత మేరకు ఎముక తాలూకు చిత్రాన్ని ‘3డి ఇమేజింగ్’ ప్రక్రియలో తయారు చేయించి, అమర్చడం వల్ల యాక్సిడెంట్స్ కేసుల్లో సైతం బాధితులకు అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు.

ఇప్పుడైతే దేశంలోనే...

కొంతకాలం కిందట ఈ ‘పేషెంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్స్’ను జర్మనీ వంటి విదేశాల నుంచి తెప్పించేవారు. వైద్యరంగంలో ఇటీవలి పురోగతి కారణంగా ఇప్పుడిలాంటివి మన దేశంలోనే రూపొందుతున్నాయి. దాంతో... అప్పట్లో దాదాపు నెలన్నర వరకు సమయం పట్టేది. ఇప్పుడు దాదాపుగా 10 రోజుల వ్యవధిలోనే చికిత్స అంతా పూర్తవుతుంది.

అల్లోగ్రాఫ్ట్ బోన్ రీప్లేస్‌మెంట్ అంటే : అవయవదానంలో భాగంగా బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తుల నుంచి గుండె, లంగ్స్, కిడ్నీలు, కళ్ల వంటివి సేకరిస్తారన్న విషయం తెలిసిందే. అలాగే మృతిచెందిన ఆరోగ్యవంతుడి దేహం నుంచీ ఎముకల్ని సేకరించవచ్చు. వాటిని బాధితుడిలో క్యాన్సర్‌కు లోనైన ఎముకలోని తొలగించిన కొద్దిపాటి ప్రదేశంలో చిన్న ముక్కను గ్రాఫ్ట్ చేయడమే ‘అల్లోగ్రాఫ్ట్ బోన్ రీప్లేస్‌మెంట్’. ఇందులో కొన్ని ఇబ్బందులు, పరిమితులు ఉన్నాయి. చాలా సందర్భాల్లో బాధితులకు ఇన్ఫెక్షన్లు, గ్రాఫ్ట్ చేసిన చోట ఫ్రాక్చర్ కావడం వంటి సమస్యలు రావచ్చు.

మెటీరియల్ ఎలాంటిదంటే... ఎలాంటి రసాయన చర్యలకు లోనయ్యేందుకు అవకాశం లేని లోహం (ఇనర్ట్ మెటల్)తో కృత్రిమ ఎముకల్ని తయారు చేస్తారు. సాధారణంగా ‘టైటానియమ్’ లోహంతో ఎండోప్రోస్థెసిస్‌లను రూపొందిస్తుంటారు.

‘టిష్యూ రీజనరేషన్’కూ అవకాశం... క్యాన్సర్ కేవలం ఎముకకు మాత్రమే పరిమితమై ఉండిపోదు కదా. చుట్టుపక్కల ఉన్న భాగాలు... అంటే కండరాలు, లిగమెంట్స్, టెండన్స్‌కూ పాకవచ్చు. అలాంటప్పుడు ఎముకతోపాటు వాటినీ తొలగించాల్సి రావచ్చు. మరి అలా ఏర్పడే ఖాళీలను భర్తీ చేయడం ఎలా? ఈ సమస్య పరిష్కారం కోసం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మరో విభాగమే ఈ ‘టిష్యూ రీజనరేషన్’!

ఇందులో తొలుత బాధితుడి సొంత కణాలను సేకరిస్తారు. దేహంలో ప్రోటీన్లు పుట్టేలా ‘ప్యూరిఫైడ్ ప్రోటీన్ గ్రోత్ ఫ్యాక్టర్’ లాంటి ప్రక్రియలతో లేదా అందుకు అవకాశం లేనప్పుడు బయటే ‘సింథటిక్ మ్యాట్రిక్స్ మెటీరియల్’ లాంటి కృత్రిమ పదార్థాలతో... బాధితుడు కోల్పోయిన కండరాలూ, కణజాలాలను మునపటిలా భర్తీ అయ్యేలా చూస్తారు. దీన్నే ‘టిష్యూ రీజనరేషన్’గా పేర్కొంటారు. ఇందుకు కాలు లేదా చేతిలోని ఇతర కణజాలాలు, కండరాలూ, ఎముకలూ, కీళ్లు బలంగా ఉండాలి. ఆ తర్వాత కూడా కృత్రిమంగా కణజాలం పెరగాల్సిన ఆ ప్రదేశంలో... నాడీకణాల వ్యవస్థ–నరాలూ... అలాగే రక్తప్రసరణ వ్యవస్థలోని రక్తనాళాలూ అంతకుమునుపు ఉన్నట్లే పెరిగేలా చేయగలగాలి.అప్పుడే కాళ్లూ, చేతులు మునపటిలా పనిచేయగలుగుతాయి.


పైన పేర్కొన్న కేస్ స్టడీలో చేతి కదలికలకు ఉపకరించే రేడియల్ నర్వ్ కూడా దెబ్బతింది. మరో చోటి నుంచి తీసుకున్న టెండన్ ద్వారా దాన్ని భర్తీ చేసేలా డాక్టర్లు అమర్చగలిగారు. ఫలితంగా బాధితుడు దాదాపుగా మునపటిలాగే చేయి ఉపయోగించగలగడం ఓ శుభపరిణామం. ఇలాంటి ప్రయోజనాలెన్నో ప్రస్తుత పురోగతితో బాధితులకు ఒనగూరనున్నాయి.


డాక్టర్ కిశోర్ బి రెడ్డి
సీనియర్ ఆర్థోపెడిక్స్ & ఆంకాలజీ సర్జన్

మెదడులో కణుతులు... ఓ అవగాహన

మన శరీరంలో 1.5 కి.గ్రా. దాకా బరువుండే మెదడు నాడీ వ్యవస్థకు కేంద్రంలాంటిది. మన ప్రతి పనిని నియంత్రించే నాడీకణాలు (న్యూరాన్లు) మన మెదడులో 80 నుంచి 120 బిలియన్ల వరకు ఉంటాయి. ప్రమాదాల వల్ల లేదా వయసు పైబడే కొద్దీ లేదా కొన్ని విషాల (న్యూరోటాక్సిన్స్) వల్ల దెబ్బతిన్న న్యూరాన్లు మళ్లీ పుట్టడం ఉండదు. న్యూరాన్లు తగ్గే కొద్దీ అల్జిమర్స్, పార్కిన్‌సన్స్, మోటార్ న్యూరాన్ డిసీజ్‌లు తలెత్తుతుంటాయి.అంతేకాదు... వైరస్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌లు, క్యాన్సర్స్, క్యాన్సర్‌కాని గడ్డలు, వాస్క్యులార్ తేడాల వంటి సమస్యలూ కనిపిస్తూ ఉంటాయి. మెదడులో ఏ రకం కణితి ఉన్నా ప్రమాదమే, చికిత్స తప్పనిసరి.

ఈ గడ్డ మెదడులోనే ఏర్పడవచ్చు. లేదా శరీరంలోని ఇతర భాగాల నుంచి క్యాన్సర్ మెదడుకు వ్యాపించడం వల్ల కూడా రావచ్చు. గడ్డ ఎలా ఏర్పడ్డా... లక్షణాలు మాత్రం ఒకేలా ఉంటాయి. తలనొప్పి, వికారం, వాంతులు, స్పృహ కోల్పోవడం, చూపు మందగించడం, ప్రవర్తనలో మార్పులు, వాసన పసిగట్టలేపోవడం, వినికిడి శక్తి కోల్పోవడం, ఒకే వస్తువు రెండుగా కనిపించడం, మూర్ఛ, విపరీతమైన చిరాకు, నీరసం, వణుకు, అతినిద్ర... ఇలా అనేక రకాలు లక్షణాలు కనిపించవచ్చు.



ముఖ్యంగా వయసుపైబడ్డాక వచ్చే తలనొప్పిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. 50 ఏళ్లు పైబడ్డాక తలనొప్పి లేక మైగ్రేన్ లక్షణాలు కనిపించినా, చిన్న పిల్లలు తరచూ తలనొప్పి అని బాధపడుతున్నా తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. చాలాసార్లు ఈ తలనొప్పి మెదడు నుంచి వస్తున్నట్టుగా కాకుండా పుర్రె పైభాగం నుంచి వస్తున్నట్టుగా అనిపిస్తుంటుంది. తలనొప్పితో పాటు మెదడు చుట్టూ ఉండే ద్రవం సెరిబ్రోస్పైనల్ ఫ్లుయిడ్ ఒత్తిడి పెరుగుతున్నట్లు పరీక్షల్లో గమనిస్తే, ఏదో తేడా ఉన్నట్లు అనుమానించాల్సిందే. మెదడులో కణితి ఉన్నప్పుడు చుట్టూ పుర్రె ఉండటం వల్ల ఈ ద్రవంలో ఒత్తిడి పెరుగుతూ ఉంటుంది. సాధారణంగా 7 - 15 మీమీ/హెచ్‌జీ ఉండే ఈ ఇంట్రాక్రేనియల్ ప్రెషర్ (ఐసీపీ) అంతకంటే ఎక్కువగా ఉంటే మాత్రం... ఇన్వెస్టిగేషన్స్ తప్పనిసరి. గడ్డ చిన్నగా ఉన్నప్పుడు ఎలాంటి ఒత్తిడీ లేకపోవచ్చు. కానీ ఒక్కోసారి పరీక్షలు చేయించుకుంటే స్కానింగ్‌లో ఈ గడ్డలు బయటపడుతూ ఉంటాయి.

క్యాన్సర్ గడ్డల లాగే మెదడులోవచ్చే మామూలు గడ్డలకూ కారణాలు తెలియవు. వినైల్ క్లోరైడ్‌కు ఎక్కువగా ఎక్స్‌పోజ్ అయినా, అయోనైజింగ్ రేడియేషన్ ప్రభావంతోనూ రావచ్చు. పుట్టుకతో వచ్చే లోపాల వంటివి క్యాన్సర్‌కు దారితీయవచ్చు. గ్లయోమా, మెనింజియోమాస్, పిట్యుటరీ అడినోమా, నర్వ్‌షీత్ ట్యూమర్ అనే నాలుగు రకాలుగా ఈ కణుతులు బయటపడుతూ ఉంటాయి. వీటిల్లో గ్లయోమా కణుతులు 50 శాతానికి పైగా వస్తుంటాయి. కణితి వచ్చే ప్రదేశాన్ని బట్టి రకాన్ని నిర్ణయిస్తూ ఉంటారు. శరీరంలో ఎక్కడ కణితి ఉన్నా, అది క్యాన్సర్‌కు సంబంధించింది కాకపోతే అంతగా భయపడాల్సిందేమీ ఉండదు. కానీ మెదడులో వచ్చింది అంతగా హానికరం కాని ‘బినైన్ ట్యూమర్’ అయినా, దానితో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇక శరీరంలో ఇతర భాగాల్లో ఎక్కడ క్యాన్సర్ వచ్చినా, అది మెదడుకు పాకే అవకాశం ఉంటుంది. బ్రెస్ట్, లంగ్, కిడ్నీలలో వచ్చే కణుతులకు మెదడులోకి వ్యాపించే గుణం ఎక్కువని చెప్పవచ్చు.

లక్షణాలు కనిపించినప్పుడు ఎక్స్‌రే, సీటీ స్కాన్, ఎమ్మారై స్కాన్, రక్తంలోకి డై పంపించి చేసే పరీక్షలు, సీటీ, ఎమ్మారైల సహాయంతో చిన్న రంధ్రం ద్వారా మెదడులో కణాలను బయాప్సీ పరీక్ష (స్టీరియోటాక్టిక్ బయాప్సీ) లేదా ఇది కుదరనప్పుడు క్రేనియాటమీ... అంటే బయాప్సీ కోసం పుర్రెను తెరచి చేసే పరీక్షల ద్వారా క్యాన్సర్ దశ, గ్రేడ్ నిర్ధారణ చేస్తారు.

బ్రెయిన్ ట్యూమర్స్‌కు పుర్రె తెరచి, మొత్తం గడ్డను చాలావరకు తీసివేసే ప్రక్రియే క్రేనియాటమీ. ఇది కుదరనప్పుడు రేడియోథెరపీనీ, ఇందులో భాగంగా గామా రేస్ లేదా ప్రోటాన్‌లను ఉపయోగిస్తారు. ట్యూమర్ కణాలను అధిక శక్తితో చంపేసి, గడ్డ పరిమాణాన్ని తగ్గించడానికి కూడా రేడియోథెరపీ ఇస్తారు. గడ్డ సైజు తగ్గాక అవసరమైతే సర్జరీ చేస్తారు. కొద్ది నిమిషాలు మాత్రమే ఉండే ఈ చికిత్స కోసం స్టీరియోటాక్టిక్ రేడియోషన్, 3–డైమెన్షనల్ రేడియేషన్, వీ–మ్యాట్ రేడియేషన్, ప్రోటాన్ బీమ్ రేడియేషన్ వంటి అనేక ఆధునిక ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆధునిక చికిత్స ప్రక్రియల వల్ల రేడియేషన్ ప్రభావం కేవలం గడ్డ మీద మాత్రమే ఉంటుంది. మిగతా మెదడు కణజాలం పదిలంగా ఉంటుంది.

సాధారణంగా పెద్దవారికి సర్జరీ లేదా రేడియేషన్ తర్వాత కీమోథెరపీ ఇస్తారు. చిన్న పిల్లల్లో చాలా వరకు కీమోథెరపీతో పరిష్కారం లభించవచ్చు. చిన్న పిల్లల్లో క్యాన్సర్‌లు మందులకు చాలా త్వరగా లొంగుతాయి. మెదడు సర్జరీలు చాలా సున్నితమైనవి. ఏమాత్రం తేడా వచ్చినా చూపు, మాట, జ్ఞాపకశక్తి ఇలా అనేక అంశాల మీద ప్రభావం పడుతుంది. క్యాన్సర్ స్టేజ్‌ను బట్టి సపోర్టివ్ ట్రీట్‌మెంట్‌లను స్టెరాయిడ్‌లతో, షంట్‌లతో చేస్తూ ఉంటారు. ఈ చికిత్స తీసుకున్నా తప్పనిసరిగా సీటీ, ఎమ్మారై స్కాన్, ఇతర పరీక్షలతో ఫాలో అప్ తప్పనిసరి.

తలనొప్పి తరచూ వస్తున్నా, ఏవో పెయిన్‌కిల్లర్స్ వేసుకుంటూ నెలల తరబడి తాత్సారం చేయకుండా, తప్పనిసరిగా కారణం తెలుసుకుంటే మంచిది. చిన్న పిల్లల్లో, వయసు పైబడిన వారిలో తలనొప్పి, వికారం, వాంతుల వంటి మైగ్రేన్ లక్షణాల్ని అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు.



డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



బెస్త, గంగపుత్ర, అగ్నికుల క్షత్రియ/ B.Tech / Govt.Asst. ఇంజనీర్/ట్రాన్స్‌కో/1 Lakh PM / 6"ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph : 9908222406 [HA-9598]

యాదవ/ కట్న ప్రసక్తి లేదు / M.Com / C. Govt.అకౌంటెంట్ ఆఫీసర్/FCI/73,000/-PM/"6"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-9598]

SC హిందు మాల/B.Tech/C.Govt.Jr. ఇంజనీర్/రైల్వేస్/8 Lakhs P/A/ 5'11" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-9598]

SC హిందు మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/C.Govt.Asst.మేనేజర్/కెనరాబ్యాంక్/ 60,000/-PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-9598]

2వపెళ్ళి/కుల ప్రసక్తి లేదు/50y.MA, B.Ed/ Govt.టీచర్+2 ఓన్ స్కూల్స్/5 లక్షలు PM /ఏ బాదరబందీలేని వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. (పిల్లలున్నా OK). Ph: 7396213324 [H-776493]

2వ పెళ్ళి/కుల పట్టింపు లేదు/36yr/Govt. ఎంప్లాయ్/2,00,000/-(PM)/బాగా స్థిరపడిన వరుడికి అందమైన వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి : 7386550413 [H-792677]

యాదవ/B.Tech (సివిల్) / C.Govt. డిప్యూటి మేనేజర్/SBI/ 75,000/-PM/ 5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు Ph: 9515755529 [HA-13133]

SC మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ B.Tech, EEE/Govt.Jr ఇంజనీర్/ రైల్వే / 50,000/-PM/ 5'8" ఎత్తు / 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529,9912280929 [HA-13133]

రజక/ కట్న ప్రసక్తి లేదు B.Tech /C.Govt. లోకో పైలెట్ / రైల్వే / 70,000/-PM / 5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400,7842467951 [HA-13133]

యాదవ/కట్న ప్రసక్తి లేదు B.Tech/C.Govt. Asst.ఇంజనీర్ / R&B Dept/90,000/-PM / 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-13133]

SCమాల/డైవర్సీ/ కుల ప్రసక్తి లేదు / 33/ 5'9" B.Tech/Govt. ఎంప్లాయి/గ్రూప్-2 ఆఫీసర్ / 80,000/-PM/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలి గల వరునికి వధువు కావలెను. Ph: 7386715262 [HA-13133]

Brahmin/Decent, Well Settled Man/ 38 Years/ Private Job/ఎత్తు 5'6"/ అందమైన వరునికి మంచి కుటుంబంలోని బ్రాహ్మణ వధువు కావలెను. M.No: 9573707889 [HA-13132]

2వ పెళ్లి/ఏకైక కుమారుడు/C.A/ చార్టెడ్ అకౌంట్/3 Lakhs.P.M/ 5'10" ఎత్తు/32 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [HA-13132]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/USA Citizen/BS/MBA/Watson School of Business / Amazon / 260K/ 70Cr / Needs Beautiful Girl / India or USA. * Cont : K.C. Reddy- Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/Business/1988/ 5'11"/300Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau-Road No.3-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business / Fair / 1994 / 5'10"/200Cr. * Cont : K.C. Reddy - B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/H1/ USA/1991/5'11" /140K /200Cr. *1989/ 5'7"/100K/100Cr.*Cont: K.C. Reddy- Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd-24L /Yr/100Cr/Father-Burocrat. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBA/UK/Business-Hyd/ Handsome Boy/1994 /5'11" / 250Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy/1995/6Feet/ 100Cr /3L/M/ Rental income/Hyd. * Cont: K.C. Reddy Ph: 9849321309/9347807015

Reddy/ Business/B.Tech/1990/6'/ 1000Cr/Handsome Boy.* Cont : K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD / 1995/5'10" /300Cr. * 1994/5'9"/ 50Cr. *1994/5'9"/ 75Cr. * USA Doct - 1989/5'9". *1992/5'11". * 1988/6'. * Cont:K.C. Reddy- Hyd. Ph:9849321309

Reddy/B.Tech/IIT/MS/USA/230K/ Rich Family/1994/5'7"/ *IIT/Job India/ 1992/5'9"/25L/yr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/IIT/B.Tech/Beautiful/1996/5'7"/53L/ Yr/Needs India or USA Alliances *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/Most Beautiful/1995/5'6"/6Cr. * Cont: K.C. Reddy-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Most Beautiful/Rich. *LLM/1995/5'3"/150Cr.*MS/1996/5'9"/ 100 Cr. *BBA/1997/5'4"/100Cr. *1994/ 5'6"/ 100Cr. *1995/5'8"/100Cr * 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K/100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBA/Most Beautiful/(Father Burocrat)/1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / 1994 / 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C.Reddy- Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015 [P-426]

వడ్డెర/B.Tech/Govt. Asst. సెక్షన్ ఆఫీసర్/ పంచాయతీరాజ్ Dept/60,000/-Pm / 5'8" ఎత్తు/30 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 9618579861 [HA-13132]

2వ పెళ్లి/కులపట్టింపు లేదు/ క్రిస్టియన్/ B.Tech / Govt.ఇంజనీర్ / 60,000/-Pm/ 5'8" ఎత్తు/40 సం॥ల పిల్లలు లేని వరునికి తగిన వధువు కావలెను. Ph: 8374801504 [HA-13132]

రెడ్డి/50 సం॥/5'9" / ఆయుర్వేద డాక్టర్ పూర్తి ఆరోగ్యం, మంచి మనసు కలిగిన ఒంటరి వ్యక్తికి తగిన జాబు/బిజినెస్ కలిగిన సెటిల్డ్ వధువు కావలెను. కుల వయసు పట్టింపు లేదు. Ph: 7993164820 [HA-10003]

కుమ్మరి/ 32, 5.11, M.S, $100K, 10 కోట్ల ఆస్తి కలిగిన అందమైన వరునికి తగిన అందమైన వధువు కావలెను. (Now in India) ✆ 92937 22409 [B-1166771]

54 / 5'10" Fair ఎడ్యుకేటెడ్ బిజినెస్‌లో స్థిరపడిన అతనికి ఏ బాదరబంది లేని అందమైన మనువున్న 45 సం॥ లోపు ఇంట్లో ఉండి పోయే యువతి కావలెను. CNB. ఫోన్ : 80746 87749 [V- 1142672]

★★

కమ్మ/39Yrs/5'.8"/ MBA/2 Lacs P.M/ బిజినెస్ చేయు వరునికి 1st, 2nd, విడో, డైవర్సీ కల, కులప్రసక్తి లేని వధువు కావలెను.పిల్లలు ఉన్న OK. 96622 48330. [T-1875]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BS, 27, 5' 10", Architect, 170 K, 20 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech, 28, 5'9", SWE, 24 L P/A, 6 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 26, 5' 11", SWE, 105 K, 30 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 9", SWE, 265 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, MBA, 29, 6' 1", Sr Consultant, 50 L P/A, Rich, UK. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru BE, 25, 6', SWE Consultant, 9 L P/A, 6 Cr. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", Doctor, 2.3 L P/M, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి DivorceCitizen, BE, MS, 34, 6' 2", 200 K, 15 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA, 28, 5' 2", Manager, 200 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 6", Deloitte, 11 L P/A, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 30, 5' 4", Engineer, 200 K, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (IT), 27, 5'6", SWE, 12 L P/A, Rich, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", Analyst, 25 Crores, USA, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech, 25, 5' 5", SWE, 6 L P/A, 4 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 29, 5' 6", Doctor, 1 L P/M, 3.5 Cr, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce BE, 36, 5' 3", Manager, 31 L P/A, Rich, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 98480118 [LETTER]

డైరెక్టుగా/ సంప్రదించండి. H: 5.8, Age: 32, SC మాల B.Tech, EEE, గ్రామ సచివాలయం Digital Asst 30k pm వరునికి తగిన వధువు కావలెను. గుంటూరు. 9515349285 [G-776209]

ఆర్యవైశ్య, కోంగవైశ్య, పెరికరాజులు, నాయిబ్రాహ్మిన్స్, విశ్వబ్రాహ్మిన్స్ 10th to B.Tech. లోపు అమ్మాయిలకి తగిన వరుల JOB (or) బిజినెస్, ఇల్లరికం కావలెను. Ph: 7416923806. [A-174]

వరుడు కావలెను



No Caste Bar/1, 2వ /1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: W: 7794960803 [H-792677]

SC హిందు మాదిగ/B.Tech/Govt. AEO/అగ్రికల్చర్ Dept/1 Lakh PM/ 5'4" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-9598]

2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/M.Tech/35y/ Govt.ఆఫీసర్ / 2,50,000/-PM / పిల్లలులేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలున్నా OK). Ph: 7396213324 [H-776493]

రెండవ పెళ్ళి/విడో/50y/Fair / Guntur / Own Complex (Rents)/కోట్ల ప్రాపర్టీ/1 పాప USAలో సెటిల్డ్/ ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండబడును). Ph: 8519803423 [H-776493]

వైశ్య/విడో/48y/MBA/Bank Emp/VRS/50K PM/ Family/పెన్షనర్/Own సూపర్ మార్కెట్/House/4 L PM/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. (పిల్లలున్నా OK). Ph: 9052603925 [H-776493]

రాజులు/50y/రైల్వే జాబ్/Steel Plant/ Own Business/18 Acres Land/ 26Lac Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-776689]

బ్రాహ్మణ్/విడో/60yrs/తక్కువ చదువు/ పెన్షనర్/2 అంతస్థుల ఇల్లు/ పిల్లలు/ఒంటరి వధువుకు స్నేహభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9948402716 [H-776689]

చౌదరి/48y/విడో/5'3"M.Sc, B.Ed/ గవర్న మెంట్ లెక్చరర్/Hydలో సొంత ఇల్లు ఆంధ్రాలో పొలాలు/1 L PMకలిగి ఏ బాదరబందీలేని వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8522893278 [H-776689]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల ప్రసక్తి లేదు/ A:30, Q: డిగ్రీ గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: Ph: 9100717575 [H-776689]

2వ పెళ్ళి/కుల పట్టింపు లేదు/40yr/ Govt. ఎంప్లాయ్/2,50,000/-(PM)/బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయినా OK) సంప్రదించండి: 9502046384 [H-792677]

2వ పెళ్ళి/కుల పట్టింపు లేదు/35yr/ Govt. ఎంప్లాయ్/2,00,000/-(PM)/బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి: 9959815362 [H-792677]

రెడ్డి/40yr/కుల పట్టింపు లేదు/ఫెయిర్/ Govt. ఎంప్లాయ్ /1 Lac (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ/సొంత బిజినెస్ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-792677]

SC హిందు మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. Asst మేనేజర్/కెనరా బ్యాంక్/ 50,000/- PM/ 5'5" ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13133]

యాదవ/B.Tech/ C.Govt. మేనేజర్ (ఇన్‌కమ్‌టాక్స్ Dept)/ 60,000/-PM/ 5'3" ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13133]

SC మాల&క్రిస్టియన్/M.Tech (EEE)/ C.Govt. డిప్యూటి మేనేజర్/SBI/ 65,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13133]

SC/26/5'4"/ B.Tech / Govt. ఎంప్లాయి/50,000/-PM/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలి గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9515658310 [HA-13133]

పద్మశాలి/M.Tech, IIT / SWE/ 24 Lakhs. P.A/ 5'9" ఎత్తు/28 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9908209244 [HA-13133]

2వ పెళ్లి/51Y, Govt ఎంప్లాయి/75,000/- PM/ 6 Cr. ప్రాపర్టీ గల వెల్ సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8340059430 [HA-13132]

కాపు/CNB, విడో, 45/5'5" మంచి కలర్,15 ఎకరాల పొలం, 4 కోట్ల ఆస్తి, ఒంటరి వధువుకు మంచి వరుడు కావలెను. వెరి వెరి అర్జెంట్. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [HA-13132]

రెడ్డి/విడో/ 45/5'6"/నెల్లూర్/సొంత బిజినెస్, కోట్ల ఆస్తి గల అందమైన రెడ్డి ఒంటరి వధువుకు తగిన వరుడు కావలెను. వాట్సప్: 9030129988 [HA-13132]

బ్రాహ్మణ/ 30/5'2"/B.Com • 34/5'2"/ ఇంటర్ • 38, 5'2"/ఇంటర్ • 35, 5'3"/B.Ed బ్రాహ్మణ వధువులకు జాబ్/బిజినెస్/పురోహితం వరుల కావలెను. వాట్సప్: 7893005879 [HA-13132]

2వ పెళ్లి/ 53 Yrs /Own Busines, నెలకు 2 లక్షలు ఆదాయం & Own House గల వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8978651721 [HA-13132]

SC మాల/B.Tech / C.Govt. బ్యాంక్ P.O/SBI/45,000/-PM/ 5'4" ఎత్తు /24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13132]

SC మాల హిందు/25/5'4"/B.Tech/ ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్/Hyd/60K Per Month చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph : 9705960270 [HA-10817]

ఇల్లరికం, పిల్లలు ఉన్నా OK లేట్ మ్యారేజ్, రెండవ పెళ్ళి, సొంత ఇల్లు, మెడికల్ షాపు, ఫైనాన్స్ ఉన్న అమ్మాయిలకి వరులు కావలెను. (AP, TS, కర్నాటక). Ph: 7416923806. [A-174]

పద్మశాలి, మున్నూరు కాపు, లేట్ మ్యారేజ్, రెండవ పెళ్ళి, ఆంధ్ర, తెలంగాణాలో ఉన్న వధువులకు జాబ్ (లేదా) బిజినెస్ వరులు కావలెను. Ph: 7416923806. [A-174]

కాపు, కమ్మ, ముదిరాజ్ (Age: 25 - 50), (10th to B.Tech.) సొంతఇల్లు, బిజినెస్ ఉన్న వధువులకి ఇల్లరికం (లేదా) బిజినెస్ వరులు కావలెను. Ph: 7416923806. [A-174]

రెడ్డి, రాజులు (Age: 25 - 50) రాజమండ్రి, వైజాగ్, విజయవాడ, నంద్యాల, ఒంగోలు, తిరుపతి, బెంగుళూరు, వరంగల్, జీఎంగస్ అమ్మాయిలకి JOB (or) బిజినెస్ వరులు కావలెను. Ph: 7416923806. [A-174]

యాదవ డైవర్సీ/ 27 years / MBA చదివిన వధువుకు యాదవ, కమ్మ, రెడ్డి వరుడు కావలెను. డైరెక్టుగా సంప్రదించండి. సెల్: 94405 06975 [L-793143]

WantedBride Groom for P.G. Medico/ 27 Years/ 5'.4", Fair/ ONLY Daughter of A Special Chief Secretary. Preferably decent family Dalith / Tamil / Telugu Civil Servant/ P.G. Doctor or well Established Industrialist/ Business Man with IIT/IIM Background. 9701735718/9959225451. [T-361]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-776493]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd చేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నాయుల గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-776689]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Anoop. Ph: 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13134]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anoop. Ph: 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13134]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Anoop. Ph: 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13134]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13134]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13134]

15 రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888W [B-934]

అన్నపూర్ణ మ్యారేజెస్: అన్ని కులముల వారికి లక్ష సంబంధములు కుదిర్చిన సంస్థ మాది. మీ ఇంటిలో కూడ పెళ్ళి సంబరాలు జరుపుకోవాలంటే మమ్మల్ని సంప్రదించండి. సెల్: 81849 11555 [G-3750]

ఫ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులాల వారికీ 1వ/2వ/లేటు తగిన సంబంధాలు చూడబడును. స్త్రీలకు ప్రత్యేకం. ధృవ మ్యారేజెస్. 9949395407 [H-776729]

వడ్డెర వధూవరుల వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ, తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-9564]

40 సంవత్సరాలుగా వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజేస్, kaakateeya.com Ph: 7674868080, 9383999999. [HA-9559]

ఫ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/ 1వ/2వ/లేట్/ AP/ TS 15 సం॥ Exp. Ph: 9100474440 [HA-28140]

★★

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. Ph: 9885144375 [HA-10816]

Mala - Madiga Christian/Hindu, IAS, IPS, Doctors (PG), Bank PO's, Railways, Govt. Employees, Software (IITs & NITs) ✆ 99497 20682. [T-1727]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1800/- for 4 Lines, 485/- Extra Line	Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana : 1100/- for 4 Lines (Incl.Hyd) 300/- Extra Line	* Color 25% Extra

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లి గూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	:99516 02861

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225453

చలితో గజ గజ!



- అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలో అత్యల్పంగా హుకుంపేటలో 3.7 డిగ్రీలు...
- చింతపల్లిలో 4.9 డిగ్రీలు నమోదు
- వణుకుతున్న సత్యసాయి, అనకాపల్లి, అనంతపురం, చిత్తూరు జిల్లాలు
- ఈశాన్య, ఉత్తర గాలుల ఉధృతే కారణం
- జనవరి ఆరంభం నుంచి మరింత తీవ్రమయ్యే అవకాశం

రాష్ట్రంలో శుక్రవారం రాత్రి నమోదైన కనిష్ట ఉష్ణోగ్రతలు ఇలా...

జిల్లా	ప్రాంతం	ఉష్ణోగ్రత డిగ్రీల్లో..
అల్లూరి సీతారామరాజు	హుకుంపేట	3.7
అల్లూరి సీతారామరాజు	చింతపల్లి	4.9
అల్లూరి సీతారామరాజు	అరకులోయ	5.1
శ్రీసత్యసాయి	మడకసిర	10.0
పార్వతీపురంమన్యం	కురుపాం	10.7
అనకాపల్లి	గొలుగొండ	10.8
అన్నమయ్య	నిమ్మనపల్లి	11.3
అనంతపురం	సెత్తూరు	11.3
చిత్తూరు	గంగవరం	11.5
కర్నూలు	హలహర్వ	11.5
విజయనగరం	బాడంగి	11.9
కాకినాడ	డి.పోలవరం	12.5
శ్రీకాకుళం	కొత్తూరు	12.5
నంద్యాల	కోయిలకుంట్ల	12.6
ఏలూరు	టి.నర్సాపురం	12.6
వైఎస్సార్	నెమళ్లదిన్నె	12.7

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రాన్ని చలి గజగజ వణికిస్తోంది. అనేక ప్రాంతాల్లో చలి తీవ్రత ఉధృతమవుతోంది. సాధారణం కంటే కనిష్ట (రాత్రి) ఉష్ణోగ్రతలు మూడు, నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో చలి తీవ్రతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ఏరియా, పర్వత ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు మరింతగా తగ్గిపోతున్నాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకంటే అల్లూరి సీతారామరాజు జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు అత్యల్పంగా రికార్డవుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు ఆ జిల్లాలోని హుకుంపేటలో 3.7, చింతపల్లిలో 4.9, అరకులోయలో 5.1 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజనులో హుకుంపేటలో నమోదైన 3.7 డిగ్రీల ఉష్ణోగ్రతే అత్యల్పం. అల్లూరి సీతారామరాజు జిల్లాతోపాటు శ్రీ సత్యసాయి, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అన్నమయ్య, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, నంద్యాల, కాకినాడ, వైఎస్సార్ జిల్లాలు చలితో వణుకుతున్నాయి.

ఈశాన్య, ఉత్తర గాలుల వల్లే...

ప్రస్తుతం ఉత్తర భారతదేశంలో చలి తీవ్రత అధికంగా ఉంది. అటు నుంచి ఉత్తర గాలులు మన రాష్ట్రం పైకి వీస్తున్నాయి. వీటికి ఈశాన్య దిశ నుంచి వీస్తున్న చల్ల గాలులు కూడా తోడవుతున్నాయి. వీటి ప్రభావంతోనే రాష్ట్రంలో చలి ఉధృతి పెరుగుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో చలి తీవ్రత ఈ నెలాఖరు వరకు ఇలాగే కొనసాగుతుందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద శనివారం 'సాక్షి'కి తెలిపారు. వాయవ్య గాలులు కూడా మొదలైతే కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత క్షీణిస్తాయని, జనవరి ఆరంభం నుంచి చలి తీవ్రత ఇంకా పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

చలికి పొగమంచు తోడు...

ప్రస్తుతం చలి ఉధృతికి పొగమంచు కూడా తోడవుతోంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పొగమంచు కురుస్తోంది. సముద్రం పైనుంచి ఈశాన్య దిశగా వీస్తున్న గాలుల వల్ల పొగమంచు ఏర్పడుతోంది. ఈ పొగమంచు దట్టంగా అలముకోవడం వల్ల రోడ్లపై ముందు వెళుతున్న వాహనాలు కనిపించక ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనచోదకులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

అలల ఒడి నుంచి విద్యుత్!

- ఓషన్ థర్మల్ ఎనర్జీ, వేవ్, అలల నుంచి విద్యుత్ ఒడిసిపట్టే ప్రక్రియలపై ప్రపంచం దృష్టి
- ఆగ్నేయాసియాలో అలల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు
- అత్యధికంగా 31 దేశాలలో సముద్ర విద్యుత్ సాంకేతికతల అభివృద్ధి
- మెరైన్ టెక్నాలజీతో 33 శాతం పెరిగిన విద్యుత్ ఉత్పత్తి
- విశాఖ-కాకినాడ తీరం మధ్య అలల కరెంట్ పుట్టించేందుకు అధ్యయనం



అలలతో విద్యుత్ ఉత్పత్తి చేసే యంత్రాలు



సాక్షి, అమరావతి: సముద్ర అలల నుంచి విద్యుత్ పుట్టించవచ్చా.. సముద్ర కెరటాలతో వెలుగులు పంచవచ్చా.. ఆటుపోట్ల నుంచి శక్తిని ఉత్పత్తి చేయవచ్చా.. అనే ఆలోచనలతో శాస్త్రవేత్తలు జరుపుతున్న ప్రయోగాలు విజయవంతమై ఆచరణలోకి వస్తున్నాయి. ప్రపంచానికి భవిష్యత్‌లో కరెంటు కష్టాలు ఉండవనే ఆశలు కల్పిస్తున్నాయి. సముద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో సవాళ్లు, గ్రిడ్ కనెక్టివిటీ లేకపోవడంతో ఖర్చులు బాగా పెరుగుతున్నాయి. మార్కెట్లలో గ్రిడ్లు చిన్నవిగా, అస్థిరంగానూ ఉంటాయి. అయినప్పటికీ సాంకేతికంగా.. ఆర్థిక పరంగా కష్టం, ఖర్చుతో కూడుకున్న ఓషన్ థర్మల్ ఎనర్జీ, వేవ్, టైడల్ పవర్ జనరేషన్ వంటి సముద్ర పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు ప్రస్తుతం 31 దేశాల్లో విస్తరిస్తున్నాయి. మెరైన్ టెక్నాలజీల నుంచి విద్యుత్ ఉత్పత్తి రెండేళ్ల క్రితంతో పోలిస్తే 33 శాతం పెరిగింది. మన రాష్ట్రంలోనూ అలల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఆలోచనపై అధ్యయనం జరిగిందంటే.. ఈ సాంకేతికత ఎంతగా విశ్వవ్యాప్తమయ్యిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఐరోపాలో ఈ ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సముద్ర శక్తి సామర్థ్యంలో 98 శాతం వాటా దక్షిణ కొరియా, ఫ్రాన్స్, కెనడా దేశాలదే. పెట్రోలియం, పెట్రోలియం ఆధారిత ఇంధనాలపై అతిగా ఆధారపడటాన్ని తగ్గించాల్సిన అవసరం ఉండటంతో అనేక దేశాలు సముద్రం, ఉష్ణ, హైడ్రోజన్, ఆఫ్ షోర్ విండ్, సోలార్ వంటి టెక్నాలజీలలో పెట్టుబడి పెడుతున్నాయి.

రెట్టింపు కంటే ఎక్కువ విద్యుత్

ఆగ్నేయాసియాలో అలల నుంచి విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను నిపుణులు పరిశీలించారు. అక్కడి తీర ప్రాంతాలకు టైడల్ శక్తిని ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని గుర్తించారు. భారత్, పసిఫిక్ మహాసముద్రంలోని మారిటైమ్ ఆగ్నేయాసియా అని పిలిచే ద్వీపాలు, సముద్ర సరిహద్దు రాష్ట్రాలు ఉన్నాయి. పునరుత్పాదక శక్తి సాంకేతికతలను అక్కడ నివసిస్తున్న 660 మిలియన్లకు పైగా ప్రజలకు ఎలా ఉపయోగించవచ్చనే దానిపై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. వాటిలో భాగంగా ఓషన్ థర్మల్ ఎనర్జీ, లవణ సాంకేతికతలు, వేవ్, టైడల్ పవర్ జనరేషన్ వంటి సముద్ర పునరుత్పాదక శక్తిపై దృష్టి సారించారు. ఇంటర్నేషనల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐరెనా) చెబుతున్న దాని ప్రకారం.. సముద్రాలకు పునరుత్పాదక శక్తి సామర్థ్యం చాలా ఎక్కువ. సముద్ర విద్యుత్ చిన్న ద్వీపం, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన విద్యుత్ అందించగలదని, సముద్రపు నీటి డీశాలినేషన్ ద్వారా తాగునీటి సరఫరాను పెంచుతుందని 'ఇన్నోవేషన్ ఔట్‌లుక్-ఓషన్ ఎనర్జీ టెక్నాలజీస్' నివేదిక నిర్ధారించింది. దీనివల్ల అదనంగా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. స్థానికుల జీవనోపాధి మెరుగుపడుతుంది. సామాజిక-ఆర్థిక ప్రయోజనం లభిస్తుందని ఆ నివేదిక వెల్లడించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు సవాళ్లను అధిగమించి, సముద్ర శక్తిని ఒడిసిపట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి.

మన రాష్ట్రంలోనూ అధ్యయనం

రాష్ట్రంలోనూ సముద్ర అలల నుంచి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు పడ్డాయి. విశాఖ-కాకినాడ మధ్య తీరంలో 100 కేవీ అలల విద్యుత్ సంస్థను ఏర్పాటు చేయాలని భావించారు. నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (నెడ్‌క్యాప్) ఆధ్వర్యంలో అలల విద్యుత్‌పై ఓ అధ్యయనానికి శ్రీకారం జరిగింది. అలల విద్యుత్ కేంద్రాలు నెలకొల్పితే వాటిలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ మొత్తాన్నీ జెన్‌కో కొనుగోలు చేసే అవకాశాలపైనా చర్చ జరిగింది. ఇందుకోసం 12 తీర ప్రాంతాల్లో కూడా అలల విద్యుత్ అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అయితే, ప్రస్తుత తరుణంలో ఈ ప్రయత్నం అత్యంత ఖర్చుతోనూ, సాంకేతికంగా కష్టంగానూ కూడుకున్న వ్యవహారం కావడంతో మరింత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చేవరకూ వేచి ఉండటం మంచిదని భావించి ప్రస్తుతానికి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడం లేదు. భవిష్యత్‌లో పరిస్థితులు అనుకూలిస్తే కచ్చితంగా మన రాష్ట్రంలోనూ అలల నుంచి కరెంట్ పుట్టే అవకాశాలు ఉన్నాయని ఇంధన శాఖ అధికారులు చెబుతున్నారు.

ఇస్రో 'క్రయోజనిక్' పరీక్ష విజయవంతం

ఇకపై వేగం పుంజుకోనున్న జీఎస్ఎల్వీ ప్రయోగాలు

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) భవిష్యత్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రయోగాలు చేపట్టేలా క్రయోజనిక్ ఇంజన్ (సీఈ–20)–22టీ థ్రస్ట్ లెవెల్‌తో చేపట్టిన భూస్థిర పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. తమిళనాడులోని ఇస్రో ప్రొపల్షన్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం దీనిని విజయవంతంగా పరీక్షించినట్టు ఇస్రో వెబ్‌సైట్‌లో సంబంధిత అధికారులు శనివారం వెల్లడించారు. ఇప్పటిదాకా క్రయోజనిక్ దశలో సీఈ–12.5, సీఈ–25 ఇంజన్లను తయారు చేసుకుని జీఎస్ఎల్వీ మార్క్–2, జీఎస్ఎల్వీ మార్క్–3 ప్రయోగాల్లో వినియోగిస్తున్నారు. తాజాగా సీఈ–20 ఇంజన్‌ను తెరపైకి తెచ్చి దీనికి కూడా భూస్థిర పరీక్షలు నిర్వహించి సామర్థ్యాన్ని నిర్ధారించుకుంటున్నారు. ఇస్రోలో న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, ఇన్ స్పేస్ పేరుతో వాణిజ్యపరమైన ప్రయోగాలను ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జీఎస్ఎల్వీ రాకెట్లు కూడా వాణిజ్యపరంగా చేశారు కాబట్టి ఈ కొత్తరకం సీఈ–20 ఇంజన్‌ను తయారు చేసుకుని భూస్థిర పరీక్షలు చేశారు. సీఈ–20 ఇంజన్‌ను 650 సెకన్లపాటు మండించి పనితీరును పరీక్షించారు. ఇందులో ఇస్రో శాస్త్రవేత్తలు అనుకున్న లక్ష్యాలను చేరుకునే దిశగా పరీక్ష విజయవంతంగా ముగిసింది. సీఈ–20 ఇంజన్‌ను కేరళలోని వలియామలై అనే ప్రాంతంలో ఉన్న ఎల్పీఎస్సీలో తయారు చేశారు. జీఎస్ఎల్వీ రాకెట్‌కు మూడో దశలో వినియోగించే క్రయోజనిక్ ఇంజన్ దశ ఎంతో కీలకమైంది. అంటే జీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగాల్లో సీఈ–12.5, సీఈ–25తో పాటుగా ఇకనుంచి సీఈ–20 ఇంజన్ కూడా వినియోగంలోకి రానుంది. తద్వారా జీఎస్ఎల్వీ ప్రయోగాల వేగం కూడా పెరుగుతుంది.



క్రయోజనిక్ ఇంజన్ (సీఈ-20) భూస్థిర పరీక్ష నిర్వహించి సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న దృశ్యం



కాశ్మీర్ మేక.. ఏపీ రాక



విభిన్నంగా కనిపిస్తున్న కాశ్మీర్ మేకలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఒకటిన్నర నుంచి రెండు అడుగుల వరకు మాత్రమే ఎత్తు పెరిగే ఈ బుజ్జి మేకలు అన్నమయ్య జిల్లా కలికిరి మండలంలోని నగిరిపల్లిలో సందడి చేస్తున్నాయి. ఇవి ఏడాదిలో రెండు లేదా మూడుసార్లు పిల్లలకు జన్మనిస్తాయి. ఒక్కో ఈతకు నాలుగు పిల్లల్ని కనటం వీటి ప్రత్యేకత. వీటికి మేత కోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం ఉండదు. సాధారణ గడ్డి మేపుతో మన రాష్ట్ర వాతావరణంలోనూ ఇబ్బంది లేకుండా పెరుగుతున్నాయి. వీటిపై మక్కువతో ఏడాది క్రితం కాశ్మీర్ నుంచి దిగుమతి చేసుకుని పెంచుకుంటున్నట్టు వైఎస్సార్‌సీపీ నాయకుడు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి చెప్పారు. రెండు మేకలను తెచ్చుకోగా ఏడాదిలోనే వాటి సంతానం 15కు పెరిగిందని వెల్లడించారు.



– కలికిరి/అన్నమయ్య జిల్లా





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 25 । డిసెంబర్ । 2022



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లా వట్లూరుకు చెందిన బొప్పన భార్గవబాబు కుటుంబం శనివారం రూ.లక్ష విరాళం సమర్పించింది.



ముగిసిన మండల దీక్షధారణ

పెనుగంచిప్రోలు (జగ్గయ్యపేట): తిరుపతమ్మ మండల దీక్షల ధారణ శనివారం ముగిసింది. సుమారు ఐదు వేల మంది దీక్ష తీసుకున్నారు



హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు.

-IIలో▸



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ. 645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ. 645/-	తిరువూరు	రూ. 835/-
విజయవాడ ఈస్ట్	రూ. 725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ. 680/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ


- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు



సాంబమూర్తి రోడ్డు సమీపంలో నవజీవన్ కార్యాలయం

తల్లిదండ్రులు లేని అనాథలకు అమ్మలా మారింది. అమ్మానాన్నల ఆదరణకు నోచుకోని వీధిబాలల ఆలనాపాలనా చూస్తోంది. వారి ఆకలి తీరుస్తూ, విద్యాబుద్ధులు నేర్పిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది నవ జీవన్. ఈ సంస్థ నీడలో తలదాచుకున్న అనాథలు, వీధిబాలలు ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడ్డారు. నలుగురి సంరక్షణతో మొదలైన ఈ సంస్థలో ఇప్పటి వరకూ 56 వేల మంది ఆశ్రయం పొందారు.

నవజీవనం

- అనాథలను అమ్మలా ఆదరిస్తున్న నవజీవన్
- వీధిబాలలను సైతం చేరదీసి చదివిస్తున్న సంస్థ
- ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులుగా స్థిరపడుతున్న అనాథలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఫాదర్ థామ్ కోషీ 1989వ సంవత్సరంలో విజయవాడ కేంద్రంగా నవజీవన్ సంస్థను ప్రారంభించారు. తొలుత నలుగురికి ఆశ్రయం ఇవ్వడంతో ఈ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు మొదలయ్యాయి. ఇప్పటి వరకూ 56 వేల మంది ఆశ్రయం పొందారు. ప్రస్తుతం 136 మంది ఆశ్రయం పొందుతున్నారు. తల్లిదండ్రులు లేని అనాథలతోపాటు, అమ్మానాన్నల ఆదరణకు దూరమైన చిన్నారులు, ఇంటి నుంచి పారిపోయి వచ్చిన వీధిబాలలను అక్కున చేర్చుకుంటోంది. ఈ సంస్థలో ఆశ్రయం పొందిన ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడ్డారు. మెకానిక్‌లుగా, ఎలక్ట్రీషన్లుగా, కార్పెంటర్లుగా స్థిరపడిన మరెంతో మంది కుటుంబాలతో హాయిగా జీవిస్తున్నారు.

ఎవరికి ఆశ్రయం ఇస్తుందంటే...

నవజీవన్ సంస్థ బాధ్యులు ప్రధానంగా వీధి బాలలు, అనాథలు, బాలకార్మికులు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, బడిబయట చిన్నారులను గుర్తించి సమీపంలోని ఓపెన్ షెల్టర్‌లో



యానాది చిన్నారులతో ఫాదర్ రత్నకుమార్

చేరుస్తారు. ఆ తర్వాత జువైనల్ కోర్టులో హాజరు పరిచి, అధికారికంగా బాలభవన్‌లో చేర్చుకొంటారు. నవజీవన్ సంస్థ వారికి తల్లిదండ్రుల్లా మారి విద్యాబుద్ధులు నేర్పిస్తోంది. చిగురు, మొగ్గ, యువభవన్ పేరిట విద్యాసంస్థలు నిర్వహిస్తోంది. బ్రిడ్జికోర్సులు, ఒకేషనల్ కోర్సుల్లోనూ శిక్షణ ఇస్తోంది. గంజాయి, మత్తు పదార్థాలు తీసుకొనే వారిలో పరివర్తన తెచ్చేందుకు విముక్తి పేరిట డీ అడిక్షన్ సెంటర్ నిర్వహిస్తోంది. సంస్థలోఆశ్రయం పొంది ఉన్నతులుగా ఎదిగిన వారు 'ఫ్రూట్స్ ఆఫ్ నవజీవన్' పేరిట ఓ గ్రూపుగా ఏర్పడి ఏటా సంస్థ వార్షికోత్సవం రోజు సమావేశమవుతున్నారు. సంస్థకు తమ వంతు సాయం అందిస్తున్నారు.

నవజీవన్ సంస్థే అమ్మానాన్న



నా పేరు బిత్రా లావణ్య. మా చెల్లి పేరు ప్రసన్న. విజయవాడ మార్కెట్‌లో అమ్మానాన్న కూరగాయల వ్యాపారం చేసేవారు. వారిద్దరి మధ్య గొడవలతో మేం నలిగిపోయాం. మా బాబాయి మమ్మల్ని నవజీవన్‌లో చేర్పించారు. అక్కడే ఇంజినీరింగ్ వరకు చదువుకున్నాం. కరోనా సమయంలో నాకు ఉద్యోగం రాకపోతే, హైదరాబాద్‌లో కంప్యూటర్ శిక్షణ ఇప్పించారు. శిక్షణలో ఉండగానే టీసీఎస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం వచ్చింది. మా చెల్లెలు ప్రస్తుతం కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ తీసుకుంటోంది. మేం పదో తరగతిలో ఉండగానే అమ్మానాన్న చనిపోయారు. ఎందరికో ఆశ్రయం ఇస్తున్న నవజీవన్ సంస్థే మాకు అమ్మ, నాన్న.

విధి వెక్కిరించినా విజయ శీలుడే..



సీపాటి విజయకుమార్ స్వస్థలం విజయవాడ సమీపంలోని తాడిగడప. అతను ఏడో తరగతిలో ఉండగా తండ్రి చనిపోయాడు. తల్లి మరో పెళ్లి చేసుకుంది. విజయకుమార్‌ను వదిలించుకోవడానికి మారు తండ్రి చిత్ర హింసలు పెట్టాడు. కొన్నాళ్లకు తల్లి కూడా మరణించింది. అక్కున చేర్చుకోవాల్సిన బంధువులు ముఖం చాటేశారు. చేసేదేమీలేక వీధుల్లో తిరుగుతూ, దొరికింది తిని రాత్రి వేళ రోడ్డు పక్కనే నిద్రించేవాడు. అతడిని 2007లో స్థానికులు నవజీవన్‌లో చేర్చారు. అక్కడే అతని జీవితం మలుపుతిరిగింది. విజయకుమార్ కష్టపడి చదివి ప్రథమ శ్రేణిలో బీకాం పూర్తిచేశారు. సంస్థ సాయంతో బ్యాంకు పరీక్షలకు శిక్షణతీసుకుని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పీఓగా ఉద్యోగం సాధించిన విజయకుమార్ ప్రస్తుతం గుంటూరులో పనిచేస్తున్నారు.

నవజీవన్.. అనాథలకు అమ్మ



అమ్మానాన్నలు ఎవరో తెలియదు. ఇప్పటికీ నా ఊరు ఏదో తెలియదు. చెన్నైలో తిరుగుతున్న నన్ను నవజీవన్ సంస్థే విజయవాడలో 10వ తరగతి, పామర్రులో పాలిటెక్నిక్, వికాస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ చదివించింది. పోటీ పరీక్షలు రాసి రైల్వేలో లోకో పైలెట్ ఉద్యోగం చేస్తున్నా. నవజీవన్‌లోనే చదివిన యువతిని పెళ్లి చేసుకున్నా. ఆమె ఆ సంస్థలోనే ఉద్యోగం చేస్తోంది. నాలాంటి ఎంతో మంది అనాథలకు నవజీవన్ సంస్థ అమ్మలా ప్రేమ పంచుతోంది.

– వినోద్‌కుమార్ లోకో పైలట్, విజయవాడ

అనాథలకు భరోసా



అనాథలు, వీధి బాలలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పి కొత్త జీవితం అందిస్తున్నాం. చదువుపై ఆసక్తి లేని వారికి ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తున్నాం. సంస్థ ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు 56 వేల మంది పిల్లలను రక్షించాం. 32 వేల మందిని సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చాం. ఎయిడ్స్ బాధితులు, వితంతువులకు అండగా నిలుస్తున్నాం. ఆత్మహత్యల నివారణకు కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేశాం. 150 మురికివాడల్లో సేవలు అందిస్తున్నాం.

– ఫాదర్ నీలం రత్నకుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నవజీవన్

అనాథల సేవలో ఆనందం



ఏడేళ్ల వయసులో విజయవాడలో రైలు ఎక్కి కోల్‌కత్తా చేరుకొన్నా. బోగీలను శుభ్రం చేసి, యాచిస్తూ రైళ్లలో తిరిగే వాడిని. కామెర్లతో బాధపడుతూ రైల్వే స్టేషన్‌లో ఉన్న నన్ను నవజీవన్ సంస్థ గుర్తించి ఓపెన్ షెల్టర్‌లో చేర్పించింది. తరువాత స్కూల్‌లో చేర్పించింది. నాలుగో తరగతి చదువుతూ అక్కడి నుంచి పారిపోయాను. మూడు నెలలు ఎక్కడెక్కడో తిరిగాను. సంస్థ నిర్వాహకులు నన్ను మళ్లీ పట్టుకొచ్చారు. నాకు చదువు ఇష్టం లేకపోవడంతో మూడేళ్ల పాటు ఎలక్ట్రీషియన్‌గా శిక్షణ ఇప్పించారు. తరువాత చిన్న కంపెనీల్లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ, ఎంఏ సోషియాలజీ పూర్తిచేసి, కంప్యూటర్ హార్డ్‌వేర్‌లో శిక్షణ పొందాను. ఇప్పుడు నన్ను అక్కున చేర్చుకున్న సంస్థలోనే పని చేస్తున్నా. చిన్నతనంలో నేను పడిన కష్టాలు తెలుసుకాబట్టి అనాథలకు సేవ చేసే ఉద్యోగంలో ఆనందం పొందుతున్నా.

– జొన్నలగడ్డ ప్రసాద్, నవజీవన్ ఏపీ, తెలంగాణ రీజనల్ కో–ఆర్డినేటర్

• ఇది శుభోదయం



విద్యుత్ దీపాల వెలుగుల్లో విజయవాడ వన్‌టౌన్‌లోని సెయింట్ పాల్స్ సెంటినరీ చర్చి

లోక రక్షకుడు ఏసుక్రీస్తుకు స్వాగతం పలుకుతూ చర్చిలు ముస్తాబయ్యాయి. రంగు రంగుల విద్యుత్ దీపాల వెలుగులతో సరికొత్తగా కాంతులీనుతున్నాయి. క్రీస్తు జననాన్ని కళ్లకు కట్టేలా పశువుల పాకల సెట్టింగులు ఆకట్టుకుంటున్నాయి. అర్ధరాత్రి 12 గంటల తరువాత కరుణామయుడి ఆగమనం సందర్భంగా క్రీస్తు విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

రైతుకు మద్దతు ధర కల్పనే లక్ష్యం

- ఇప్పటి వరకు 1.62 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల నుంచి సమర్థంగా ధాన్యం సేకరణకు చర్యలు
- కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా



దావులూరు బాలాజీ మిల్లులో రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కంకిపాడు(పెనమలూరు): రైతులకు మద్దతు ధర కల్పనే లక్ష్యంగా ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియ సమర్థంగా నిర్వహిస్తున్నామని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. మండలంలోని దావులూరు పరిధిలోని బాలాజీ రైస్ మిల్లు, పునాదిపాడు రైతు భరోసా కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. మిల్లు ద్వారా ధాన్యం సేకరణ, బియ్యం ఎగుమతులు, ధాన్యం నిల్వ సంబంధిత రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మిల్లులో తేమశాతం పరిశీలనకు తీసుకుంటున్న చర్యలను స్వయంగా పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని, అండగా నిలవాలని మిల్లు యాజమాన్యానికి సూచించారు. పునాదిపాడు రైతుభరోసా కేంద్రం పరిధిలో సాగు, ధాన్యం సేకరణ వివరాలను వీఏఏ పావని వివరించారు. రికార్డులను, తేమశాతం పరిశీలన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాయని, సొమ్ము పెండింగ్ ఉందని, ఇప్పించాలని రైతులు మునిబోయిన వెంకటేశ్వరరావు, టి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు కోరారు. అనంతరం కలెక్టర్ రంజిత్ బాషా విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆర్‌బీకేలలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 1.62 లక్షల టన్నులు ధాన్యం సేకరణ పూర్తయ్యిందన్నారు. చాలా చోట్ల కుప్పల మీద వరి పంట ఉందన్నారు. ధాన్యం సేకరణలో సమస్యలపై 155251 టోల్‌ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, సివిల్ సప్లయీస్ డీఎం శ్రీధర్, డీఎస్‌ఓ పార్వతి, జిల్లా వ్యవసాయాధికారి మనోహర్‌రావు, ఆర్డీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ టి.వి.సతీష్, అగ్రి బోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, డీఎల్‌పీఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

జాతీయ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నీలో ఇషాన్ సత్తా

విజయవాడ స్పోర్ట్స్: ఐటా టెన్నిస్ జాతీయ ర్యాంకింగ్ టోర్నీలో విజయవాడ క్రీడాకారుడు వై.ఇషాన్ సత్తా చాటాడు. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఏఎస్‌హెచ్ టెన్నిస్ అకాడమీలో జరిగిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించిన ఇషాన్ అండర్–12 సింగిల్స్ విన్నర్, అండర్–14 సింగిల్స్ రన్నర్, డబుల్స్‌లో సోహ్ని (తెలంగాణ)తో కలిసి ఇషాన్ విన్నర్ టైటిళ్లను సొంతం చేసుకున్నాడు. ఇషాన్ విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శిక్షణ తీసుకుంటున్నాడు. జాతీయ పోటీల్లో మూడు ట్రోఫీలు సాధించిన ఇషాన్‌ను టెన్నిస్ కోచ్ శివ రామకృష్ణ అభినందించారు.

రేపు బీఎస్‌ఎన్‌ఎల్ కస్టమర్ మీట్

మధురానగర్(విజయవాడసెంట్రల్): బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 26వ తేదీన టెలిఫోన్ కస్టమర్ మీట్ నిర్వహిస్తున్నామని సబ్ డివిజనల్ ఇంజినీర్ అహ్మద్ ఫిరోజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విజయవాడ అర్బన్ వినియోగదారులు 0866- 2575701, రూరల్ ఈస్ట్ 08672-221600, రూరల్ వెస్ట్ 0866-2492422, అకౌంట్స్ ఆఫీసర్ (రెవెన్యూ) పరిధిలో 0866-2444388, 2444588 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

చరిత్రను తెలుగులోనే బోధించాలి

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో వక్తలు


విజయవాడ కల్చరల్/ మొగల్రాజపురం(విజయవాడతూర్పు): చరిత్రను తెలుగులోనే బోధించాలని, అప్పుడే అది ప్రజలకు చేరుతుందని పలువురు వక్తలు సూచించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం, సిలికానాంధ్ర, సిద్ధార్థ అకాడమీ, ప్రపంచ తెలుగు రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతున్న ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం ముగిశాయి. నందమూరి తారక రామారావు వేదికపై జరిగిన చరిత్ర రంగ ప్రతినిధుల సదస్సుకు చరిత్ర పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి అధ్యక్షత వహించారు. మండలి బుద్ధ ప్రసాద్ అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంతో మంది మహనీయులు తెలుగు వారి చరిత్ర రచనకు తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. డాక్టర్ సీహెచ్.సుందర్, సవరం వెంకటేశ్వరరావు, జి.సురేంద్ర, మొవ్వ శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ సిలార్, చెన్ను గాంధీ చరిత్ర ప్రాముఖ్యతను వివరించారు. సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సునకు నాట్య భారతి సంస్థ కార్యదర్శి భారతి అధ్యక్షత వహించారు. అతిథులుగా అక్కిరాజు సుందర రామకృష్ణ, వడ్డేపల్లి కృష్ణ, నాట్యరుషి సప్పా దుర్గాప్రసాద్ ప్రసంగించారు. నేనే జాణను అంటూ క్షేత్రయ్య పదాలకు సప్పా దుర్గాప్రసాద్ చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. వైజ్ఞానిక రంగ ప్రతినిధుల సదస్సుకు జంపా కృష్ణకిషోర్ అధ్యక్షత వహించగా, కొండా మోహన్, బులుసు సీతారాం, వరప్రసాదరావు, కోగంటి ఉషారాణి, ఎం.సత్యప్రసాద్, లక్ష్మీ రాఘవరావు పాల్గొన్నారు. పి.వి.నరసింహారావు వేదికపై ఉదయం మహిళా ప్రతినిధుల కవి సమ్మేళనంలో 66 మంది, అనంతరం జరిగిన మహాసభల ప్రత్యేక కవి సమ్మేళనంలో 52 మంది కవులు పాల్గొని తమ కవితలను వినిపించారు. 'భాషాభివృద్ధిలో మహిళల పాత్ర' అంశంగా జరిగిన సదస్సుకు బరంపురానికి చెందిన డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి అధ్యక్షత వహించి ప్రసంగించారు. అమ్మభాష తల్లి ఒడి లోనే ప్రారంభమవుతుందన్నారు. మహిళా రచయితలు తమ సాహిత్యం ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావాలని కోరారు. మహిళా ప్రతినిధులు డాక్టర్ ప్రభల జానకి, కొణిదల శోభ, పిల్లి లక్ష్మీతులసి, కావూరి సత్యవతి, చింతా లక్ష్మీసుజాత, డాక్టర్ సగలి సుధారాణి ప్రసంగించారు. 'విదేశాల్లో తెలుగు భాష' అంశంగా జరి గిన సదస్సుకు తానా ప్రపంచ సాహిత్యవేదిక అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. భాషోద్యమ ప్రతినిధుల సభకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆచార్య కొమ్రాజు రవి, అమ్మ నుడి సంపాదకుడు డాక్టర్ సామల రమేష్‌బాబు, డాక్టర్ ఎస్.తులసిరెడ్డి, పరవస్తు చిన్నయసూరి ప్రసంగించారు. మాజీ ఎంపీ పి.మధు, ఏపీ మద్యవిమోచన ప్రచార కమిటీ మాజీ అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, పోలీస్ విశ్రాంత అధికారి వి.వి.లక్ష్మీనారాయణ, ఐపీఎస్ అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావు, సాహితీవేత్తలు నాగులపల్లి భాస్కరరావు, శంకర నారాయణ, సింహ ప్రసాద్, నీలం రాజు దయానంద్, ఆచార్య పరిమి రామనరసింహం పాల్గొన్నారు.



ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఆముక్త మాల్యద నృత్య రూపకం

ఆకట్టుకున్న ఆముక్త మాల్యద నృత్యరూపకం

ప్రముఖ నాట్యాచార్యుడు కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో ఆముక్త మాల్యద (గోదా కల్యాణం) ప్రదర్శించిన నృత్య రూపకం అలరించింది. శ్రీ కృష్ణదేవరాయలు రచించిన విష్ణు చిత్తీయం కథకు రాళ్లబండి కవితా ప్రసాద్ కథా సహకారం అందించారు.



ప్రజలకు మంత్రి జోగి రమేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు

పెడన: రాష్ట్ర ప్రజలకు ఆదివారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శనం చేశాయని, ప్రజలు క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ ఫలాలు 25 సంవత్సరాలు అందుకునే విధంగా జగనన్న ముఖ్యమంత్రిగా కొనసాగాలంటూ అందరూ చర్చిల్లో ప్రార్థనలు చేయాలని మంత్రి జోగి రమేష్ కోరారు.

27న జాబ్‌మేళా

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఉమ్మడి కృష్ణాజిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రయివేటు కంపెనీల్లో ఉద్యోగాలు చూపించేందుకు ఈ నెల 27 వ తేదీ మంగళవారం విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఎన్టీఆర్ జిల్లా అధికారి పి.నరేష్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. కుశలవ హుందాయ్ ప్రయివేటు లిమిటెడ్‌లో సేల్స్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, స్పేర్స్ పికర్స్, సర్వీస్ అడ్వయిజర్, సర్వీస్ టెక్నీషియన్స్, అపోలో ఫార్మసీ లిమిటెడ్‌లో ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, ఫార్మసీ ట్రైనీ జాబ్స్ భర్తీకి ఆయా కంపెనీల ప్రతినిధులు మేళాలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని వివరించారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఎంబీఏ, డి.ఫార్మసీ అర్హత కలిగిన వారు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మంగళవారం ఉదయం 10 గంటల లోగా ఏపీఎస్ఎస్‌డీసీ. ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలు నమోదు చేసుకున్న వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో మంగళవారం జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలని, ఇతర వివరాలకు 97000 92606 నంబర్‌లో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



జాతీయ వినియోగదారుల దినోత్సవ సభలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

భవానీపురం (విజయవాడ పశ్చిమ): వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గతంలో వినియోగదారుడు ఎక్కడ మోసపోతే అక్కడికే వెళ్లి ఫిర్యాదు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేసే వెసులుబాటు వచ్చిందని తెలిపారు.

చట్టంపై అవగాహన అవసరం..

జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ.. వస్తువుల కొనుగోలు విషయంలో సామాన్యులు, దిగువ మధ్య తరగతి ప్రజలు మోసాలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం కల్పించిన వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన ఉంటే ఆ అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఏపీ స్టేట్ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ప్రభుత్వం వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ఏపీ స్టేట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసెల్ కమిషన్ చైర్మన్ జస్టిస్ టి.సునీల్‌చౌదరి మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే వినియోగదారులకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. హక్కుల ఉల్లంఘనలకు పాల్పడే వ్యాపారులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సివిల్ సప్లైస్ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్, లీగల్ మెట్రాలజీ డీజీపీ అండ్ కంట్రోలర్ కేఆర్ఎం కిషోర్‌కుమార్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ ఎం.విజయసునీత, విజయవాడ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కాగిత శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, ఆసరా జాతీయ అధ్యక్షుడు తరుణ్ కాకాని పాల్గొన్నారు

14 నెలల తరువాత వీడిన కేసు మిస్టరీ



కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌హెచ్‌ఓ సతీష్

నందిగామ: పోలీసుల చాకచక్యంతో 14 నెలల తరువాత కేసు మిస్టరీ వీడింది. ఇందుకు సంబంధించిన వివరాలను నందిగామ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సతీష్ శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మండల పరిధిలోని అంబారుపేట గ్రామ శివార్లలో గల అన్నపూర్ణ టింబర్ డిపో సమీపంలో ఓ మహిళ మృతదేహం పూర్తిగా శల్యమైపోయిన స్థితిలో కన్పించింది. 2021 ఆగస్టు 10వ తేదీన ఇది వెలుగు చూడగా, అదే రోజు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహం పూర్తిగా పాడైపోయి ఒంటిపై ఉన్న చిన్నచిన్న ఆధారాలు మాత్రమే పోలీసులకు లభ్యమయ్యాయి. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు జరిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసుల వివరాలను సేకరించి, ఒక్కో కేసుకు సంబంధించి మృతుల కుటుంబసభ్యులు, బంధుమిత్రులను విచారించారు. ఈ క్రమంలో విజయవాడలోని చిట్టి నగర్‌కు చెందిన తన్గిల్కర్ రేఖ కూడా కన్పించడం లేదని తెలుసుకున్న పోలీసులు కుటుంబసభ్యులను కలిసి తమ వద్ద ఉన్న ఆధారాలు చూపారు. వారు వాటిని గుర్తించి అవి రేఖవేనని తేల్చారు. మృతురాలి వివరాలు లభ్యం కావడంతో నిందితుల కోసం వేటను ముమ్మరం చేసిన పోలీసులు ఎట్టకేలకు విజయవాడలోని కేదారేశ్వరరావు పేటకు చెందిన ఉయ్యాల నాగ తిరుపతిరావును నిందితుడిగా గుర్తించారు. తీవ్రంగా గాలించి, అదుపులోకి తీసుకొని విచారించగా, అసలు వాస్తవం వెలుగు చూసింది. నిందితుడు నాగతిరుపతిరావు, రేఖ సహజీవనం చేస్తున్న క్రమంలో విజయవాడ నుంచి ఆమెను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని నందిగామ వైపు అతి వేగంగా వస్తుండగా, రోడ్డు పక్కన ఉన్న రాయిని ఢీకొని వాహనం పల్టీ కొట్టింది. దీంతో రేఖ కింద పడిపోయి సంఘటన స్థలంలోనే మృతి చెందింది. విషయం వెలుగులోకి వస్తుందన్న భయంతో మృతదేహాన్ని ఎవరికీ తెలియకుండా రోడ్డు పక్కన పూడ్చి పెట్టాడు. నిందితుడి నుంచి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసుకొని కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. సమావేశంలో ఎస్ఐలు పండు దొర, సురేష్ పాల్గొన్నారు.

పోలవరం కాలువలో పడి యువకుడు దుర్మరణం

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లి వద్ద పోలవరం కుడి ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తూ పడి ఓ యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్లితే.. మండలంలోని మల్లవల్లి గ్రామానికి చెందిన చింతా ప్రసాద్ (27) వీరవల్లి సమీపంలోని ఓ ఫార్మా కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మార్గమధ్యంలోని పోలవరం కుడి ప్రధాన కాలువ గట్టు వద్దకు మూత్ర విసర్జన నిమిత్తం వెళ్లిన చింతా ప్రసాద్ ప్రమాదవశాత్తూ కాలువలోకి జారి పడిపోయాడు. దీన్ని గుర్తించిన తోటి కార్మికులు, స్థానికులు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రసాద్ నీటిలో మునిగిపోయాడు. వీరవల్లి పోలీసులకు సమాచారం అందించటంతో ఎస్ఐ సుబ్రహ్మణ్యం హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకున్నారు. కాలువలో పడిన చింతా ప్రసాద్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు రెండు గంటల తర్వాత ప్రసాద్ మృతదేహం పోలీసులకు చిక్కింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


రాపాక మారయ్య(ఫైల్)

కృత్తివెన్ను: కృత్తివెన్నులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. కృత్తివెన్ను ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అడ్డపర్రకు చెందిన రాపాక మారయ్య (50) కృత్తివెన్ను ప్రధాన సెంటరులో 216 జాతీయ రహదారిపై ఆగిఉన్న మరో బైక్‌ను ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

కృష్ణానది ఒడ్డున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కృష్ణానది ఒడ్డున పున్నమిఘాట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మృతుని వయస్సు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుంది. నలుపు రంగు నైట్‌ప్యాంట్, తెలుపు షర్ట్ ధరించి ఉన్నాడు. కుడిచేతిపై శివుడి బొమ్మ, చిన్ను అని డిజైన్ వేసి ఉంది. ఎడమ చేతిపై గిటార్ టాటూ స్టార్స్ సింబల్స్, జీసస్ అని రాసి ఉందని పోలీసులు తెలిపారు. సచివాలయ వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు.

విమానాశ్రయంలో ప్రారంభమైన కోవిడ్ పరీక్షలు


ప్రయాణికులకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

విమానాశ్రయం(గన్నవరం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం)లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు కోవిడ్ ప్రొటోకాల్ నిబంధనలు అమలు చేయడం ప్రారంభించారు. దేశంలో కోవిడ్ కొత్త వేరియంట్ బీఎఫ్–7 కేసులు నమోదవుతున్న దృష్ట్యా ఎయిర్‌పోర్ట్, వైద్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. షార్జా నుంచి శనివారం సాయంత్రం వచ్చిన 140 మంది ప్రయాణికుల వివరాలను కోవిడ్ నిబంధనల ప్రకారం అధికారులు నమోదు చేసుకున్నారు. అనంతరం ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ప్రయాణికుల్లో ర్యాండమ్‌గా 2 శాతం చొప్పున నలుగురికి ఆర్టీపీసీఆర్ టెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎం.లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రయాణికులకు కోవిడ్ ప్రొటోకాల్ నిబంధనలను వర్తింపజేయనున్నట్లు చెప్పారు. మాస్కుల వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు థర్మల్ స్క్రీనింగ్, ర్యాండమ్‌గా ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లు చేస్తున్నట్లు తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులందరి వివరాలు నమోదు చేయడంతో పాటు ర్యాండమ్‌గా కోవిడ్ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో కోవిడ్ వచ్చినట్లు నిర్ధారణ అయితే సదరు ప్రయాణికులను క్వారంటైన్‌కు తరలించడంతో పాటు ఆ విమానంలో వచ్చిన మిగిలిన ప్రయాణికులందరూ పరీక్షలు చేయించు కోవా లని సమాచారం ఇవ్వనున్నట్లు చెప్పారు. థర్మల్ స్క్రీనింగ్, ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం అవసరమైన సిబ్బందిని ఎయిర్‌పోర్ట్‌లో నియమించినట్లు తెలిపారు.

జూడో రాష్ట్ర జట్ల ఎంపిక


జూడో రాష్ట్ర జట్లు

విజయవాడ స్పోర్ట్స్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్), జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(జెఎఫ్ఐ) నిర్వహించే జాతీయ స్త్రీ, పురుషుల జూడో జట్ల ఎంపిక పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర జట్లను ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ చైర్మన్ నామిశెట్టి వెంకట్ తెలిపారు. ఒక్కో వయసు కేటగిరీ నుంచి ఇద్దరు క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. జాతీయ జట్టులో స్థానం సాధించిన క్రీడాకారులు ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పాల్గొంటారని చెప్పారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన ఎం.రవీంద్ర, డి.తరుణ్, జె.తేజకుమార్, ఆర్.నరసింహనాయక్, టి.అరుణ్‌కుమార్, జె.విష్ణు, సి.దినేష్, కె.తిరుమల, డి.ఉదయ్‌కిరణ్, ఎం.గోవర్ధన్, ఎ.సంతోష్, ఎస్.సుధీర్, ఎస్.యశ్వంత్, పి.అలేఖ్య, టి.వర్షిణి, పి.పార్వతి, జె.ప్రవల్లిక, ఎం.వైష్ణవి, వై.శ్రీనిత్య, కె.గంగోదరి, టి.జగదీశ్వరి, ఎస్.పూజితభాయ్, జె.నీలిమ, టి.గంగోత్రి, ఎస్.రేష్మ, కె.అలేఖ్య, ఆర్.కోటేశ్వరిని రాష్ట్ర జట్లకు ఎంపిక చేశామన్నారు. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయ జట్ల ఎంపిక పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

క్రేన్ ఢీకొని వాచ్‌మన్ మృతి

పెనమలూరు: కానూరు ఆటోనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ గ్రామానికి చెందిన షేక్ వలిసాహెబ్ ఆటోనగర్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అతను శుక్రవారం రాత్రి ఆటోనగర్‌లో సైకిల్‌పై వెళుతుండగా అతనిని క్రేన్ ఢీ కొట్టింది.ఈ ఘటనలో గాయపడిన అతను మృతి చెందాడు. మృతుడి భార్య షాకీనాబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

CMA FOUNDATION
CLASSES COMMENCE 26-12-2022
MODERN ACADEMY
MOGHALRAJPURAM, VJA. Cell : 94401 90494

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on 29-12-2022 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

సాక్షి Smart Economic Display
MODULO CERAMICS MANUFACTURERS OF DESIGNER WALL TILES
98489 10852



సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR SALE
■ Hyundai EIANT RA 2000 CC Pertrol, Top End, Blue CKD - 2019 Auto gear, BS6, Dr. Owned, VJA, Very Good Condition. New Tyres & Battery ✆ 9848 111 833

EDUCATION
■ శ్రీనివాస బిస్సెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
■ దివ్యాంగులకు & పేదవారికి సమర్థనం ట్రస్ట్ నందు ఉచిత వసతి, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, BPO స్కిల్స్ నందు శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 63648 67800, 0863-23 45456

HOME TUITIONS
■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA ✆ 92900 05677, 74165 35749

FREE TRAINING
■ మరుపైన పేద అమ్మాయిలకు ట్రైనింగ్ సంస్థచే Hyd, కూకట్‌పల్లిలో HR కమ్యూనికేషన్, మీడియా, కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో ఫ్రీ-ప్రాక్టికల్, ట్రైనింగ్ + ఉచిత వసతి + ఫ్రీ సర్టిఫికెట్ + ఫ్రీ జాబ్ ప్లేస్ మెంట్స్ ఇవ్వబడును. Age: 18-25 Q: ఇంటర్, డిగ్రీ, పి.జి, మంచి భవిష్యత్తు, క్రొత్త బ్యాచ్ ప్రారంభం: 9032944447

REAL ESTATE
■ గన్నవరంలో ఇళ్ళు, స్థలములు కొనాలన్నా అమ్మాలన్నా & మర్లపాలెం రోడ్డులో 14 సెంట్లు, చింతలపేటలో 8 సెంట్లు & 6 సెంట్లలో బిల్డింగ్ & 2 BHK అపార్ట్‌మెంట్ అమ్మకం. 94405 77206
■ తాడేపల్లి వారధి 2 & 3BHK సేల్, మైలవరం చ॥గ॥ 3200/-, 3800/-, 4000/-, కనిగిరి 532 చ॥గ॥ 2,99,000/- మాత్రమే స్పాట్ రి॥ వాయిదాలు కలవు. 90327 20320

COMMERCIAL SPACE FOR SALE
■ చింతలపూడి- గంటావారిబిధిలో 40 అ॥ రోడ్డుకు ఆనుకొని L బిట్ 2266 గ॥ల్లో పూర్తిస్థాయి షెడ్డు, ఫ్లోరింగ్, 35HP కరెంట్ వసతులు గలది అమ్మబడును. సంప్ర॥ 91338 33801, 98684 27200

FLAT FOR SALE
■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413
■ బందర్‌రోడ్డు, ధనేకుల కళ్యాణ మండపం ఎదురు, పప్పులమిల్లు రోడ్డు, శ్రీనివాస కళ్యాణ మండపం ప్రక్కన శ్రీ సాయి రెసిడెన్సీ నందు 2 BR, 1027 Sft. A2 ఫ్లాటు అమ్మకం. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో ✆ 98863 01463, 91088 17853
■ కానూరు మరియు మురళీనగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్న ఇండిపెండెంట్ హౌస్ మరియు గ్రూప్ హౌస్ న్యూ 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలవు. ✆ 70750 17255
■ సత్యనారాయణ పురం బాబూరావు మేడ దగ్గర ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK ఫ్లాట్స్, నందమూరి నగర్ దుర్గిజి ఎన్క్లేవ్‌లో 2 BHK, మారుతీనగర్‌లో 4 BHK, రామకృష్ణాపురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. పైపులరోడ్డు 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం. ✆ 94403 20398, 93943 24991, 92945 61111
■ పడమట దర్శిపేట, మర్రిచెట్టు దగ్గర కొదాలి ఎస్టేట్స్ అచ్యుత కుమారి రెసిడెన్సీ డో.నెం. 67-9-7/1, నందు న్యూ 2 B/R ఫ్లాట్స్ 894 sft, 911 sft అమ్మకానికి కలవు. ✆ 94943 98368
■ విజయవాడ, పాయకాపురం, వాంబే కాలనీ రోడ్, పైపులరోడ్ జంక్షన్ దగ్గర న్యూ 2 B/R ఫ్లాట్స్ లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. 2 ఫ్లాట్స్ మాత్రమే కలవు. ✆ 94910 01333
■ యనమలకుదురు, శివాలయం దగ్గర, కరకట్ట రోడ్డు నుండి 3వ న్యూ ఇండివిడ్యువల్ బిల్డింగ్ 2 BHK 30 లక్షలు, భగత్‌సింగ్ నగర్, 9వ లైన్‌లో న్యూ 1 BHK 17ల. అమ్మకం. ✆ 98665 28979
■ 1775 Sft 3 BHK కారు పార్కింగ్, వెస్ట్‌ఫేస్, గురునానక్ కాలనీ, డాన్‌బోస్కో స్కూల్ ప్రక్క వీధిలో చెర్రి అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్ నెం. 301 అమ్మకం. సంప్ర: ✆ 96664 56799
■ Benz Circle : Resi / Commercial, E/F, 3 BHK (1800 Sft.) Flat Sale with all amenities in Sithara Tower's. Prime Area. Ready to Occupy. ✆ 99633 23333
■ విజయవాడ, అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట, 6వ లైను, పద్మావతి నిలయం నందు 2BHK ఫ్లాట్ అమ్మకము ✆ 8985457273

www.sakshi.com

HOUSE FOR SALE
■ విజయవాడ, సింగ్‌నగర్, దాబా కొట్లు సెంటర్‌లో 500 చ॥అ॥ ఇల్లు (గ్రౌండ్ ఫ్లోర్) 1 BHK అమ్మకమునకు కలదు. రేటు: 13,75,000/- మాత్రమే. ✆ 92913 23563.
■ పులిపాకలో 12.5 సెంట్లు మరియు 5 సెంట్లు ఉచితం. నెలకు 50 వేలు రెంటు వచ్చు బిల్డింగ్ + షెడ్‌లు అమ్మకానికి కలవు. ✆ 90148 02639, 85238 99999
■ VJA కంకిపాడు బైపాస్ వద్ద గేటెడ్ కమ్యూనిటీలో E/F 183 గ॥ 1200 Sft. 60L. W/F 1100 S.Ft. 55L. ఓపెన్ ప్లాట్ గ॥ 15999/- తాడిగడపలో G+1, 75L నుండి ✆ 95427 56666

BUILDING FOR SALE
■ NTR జిల్లా, VJA, పటమట, రామలింగేశ్వర నగర్, D.No. 61-12/4-20 చ॥గ॥ 141 లు, 3rd ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ఉత్తరం ముఖం, ఓనర్స్ ✆ 96662 04071, 98852 74258
■ పటమట, బందర్‌రోడ్ దగ్గరలో 3.50 లక్షల రెంటు వచ్చు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 830 గజాల బిల్డింగ్ + షెడ్ అమ్మకం ✆ 94918 91713, 81429 29999

LAND FOR SALE
■ N.T.R. జిల్లా నందిగామ హైవేకి 8 కి.మీ దూరంలో కోనాయ్యపాలెం గ్రామం నందు 4 ఎకరాల మెట్ట భూమి అమ్మకం. సంప్ర: 9885884213, 7675950509

PLOT FOR SALE
■ కంకిపాడులో బస్టాండు దగ్గర బందర్‌రోడ్ ఆనుకొని ఇళ్ళమధ్య 30 అడుగుల రోడ్‌తో 3 సెంట్ల ప్లాట్లు కలవు. కంకిపాడు బందర్‌రోడ్ & బైపాస్ రోడ్ మధ్యభాగంలో రెండురోడ్లముక్కు St. Marr-ies School ఎదురుగా గల 1 ఎకరం 75 సెంట్ల భూమి అమ్మకానికి కలదు. ✆ 98484 60546
■ విజయవాడ, మాచవరం SRR కాలేజ్ దగ్గర ఏలూరు రోడ్డులో 165 చ॥గ॥ పడమర ఫేస్ స్థలం అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 98499 77702
■ VJA, పోరంకి-నిడమానూరు రోడ్డు, నారాయణ కాలేజ్ & M కన్వెన్షన్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98484 66338.
■ పేదన్న పెద్దకంపెనీలో ఇబ్రహీంపట్నం కొండపల్లి రోడ్ ములపాడు సి.ఆర్.డి.ఎ. చ॥గ॥ 4500/- మరియు ఉయ్యూరులో ప్లాట్ & వాయిదాల పద్ధతిలో సంప్ర: 7702927345, 9493859242
■ VJA, మంగళగిరి, కంచికచర్ల, గన్నవరం, బందర్‌రోడ్, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. CRDA, DTCP శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1900/- నుండి 17,500/-. ఫామ్‌హౌసెస్, ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. ✆ 96763 50822
■ చ॥గ॥ 6,500 మాత్రమే. ఇబ్రహీంపట్నంకు దగ్గరలో తక్షణమే ఇండ్ల నిర్మాణానికి అనువైన స్థలము. ✆ 70950 40163
■ మంగళగిరి తాడేపల్లి కార్పోరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామం నందు KL యూనివర్సిటీ దగ్గరలో తూర్పు ఫేసింగ్ గల 278 చ॥గ॥ గ్రామ మధ్యలో స్థలం అమ్మబడును. సంప్ర॥9490572990
■ విజయవాడ దగ్గర (ముస్తాబాద) లో 5 సెంట్లు/250 గజాల ఇంటి స్థలం అమ్మకానికి కలదు. ఫోన్: 7702265446

BUILDING CONSTRUCTION
■ మీ భవనాలను మేం నిర్మిస్తాం. పూర్తి నాణ్యతతో, అన్ని వసతులతో నిర్మిస్తాం. 2/3 బెడ్ రూం హౌస్ : రూ. 24-30 లక్షలు / 4 బెడ్ రూం డూప్లెక్స్ : రూ. 30-35 లక్షలు. హర్ష ఇంజనీర్స్ & బిల్డర్స్. ఫోన్ : 98481 26428, 83281 00912

TO-LET
■ మచిలీపట్నం, పాత హౌసింగ్‌బోర్డు సాయిబాబా గుడి ప్రక్కన అన్ని వసతులతో కూడిన 2 BHK ఇల్లు అద్దెకు కలదు. సంప్ర : ✆ 92474 16383
■ VJA, లబ్బీపేట, నందమూరి రోడ్డు, బృందావన్ కాలనీలో 4BHK / 3BHK గ్రౌండ్ & 2nd ఫ్లోర్స్‌లో డూప్లెక్స్ హౌస్ రెసిడెన్షియల్ / కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 90008 33366.
■ 1500 S.Ft. Ground Floor with Car parking, Opp. All India Radio, M.G. Road, For Office, Godowns etc, ✆ 77990 44455, 92480 44456
■ 1st Floor, 2 B/R Independent House for Rent. 24 Hrs. Water, Power Supply & Separate. 3rd Road, Teachers Colony, Tadigadapa. Owner. Cont ✆ 92905 16358

LEASE
■ విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిలో మంగళగిరి DGP ఆఫీసు ఎదురు సర్వీస్ రోడ్‌లో హ్యాపీ రిసార్ట్స్ దగ్గర, సర్వీస్ రోడ్‌ను ఆనుకొని 20,000 చ.అ. కమర్షియల్ ప్రిమిసెస్ లీజుకు ఇవ్వబడును. 98489 18203

TO-LET COMMERCIAL
■ మెయిన్ రోడ్ ఫేసింగ్‌తో, సింగ్‌నగర్, VJAలో 1920 S.ft., 1st & 2nd ఫ్లోర్స్ N/E బిట్ అద్దెకు ఇవ్వబడును. ఫైనాన్స్ కంపెనీస్, బ్యాంక్, గోల్డ్ లోన్స్ ఆఫీసులకు అనుకూలం ✆ 98492 91570
■ VJA/గొల్లపూడి,ఆంధ్రాహాస్పిటల్‌వద్ద సందులో G+3 బిల్డింగ్ 10000sft & పప్పుల బజార్ రోడ్‌లో 1500sft షాప్, కమర్షియల్ పర్పస్‌కి అద్దెకు కలదు. 9440052489, 9441753656
■ విజయవాడ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సర్వీస్ రోడ్డులో 1600 అ॥ 2వ ఫ్లోర్ ఆఫీస్ / కమర్షియల్ కొరకు అద్దెకు కలదు. సంప్ర: ✆ 78610 34433, 83700 34433
■ Vijayawada : Shops @ 300 S.ft. Opp. D.V. Manor, Bandar Road, & 3150 S.Ft. with Compound wall in Payakapuram, Singh nagar ✆ 94927 27922, 95427 55855

SERVICES

BUSINESS OFFER
■ Invest in Commercial Properties in Kapil with Minimum Investment of 24 Lakhs & Get Rent 18,000/-PM. Krishna 6300883718 / 7288887505.
■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038
■ WE ARE READY TO INVEST Big Projects All Over India Contact: +91 86109 36362 / +91 77082 15904

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

హస్త సాముద్రికము
■ హస్త సాముద్రికము(హ్యాండ్‌రీడింగ్) ప్రశ్నాజాతకము- గృహవాస్తు నాకు సాధ్యమైనంత వరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు, సిద్ధాంతి, చినరావూరుపార్కు వద్ద, తెనాలి. 94414 52404

INSURANCE
■ LIC Fixed Deposit Guranteed Pension & Maturity & 100 Years 8% Money Back. T.Gupta ✆ 99858 99774

మెగా హోమ్ లోన్/మార్ట్‌గేజ్ లోన్స్ మేళా! లోన్స్ ఇవ్వబడును
93473 54314, 63023 38256
BHARAT BANK

వధువు కావలెను
■ కమ్మ, 1994, బి.కామ్, 10 ఎకరాలు, నెలకు 1 లక్షకు పైన ఆదాయం కలిగిన అబ్బాయికి డిగ్రీ చదివిన కాస్ట్ నో బార్ అమ్మాయి కావలెను. అర్జంట్. ✆ 88977 15854.

TOURS & TRAVELS
■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357

WANTED
■ Urgent Wanted Exeperinced Maths Teachers for 6th to 10th Class & Primary Class Teachers (English Medium). ✆ 9701553433
■ హాస్పిటల్ ఆయాలు కావలెను. ఉచిత నివాస వసతి కలదు. బాలాజీ E.N.T. హాస్పిటల్, నరసింహారావు నాయుడు వీధి, సూర్యారావుపేట, VJA-2 ✆ 8331852719. ఇంటర్వ్యూ: 10am-1pm.
■ Required; Good looking female below 30yrs To Work as Assistant Manager in Plastic Industry, Autonagar, Vijayawada. Contact 7093929211
■ ప్రముఖ Endocare Hospital నందు ICU లో పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సులు కావలెను. Exp.: 2-3 yrs, Qual : B.Sc. నర్సింగ్ ✆ 90146 88184
■ విజయవాడ, గురునానక్ నగర్ ప్రముఖ ఫార్మసీ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన ఫార్మసిస్ట్/ ఫార్మ ఎయిడ్ కావలెను. సంప్ర : ✆ 80069 17468, 98853 24561
■ రిలయన్స్ సంస్థ నందు పనిచేయుటకు ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్స్ & ఎలక్ట్రీషియన్స్ Q : ITI/Diploma / EEE మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Sal +PF+ESI కలవు.✆9346775592, 9666635187
■ Required Experiences Collection Agents & Telecallers for Vijayawada & Tenali location. Contact: 95428 19947, 91003 18549
■ పూజిత జాబ్ కన్సల్టెన్సీ: Any Jobs & Any Qly. సెక్యూరిటీ, టెలికా., రిసెప్షనిస్ట్, హెల్పర్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్, మా.ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98668 96601, 89788 56384
■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
■ స్త్రీ/పు కుక్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్స్ డిగ్రీ వారు కావలెను. రోహిణి హైదరాబాద్‌లో అనారోగ్యంగా ఉన్న వృద్ధికి పనిచేసే ఆడమనిషి కావలెను. ✆ 94401 57931, 94904 16355
■ Job: Quality Civil Engineer Education: BTech 2 to 5 years of experience in the construction of Apartments. Send resume to: cmrtccpl@gmail.com ✆ 7416196196.
■ బిగ్ బాస్కెట్, గంగూరు, విజయవాడ నందు పిక్కర్స్ & ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. Qul: 10th Pass, Sal: 10,792/- (26 రోజులకు) సంప్ర: ✆ 95339 13400, 80086 08995
■ Govt. ఆమోదించిన ప్ర.ఐ. కంపెనీలో P/F టైమ్ వర్క్‌చేయుటకు యువతీ,యువకులు 50మంది కావలెను. P/T:10K, F/T: 20K ఆదాయం. 19 సం. నిండినవారు అర్హులు. వర్క్‌ఫ్రమ్‌హోంకి 91545 13006
■ సెక్యూరిటీ గార్డ్స్ : కంకిపాడు, బందర్ రోడ్డు & ఏలూరులలో పనిచేయుటకు కావలెను. జీతం : 12,000/- సం ప్ర : ✆ 92471 19881, 81423 54461
■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729891156, 9848005286
■ Wanted Senior & Junior Faculty for IIT / NEET for all Subjects. Interview: 27th Dec., Venue: Andhra Loyola College, VJA. ✆ 85002 18036
■ అమ్మ ఓల్డేజ్ హోమ్ & హోమ్‌కేర్ నర్సింగ్ సర్వీసెస్:వృద్ధులకు, పేషెంట్లను వారి ఇంటివద్దనే ఉంటూ పనిచేయుటకునర్సులు& ఆయాలు M/F కావలెను.VJA.✆87907 87555, 73068 99899
■ విజయవాడలో కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి ప్రాజెక్ట్ మేనేజర్ మరియు ఫార్మాలో పని చేయుటకు అసిస్టెంట్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 98666 62857
■ IOCL పెట్రోల్‌బంక్ నందు 8 గం॥/12 గం॥ పని చేయుటకు సేల్స్ పర్సన్స్ కావలెను. పైలెట్ సర్వీసు స్టేషన్, MG Road, G.Pet, VJA-2✆ 94412 49912, 92463 75420
■ కోనికా మినాల్టా ఫోటో కాపీయర్ & ప్రింటర్స్ ఆథరైజ్డ్ డీలర్స్ సేల్స్ & సర్వీస్ సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్ (F), సేల్స్ & సర్వీస్ కో-ఆర్డినేటర్స్ (F), టెక్నీషియన్స్ (M) కావలెను. శ్రీరామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ ప్రై.లి. # 8-250, రామయ్యతోట బస్టాప్, బందరు రోడ్డు, విజయవాడ. ✆ 93464 99456, 94408 93357
■ విజయవాడలో మా ఆఫీసులో పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. జీతం : 8000/- Cont : ✆ : 63052 24028
■ క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా అతి తక్కువ రూ. 1/- వడ్డీతో సెకండ్ హ్యాండ్ 2 వీలర్స్‌పై ఫైనాన్స్ సౌకర్యం. 25-12-2022 నుండి 01-01-2023 వరకు కలదు. ప్రియాంక ఫైనాన్స్, కోదండరామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ ✆ 98488 39877
■ VJA, గవర్నర్‌పేట, నవరంగ్ థియేటర్ దగ్గర, శ్రీ సారథి ఆటో మొబైల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల బైక్ మెకానిక్స్ & బైక్ ఎలక్ట్రీషియన్స్ కావలెను. ✆ 95507 91946, 92 92 00 97 73
■ ప.గో.జిల్లా, భీమవరంలో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్స్ (జీ॥ 10 నుండి 12 వేలు భోజనం + వసతి) కెప్టెన్స్ (జీ॥15 వేలు భోజనం + వసతి) బిర్యానీ మాస్టర్, తందూరి మాస్టర్ కావలెను. 99511 27082, 99515 58559
■ Varun Decor, Vijayawada wants Line Sales Persons required for Laminates, Sun Glass, Plywood. ✆ 9032325957
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586
■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు ఏజెంట్స్‌గా కావలెను. 9034974058
■ Wanted Experienced Godown Incharge for Medical Agencies. Srinivasa Drugs Bhavanipuram Contact : 8712726766
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను, ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr. Q. 5th- డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd ఫోన్ : 7995365999

www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ దినపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
ఎన్టీఆర్ జిల్లా : 9912225442
కృష్ణాజిల్లా : 9951802885

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ 1టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్ గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, బిసెంట్‌రోడ్, సూర్యారావుపేట 9505507329
విజయవాడ ఈస్ట్ కృష్ణలంక, మొగల్రాజపురం గుణదల, బెంజిసర్కిల్, ఆటోనగర్, పెనమలూరు, YSR తాడిగడప మున్సిపాలిటీ 7995092113
ఉయ్యూరు, కంకిపాడు 9010577706
గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా నాలుగు లైన్లు రూ. 600/- ప్రతి అదనపు లైను రూ. 150/- + 5% GST
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
పద్మ, ఆర్కేడ్ బిల్డింగ్, రుక్మిణి రెసిడెన్సీరోడ్, మొబైల్‌ఫోన్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.

క్లుప్తంగా

సర్వమానవాళి రక్షణార్థమే మానవ రూపంలో ఏసుక్రీస్తు


దేవినేని అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు): లోక రక్షకుడైన ఏసుక్రీస్తు సర్వమానవాళి రక్షణార్థమై ఈ లోకానికి మానవ రూపంలో వచ్చాడని వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగర ప్రజలకు శుభాకాంక్షలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని, సహోదరప్రేమ, దీర్ఘశాంతం వంటి లక్షణాలు క్రీస్తు ద్వారా నేర్చుకోవాలన్నారు.

క్రికెట్‌లో ఎస్తేర్ ప్రతిభ



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకూ జరిగిన కృష్ణాజిల్లా 66వ స్కూల్ ఫెడరేషన్ ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ చాంపియన్ షిప్(అండర్ 17) పోటీల్లో విజేతగా నిలిచిన జట్టులో తమ విద్యార్థిని ఏ ఎస్తేర్ రాణి సభ్యురాలిగా ఉన్నట్లు శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ పేర్కొన్నారు. ప్రతిభలో మొదటి స్థానంలో నిలిచిన జట్టులో తమ విద్యార్థిని ఉండటంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెకు శనివారం అభినందనలు తెలిపారు.

హక్కులపై అవగాహన ఉండాలి

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని న్యాయవాది సీహెచ్ రాధాకుమారి పేర్కొన్నారు. స్థానిక రావిచెట్టు సెంటర్‌లోని జనశిక్షణ సంస్థాన్ ఆవరణలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులపై శనివారం సదస్సు జరిగింది. రాధాకుమారి అతిథిగా హాజరై మాట్లాడారు. లోపభూయిష్ట వస్తువుల అమ్మకం, అన్యాయమైన వ్యాపారం, మోసం, సేవల్లో లోపం వంటి వాటి వాటి నుంచి రక్షణ పొందేందుకు వినియోగదారులకు హక్కులు ఉన్నాయని చెప్పారు. హక్కులపై అవగాహన ఉంటే నష్టపోయిన సమయంలో వినియోగదారులు పరిహారం పొందవచ్చన్నారు. వినియోగదారుడికి రక్షణ పొందే హక్కు, ఉత్పత్తులను ఎంపిక చేసుకునే హక్కు, నష్టపోయిన సమయంలో వారి వాదన వినిపించే హక్కు, మార్కెట్‌లో ఉన్న ఉత్పత్తుల గురించి పూర్తి సమాచారం తెలుసుకునే హక్కు, ప్రాథమిక అవసరాలు పొందే హక్కు ఉన్నాయని పేర్కొన్నారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసి నష్టపోతే సరైన పత్రాలతో వినియోగదారుల ఫోరానికి ఫిర్యాదు చేసి, న్యాయం పొందవచ్చని తెలిపారు. జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ పాల్గొన్నారు.

ప్రధాన చర్చిల వద్ద పోలీసు బందోబస్తు

ఆటోనగర్(విజయవాడతూర్పు): ఆనందోత్సవాల మధ్య క్రైస్తవులు ప్రశాంతంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని విజయవాడ సెంట్రల్ జోన్ ఏసీపీ ఖాదర్‌బాషా పేర్కొన్నారు. జోన్ పరిధిలోని పలు ప్రధాన చర్చిల్లో 100 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రధానంగా గుణదల మేరి మాత, ఆటోనగర్ వంద అడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్ పాటు డొంకరోడ్డు లోని బెయేర్షెబా తదితర చర్చీల్లో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

అసైన్డ్ కమిటీని ఉపసంహరించుకోవాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రభుత్వం అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయాలా వద్దా అని విచారించేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేసిన అసైన్డ్ కమిటీని ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కోరారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం ఉపాధ్యక్షుడు శివనాగమణి ఆధ్వర్యంలో శనివారం అసైన్డ్ కమిటీని రద్దు చేయాలని కోరుతూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య, సామాజిక ఉద్యమకారుడు వినయ్‌కుమార్, అఖిలభారత కిసాన్ మహాసభఖ కార్యదర్శి హరినాథ్ పాల్గొన్నారు.

వంగవీటి మోహన్‌రంగా స్మృతివనం ఏర్పాటు చేయాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వంగవీటి మోహన్‌రంగా అంత్యక్రియలు జరిగిన కృష్ణానది ఒడ్డున ఆయన పేరిట స్మృతివనం ఏర్పాటు చేయాలని కాపు జేఏసీ నాయకులు భారీ నీటి పారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబును కోరారు. ఈ మేరకు జేఏసీ నాయకులు క్యాంప్ కార్యాలయములో శనివారం అంబటి రాంబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. వంగవీటి మోహన్‌రంగా అంత్యక్రియలు జరిగిన ప్రదేశంలో స్మృతివనం ఏర్పాటుకు ఒక ఎకరం స్థలం కేటాయించాలని జేఏసీ నేతలు అంబటిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని బీసీ నాయకులు కొలనుకొండ శివాజీ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాపు జేఏసీ కన్వీనర్ కొప్పుల వెంకట్, కాపు నాయకులు బాడిత శంకర్, అల్లం పూర్ణ, తోట శ్రీను ఉన్నారు.

సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం జగన్

వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్


సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేసి సమస్యలు తెలుసుకుంటున్న దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడ తూర్పు): పేదల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట, 17వ డివిజన్‌లో 80వ వార్డు సచివాలయం పరిధిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి రోడ్డు, విజయ్ పబ్లిక్ స్కూల్ రోడ్డులలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పథకాల అమలులో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్నామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా వచ్చే నెల నుంచి పెన్షన్ పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అయితే టీడీపీ నాయకులు పచ్చ మీడియా ద్వారా పెన్షన్లు తొలగింపు అని అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గు చేటన్నారు. టీడీపీ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి రోడ్లు, డ్రెయినేజీలను అభివృద్ధి చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ డ్రామాలు, బూటకపు షోలతో ఇన్ని రోజులు ప్రజలను మభ్యపెట్టి గెలిచారన్నారు. అనంతరం సినీ నటుడు కైకాల సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు డబ్బుకొట్టు వెంకటేశ్వరరావు, దామోదర్, గీతాకుమారి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల నష్టపరిహారం

ఇటీవల ప్రమాదవశాత్తు కృష్ణానదిలో మునిగి మృత్యువాత పడిన ఐదుగురు విద్యార్థుల కుటుంబాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.3లక్షల నష్టపరిహారం ప్రకటించారని దేవినేని అవినాష్ తెలిపారు. ప్రమాదం ఘటన గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తక్షణమే రూ.3లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించి మంచి మనస్సును చాటుకున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా బాధిత కుటుంబాలకు పరిహారం నగదు అందజేస్తామన్నారు.

గుర్తుకొస్తున్నాయి..!


విశ్రాంత ప్రిన్సిపాల్స్‌ను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థుల సంఘ నేతలు

కేబీఎన్‌లో సందడి చేసిన పూర్వ విద్యార్థులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): 'ఏమిట్రా అప్పుడే ముసలోడివి అయిపోయావు..' అంటూ తన స్నేహితుడిపై చలోక్తి వేస్తే 'నేను సరే నీకు మొత్తం జుట్టు ఊడిపోయింది కదరా..' అంటూ స్నేహితుడికి కౌంటర్ వేస్తూ పూర్వ విద్యార్థులు సందడి చేశారు. నగరంలోని కేబీఎన్ కళాశాలలో శనివారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వందల మంది విద్యార్థులు పాల్గొని తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

ప్రతి ఏటా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రతి ఏటా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించాం. డిసెంబర్ 24వ తేదీన తప్పనిసరిగా పూర్వ విద్యార్థులు కలుసుకోవాలని నిర్ణయించుకున్నాం. ఇంతమంది సుదూర ప్రాంతాల నుంచి తరలిరావడం చాలా ఆనందాన్ని కలిగించింది. ఈ బంధాన్ని మరింత పటిష్టం చేసి మున్ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించాం.

– డీపీ రామకృష్ణ, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు

చాలా మంది న్యాయవాదులు వచ్చారు



కేబీఎన్ కళాశాల నుంచి చాలా మంది న్యాయవాదులు వచ్చారు. చాలా మంది బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారు. అంతేకాదు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిల్లో కేబీఎన్ విద్యార్థులు ఉన్నారు. గొప్ప అధ్యాపకులు ఇక్కడ విద్యా బోధన చేసేవారు. క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ మంచి స్థాయిల్లో ఎదిగారు. పాతమిత్రులను కలవటం చాలా సంతోషాన్నిచ్చింది.

– సంపర శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు

నన్ను కళాకారుడిగా తీర్చిదిద్దింది



కేబీఎన్ కళాశాల నన్నున్న కళాకారుడిగా తీర్చిదిద్దింది. 1960వ దశకంలో నేను ఇక్కడి విద్యార్థిని. నేను మా బృందం ఆనాడు కాలేజ్ నుంచి నాటక పోటీలకు వెళితే బహుమతులన్నీ మావే. ఆనాడు తమను తీర్చిదిద్దిన అధ్యాపకులు దీవెనలే నేడు ఈ స్థాయికి చేరుకునే విధంగా చేసింది.

– ముదిలి సంజీవి, సినీ రచయిత, నటుడు

ఇక్కడ చాలా నేర్చుకున్నా



నేను కేబీఎన్ కళాశాల పూర్వ విద్యార్థిని. ఇక్కడ చాలా నేర్చుకున్నాను. కేవలం విద్యాబుద్ధులే కాదు ఆసక్తి ఉన్న రంగాల్లో తీర్చిదిద్దుతారు. కళాకారుడిగా నేను ఇక్కడే ఓనమాలు దిద్దాను. పోటీలకు తీసుకెళ్లేవారు. ఆనాటి నుంచి నటుడిగా ఎదగాలని ప్రయత్నించాను. ఒక అడుగు వేశాను. కాలేజీ ఇచ్చిన స్ఫూర్తి నన్ను ముందుకు తీసుకెళ్తుందని భావిస్తున్నాను.

– సుహాస్, సినీ హీరో

చెప్పలేని ఆనందం



కాలేజీలోకి వచ్చిన తరువాత నాకు ఒక వ్యక్తి ఎదురై 'నాకు 76 సంవత్సరాలు, నాకు మనవళ్లు, మునిమనవడు కూడా వచ్చాడు. మీ ఆశీర్వదంతో జీవితం చాలా చక్కగా గడిచిపోయింది. నేను మీ స్టూడెంట్‌ను సార్..' అంటుంటే ఎంతో ఆనందం. ఇప్పుడు నా వయస్సు 84. ఈ కార్యక్రమం చూస్తుంటే చెప్పలేని ఆనందాన్ని కలిగిస్తుంది.

– దారా సత్యనారాయణశర్మ, విశ్రాంత అధ్యాపకుడు

నేడు డయాబెటిక్ ఎండో కాన్ఫరెన్స్ 2022


డయాబెటిక్ ఎండో సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సదాశివరావు, ఎంఏ రెహమాన్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) భాగస్వామ్యంతో యలమంచి డయాబెటీస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డయాబెటీస్ ఎండో కాన్ఫరెన్స్ 2022 నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి నిపుణులు డయాబెటీస్ రంగంలో వస్తున్న అత్యాధునిక వైద్య విధానాలను ఈ సదస్సులో వివరిస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సూర్యారావుపేటలోని తమ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సదాశివరావు మాట్లాడుతూ కొన్నేళ్లుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డయాబెటిక్ రంగంలో విశేష కృషి చేస్తున్న వారికి, నిష్ణాతులైన వారికి అవార్డులను అందజేస్తున్నామన్నారు. ఈ సదస్సులో హార్ట్ ఫెయిల్యూర్ ఇన్ డయాబెటీస్, చిన్న పిల్లల్లో షుగర్ వ్యాధి, మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో అధిక బరువు , డయాబెటిక్ రంగంలో వస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై పలువురు ప్రసంగిస్తారని తెలిపారు. సదస్సులో పాల్గొన్న వారికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నాలుగు క్రెడిట్ అవర్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఐశ్వర్య, మేనేజింగ్ ట్రస్టీ సభ్యులు డాక్టర్ అమూల్య, ఐఎంఏ నగరశాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎంఏ రెహమాన్ పాల్గొన్నారు.

చేనేత, హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

ఎమ్మెల్యే మల్లాది విష్ణు


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): చేనేత, హస్త కళా రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు పేర్కొన్నారు. శాతవాహనా కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మణికంఠ ట్రేడ్ ఫెయిర్ వింటర్ ఎగ్జిబిషన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ప్రదర్శనలోని దుకాణాలను పరిశీలించిన తర్వాత ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేనేత, హస్త కళా రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. చేనేత, కలంకారి, చేతితో కళాకారులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి వారికి జీవనోపాధిని కల్పించాలన్నారు. ప్రదర్శన నిర్వాహకులు సయ్యద్ అనీఫ్, అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ జపాన్‌కు చెందిన వివిధ ప్రదేశాలతో ముఖద్వారాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రదర్శనలో కలంకారి బెడ్‌షీట్స్, హర్యానా పానిపట్, సారంగాపూర్ ప్రాంతాలకు చెందిన కళాకారులు తయారు చేసిన వస్తువులు నగర వాసులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఏటికొప్పాక బొమ్మలు, కాస్మెటిక్ ఐటమ్స్ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్‌లో సెల్ఫీ షో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోందన్నారు. చిన్నారులు, పెద్దలు సరదగా గడపడానికి ఎస్నో రైడర్స్, వాటర్ బోటింగ్, ఎయిన్ బౌన్సర్ ఉన్నాయని వివరించారు. స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత, శాతావాహన కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ, ఎగ్జిబిషన్ నిర్వాహకుడు అడపా ప్రభాకర్ పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్‌నకు విశేష స్పందన


వ్యాధిగ్రస్తులను పరీక్షిస్తున్న సిబ్బంది

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కాళాశాల ఆవరణలో ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు 250 మంది పేదలకు క్యాన్సర్‌కు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. తొలుత ముఖ్య అతిథిగా ఓఎస్‌డీ అండ్ స్పెషల్(అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఏపీ) ఆఫీసర్ వెలగా జోషి పాల్గొని మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ రాసంశెట్టి నందకిషోర్, ట్రస్ట్ అధ్యక్షుడు తనూజా రాణి, కళాశాల ప్రిన్సిపల్ పి.రవికుమార్ పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): తన భర్త కనిపించడం లేదంటూ భార్య కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు చిట్టినగర్ సాధు జాన్ వీధికి చెందిన మెండి కరుణ, శివ భార్యాభర్తలు. వీరికి 15 ఏళ్ల కిందట వివాహం కాగా శివ ఐరన్‌యార్డులో పని చేస్తుంటాడు. 18వ తేదీన ఉదయం బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన శివ సాయంత్రం అయినా తిరిగి రాలేదు. మరుసటి రోజు కూడా రాకపోవడంతో తెలిసిన వారిని ఆరా తీసినా ఫలితం లేదు. దీంతో కరుణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న సీఐ దుర్గారావు


మాట్లాడుతున్న ఏసీపీ ఖాదర్‌బాషా


దుస్తులు పంపిణీ చేస్తున్న మేనేజర్ ఆనంద్‌కుమార్


క్యాండిల్ వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న క్రైస్తవులు


కేక్ కట్‌చేస్తున్న ఐఏఎస్ అధికారి వీరపాండ్యన్, డాక్టర్ జాషువా, ప్రిన్సిపాల్ పద్మజ


క్రిస్మస్ పోటీల్లో విజేతలతో ప్రిన్సిపాల్ అనురాధ

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.వి.దుర్గారావు తన సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాస్టర్ జాన్‌వెస్లి మాట్లాడుతూ చెడు నడవడికను దూరం చేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం కోసమే ఏసుక్రీస్తు భూమి మీదకు వచ్చారన్నారు. ఎస్సైలు కృష్ణబాబు, కృష్ణసాయి, మనోహర్, ఏఎస్సైలు శరాబంధి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పొరుగు వారిపై ప్రేమ ఉండాలి

పటమట(విజయవాడతూర్పు): పొరుగు వారిపై ప్రేమ కలిగి ఉండాలని లీడ్ క్యాప్ మేనేజర్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆటోనగర్ గేట్ వద్ద ఉన్న లీడ్ క్యాప్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. సిబ్బంది లక్ష్మీ, శిరిషా, ఆషామ్మ, చైతన్య ప్రసాద్ శ్రీరాం ప్రసాద్ పాల్గొన్నారు.

మెస్సీయ ఫెలోషిప్ చర్చిలో..

ఆటోనగర్(విజయవాడతూర్పు): ఆటోనగర్ వంద అడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్ చర్చిలో క్యాండిల్ సర్వీస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాస్టర్ సజ్జా రత్నకుమార్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టినప్పుడు తూర్పున నక్షత్రం ఉదయించిందన్నారు. దీనికి గుర్తుగా క్రైస్తవులు పండగ రోజుల్లో క్యాండిల్ సర్వీస్ చేస్తారన్నారు. ఆదివారం జరిగే క్రిస్మస్ పండుగ ప్రత్యేక ఆరాధన కార్యక్రమానికి చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన క్రైస్తవ సోదరులు రావాలని ఆయన కోరారు. సజ్జా జ్యోతి, సూర్యప్రకాష్, ఉజ్జీవకుమార్, నీలయ్య పాల్గొన్నారు.

నలందలో..

లబ్బీపేట(విజయవాడతూర్పు): మహాత్మాగాంధీరోడ్డులోని నలంద డిగ్రీ కళాశాలలో శనివారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు క్రిస్మస్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, అనురాగాలను పెంచుకోవాలని, శాంతి, సౌభ్రాతృత్వంతో మెలగాలని, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ అన్నారు. విద్యార్థులు ఆలపించిన క్రిస్మస్ గీతాలు అలరించాయి. క్రీస్తు జననం నాటిక, క్రిస్మస్ తాత వేషధారణ ఆకట్టుకుంది.

పటమట పోలీస్ స్టేషన్ ఆవరణలో..

ఆటోనగర్(విజయవాడతూర్పు): పటమట పోలీస్ స్టేషన్ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ జోన్ ఏసీపీ ఎస్‌కె ఖాదర్‌బాషా మాట్లాడుతూ పటమట పోలీస్ స్టేషన్ ఆవరణలో క్రిస్మస్ వేడుకలు చేసుకోవడం ఇదే మొదటిసారి అని, ఈ విధంగా ప్రతి సారి జరుపుకోవాలన్నారు. అనంతరం ఏసీపీ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఐ కాశీవిశ్వనాథ్, ఎస్సైలు పాల్గొన్నారు.

క్రీస్తుజననం మానవ రక్షణ వరం

పటమట(విజయవాడతూర్పు): ఏసు క్రీస్తు మానవాళి మధ్య శాంతి, కరుణ, సహోదర ప్రేమను నెలకొల్పేందుకు లోకానికి వచ్చారని, ఏసు జననం మానవ రక్షణ వరమని విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా శనివారం రాత్రి ఆయన తన సందేశాన్ని ఇచ్చారు. క్రీస్తు తన జీవితంలో అనాథలు, పేదల శ్రేయస్సు కోసంజ దీనజనుల కోసం పరితపించారన్నారు. అంతర్యాలను, తారతమ్యాలను నశింపచేశారని పేర్కొన్నారు. కథోలిక పీఠం మొన్సిగ్నోర్ సెయింట్ పాల్స్ కథెడ్రల్ విచారణ కర్త ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ జనవాళి తమ కర్తవ్యాన్ని తెలుసుకుని దేవుని ఇష్టులుగా మారాలంటే ముందుగా వారి ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కథెడ్రల్‌లో అలంకరించిన పూజా పీఠంపై బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.

నలంద విద్యానికేతన్‌లో..

లబ్బీపేట(విజయవాడతూర్పు): బాల ఏసు జననం చిన్నారుల నాటిక ప్రదర్శన, నృత్యాలు, క్రిస్మస్ పాటలతో బెంజిసర్కిల్ సమీపంలోని నలంద విద్యానికేతన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండ్యన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫాస్టర్ డాక్టర్ జాషువా వాక్యోపదేశం చేసి కేక్‌కట్ చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ నలంద విద్యానికేతన్‌లో ప్రతి పండగను వేడుకగా జరుపుతామని, దీనివలన విద్యార్థులు ఆయా పండుగల విశిష్టతను తెలుసుకుంటారన్నారు.



సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

కళాకారుల జీవితాల్లో కాంతులు

కళాకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు మంజూరు

జిల్లాలో కళాకారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం

హర్షం వ్యక్తం చేస్తున్న వృద్ధ కళాకారులు

గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళాకారుల జీవితాల్లో కాంతులు నింపారు. ప్రధానంగా జీవిత చరమాంకంలో ఉండి ఏ పనీ చేసుకోలేని నిస్సహాయస్థితిలో ఉన్న వృద్ధ కళాకారులకు పింఛన్లు అందిస్తూ బతుకుపై భరోసా కల్పిస్తున్నారు. అనేక సాంఘిక, పౌరాణిక నాటకాల్లో ప్రదర్శనలు ఇచ్చి ఏ గుర్తింపు లేకుండా కనుమరుగై పోయిన ఎందరో కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కళాకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందజేసి ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేసే గొప్ప అవకాశం కల్పించడంపై ఎంతో మంది కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కళ కాసుల కోసం కాదు.. సమాజహితం కోసం... కళతో ఎవరినైనా కదిలించవచ్చు... కళతో సమాజాన్ని సైతం సన్మార్గంలో పెట్టవచ్చు... కళను ఆయుధంగా చేసుకుని ఎందరో కళాకారులు సమాజం హితం కోసం పాటుపడ్డారు... పడుతూనే ఉన్నారు... కళ కోసం జీవితాన్నే ధారబోసి మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలను పారదోలిన వారున్నారు... కళాకారులు కాలికి గజ్జె కట్టి ఆడినా.. గళమెత్తి పాడినా..ఏ వేషం కట్టినా అంతిమ లక్ష్యం సమాజ హితమే. రాజుల కాలంలో కళలు, కళాకారులను పోషించేవారు. రాజులు కాలం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలే కళలను పోషిస్తున్నాయి. జీవితమంతా కళ కోసమే బతికిన కళాకారులకు వృద్ధాప్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. వృద్ధ కళాకారులకు పింఛను ఇచ్చి ఆదుకుంటుంది.

గుర్తింపు ప్రక్రియ ప్రారంభం....

వృద్ధ కళాకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అర్హులైన కళాకారులకు పింఛన్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి (భాషా సాంస్కృతిక శాఖ) తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వృద్ధ కళాకారులను గుర్తించే ప్రక్రియను సమాచార పౌరసంబంధాల శాఖ చేపట్టింది. కళాకారులకు గుర్తింపు కార్డులు, వృద్ధ కళాకారులకు పింఛను అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తులను పరిశీలించి అర్హులకు గుర్తింపు కార్డులు, పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వానికి ఆ శాఖ నివేదిస్తుంది.

కళాకారులను గుర్తించే విధానం...

సాంఘిక, పౌరాణిక నాటకాలు ప్రదర్శించిన వారు, డప్పు కళాకారులు, జానపద కళాకారులు, తప్పెడగుళ్లు ఇలా వివిధ కళారూపాలను ప్రదర్శించిన కళాకారులు ప్రదర్శన ఫొటోలతో సమాచార శాఖలో దరఖాస్తులు సమర్పించాలి. సమాచార శాఖ ఆ దరఖాస్తులను ఎంపీడీవోలకు పంపుతుంది. విచారించిన ఎంపీడీవోలు అర్హులో అనర్హులో విచారించి తిరిగి దరఖాస్తులను సమాచార శాఖకు పంపుతుంది. అర్హులైన కళాకారుల దరఖాస్తుల ఆధారంగా సమాచార శాఖ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తుంది. ఏయే రంగాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి వారికి ఆయా రంగాల్లో నిపుణుల చేత గాత్ర, వాయిద్య పరీక్షలు నిర్వహిస్తుంది. అర్హులైన వారి జాబితాను భాషా సాంస్కృతిక శాఖకు పంపుతారు. స్క్రీనింగ్ దశ దాటిన కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, 58 ఏళ్లు పైబడిన వృద్ధ కళాకారులకు పింఛను మంజూరు చేస్తారు.

ఉమ్మడి కృష్ణా జిల్లాలో....

ఉమ్మడి కృష్ణా జిల్లాలో వివిధ కళలకు చెందిన 2117 మంది కళాకారులు గుర్తింపు కార్డులు పొందారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలో 190 మంది వృద్ధ కళాకారులు పింఛను పొందుతున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక వృద్ధ కళాకారులు పింఛను పొందేందుకు వయోపరిమితిని 60 ఏళ్ల నుంచి 58 ఏళ్ల కు తగ్గించింది. నెలకు రూ.3 వేల చొప్పున పింఛను అందిస్తోంది. ఇటీవల రాష్ట్రంలోనే మొదటి సారిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు 9 మంది కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేశారు.

గతంలో పరిస్థితి దారుణం

గతంలో కళాకారులకు ఇచ్చే పింఛను మూడు, నాలుగు నెలలకోసారి ఇచ్చేవారు. వస్తుందో లేదో కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉండేది. వృద్ధ కళకారులు బ్యాంకుల వద్దకు వెళ్లి పింఛను వచ్చిందో రాలేదో ఆరా తీయాల్సి వచ్చేది. అది కూడా అరకొరగానే ఇచ్చేవారు. వచ్చే పింఛనులో రవాణా ఖర్చులకే సగం పోయేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో వృద్ధ కళాకారులకు పింఛను ఇంటి వద్దనే అది కూడా నెల ఒకటో తేదీనే ఇస్తున్నారు. గతంలో ఏటా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి వచ్చేది. ఇందుకు కోసం వచ్చే పింఛనులో ఎంతో కొంత ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు బయోమెట్రిక్ విధానం అమల్లో ఉండడంతో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో కళ కోసం జీవితాన్ని ధారబోసిన కళాకారులు జీవితచరమాంకంలో ప్రభుత్వం ఇస్తున్న పింఛనుతో జీవనం సాగిస్తున్నారు.

పింఛనుతోనే జీవనం



నా వయస్సు 74 ఏళ్లు. పౌరాణిక నాటకాల్లో స్త్రీ పాత్రలు పోషించేవాడిని. రామాయణంలో కైక, శూర్పణక, బ్రహ్మంగారి నాటకంలో ఈశ్వరమ్మ పాత్ర పోషించాను. 2009 నుంచి పింఛను తీసుకుంటున్నాను. గతంలో గంపలగూడెం బ్యాంకుకు వెళ్లి పింఛను వచ్చిందో రాలేదో అడగాల్సి వచ్చేది. ఇప్పుడు వలంటీర్లు ఇంటివద్దకే వచ్చి నెల ఒకటో తేదీనే రూ.3 వేలు పింఛను ఇస్తున్నారు. నా జీవనానికి సరిపోతున్నాయి.

రాళ్ల చర్ల జగన్నాథం, పెనుగొలను, వృద్ధ కళాకారుడు

గుర్తించి కార్డు జారీ చేసింది



విద్యార్థి దశ నుంచే సాంఘిక నాటికలు ప్రదర్శించా. ఎయిడ్స్ రహిత సమాజం కోసం 'నిశ్శబ్ద మరణాలు' నాటకం రచించి నటించాను. సినిమాపిచ్చోడు. దొంగ పోలీసు నాటికలు ఎక్కువసార్లు ప్రదర్శించాం. ఇప్పటి వరకు గుర్తింపు లేదు. ఈ ప్రభుత్వం వచ్చాక కళాకారుల గుర్తింపు కార్డు పొందాను. ప్రభుత్వ గుర్తింపుకార్డుకు విలువ ఉంది. రాబోయే రోజుల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళాకారులకు మేలు చేస్తారన్న నమ్మకం ఉంది. వృద్ధ కళాకారులకు ఇస్తున్న పింఛను జీవిత చరమాంకంలో ఉన్న వారికి ఎంతగానో దోహదపడుతోంది.

యు. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, జగ్గయ్యపేట రంగస్థల కళాకారుల సమాఖ్య, చిల్లకల్లు,

దరఖాస్తు చేసుకోండి



జిల్లాలో కళాకారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైంది. గుర్తింపు కార్డుల జారీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ప్రభుత్వం వృద్ధ కళాకారులకు పింఛను అందిస్తోంది. అర్హత ఉండి పింఛను రాని కళాకారులు దరఖాస్తులు చేసుకోవాలి.

ఎస్వీ మోహన్‌రావు, జిల్లా పౌరసంబంధాల అధికారి, ఎన్టీఆర్ జిల్లా

శ్రమిస్తే.. విజయం సొంతమే..



రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అభ్యర్థులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. కానిస్టేబుల్స్, సబ్ ఇన్‌స్పెక్టర్ల నియామకానికి ఇటీవల రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీచేసింది. ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో అభ్యర్థులు కసరత్తులు ప్రారంభించారు. రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్య పరీక్షలలో విజయం సాధించే లక్ష్యంతో శ్రమిస్తున్నారు. తిరువూరు మినీ స్టేడియంలో వ్యాయామాలు చేస్తూ ఈవెంట్లలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగుల చిత్రమిది.

సాక్షి, తిరువూరు

వరిగడ్డి వృథాకు చెక్



హార్వెస్టర్‌తో కోసిన గడ్డిని కట్టలు కడుతున్న స్ట్రా బేలర్ యంత్రం

వరి గడ్డి వృథా కాకుండా ఉండేందుకు ఆధునిక యంత్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. హార్వెస్టర్‌తో కోసిన వరి గడ్డి పొలాల్లో తుక్కుగా మారి పొలమంతా పడటంతో రైతులు కాల్చేస్తున్నారు. దీంతో డెయిరీ ఫారం నిర్వహించేవారికి, గేదెలు, ఆవులు పెద్ద సంఖ్యలో పెంచుకునే వారికి పశుగ్రాసం కరువైంది. ఈ నేపథ్యంలో పలువురు పాడిరైతులు స్ట్రా బేలర్ యంత్రాలతో కట్టలు కట్టిన గడ్డిని తెచ్చుకుంటూ పశుగ్రాసం కొరత తీర్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట మండలాల్లో ఈ యంత్రం సాయంతోనే రైతులు గడ్డిని కట్టలు కట్టించి నిల్వ చేసుకుంటున్నారు.

సాక్షి, పెనుగంచిప్రోలు

ఫలించిన పోలీసుల సంకల్పం



సారా అమ్మకాలకు స్వస్తి పలికిన వారికి జీవనోపాధి నిమిత్తం చెక్కులు అందజేస్తున్న ఎస్పీ జాషువా, జేసీ అపరాజితసింగ్

సారా తయారీదారుల్లో మార్పునకు చర్యలు

సారాకు స్వస్తి పలికిన వైనం

డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో సబ్సిడీపై రుణాలు

కోనేరుసెంటర్: సారా తయారీ, విక్రయదారుల్లో పరివర్తన తెచ్చేందుకు పోలీసులు చేపట్టిన సంకల్పం సత్ఫలితాలనిచ్చింది. సారా తయారు చేయడమే వృత్తిగా చేసుకొని బతుకుతున్న ఎందరో జీవితాలు మార్పు చేసేందుకు పోలీసు యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. పోలీసుల ప్రయత్నానికి సహకరించి సారా తయారీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న వారిని వదిలేయకుండా ఉపాధి మార్గాలను సైతం చూపిస్తున్నారు. అందుకు అవసరమైన రుణాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

జిల్లాలో 311 మందిపై కేసులు....

జిల్లాలో సారా తయారుచేయటంతో పాటు విక్రయాలు జరిపే వారిని పోలీసులు ఇటీవల పెద్ద ఎత్తున దాడులు జరిపి పట్టుకున్నారు. అలా జిల్లాలో 311 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో పోలీసులు 174 కేసులు నమోదు చేయగా, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు మరో 137 కేసులు చేశారు. ఈ కేసులకు సంబంధించి 1529 లీటర్ల సారాతో పాటు 57,830 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ కేసులన్నీ ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూలై 15 వరకు కేసులుగా అధికారులు చెబుతుండగా జూన్ 16వ తేదీ నుంచి జిల్లాలో ఆపరేషన్ పరివర్తన 2.0 పేరుతో చేపట్టిన అనేక కార్యక్రమాలతో సారా తయారీ, విక్రయదారుల్లో వచ్చిన మార్పుతో గడిచిన ఐదు నెలల్లో కేవలం 40 కేసులు మాత్రమే నమోదు అయినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

సబ్సిడీపై రుణాలు...

మొదట విడతగా 43 మంది సారా తయారీ, విక్రయదారులను గుర్తించిన పోలీసులు వారి జీవనోపాధికి దోహదపడేలా రుణాలు మంజూరు చేసేందుకు డీఆర్‌డీఏ, మెప్మాల సహాయం తీసుకున్నారు. జిల్లా ఎస్పీ జాషువా ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని కలెక్టర్ రంజిత్‌బాషాతో స్వయంగా మాట్లాడి ప్రభుత్వం తరపున సబ్సిడీపై రుణాలు అందేలా కృషి చేశారు. జిల్లాలోని 311 మందిలో 33 మందికి మొదటి విడతగా డీఆర్‌డీఏ ద్వారా రూ. 33,30,000 రుణాల చెక్కులను మచిలీపట్నంలోని పోలీసు కళ్యాణ మండపంలో ఎస్పీ జాషువా, జేసీ అపరాజితసింగ్‌ల చేతులమీదుగా చెక్కులను అందజేశారు. ఈ లబ్ధిపొందిన వారిలో మచిలీపట్నం నుంచి 6 గురు, పెడనలో 12 మంది, గూడూరులో ఐదుగురు, బంటుమిల్లిలో ముగ్గురు, కృత్తివెన్నులో మరో 10 మంది ఉన్నారు. అలాగే మెప్మా నుంచి మరో ఏడుగురికి మరో రూ. 7,00,000 చెక్కులను అందజేశారు. వీరితో పాటు మరో 14 మందికి వంద రోజుల పనిదినాలు కల్పించేలా జాబ్‌కార్డులను ఇప్పించారు.

గౌరవంగా బతుకుతాం



గతంలో సారా అమ్ముకుని బతికేవాళ్లం. పోలీసులు పట్టుకున్నపుడల్లా కేసులు పెట్టేవాళ్లు. విసుగు పుట్టేసింది. సమాజంలో గౌరవం కూడా తగ్గిపోతుంది. పోలీసులు చెప్పిన విధంగా సారా అమ్మటం మానేశా. చికెన్ షాపు పెట్టుకోమని లక్ష రూపాయలు రుణం ఇప్పించారు. సంతోషంగా ఉంది. వ్యాపారం చేసుకుంటూ గౌరవంగా బతుకుతాం.

కాగిత కాశిమ్మ, తరకటూరు

నూరు శాతం ఫలితాలు సాధిస్తాం



జిల్లాలో సారాను నాశనం చేయటమే లక్ష్యంగా పోలీసు, సెబ్ విభాగాలు పనిచేస్తున్నాయి. త్వరలోనే నూరు శాతం ఫలితాలు సాధిస్తాం అనే నమ్మకం ఉంది. సారా కాయటం, అమ్మటం వలన జీవితాలు నాశనం అవుతాయి. ఉపాధి అవకాశాలు కూడా అంతగా ఉండవు. ప్రతి ఒక్కరూ పరివర్తన చెందాలి. సమాజంలో గౌరవంగా బతికేందుకు ప్రయత్నించాలి. ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుంది.

పి.జాషువా, ఎస్పీ

భీమవరంలో ఆర్‌యూబీ ప్రారంభం

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని భీమవరం టౌన్‌లో రూ. 22 కోట్లతో నిర్మాణం పూర్తిచేసుకున్న ఆర్‌యూబీ (రోడ్డు అండర్ బ్రిడ్జి)ని కేంద్ర విదేశాంగ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి వి.మురళీధరన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ కా సాత్–బస్ కా వికాస్ సూత్రంతో దేశం అభివృద్ధి దిశగా ముందుకు నడుస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలకు అందుబాటులో ఉండేలా జాతీయ రహదారి 15, 216తో అనుసంధానం చేయడంలో ఈ ఆర్‌యూబీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డ్రెయిన్ కెనాల్‌కు అనుకుని ఆర్‌యూబీ నిర్మాణాన్ని 7 నెలల రికార్డు సమయంలో పూర్తి చేసిన విజయవాడ డివిజన్ అధికారులను ఆయన అభినందించారు. భీమవరంలో 100 శాతం విద్యుద్దీకరణ, ఆధునిక టిక్కెట్ కౌంటర్లు, కొత్త స్టేషన్ భవనాలు, ప్రయాణికుల మెరుగైన సౌకర్యాలతో పాటుగా బ్రాంచ్ లైన్ స్టేషన్ పునరాభివృద్ధి చేశామని పేర్కొన్నారు. అన్ని ముఖ్యమైన నగరాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్రాలకు మౌలిక సదుపాయాలు కేటాయింపులను అనుహ్యంగా పెంచిందని చెప్పారు. విజయవాడ రైల్వే డీఆర్ఎం శివేంద్రమోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



భీమవరం టౌన్‌లో ఆర్‌యూబీ ప్రారంభించిన కేంద్ర మంత్రి మురళీధరన్, పక్కన డీఆర్ఎమ్ శివేంద్రమోహన్



గాయకుడు పోలాండ్ బుజ్జిని సత్కరిస్తున్న తోటకూర ప్రసాద్ చిత్రంలో బాలుడి తల్లిదండ్రులు

ముగిసిన తెలుగు మహాసభలు

ఐదవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో శనివారం ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి కవులు, కళాకారులు తదితరులు సభలకు తరలివచ్చారు. సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



ప్రాంగణం వద్ద దివ్య వేదవాణి పుస్తకాన్ని చదువుతున్న ఇటలీ దేశానికి చెందిన మారియా



మహాసభల ప్రాంగణంలోని స్టాల్‌లో పుస్తకాలు పరిశీలిస్తున్న సందర్శకులు



మహాసభల వద్ద అన్నమయ్య వేదికపై సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన

మూగ వేదనలో గోమాతలు...



కృష్ణలంక(విజయవాడతూర్పు): వైరస్ ద్వారా సంక్రమించిన వ్యాధితో గోమాతలు మూగ వేదన అనుభవిస్తున్నాయి. ఆవుల చర్మం నిండా బొబ్బల తరహాలో పుండ్లు ఏర్పడి అల్లాడిపోతున్నాయి. పట్టించుకునే నాథుడు లేక గోవులు విలవిల్లాడుతున్నాయి. విజయవాడ నగరంలోని కృష్ణలంక, రాణిగారితోట ప్రాంతాల్లో సుమారు 50కి పైగా గోవులు ఇలాంటి వైరస్ బారిన పడి రోడ్ల వెంబడి సంచరిస్తున్నాయి. గోవుల యజమానులు వాటిని రోడ్ల మీదకు వదిలివేయడంతో ఆలనా పాలనా చూసే వారు కరువయ్యారు.

దొరికింది తింటూ రోడ్లనే ఆవాసాలుగా చేసుకుని జీవిస్తున్నాయి. చర్మం నిండా పుండ్లతో ఇంటి ముంగిటకు వచ్చిన గోమాతలకు ఆహారం అందించేందుకు జనం దగ్గరకు వెళ్లేందుకు వెనకాడుతున్నారు. అయ్యో పాపం అంటున్నారే తప్పా ఎవరూ స్పందించడం లేదు. నివారణకు ఎవరూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వ్యాధి మిగతా గోవులకు వ్యాపించడం ఆందోళన కలిగిస్తోంది.

టీకా వేసేందుకు సిద్ధంగా ఉన్నాం

లంప్ స్కిన్ అనే వ్యాధి గాలి ద్వారా సంభవించే వైరస్. ఈ వైరస్ ఒక గోవు నుంచి మరో గోవుకు వ్యాపిస్తుంది. వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా గోవులకు గోట్ పాక్స్ టీకా వేయించాలి. వ్యాధి సోకిన గోవులకు డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి సోకకుండా నివారించేందుకు వ్యాధి సోకిన గోవును మంద నుంచి తప్పించి ఐసోలేషన్‌లో ఉంచాలి. రోడ్లపై సంచరించే వాటికి ఎవరైనా బాధ్యత తీసుకుంటే టీకా వేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

– కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్, ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయవాడ

సొంతంగా కూరగాయలు, ఆకుకూరలు సేంద్రియ పద్ధతిలో పండించుకుని, తిని, ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలని ఎందరికి ఉండదు.. గ్రామాల్లో అయితే కాస్తంత జాగా ఉంటుంది, కుదురుతుంది గానీ, ఇరుకు ఇళ్లు, బహుళ అంతస్తులు అధికంగా ఉండే పట్టణాలు, నగరాల్లో ఇది సాధ్యమయ్యే పనేనా అని పెదవి విరిచేవారికి సమాధానమే 'టెర్రస్ గార్డెనింగ్'. చాలా తక్కువ స్థలంలో, కొద్దిపాటి ఖర్చుతో ఇంటిల్లిపాదికి కావాల్సిన మేలైన, ఆరోగ్యవంతమైన వాటిని ఈ విధానం ద్వారా పండించవచ్చు. ఉద్యానశాఖ సైతం రాయితీలతో ఈ విధానాన్ని ప్రోత్సహిస్తుంది.


విరగకాసిన వంకాయలు


టెర్రస్‌పై కోతకు వచ్చిన మిరప


కోతకు సిద్ధంగా ఉన్న బీరకాయలు

ఆరోగ్యం ఇతమిద్దం

కొరిటెపాడు(గుంటూరు): మిద్దెతోట పంటల ఉత్పత్తితో ప్రతి ఇంటా ఆరోగ్యం వెల్లివిరుస్తుందని నిపుణులు, అనుభవజ్ఞులు పేర్కొంటున్నారు. కొద్దిపాటి ఖర్చుతో దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు. కరోనా తరువాత ఆహార అలవాట్లలో చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలోనూ పెరుగుతోంది. రోజువారీ తీసుకునే ఆహారంలో ఎక్కువగా ఆకుకూరలు, కూరగాయలు ఉండేలా చూసుకుంటున్నారు. మార్కెట్‌లో కొనే కూరగాయల్లో ఎక్కువగా రసాయన అవశేషాలుంటున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. కొన్ని సందర్భాల్లో ధరలు కూడా అధికంగా ఉంటున్నాయి. దీనిని గుర్తించిన పలువురు పట్టణ, నగర వాసులు టెర్రస్ కూరగాయల, ఆకుకూరల పెంపకానికి శ్రీకారం చుట్టారు. పట్టణాల్లో ఇరుకు ఇళ్లల్లో జీవనం సాగించే వారికి అక్కడ మొక్కలు పెంచుకునే జాగా లభ్యం కాని పరిస్థితి. దీంతో ఆసక్తి ఉన్న వారు డాబాలపైనే కుండీలు, ప్లాస్టిక్ డబ్బాల్లో కూరగాయలు, ఆకుకూరల సాగు చేపడుతున్నారు. తద్వారా ఆరోగ్యకరమైన ఆహారం పొందుతున్నారు. ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు ఇంటి ఖర్చులు కూడా కొంత వరకూ తగ్గించుకుంటున్నారు. అలాగే సొంతంగా కూరగాయల సాగు వలన రోజువారీ వ్యాయామం కూడా కలిసి వస్తోందని చెబుతున్నారు. ఇలా కారణం ఏదైతేనేం పట్నాల్లో టెర్రస్ వెజిటబుల్స్(మిద్దె పంట) పెంపకం ఇప్పుడు నయా ట్రెండ్‌గా మారింది.

వెయ్యికి పైగా ఇళ్లపై పెంపకం..

- మిద్దె తోటలు పెంచడంలో జిల్లాలో గుంటూరు ముందు వరుసలో ఉంది. స్థానిక ఉద్యానశాఖ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. గుంటూరు నగరంలో సుమారు 1000 మందికి పైగా ఇళ్ల డాబాలపై కూరగాయలు, ఆకుకూరలు పెంచుతున్నారు.
- వీరికి ఉద్యాన శాఖ 22 రకాల పంటలకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు, గ్రోబ్యాగ్‌లు, మట్టి అందించింది. ఇందుకు రూ.6 వేలు ఖర్చు కాగా, రూ.3 వేల వరకూ రాయితీ ఇస్తోంది.
- ఆసక్తి ఉన్న వారికి కూరగాయల పెంపకంపై శిక్షణ కూడా ఇస్తున్నారు.
- టెర్రస్ మీద టమాట, వంగ, మునగ, మిర్చి, కాలీఫ్లవర్, బెండ, గోరుచిక్కుడు వంటి పంటలే కాకుండా చిన్నచిన్న పందిర్లు వేసి తీగజాతికి చెందిన పెద్ద చిక్కుడు, కాకర, బీర, అనప, సొర, దొండ, లాంగ్ బీన్స్ వంటి పంటలు, దుంప జాతికి చెందిన కంద, పసుపు, తెల్ల పసుపు, మామిడి అల్లం వంటి పంటలు, మల్లె, విరజాజి, చామంతి, బంతి పూలు కూడా పండిస్తున్నారు.
- ఉద్యానశాఖ సాంకేతిక సహకారం అందించడంతో పాటు పెంపకం దార్లకు స్ప్రేయర్లు, రోజ్‌క్యాన్ వంటి పనిముట్లు రాయితీపై అందజేస్తోంది.
- సాధారణంగా పట్టణాల్లో గ్రోబ్యాగ్‌లు, కుండీలు కొనుగోలు చేయడం పెద్ద విషయం కాదు. ఆన్‌లైన్ ద్వారా కూడా వీటిని తెచ్చుకునే అవకాశం ఉంది. కానీ చిక్కంతా మట్టితోనే. అది కూడా నాణ్యమైన మట్టి దొరకడం అసాధ్యమనే చెప్పాలి. ఎందుకంటే కేవలం నల్లమట్టిలో కూరగాయలు పెంచడం వల్ల అనుకున్న స్థాయిలో దిగుబడి రాదు. అందుకే ఎర్రమట్టి, నల్లమట్టి, వర్మీకంపోస్టు, వేపపిండి, ట్రికో డెర్మా విరిడి, జీవన ఎరువులు అన్నీ అవసరమైన సమపాళ్లలో కలిపి ఇస్తున్నారు. దీనిని కూడా గ్రోబ్యాగ్‌లో పద్ధతి ప్రకారం వేస్తున్నారు.
- బ్యాగ్ దిగువన గుళకరాళ్లు లేదా పెంకు ముక్కలు, వాటిపై ఇసుక, ఆపై అన్ని రకాలు కలిపిన మట్టితో నింపుతున్నారు. దీనిపైన కంపోస్టు వేస్తున్నారు.
- ఇవన్నీ అందుబాటులో ఉండటంతో చాలా మంది మహిళలు ఇళ్ల పైన పంటలు పండించేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

మిద్దెతోట... ఆరోగ్య బాట
- పట్టణాల్లో 'ఇంటిపంట'కు ఆదరణ
- డాబాలపై తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు సాగు
- పర్యావరణానికి మేలు
- ప్రోత్సహిస్తున్న ఉద్యానశాఖ


గుంటూరులోని ఒక ఇంటి మిద్దెపై పెంచిన కూరగాయలు, ఆకుకూరలు, పూలు తదితర మొక్కలు

జిల్లాలో 650 మందితో గ్రూపు ఏర్పాటు...

గుంటూరు జిల్లా మిద్దె తోటల గ్రూపు ఏర్పాటు చేసుకొని గ్రూపులో 650 మంది అందులో సభ్యులుగా ఉన్నారు. ఈ గ్రూపు అడ్మిన్‌గా కొల్లి కృష్ణకుమారి కొనసాగుతున్నారు. గ్రూపు ద్వారా వివిధ ప్రాంతాల నుంచి పలు రకాల విత్తనాలు, మొక్కలు తెప్పించి తక్కువ ధరకు పంపిణీ చేయడమే కాకుండా ప్రతి నెల సమావేశం నిర్వహించి మిద్దె, పెరటి తోటల్లో పెంచడానికి, మంచి దిగుబడి సాధించడానికి, చీడ పీడల నివారణకు సంబంధించిన విషయాలను అనుభవజ్ఞులచే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి నెల జరిగే సమావేశంలో సభ్యులు వారి వద్ద ఉన్న విత్తనాలు, మొక్కలు పరస్పర మార్పిడి చేసుకోవడం జరుగుతోంది. మిద్దె, పెరటి తోటలకు కావాల్సిన ఘనజీవామృతం, వేప పిండి, వేప నూనె, కోకోపీట్, సుడోమోనాస్, ట్రికో డెర్మా అగ్నాస్త్రం, దశపర్ని కషాయం వంటివి కోరిన సభ్యులకు తక్కువ ధరలకు ఇస్తున్నారు.

ప్రతి నెలా శిక్షణ సమావేశం

ప్రతి నెల శిక్షణా సమావేశం నిర్వహించి వంటింటి వ్యర్థాలతో నాణ్యమైన కంపోస్టు తయారీ విధానం గురించి నగరపాలక సంస్థ, ఐటీసీ–ఎంఎస్‌కేల సహకారంతో అవగాహన కల్పించటం, అనుభవజ్ఞులతో మొక్కలు అంటు(గ్రాఫ్టింగ్) కట్టే విధానంపై నేర్పించడం జరుగుతుంది.

ఆరోగ్యవంతమైన ఆహారం...



సొంతంగా సేంద్రీయ పద్ధతుల్లో పెంపకం వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు లభ్యమవుతున్నాయి. ఏ రోజుకు అవసరమైన కూరగాయలు ఆరోజే తాజాగా కోసుకుంటాం. ఇలా పెంచిన కూరగాయలతో వండిన కూరలు రుచికరంగా కూడా ఉంటున్నాయి. ఫ్రిజ్‌లో పెట్టకపోయినా ఎక్కువ రోజులు నిల్వ ఉంటున్నాయి. మార్కెట్‌లో ధర ఎంత ఉన్నా మాకు ఇబ్బంది లేకుండా ఉంది.

–కొల్లి కృష్ణకుమారి, ఎన్‌జీఓ కాలనీ, గుంటూరు

సొంతంగా పండిస్తే ఆ తృప్తే వేరు...



గత ఆరు సంవత్సరాలుగా టెర్రస్ వెజిటబుల్స్ పెంచుతున్నాను. ఉద్యానశాఖ ఇచ్చిన విత్తనాలే కాకుండా బయటి నుంచి కూడా విత్తనాలు తెప్పించాను. రసాయనాలు లేకుండా సొంతంగా కూరగాయలు, ఆకుకూరలు పండించుకుంటే ఆ సంతృప్తే వేరు. ఇంటి వద్ద కూరగాయలు పెంచడం మన జీవితంలో భాగం కావాలి. నన్ను చూసి కొత్తగా చాలా మంది కూరగాయలు పెంచుతున్నారు. మా వద్ద కాసిన కూరగాయలు, ఆకుకూరలు బంధువులకు కూడా ఇస్తున్నాం. చాలా రుచిగా ఉన్నాయంటున్నారు.

–కనుమూరి లక్ష్మి పద్మావతి, కొత్తపేట

మిద్దె పంటలతో మేలైన ఆరోగ్యం...



మిద్దె పంటల ద్వారా ఆరోగ్యవంతమైన కూరగాయలు పండించుకునే అవకాశం ఉంది. పట్టణ వాసులకు మట్టి సౌలభ్యం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని మేలైన మట్టి అందిస్తున్నాం. అన్ని రకాల మట్టి, జీవన ఎరువులు కలిపి అందజేస్తున్నాం. పంటల మీద పురుగు ఆశించకుండా వేప నూనెతో పాటు వివిధ రకాల కషాయాలు, విత్తనాలు, గ్రోబ్యాగ్‌లు, ఇతర సామగ్రి 50 శాతం రాయితీపై అందజేస్తున్నాం.

–ఎస్.సుజాత, ఉద్యానశాఖ అధికారి, గుంటూరు

అందరూ చర్చించుకునేలా ఐక్యత

రాష్ట్రంలో పురాతన చర్చిల్లో ఒకటైన తిమ్మాపురం లూథరన్ సంఘం తొమ్మిది దశాబ్దాలుగా ఆధ్యాత్మిక, విద్యా సౌరభాలు వెదజల్లుతోంది. ఈలోక జీవన ప్రయాణంలో అలసి, సొలసిన వారికెందరికో క్రీస్తు శాంతి సందేశాలు అందించి, సాంత్వన చూపింది.. మరెందరో ఉన్నత విద్యావంతులు అయ్యేందుకు బాటలు వేసింది. గ్రామంలో గత తొంభై ఏళ్లుగా ఈ ఒక్కచర్చి మాత్రమే ఉందంటే ఆ చర్చితో గ్రామస్తులకు ఉన్న అనుబంధం, సంఘంపై వారికున్న ప్రేమ, ఐక్యత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. క్రిస్మస్ వేడుకలకు, 91 ఏళ్ల ఉత్సవానికి సిద్ధమవుతున్న ఈ చర్చి ఐక్యతకు మారుపేరుగా నిలుస్తోంది.

- తొమ్మిది దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్న తిమ్మాపురం లూథరన్ సంఘం
- ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తున్న వైనం
- క్రిస్మస్ వేడుకలకు సిద్ధం


తిమ్మాపురంలోని లూథరన్ చర్చి

యడ్లపాడు: దేశాన్ని ఆంగ్లేయులు పాలిస్తున్న రోజుల్లో క్రైస్తవ మిషనరీలు అనేకం ఇక్కడకు వచ్చాయి. ఏళ్లకు పైగా ఆధ్యాత్మిక, విద్య, వైద్య రంగాల్లో ఎనలేని సేవలు అందించాయి. అటువంటి వాటిలో ఒకటి తిమ్మాపురం లూథరన్ చర్చి. బ్రిటిష్‌కాలంలో యడ్లపాడు, ఉప్పరపాలెం, నాదెండ్ల పరిధిలో చర్చిలకు గురుమండలం(ప్యారిష్)గా కొనసాగింది. ఆ ప్యారిష్ పరిధిలోని చర్చిలన్నీ ఎస్సీ కాలనీల్లోనే ఉన్నాయి. తాటాకు పాకల్లో, దుర్భరంగా జీవించే వారి జీవితాల్లో ఆధ్మాత్మిక ప్రభోదం.. వారి బిడ్డలకు అక్షర జ్ఞానం అందించేందుకు వెలసిన ప్యాలెస్ అది. రెక్కాడితేగాని డొక్కాడని బతుకులకు ప్రేమ, శాంతి, సమాధానం, మానవత్వం.. దైవత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించిన దేవాలయం. నిత్యం దేవుని ఆరాధనలు, ప్రార్థన కూటములు నిర్వహిస్తూ ఆధునిక జీవనశైలిని నేర్పించిన మహిమాన్విత ప్రేమాలయం. వారి అభ్యున్నతి కోసం తొమ్మిది దశాబ్దాలకుపైగా ఎన్నో సేవలను అందించిన గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం.


గేరా ఆనంద్‌ప్రతాప్, చర్చి పాస్టర్

ఏడాది శ్రమ ఫలితం...


ప్రార్థనలకు హాజరైన విశ్వాసులు

ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ సంఘం(ఏఈఎల్‌సీ) స్థాపించిన తొలినాళ్లలో పల్నాడు ప్రాంతాన్ని సందర్శించిన ఫాదర్ హయ్యర్ పోలేపల్లి గ్రామంలో నెలరోజులు మకాం వేశాడు. ఈ ప్రాంతంలో ఆర్‌సీఎం, బాప్టిస్టు సంఘాలు మాత్రమే ఉన్న తరుణంలో ఏఈఎల్‌సీ తరపున మాలపాటి యోహాను తొలిగా బాప్టిజం ఇచ్చారు. అప్పటి నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో లూథరన్ సంఘాలను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఎస్సీ కాలనీల్లో లూథరన్ చర్చిలను నిర్మించి సంఘాలుగా ఏర్పాటు చేశారు. ఆయా సంఘాల ద్వారా ఉచితంగా విద్య, వైద్య సేవలను అందించారు. ఈ నేపథ్యంలోనే అప్పట్లో మద్రాసు ట్రంకురోడ్డు పక్కనే ఉన్న తిమ్మాపురం వాసులను కలిశాడు. అందరి ఆమోదంతో ఇక్కడ చర్చి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఫిరంగిపురం కొండపై నుంచి భారీ బండరాళ్లను ఎడ్లబండ్లపై తెప్పించాడు. ఎందరో కార్మికులు, శిల్పుల ఏడాదికాల శ్రమఫలితంగా రూపుదిద్దుకున్న కళానైపుణ్యమే ఈ ప్యారిష్.


స్వాతంత్ర్యానికి ముందే తెల్లదొరలు స్వబీహ్యానర్, మిస్టర్ ఫాక్స్, డోల్‌బేర్, స్మిత్‌హ్యానర్ మేడమ్ చేతుల మీదుగా తిమ్మాపురం లూథరన్ దేవాలయాన్ని ప్రారంభించడం విశేషం. 1931లో చర్చి నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ఒకే సంఘాన్ని తిమ్మాపురం మాలపల్లిలో కొనసాగించడం ఇక్కడి ప్రజల ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం. ప్రస్తుతం ప్రతి వీధిలోనూ ఒకటి, రెండు చర్చిలు వెలుస్తున్న ఈ రోజుల్లో 91 సంవత్సరాలుగా ఒకే సంఘం ఉన్న ఎస్సీకాలనీ రాష్ట్రంలో బహుశా ఇదేనేమో...! 45 మంది ఈ చర్చికి పాస్టర్లుగా పనిచేయగా, ప్రస్తుతం ఇదే కాలనీవాసి గేరా ఆనంద్ ప్రతాప్ పాస్టర్‌గా దైవసేవలో ఉన్నారు.

త్వరలోనే 91 ఏళ్ల ఉత్సవాలు



తొమ్మిది దశాబ్దాల కాలంలో ఎన్నో క్రైస్తవ సంఘాలు కాలనీలోకి ప్రవేశించే ప్రయత్నం చేశాయి. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సంఘస్తులంతా ఒక్కటిగానే ఉన్నాం. ఒకే సంఘాన్ని నెలకొల్పాం. ఇకపై కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తాం. భావితరాలకు ఆదర్శంగా నిలపాలన్నదే మా ఉద్దేశం.

– కొప్పుల శ్యామ్యూల్ పాల్, సంఘపెద్ద



ఒక్కరే పంతులుగారు.. పిల్లలు పాతికమందికి పైగా.. అన్ని తరగతులు ఏకబిగిన ఆయనే చెప్పేస్తుంటారు. ఇంతమందికి చెప్పవీలుపడడం లేదని, రెండు, మూడు క్లాసుల వారికి కలిపి ఒకేసారి పాఠాలు చెప్పడం, వారిచేత చదివించడం చేస్తుండడంతో ఎవరేమి చెబుతున్నారో, ఎవరేమి చదువుతున్నారో తెలీక బడి అంతా గందరగోళంగా చేపల మార్కెట్‌ను తలపించకమానదు. ఇక ఏ కారణం చేతనో అయ్యవారు సెలవు పెడితే ఇక ఆ రోజు కిష్కిందకాండే. ఇవీ ఏకోపాధ్యాయ పాఠశాలల్లో సర్వసాధారణంగా కనిపించే దృశ్యాలు. ఇటువంటి సమస్యలకు చెక్ పెడుతూ, ప్రాథమిక విద్యను పటిష్టం చేస్తూ ప్రభుత్వం ప్రతి 21 మంది విద్యార్థులకు ఇద్దరు చొప్పున టీచర్లను నియమించనుంది..

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేందుకు ఉపాధ్యాయులు లేరనే మాట ఇకపై వినపడదు. ఎందుకంటే ప్రతి ఒక్క ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని విద్యార్థి:ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల సర్దుబాటు ప్రక్రియను విద్యాశాఖాధికారులు పూర్తి చేశారు. పట్టణ ప్రాంతాల్లో వందలాది మంది విద్యార్థులతో కొనసాగుతున్న పాఠశాలల్లో ఏ విధంగా అయితే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నారో, మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో సైతం అదే రీతిలో ఉపాధ్యాయులు ఉండాలనే ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా స్టాఫ్ ప్యాట్రన్‌ను అమల్లోకి తెచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా యూనిట్‌గా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వారీగా 2022–23 విద్యాసంవత్సరంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని 57 మండలాల వారీగా 3,600 ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో సర్దుబాటు ప్రక్రియ చేపట్టిన అధికారులు దీన్నో కొలిక్కి తెచ్చారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పరిధిలో ఏ ఒక్క పాఠశాలకు అన్యాయం జరగని విధంగా, విద్యార్థి కేంద్రంగా ప్రతి పాఠశాలను పరిగణలోకి తీసుకుని పారదర్శక విధానంలో క్రమబద్ధీకరణ పూర్తి చేశారు.


గుంటూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పాఠ్యాంశాలను బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

ఉపాధ్యాయుల కొరత ఇక ఉండదు

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని చేపట్టిన రేషనలైజేషన్‌తో ఉపాధ్యాయుల కొరతకు ముగింపు పడనుంది. సర్దుబాటు చేసిన పోస్టుల్లో పని చేసిన ఉపాధ్యాయులను బదిలీల ప్రక్రియలో వేర్వేరు పాఠశాలలకు పంపడం ద్వారా శాశ్వత రీతిలో చర్యలు చేపడుతున్నాం.

– పి. శైలజ, డీఈఓ, గుంటూరు

బోధనకు ఇబ్బంది లేకుండా.. శాశ్వత విధానం

విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను గత ప్రభుత్వాలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా నిర్వహించాయి. విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అటువంటి పరిస్థితులను సమూలంగా మార్చి వేసింది. ప్రాథమిక పాఠశాలలో 21 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులను కేటాయించింది. ఈ విధంగా 61 మంది ఉంటే ముగ్గురు, 91 మందికి నలుగురు చొప్పున ఉపాధ్యాయులను కేటాయించడంతో పాటు 91 మందికి పైగా విద్యార్థులున్న చోట ప్రతి 30 మందికి అదనంగా ఒక టీచర్ పోస్టు చొప్పున ఖచ్చితమైన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జాతీయ నిర్బంధ విద్యా హక్కుచట్టం, జాతీయ నూతన విద్యా విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు పరుస్తూ పాఠశాలల్లో విద్యాబోధనకు ఢోకా లేకుండా శాశ్వత విధానాన్ని రూపొందించింది.

1,432 పోస్టులు సర్దుబాటు..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా టీచర్ పోస్టుల క్రమబద్ధీకరణ ప్రక్రియ గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ద్వారా చేపట్టారు. మూడు జిల్లాల పరిధిలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, పని చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను పరిగణలోకి తీసుకుని, అదనంగా ఉన్న ఉపాధ్యాయుల్లో జూనియర్లను అవసరమైన పాఠశాలలకు పోస్టుతో పాటు పంపే విధంగా సమగ్ర విధానంతో కసరత్తు చేసిన అధికారులు దీనిని పూర్తి చేశారు. ఈ విధంగా 700 పాఠశాలల పరిధిలో 1,432 పోస్టులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేశారు. రేషనలైజేషన్‌లో ప్రభావితమైన సంబంధిత ఉపాధ్యాయులు ప్రభుత్వం తాజాగా చేపట్టిన ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియలో భాగంగా క్రమబద్ధీకరించిన పోస్టులకు వెళ్లనున్నారు. ఫలితంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత పూర్తిస్థాయిలో తీరనుంది. పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా శాశ్వత రీతిలో చర్యలు చేపట్టింది.

అశ్రద్ధ చేస్తే 'ఊపిరి' తీస్తుంది

- చలికాలంలో పెరుగుతున్న ఆస్తమా బాధితులు
- ప్రతిరోజూ పల్మనాలజిస్టులను సంప్రదిస్తున్న వైనం
- ముందస్తు జాగ్రత్తలతో నియంత్రించవచ్చంటున్న వైద్యులు

గుంటూరు మెడికల్: గాలిలోని ప్రాణవాయువును మన శరీరంలోకి పంపే అవయవమే ఊపిరితిత్తులు. అటువంటి ఊపిరితిత్తులకు ఏదైనా జబ్బు చేసినప్పుడు మనిషి ప్రాణవాయువు కోసం ఇబ్బంది పడతాడు. చలికాలం వచ్చిందంటే ఆస్తమా రోగులు భయపడతారు. గతంలో అయితే ఆస్తమాకు మందులు లేవు. ఇప్పుడు ఆధునిక వైద్యం అందుబాటులో ఉంది. ఆస్తమాను పూర్తిగా అదుపులో ఉంచవచ్చని పల్మనాలజిస్టులు వెల్లడిస్తున్నారు. ఆస్తమాను ఎలా నియంత్రించుకోవాలి, వ్యాధి లక్షణాలు, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై ప్రత్యేక కథనం.

బాధితుల వివరాలు

గుంటూరు జిల్లాలో 30 మందికి పైగా వల్మనాలజిస్టులు ఉన్నారు. వీరి వద్దకు ప్రతిరోజు 10 మంది కొత్తగా చికిత్స కోసం వస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రభుత్వ ఛాతీ, సాంక్రమిత వ్యాధుల ఆసుపత్రిలో సైతంలో ప్రతిరోజూ 30 మందికి పైగా ఆస్తమా బాధితులు చికిత్స కోసం వస్తున్నట్లు వైద్యులు తెలిపారు. చిన్నారుల్లో కూడా ఆస్తమాతో బాధపడే వారి సంఖ్య నానాటికి గణనీయంగా పెరిగిపోవటం ఆందోళన కలిగించే విషయం.

లక్షణాలు..

ఒక్కొక్కరికి ఒక్కో విధంగా ఉంటాయి. ఒకే రోగి వివిధ సమయాల్లో వేర్వేరు లక్షణాలు కలిగి ఉండటం ఈ వ్యాధి ప్రత్యేకత. రాత్రిపూట, మధ్య రాత్రి, తెల్లవారుజామున తీవ్రమైన దగ్గు. ఛాతీ బిగదీసినట్లు ఉండటం, పిల్లి కూతలు, ఆయాసం ఉంటాయి. రెండు అంతకంటే ఎక్కువ లక్షణాలు ఉంటే ఆస్తమా ఉన్నట్లే.

ఆస్తమా కారకాలు..

ఆస్తమాను ప్రేరేపించే కారకాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి, వాతావరణ కాలుష్యం, వాహన కాలుష్యం, వాతావరణ మార్పులు (ఎండ, వాన, చలి, చల్లటి గాలి) సిగరెట్లు, బీడీపాగ, వంటగదిలో ఖోరు, వాసనలు, దుర్గంధ వాసనలు, సెంట్లు, స్ప్రేలు, శీతల పానియాలు, కొన్ని మందులవలన, పుప్పొడిరేణువులు, శిలీంద్రాల వలన ఆస్తమా వచ్చే అవకాశం ఉంది.

తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు...

శ్వాస తీసుకోవడం అతికష్టం అవుతుంది. మాటలు చెప్పడం పూర్తి చేయలేరు. నడిస్తే ఆయాసం వస్తుంది. కూర్చున్నా, పడుకొన్న, దగ్గు, ఆయాసం. చెమటలు పట్టడం, భయం, ఆందోళన, చివరికి పెదవులు, ముఖము నీలంగా మారతాయి. (ఇది ప్రమాదకర దశ) ఆస్తమా తీవ్రంగా ఉన్నప్పుడు నిబ్బరంగా ఉండాలి. గాబరా పడకూడదు. పక్కనున్న వారు ధైర్యం చెప్పాలి. డాక్టరు ఇంతకు ముందు రాసిన మందులు వాడాలి, వెంటనే డాక్టరును సంప్రదించాలి.

అధ్యయనాల్లో తేలిన విషయాలు..



1. 10 మంది ఆస్తమా రోగుల్లో ఎనిమిది మందికి – జలుబు, వైరస్‌లే కారణాలు
2. 10 మందిరోగుల్లో ఏడుగురికి – పొగతాగుట, పొగ పీల్చుట
3. 10 మంది రోగుల్లో ఆరుగురికి – చల్లటి గాలులు
4. 10 మంది రోగుల్లో ఏడుగురికి – ఇంట్లో ధూళి
5. 10 మంది రోగుల్లో నలుగురికి – వాయు కాలుష్యం
6. 10 మంది రోగుల్లో ఐదుగురికి – పూల పుప్పొడి
7. 10 మంది రోగుల్లో ఎనిమిది మందికి – పెంపుడు జంతువుల బొచ్చు,

ఒక్కొక్కరికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రేరకాలు ఉండవచ్చు.

ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు



మసాలాలు, శీతల పానియాలు, చాక్లెట్లు తినకూడదు. దుమ్ము, ధూళి, ఘాటు వాసనలు, సెంట్లు, స్ప్రేలకు దూరంగా ఉండాలి. చల్లని నీటితో తల స్నానం చేయకూడదు. పరుపులు, దిండ్లు దుమ్ము, ధూళి లేకుండా శుభ్రంగా ఉండాలి. చలిగాలిలో తిరగకూడదు. గోరువెచ్చని నీరు తాగాలి. పడని పదార్థాలు తినకూడదు. ఉదాహరణకు గోంగూర, వంకాయ వంటివి. పిల్లి, కుక్క వంటి పెంపుడు జంతువులకు దూరంగా ఉండాలి. ఇంట్లో దుమ్ము, ధూళి, బూజు వంటివి లేకుండా చూసుకోవాలి. పొగతాగడం, మద్యం సేవనం వంటివి మానుకోవాలి.

డాక్టర్ బి.దుర్గాప్రసాద్, పల్మనాలజిస్టు, గుంటూరు



పాకిస్తాన్ సెలక్టర్‌గా షాహిద్ అఫ్రిది

మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదిని కొత్త సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఎంపిక చేసింది. ముగ్గురు సభ్యుల ఈ కమిటీలో అఫ్రిదితో పాటు మరో ఇద్దరు మాజీ ఆటగాళ్లు అబ్దుల్ రజాక్, ఇఫ్తికార్ అంజుమ్ కూడా ఉన్నారు. త్వరలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగబోయే 2 టెస్టు, 3 వన్డేల సిరీస్ కోసం ఈ కమిటీ జట్టును ఎంపిక చేస్తుంది. ఇటీవల ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో చిత్తుగా ఓడిన జట్టు ప్రదర్శనపై కూడా అఫ్రిది నేతృత్వంలోని కమిటీ సమీక్ష జరుపుతుంది.

సెమీ ఫైనల్లో నిఖత్ జరీన్

మహిళల జాతీయ బాక్సింగ్ (ఎలైట్) చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాక్సర్, వరల్డ్ చాంపియన్ నిఖత్ జరీన్ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. 50 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్ విభాగంలో నిఖత్ 'ఆర్‌ఎస్‌సీ' ద్వారా తనిష్క చావర్ (గోవా)ను చిత్తు చేసింది. నిఖత్ పంచ్‌ల ధాటికి తనిష్క తట్టుకోలేకపోవడంతో రిఫరీ బౌట్‌ను నిలిపివేసి ఆమెను విజేతగా ప్రకటించారు. సెమీస్‌లో శ్వీందర్ కౌర్‌ను నిఖత్ ఎదుర్కొంటుంది.



కొడతారా...పడతారా..!

- భారత్ విజయలక్ష్యం 145
- ప్రస్తుతం 45/4
- చేతిలో 6 వికెట్లు, మరో 100 పరుగులు
- పంత్, శ్రేయస్‌లపై భారం

పిచ్ ఎంత స్పిన్‌కు అనుకూలిస్తున్నా, సరే మన మేటి బ్యాటింగ్ ఆర్డర్ ముందు 145 పరుగుల విజయలక్ష్యం ఒక లెక్కా అనిపించింది... కానీ మైదానంలోకి దిగాక అసలు ఆట మొదలైంది... గింగిరాలు తిరుగుతూ, అనూహ్యంగా వస్తున్న బంతులను ఆడలేక మన బ్యాటర్లు తడబడుతుంటే భారత గడ్డపై విదేశీ బ్యాటర్ల పరిస్థితి గుర్తుకొచ్చింది... రాహుల్, గిల్, పుజారా, కోహ్లి... ఇలా ప్రధాన బ్యాట్స్‌మెన్ వెనుదిరుగుతుంటే 23 ఓవర్లలో ఒక్కో బంతి గండంలా గడిచింది... ఇక మిగిలింది మరో 100 పరుగులు... ఆదివారం డిఫెన్స్‌కు ప్రయత్నించకుండా ఎదురుదాడికి దిగి పంత్, శ్రేయస్ జట్టును గెలిపిస్తారా... లేక అంతా స్పిన్ మాయలో పడి మ్యాచ్‌ను అప్పగిస్తారా చూడాలి... అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో ఒక దశలో 113/6తో ఉన్న బంగ్లా జట్టు చివరి నాలుగు వికెట్లకు మరో 118 పరుగులు చేసే అవకాశం ఇచ్చిన భారత్ అనూహ్య సవాల్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితికి మ్యాచ్‌ను చేర్చింది.


పుజారా స్టంపౌట్ (ఇన్‌సెట్‌లో బౌలర్ మెహదీ హసన్)

మిర్పూర్: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌కు ఓటమి ప్రమాదం పొంచి ఉంది! చేయాల్సిన పరుగులపరంగా చూస్తే తక్కువగానే కనిపిస్తున్నా శనివారం బంతి స్పిన్ అయిన తీరు చూస్తే ఒక్కో పరుగు సాధించడం కూడా కష్టంగా మారవచ్చు. 145 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 23 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 45 పరుగులు చేసింది. రాహుల్ (2), గిల్ (7), పుజారా (6), కోహ్లి (1) ఇప్పటికే పెవిలియన్ చేరగా... బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా వచ్చిన అక్షర్ పటేల్ (54 బంతుల్లో 26 నాటౌట్; 3 ఫోర్లు) కాస్త పట్టుదల ప్రదర్శించి నిలబడగా, జైదేవ్ ఉనాద్కట్ (3 నాటౌట్) అతనికి తోడుగా క్రీజ్‌లో ఉన్నారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 7/0తో ఆట కొనసాగించిన బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 231 పరుగులకు ఆలౌటైంది. లిటన్ దాస్ (98 బంతుల్లో 73; 7 ఫోర్లు), జాకీర్ హసన్ (135 బంతుల్లో 51; 5 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేశారు.

కీలక భాగస్వామ్యాలు...

మూడో రోజు ఆటలో రెండో ఓవర్లో నజ్ముల్ (5)ను అశ్విన్ అవుట్ చేయడంతో బంగ్లా వికెట్ల పతనం మొదలైంది. మోమినుల్ (5)ను సిరాజ్ వెనక్కి పంపగా, ఆ తర్వాత తక్కువ వ్యవధిలోనే సీనియర్ బ్యాటర్లు షకీబ్ (13), ముష్ఫికర్ (9) వెనుదిరిగారు. అప్పటికి బంగ్లా భారత్‌కంటే ఇంకా 17 పరుగులు వెనుకబడి ఉంది. ఈ దశలో జాకీర్, దాస్ కలిసి జాగ్రత్తగా ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో 129 బంతుల్లో జాకీర్ అర్ధ సెంచరీ పూర్తయింది. అయితే ఆ వెంటనే జాకీర్‌తో పాటు మెహదీ హసన్ (0)నూ పెవిలియన్ పంపించి టీమిండియా పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్‌లో భారత్ ఆధిక్యాన్ని తీసేస్తే ఆ స్థితిలో బంగ్లా స్కోరు 26/6గా చెప్పవచ్చు! అయితే తర్వాతి రెండు భాగస్వామ్యాలు ఆ జట్టు పరిస్థితిని మెరుగ్గా మార్చాయి. అవీ వేగంగా రావడంతో ఆట స్వరూపం మారింది. లిటన్ దాస్... నూరుల్ హసన్ (29 బంతుల్లో 31; 2 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి ఏడో వికెట్‌కు 48 పరుగులు, తస్కీన్ అహ్మద్ (46 బంతుల్లో 31 నాటౌట్; 4 ఫోర్లు)తో ఎనిమిదో వికెట్‌కు 60 పరుగులు జత చేశాడు. ఎట్టకేలకు దాస్‌ను చక్కటి బంతితో బౌల్డ్ చేసి సిరాజ్ ఊరట అందించగా...చివరి 2 వికెట్లు తీసేందుకు భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. అనంతరం ఛేదనలో బంగ్లాదేశ్ తొలి బంతినుంచే భారత్‌ను కట్టి పడేసింది. దాంతో వికెట్ కాపాడుకోవడానికే పరిమితమైన బ్యాటర్లు పరుగులు చేయడంలో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. రాహుల్ (2) మళ్లీ విఫలం కాగా, పుజారా (6) అనూహ్యంగా స్టంపౌట్ అయ్యాడు. 35 బంతులు ఆడినా గిల్ (7) ప్రభావం చూపలేకపోగా, ఆదుకుంటాడనుకున్న కోహ్లి (22 బంతుల్లో 1) కూడా అతి జాగ్రత్తకు అవుటయ్యాడు. మరో ఎండ్‌లో అక్షర్ మాత్రమే కొంత ప్రతిఘటించగలిగాడు.

స్కోరు వివరాలు

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ 227; భారత్ తొలి ఇన్నింగ్స్ 314; బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్: నజ్ముల్ (ఎల్బీ) (బి) అశ్విన్ 5; జాకీర్ (సి) సిరాజ్ (బి) ఉమేశ్ 51; మోమినుల్ (సి) పంత్ (బి) సిరాజ్ 5; షకీబ్ (సి) గిల్ (బి) ఉనాద్కట్ 13; ముష్ఫికర్ (ఎల్బీ) (బి) అక్షర్ 9; లిటన్ దాస్ (బి) సిరాజ్ 73; మెహదీ హసన్ (ఎల్బీ) (బి) అక్షర్ 0; నూరుల్ (స్టంప్డ్) పంత్ (బి) అక్షర్ 31; తస్కీన్ (నాటౌట్) 31; తైజుల్ (ఎల్బీ) (బి) అశ్విన్ 1; ఖాలెద్ (రనౌట్) 4; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (70.2 ఓవర్లలో ఆలౌట్) 231. వికెట్ల పతనం:** 1-13, 2-26, 3-51, 4-70, 5-102, 6-113, 7-159, 8-219, 9-220, 10-231. **బౌలింగ్:** ఉమేశ్ 9-1-32-1, అశ్విన్ 22-2-66-2, ఉనాద్కట్ 9-3-17-1, సిరాజ్ 11-0-41-2, అక్షర్ 19.2-1-68-3.

భారత్ రెండో ఇన్నింగ్స్: గిల్ (స్టంప్డ్) నూరుల్ (బి) మెహదీ 7; రాహుల్ (సి) నూరుల్ (బి) షకీబ్ 2; పుజారా (స్టంప్డ్) నూరుల్ (బి) మెహదీ 6; అక్షర్ (నాటౌట్) 26; కోహ్లి (సి) మోమినుల్ (బి) మెహదీ 1; ఉనాద్కట్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 0; **మొత్తం (23 ఓవర్లలో 4 వికెట్లకు) 45. వికెట్ల పతనం:** 1-3, 2-12, 3-29, 4-37.**బౌలింగ్:** షకీబ్ 6-0-21-1, తైజుల్ 8-4-8-0, మెహదీ హసన్ 8-3-12-3, తస్కీన్ 1-0-4-0.

మూడు క్యాచ్‌లు వదిలేసిన కోహ్లి

భారత అత్యుత్తమ ఫీల్డర్లలో ఒకడైన విరాట్ కోహ్లి శనివారం స్లిప్‌లో పేలవ ప్రదర్శన కనబర్చాడు. ఏకంగా మూడు క్యాచ్‌లు వదిలేయడంతో బంగ్లాదేశ్‌కు కోలుకునే అవకాశం దక్కింది.



వాటిని అందుకొని ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదేమో. రెండు సార్లు బంతి గమనాన్ని అంచనా వేయడంలో కోహ్లి పొరబడ్డాడు. ఒక వైపు అతను క్యాచ్ అందుకునేందుకు సిద్ధం కాగా, బంతి మరో వైపు వెళ్లింది. ఇందులో ఒక సారి పంత్ గ్లవ్‌ను తాకుతూ బంతి స్లిప్ వైపు వచ్చింది. మరో సారి మాత్రం నేరుగా చేతుల్లోకి వచ్చి కింద పడింది. కోహ్లి క్యాచ్ వదిలేసిన సమయాల్లో లిటన్ దాస్ స్కోరు 20, 49 కాగా...నూరుల్ 21 పరుగుల వద్ద ఉన్నాడు.

ధనాధన్ టోర్నీకి దండోరా

సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీకి ఎంట్రీల ఆహ్వానం

బ్యాట్ పట్టుకొని బంతిని బౌండరీ దాటించాలని ఉందా? బుల్లెట్ వేగంతో బంతులు వేస్తూ వికెట్లను గిరాటేయాలని ఉందా? మెరుపు వేగంతో కదులుతూ బ్యాటర్లను రనౌట్ చేయాలని ఉందా? క్రికెట్ ఆడేద్దామని... మనలోని ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని మనసులో బలమైన కోరిక ఉంటే సరిపోదు.. దానికి వేదిక కూడా కావాలిగా! ఇలాంటి ఔత్సాహిక క్రికెటర్లు తమ కలలు నెరవేర్చుకునేందుకు మళ్లీ సమయం వచ్చేసింది. మరో ఆలోచన లేకుండా ముందుగా మీ జట్టును తయారు చేసుకొని ఎంట్రీలు పంపించండి.. ఆ తర్వాత సమరానికి 'సై' అనండి... ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ఔత్సాహిక క్రికెటర్లకు సువర్ణావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో 2023 జనవరి మూడో వారంలో సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ నాలుగో సీజన్ మొదలుకానుంది.

మూడో సీజన్‌లో తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 627 జట్లు బరిలోకి దిగాయి. ఆంధ్రప్రదేశ్ సీనియర్ విభాగంలో సీకామ్ డిగ్రీ కాలేజీ (తిరుపతి)... జూనియర్ విభాగంలో సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కాలేజీ (ఏలూరు) చాంపియన్స్‌గా నిలిచాయి. తెలంగాణ సీనియర్ విభాగంలో ఎంఎల్‌ఆర్‌ఐటీ (దుండిగల్), జూనియర్ విభాగంలో గౌతమ్ జూనియర్ కాలేజీ (ఈసీఐఎల్) జట్లు టైటిల్స్ సాధించాయి.

టోర్నీ ఫార్మాట్...

ముందుగా జిల్లా, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లను 10 ఓవర్లపాటు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన జట్లు ప్రాంతీయ స్థాయి టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లను 20 ఓవర్లపాటు నిర్వహిస్తారు. ప్రాంతీయ స్థాయి టోర్నీ విజేతలు రాష్ట్ర స్థాయిలో రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో టైటిల్ కోసం తలపడతాయి. **ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపాదికగా ఎంట్రీలు స్వీకరిస్తారు.**

ఎంట్రీ ఫీజు...

ఈ టోర్నీలో పాల్గొనాలనుకునే జట్లు రూ. 1,500 ఎంట్రీ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్ పద్ధతిలోనూ చెల్లించవచ్చు. వివరాలకు సాక్షి జిల్లా యూనిట్ కార్యాలయంలో సంప్రదించాలి. https://www.arenaone.in/registration వెబ్‌సైట్‌లోనూ వివరాలు లభిస్తాయి. ఎంట్రీలను జనవరి 6వ తేదీలోపు పంపించాలి.

ఏ ఏ విభాగాల్లో...

సాక్షి ప్రీమియర్ లీగ్‌ను రెండు కేటగిరీల్లో నిర్వహిస్తారు. అండర్-19 జూనియర్ స్థాయిలో (1-1-2003 తర్వాత జన్మించి ఉండాలి)... అండర్-25 సీనియర్ స్థాయిలో (1-1-1997 తర్వాత జన్మించి ఉండాలి) వేర్వేరుగా నిర్వహిస్తారు. జూనియర్ స్థాయిలో ఆడేందుకు జూనియర్ కాలేజీ జట్లకు, సీబీఎస్ఈ స్కూల్ జట్లకు (ప్లస్ 11,12), ఐటీఐ, పాలిటెక్నిక్ జట్లకు అర్హత ఉంది. సీనియర్ స్థాయిలో ఆడేందుకు డిగ్రీ, పీజీ, మెడిసిన్, ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీ జట్లకు అవకాశం కల్పిస్తారు.

ఎన్ని జట్లకు అవకాశం...

ఒక్కో కాలేజీ నుంచి గరిష్టంగా రెండు జట్లను పంపించే వెసులుబాటు ఉంది. రెండు జట్లు కూడా వేర్వేరుగా ఎంట్రీ ఫీజు చెల్లించాలి. ఒక జట్టులో ఆడే ఆటగాడు మరో జట్టుకు ఆడకూడదు. మ్యాచ్‌లు ఆడే సమయంలో ఆటగాళ్ల వయసు ధ్రువీకరణ పత్రాలను చూపించాల్సి ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఇరు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్) చూపించాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్స్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్‌లు, అండర్ గార్డ్స్, హ్యాండ్‌గ్లౌవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూస్ ధరించాలి.

ఇతర వివరాలకు నిర్వాహకులను సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

(తెలంగాణ రీజియన్)
9505514424, 9666013544

(ఆంధ్రప్రదేశ్ రీజియన్)
9912671555, 7075709205, 9666697219

నోట్: అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

సినిమా • ఇయర్ రౌండప్

హిట్ బొమ్మలివే...

దాదాపు 275 (స్ట్రెయిట్, డబ్బింగ్) చిత్రాలు... 20 శాతం హిట్స్‌తో 2022 ముగియనుంది. గత ఏడాది కరోనా లాక్‌డౌన్ ఎఫెక్ట్ పడింది. ఈ ఏడాది థియేటర్స్‌కి లాక్ పడలేదు. అయితే కరోనా తర్వాత ప్రేక్షకులు థియేటర్లకు వస్తారా? అనే సందేహం నడుమ సినిమాలు విడుదల అయ్యాయి. కానీ ప్రేక్షకులు సినిమా పట్ల తమకు ఉన్న ప్రేమను నిరూపించుకున్నారు. కానీ విజయాల శాతం మాత్రం ఇరవైకి అటూ ఇటూ గానే ఉంది. కాగా స్ట్రెయిట్ చిత్రాలే కాదు.. అనువాద చిత్రాలూ మంచి వసూళ్లు రాబట్టాయి. భారీ అంచనాల నడుమ రిలీజైన కొన్ని చిత్రాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. 2022 'హిట్ బొమ్మ' (చిత్రాలు)లను చూద్దాం.



బంగార్రాజుల సందడి

వాసివాడి తస్సాదియ్యా... అంటూ సంక్రాంతికి పెద్ద బంగార్రాజు (నాగార్జున), చిన్న బంగార్రాజు (నాగచైతన్య) జనవరి 14న ఫెస్టివల్ ట్రీట్ ఇచ్చారు. కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో దాదాపు రూ. 25 కోట్ల బడ్జెట్‌తో నాగార్జున నిర్మించిన ఈ చిత్రం 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక ఈ నెల దాదాపు 17 చిత్రాలు వచ్చాయి.

టిల్లుగాడు.. దంచి కొట్టాడు

ఫిబ్రవరిలో ఇరవై చిత్రాలు విడుదలైతే విజయం శాతం రెండు అనే చెప్పాలి. దాదాపు రూ. 5 కోట్లతో రూపొంది, 30 కోట్ల వరకూ వసూళ్లను దంచి కొట్టాడు 'డీజే టిల్లు'. సిద్ధు జొన్నలగడ్డ



హీరోగా విమల్ కృష్ణ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. ఇదే నిర్మాత దాదాపు రూ. 80 కోట్లతో పవన్ కల్యాణ్, రానా హీరోలుగా సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో నిర్మించిన 'భీమ్లా నాయక్' 150 కోట్లకు పైగా రాబట్టింది. ఇంకా రవితేజ 'కిలాడి', మోహన్‌బాబు 'సన్ ఆఫ్ ఇండియా'తో పాటు మరికొన్ని చిత్రాలొచ్చాయి.

ఆర్‌ఆర్‌ఆర్... రికార్డ్

ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్‌ఆర్‌ఆర్' మార్చి



25న వచ్చింది. దాదాపు రూ. 550 కోట్లతో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ సినిమా సుమారు 1150 కోట్ల వసూళ్ల రికార్డుని సాధించింది. ఇదే నెలలో ప్రభాస్ హీరోగా నటించిన 'రాధేశ్యామ్'తో పాటు మరో పది చిత్రాల వరకూ రిలీజయ్యాయి.

నిరాశతో ఆరంభమైన వేసవి

ఏప్రిల్‌లో దాదాపు 15 సినిమాలు విడుదలైతే ప్రేక్షకుల మెప్పు పొందిన చిత్రాలు పెద్దగా లేవు. అలా వేసవి నిరాశతో ఆరంభమైంది. వరుణ్ తేజ్ 'గని', తండ్రీకొడుకులు చిరంజీవి- రామ్‌చరణ్ కలిసి నటించిన 'ఆచార్య' చిత్రాలు భారీ అంచనాల మధ్య విడుదలయ్యాయి.

సర్కారుకీ.. ఫన్‌కీ విజయం

మహేశ్‌బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో రూపొందిన సర్కారువారి పాట' మే 12న విడుదలైంది. దాదాపు రూ. 60 కోట్లతో మహేశ్‌బాబు, అనిల్ సుంకర, నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం సుమారు 200 కోట్లు వసూలు చేసింది. ఇక వినోద ప్రధానంగా వెంకటేశ్, వరుణ్ తేజ్ హీరోలుగా రూపొందిన 'ఎఫ్ 3' మే 27న రిలీజైంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో దాదాపు రూ. 70 కోట్లతో 'దిల్' రాజు నిర్మించిన ఈ సినిమా సుమారు 130 కోట్లు రాబట్టింది. మేలో మరో 7 చిత్రాలు రిలీజయ్యాయి.





'మేజర్' హిట్‌తో..

ఒక్క 'మేజర్' హిట్‌తో జూన్ సరిపెట్టుకుంది. హీరో అడివి శేష్ టైటిల్ రోల్‌లో శశికిరణ్ తిక్క దర్శకత్వంలో తెలుగు, హిందీ భాషల్లో మహేశ్ బాబు ఓ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం జూన్ 3న విడుదలైంది. దాదాపు రూ. 30 కోట్లతో రూపొంది, 65 కోట్ల వసూళ్లు రాబట్టింది. జూన్‌లో దాదాపు 20 చిత్రాలు రిలీజయ్యాయి.




హిట్ లేని నెల

జులైలో గోపీచంద్ 'పక్కా కమర్షియల్', నాగ చైతన్య 'థ్యాంక్యూ', రామ్ 'వారియర్', రవితేజ 'రామారావు: ఆన్ డ్యూటీ'... ఇలా దాదాపు 20 సినిమాలు విడుదలైనా ప్రేక్షకులు హిట్ చేసిన సినిమాలు ఏవీ లేకుండా పోయాయి. .

అదిరింది ఆగస్ట్

ఆగస్టులో వచ్చిన 'బింబిసార', 'సీతారామం', 'కార్తికేయ 2' బంపర్‌హిట్స్‌గా నిలిచాయి. కల్యాణ్‌రామ్ హీరోగా నటించగా, 'బింబిసార'తో వశిష్ఠ దర్శకుడిగా పరిచయమయ్యారు. దాదాపు రూ. 40 కోట్ల బడ్జెట్‌తో నందమూరి కల్యాణ్ రామ్, కె. హరికృష్ణ నిర్మించిన ఈ చిత్రం 70 కోట్ల వరకూ వసూళ్లను రాబట్టింది. దాదాపు రూ. 30 కోట్లతో రూపొందిన పీరియాడికల్ ప్రేమకథా చిత్రం 'సీతారామం' 100 కోట్ల వసూళ్లకు చేరువలో నిలిచింది. దుల్కర్ సల్మాన్, మృణాళ్ ఠాకూర్ హీరో హీరోయిన్లుగా హను రాఘవపూడి దర్శకత్వంలో సి. అశ్వనీదత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇక నిఖిల్ హీరోగా, చందు మొండేటి దర్శకత్వంలో దాదాపు రూ. 20 కోట్ల బడ్జెట్‌తో అభిషేక్ అగర్వాల్, టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన 'కార్తికేయ 2' 120 కోట్లు రాబట్టింది. ఒక్క హిందీ భాషలోనే ఈ చిత్రం సుమారు 50 కోట్ల వసూళ్లు రాబట్టడం విశేషం. ఇదే నెలలో విడుదలైన నితిన్ 'మాచర్ల నియోజకగర్గం', విజయ్ దేవరకొండ 'లైగర్' చిత్రాల వసూళ్లు తడబడ్డాయి.







ఒకే ఒక్క విజయం...

ఇక సెప్టెంబరులో విడుదలై ప్రేక్షకుల మనసు గెలుచుకున్న చిత్రం 'ఒకే ఒక జీవితం'. శర్వానంద్ హీరోగా శ్రీ కార్తీక్ దర్శకత్వంలో దాదాపు రూ. 15 కోట్ల బడ్జెట్‌తో ఎస్ఆర్. ప్రభు, ఎస్ఆర్ ప్రకాష్‌బాబు



నిర్మించిన ఈ చిత్రం 25 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిందన్నది ట్రేడ్ వర్గాల మాట. ఇంకా ఈ నెలలో దాదాపు పాతిక చిత్రాలు రిలీజయ్యాయి.

స్వాతిముత్యానికి విజయం

అక్టోబర్ నెలలో వచ్చిన 'స్వాతిముత్యం' హిట్‌గా నిలిచింది. దాదాపు రూ. 8 కోట్లతో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా 25 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. బెల్లంకొండ గణేష్ హీరోగా, లక్ష్మణ్ కె కృష్ణ దర్శకత్వంలో ఈ చిత్రం అక్టోబరు 5న విడుదలైంది. ఇదే నెలలో రిలీజైన చిరంజీవి 'గాడ్ ఫాదర్' ఫర్వాలేదనిపించింది. నాగార్జున 'ది ఘోస్ట్' కూడా ఇదే నెల వచ్చింది. ఇదే నెల



21న విడుదలైన మంచు విష్ణు 'జిన్నా', విశ్వక్ సేన్ 'ఓరి..దేవుడా..' మంచి టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ లెక్కల్లో తడబడ్డాయి.

చిన్న సినిమాకి పెద్ద విజయం

సమంత టైటిల్ రోల్ చేసిన 'యశోద' నవంబరు 11న విడుదలైంది. హరి-హరీష్ దర్శకత్వంలో దాదాపు రూ. 30 కోట్ల బడ్జెట్‌తో శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా 35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక చిన్న సినిమా 'మసూద' రూ. 10 కోట్ల బడ్జెట్‌లోపు రూపొంది, 20 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. సంగీత, తిరువీర్ ముఖ్య తారలుగా సాయికిరణ్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబరులో విడుదలైన దాదాపు 20 సినిమాల్లో అల్లు శిరీష్ 'ఊర్వశివో రాక్షసివో..', అల్లరి నరేశ్ చేసిన 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'లకు ప్రేక్షకులు పాస్ మార్కులు వేశారు.





'హిట్'కి హిట్

జూన్‌లో 'మేజర్' హిట్ అందుకున్న అడివి శేష్‌కు డిసెంబరులో 'హిట్ 2' రూపంలో మరో హిట్ లభించింది. శైలేష్ కొలను దర్శకత్వంలో దాదాపు రూ. 12 కోట్లతో నాని నిర్మించిన ఈ చిత్రం 30 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక 'రామారావు: ఆన్ డ్యూటీ', 'ఖిలాడి' చిత్రాల తర్వాత ఈ ఏడాది రవితేజ హీరోగా నటించిన 'ధమాకా' ఈ నెల 23న విడుదలైంది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మించిన ఈ చిత్రం భారీ ఓపెనింగ్స్ రాబట్టింది. అలాగే 'కార్తికేయ 2'తో హిట్ అందుకున్న నిఖిల్ హీరోగా నటించిన మరో చిత్రం '18 పేజెస్' డిసెంబరు 23నే విడుదలైంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించిన ఈ చిత్రం వసూళ్ల లెక్క రానున్న రోజుల్లో తెలుస్తుంది. ఇంకా నెలాఖరున ఆది సాయికుమార్ 'టాప్ గేర్'తో పాటు మరికొన్ని చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి.




అనువాదం అదిరింది

ఈ ఏడాది డబ్బింగ్ చిత్రాల జోరు కనిపించింది. ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వసూళ్లు సాధించిన ఆ చిత్రాల విశేషాల్లోకి వెళితే...









వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో అనుపమ్ ఖేర్, దర్శన్ కుమార్, మిథున్ చక్రవర్తి, పల్లవి జోషి ముఖ్య తారలుగా సుమారు రూ. 20 కోట్లతో రూపొందిన 'ది కశ్మీరీ ఫైల్స్' అన్ని భాషల్లో దాదాపు 350 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టిందని టాక్. యశ్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో దాదాపు రూ. 100 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన 'కేజీఎఫ్ 2' ప్రపంచ వ్యాప్తంగా సుమారు 1000 కోట్లు సాధించిందని టాక్. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో సీనియర్ నటుడు కమల్‌హాసన్ నటించిన 'విక్రమ్' సుమారు 100 కోట్లతో రూపొంది, దాదాపు 450 కోట్లు వసూలు చేసిందని భోగట్టా. అలాగే కె. కిరణ్ రాజ్ దర్శకత్వంలో రూ. 20 కోట్లతో రూపొంది, 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది '777 చార్లి'. రిషబ్ శెట్టి హీరోగా నటించి, దర్శకత్వం వహించిన 'కాంతార' రూ. 16 కోట్లతో రూపొంది, 450 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. ఇవన్నీ ప్రపంచవ్యాప్త లెక్కలు కాగా తెలుగులో లాభాలిచ్చిన చిత్రాలుగా నిలిచాయి.